॥ పూర్ణ పరమాత్మనే నమ: ॥

శ్రీమద్భగవత్ గీతా

గీతా నీ జ్ఞాన అమృతం

లేఖకుడు :- సంత్ రామ్‌పాల్‌దాస్
శిష్యుడు
స్వామి రామ్‌దేవానంద్ జీ మహారాజ్

జీవమే మన జాతి, మనది మానవ (Mankind) ధర్మం.
హిందూ, ముస్లిమ్, సిక్కు, ఇసాయి, లేదు మరొక ధర్మం.

(Telugu)

తప్పకుండా చూడండి

సంత రామపాల్‌జీ మహారాజ్‌గారి మంగళ ప్రవచనాలు

నేపాల్ వన్ ఉదయం 6:00 నుండి...

శ్రద్ధ టి.వి లో మధ్యాహ్నం 2:00 నుండి..

సారథీ టీ.వి లో 6:30 నుండి...

సాధన టి.వి లో 7:30 నుండి...

ఈశ్వర్ టి.వి లో 8:30 నుండి...

ప్రకాశకులు:- ప్రచార ప్రసార సమితి మరియు సర్వ భక్త సమూహం
సత్‌లోక్ ఆశ్రమం, హిసార్-టోహానా రోడ్, బర్‌వాలా,
జిల్లా- హిసార్ (హరియాణా), భారత్.

వాస్తవ ధర :- 98 రూ॥
ధర్మార్థ మూల్యం :- 30 రూ॥

ముద్రణ:- కబీర్ ప్రింటర్స్
సి-117, సెక్టర్-3, బవానా ఇండస్ట్రియల్ ఎరియా, న్యూఢిల్లీ

సంప్రదించగలరు :- 08222880541, 08222880542, 08222880543
08222880544, 08222880545

Visit us at: www.jagatgururampalji.org
e-mail: jagatgururampalji@yahoo.com

విషయసూచిక

క్ర.స.	అధ్యాయములు	పేజి.సంఖ్య
1.	భూమిక	I-III
2.	ఒక్క మాట..	1
	● మక్కా మహాదేవుడి మందిరమే	8
3.	గీతా యొక్క సత్య సారము	10
	● శ్రీ బ్రహ్మగారు, శ్రీ విష్ణువుగారు మరియు శ్రీ శివుడిగారి తల్లి-తండ్రి ఎవరు?	14
4.	సందేహ సమాధానము	17
	● గీతాలో రెండు విధాలైన జ్ఞానము ఉంది	43
	● పాండవుల ద్వారా చేయబడిన యజ్ఞము	43
	● ఎవరేవరికీ లభించినారు పరమాత్మా?	55
	● వ్రతం చేయుట గీతా అనుసారం ఎలాంటిది?	59
	● శ్రాద్ధం-పిండదానం చేయుట గీతా అనుసారం ఎలాంటివి?	59
	● శ్రాద్ధం- పిండదానం యెడల రుచి ఋషి యొక్క అభిమతం	60
	● జిందా బాబా రెండవసారి అంతర్ధ్యానం అవుట	66
	● ధర్మదాస్‌గారి అన్య సంత్‌లతో జ్ఞాన చర్చా	68
	● హిరణ్యకశపుడి కథా	77
	● రావణుడు మరియు భస్మాసూరుని కథా	78
	● హరిద్వార్‌లో సాధవులు పరస్పరం చంపుకోవడం	79
	● ఋషి చుణక్ మరియు మాన్‌ధాతా యొక్క కథా	80
	● ఎనభై నాలుగు లక్షల విధాలైన జీవులకంటే మానవ దేహం ఉత్తమమైనది	87
	● చెప్పుట మరియు చేయుటలోని అంతరము	92
	● ధర్మదాస్‌గారిని సతలోకం తీసుకొని పోవుట	95
	● ఏమిటి గురువుని మార్చుకొనవచ్చునా?	98
5.	వేద మంత్రముల ఫోటోకాపీలు (ప్రమాణ సహితముగా)	101
6.	సంక్షిప్త సృష్టి రచనా	117
	● మనము కాల్ లోకంలోకి ఎలా వచ్చితిమి?	119
	● శ్రీ బ్రహ్మ, శ్రీ విష్ణువు మరియు శ్రీ శంకరుల ఉత్పత్తి	121
7.	సృష్టి రచనా	126
	● ఆత్మలు కాల్ వలలోకి ఏలా చిక్కాయి?	129
	● శ్రీ బ్రహ్మ, విష్ణు, శివుల జననం	133
	● మూడు గుణాలు ఏమిటి? ప్రమాణ సహితంగా	134
	● బ్రహ్మా (కాల్) అవ్యక్తంగా ఉండు ప్రతిజ్ఞ	135
	● తన తండ్రి (కాల్)ని పొందుటకు బ్రహ్మ చేయు ప్రయత్నం	137
	● మాతా (దుర్గా) ద్వారా బ్రహ్మకి శాపం కలగడం	138
	● విష్ణు తన తండ్రి (కాల్) ప్రాప్తికోసం చేయు ప్రస్థానం మరియు మాత యొక్క ఆశీర్వాదం	139
	● పరబ్రహ్మ యొక్క ఏడు సంఖ బ్రహ్మండాల స్థాపన	145

● పవిత్ర అథర్వణవేదంలో సృష్టి రచనా యొక్క ప్రమాణం 147
● పవిత్ర ఋగ్వేదంలో సృష్టి రచనా యొక్క ప్రమాణం 152
● పవిత్ర శ్రీమద్ దేవి మహాపురాణంలో సృష్టి రచనా ప్రమాణం 157
● పవిత్ర శివ మహాపురాణంలో సృష్టి రచనా ప్రమాణం 158
● పవిత్ర శ్రీమద్ భగవత్‌గీతా యందు సృష్టి రచనా ప్రమాణం 159
● పవిత్ర బైబిల్ మరియు పవిత్ర ఖురాన్ షరీఫ్‌లో సృష్టి రచనా ప్రమాణం 161
● పూజ్య కబీర్ పరమేశ్వరుడి (కవీర్దేవ్) అమృతవాణియందు సృష్టి రచనా ప్రమాణం 163
● ఆదరణీయ గరీబదాస్ సాహెబ్‌గారి అమృతవాణి యందు సృష్టి రచనా ప్రమాణం 165
● ఆదరణీయ నానక్ సాహెబ్‌గారి వాణి యందు సృష్టి రచనా సంకేతం 171
● అన్య (వేరే) సంత్‌ల ద్వారా సృష్టి రచనా యొక్క కల్పిత కథలు 174

8. శాస్త్రములలో పరమాత్మా 176
● మాంసం తినుట బైబిల్‌లో నిషిద్ధం 177
● హజరత్ ముహమ్మద్‌గారు మాంసం తినేవారు కాదు 182
● సంత్ జమ్భేశ్వర్ మహారాజ్‌గారి విచారములు 182
● "పరమాత్మా సాకారుడు, నరాకారుడు" ఇదియే ఫలితము సర్వ సద్‌గ్రంథాలది మరియు పరమాత్మ ప్రాప్త సంత్‌లది. 188
● బిస్నోయి ధర్మం యొక్క భక్తి 188
● సతగురువు ద్వారా నామ దీక్ష తీసుకొని భక్తి చేయండి 189
● హరియాణలో హరి వస్తారు 190

9. ఇదే పుస్తకం "గీతా నీ జ్ఞాన అమృతం" సంబంధిత శ్రీమద్‌భగవత్ గీతా యొక్క శ్లోకముల ఫోటోకాపీలు 191

భూమిక

"గీతా" ఒక పవిత్ర సత్య గ్రంథము, అది ఆధ్యాత్మ జ్ఞానం యొక్క భాగము. దీనిని వర్తమానంలో హిందూవుల గ్రంథముగా భావించడం జరుగుచున్నది. వాస్తవంలో ఈ పవిత్ర గీతా విశ్వపు గ్రంథము. దీని ఉత్పత్తి నేటికి సం॥ 2012 కంటే సుమారు 5550 (ఐదువేల ఐదువందల యాభై) సంవత్సరాల పూర్వం మహాభారత యుద్ధ సమయంలో అయి ఉండేను. ఆ సమయంలో ఏ ధర్మము లేకుండేను. ఒక సనాతన పంథ (పంథ్=మార్గము) ఉండేను అనగా మానవ ధర్మం ఉండేను. శబ్దం ఖండితం అయ్యేది కాదు. ఇది ఆ పుణ్యాత్మల మస్తిష్కం రూపి వాట్సప్(WhatsApp) లో చేరుకునేది, ఎవరి నెట్‌వర్క్ అయితే సరిగ్గా ఉండేది. ఇది మహర్షి వ్యాసుడిగారి (శ్రీ కృష్ణ ద్వైపాయన్) మస్తిష్కం రూపి WhatsApp లో నింపబడి/లోడ్ అయి ఉండేను. దానిచేతనే శ్రీ వేద వ్యాసులు పవిత్ర "శ్రీమద్‌భగవత్ గీతా" ను కాగితం పై రాసిరి లేదా తాటి వృక్షపు పత్రాలపై నమోదించిరి ఏదైతే మనవద్ద నేడు పవిత్ర గీతా ఉపలబ్ధమై ఉంది. గీతా శాస్త్రములో మొత్తం 18 (పద్దెనిమిది) అధ్యాయంలు మరియు 700 (ఏడు వందలు) శ్లోకములు కలవు. నేను ఈ పవిత్ర పుస్తకం నుండి ఆవశక్యత అనుసారం వివరణలని తీసుకుని గ్రంథం "గీతా నీ జ్ఞాన అమృతం" యొక్క రచనా చేసితిని. ఎలాఅంటే అడవి (Forest) లో ఔషధులు ఉంటాయి. వైద్యుడు ఆ వనం నుండి ఆవశ్యక ఔషధులని తీసుకుంటాడు. దానిచేత జీవింపచేయు ఔషధులని తయారుచేసుకుంటాడు. వనం అయిన కూడ విద్యామానమై ఉంటుంది.

ఈవిధముగా పుస్తకం "గీతా నీ జ్ఞాన అమృతం" ఒక ఔషధిగా భావించండి మరియు దీనిని చదివి జ్ఞానపు బొట్టుని తాగి తమ జరా-మరణ రోగమును నాశనం చేసుకోండి.

ఆధ్యాత్మ జ్ఞానము లేకుండా మనుష్య జీవనం అసంపూర్ణమైనది. ఒకవేళ ఎవరివద్దనైనా అరబ్బుల-ఖరబ్బుల సంపత్తి ఉండినా, అయిన కూడ అతను తన జీవనంలో ఏదో వెలితిని అనుభవిస్తుంటాడు. దాని పూర్తి చేయడంకోసం మనిషి తీర్థ, పర్యాటక స్థలాలకీ వెళ్తుంటాడు. ఆ సమయంలో అతనికి కొంత మంచిగా అనిపిస్తుంది కానీ అతనిచే పూర్తి జీవనం మంచిగా అవలేదు, దానిచేత ఆత్మకళ్యాణం అవలేదు. రెండు-మూడు రోజుల తరువాత మరల అదే దినచర్య ప్రారంభమవుతుంది. అయినప్పటికి ఏదో వెలితిగా అనిపిస్తుంది. ఆ వెలితి పరమాత్మా యొక్క భక్తిది. దాని పూర్తి కోసం విశ్వపు ధార్మిక మానవుడు తన సంప్రదాయక సాధనా చేస్తుంటాడు. ఒకవేళ ఆ సాధకుడి ఆ సాధనా శాస్త్రానుకూలమైనది అయితే లాభం అవుతుంది. ఒకవేళ శాస్త్రవిధిని త్యాగం చేసి మనస్సుకు నచ్చిన ఆచరణ అనగా మనస్సుకు నచ్చిన సాధనా చేసినట్లయితే అది గీతా అధ్యాయం 16 శ్లోకం 23-24 ప్రకారం వ్యర్థమైనది. సాధకుడికి సుఖం ప్రాప్తించదు, సిద్ధి ప్రాప్తించదు, పరమగతి కూడ ప్రాప్తించదు అనగా వ్యర్థమైన సాధనా. కొందరు శ్రద్ధాలులు ఏదైన గురువు ద్వారా దీక్షని తీసుకొని భక్తి చేస్తారు. ఒకవేళ గురువు పూర్ణుడు అయితే లాభం అవుతుంది లేదంటే ఆ సాధనా కూడ వ్యర్థమైనది.

మీకు ఈ పుస్తకం "గీతా నీ జ్ఞాన అమృతం" లో తెలుసుకోవడానికి లభిస్తుంది ఏమనంటే ప్రమాణీత శాస్త్రముల ఏవి? వేటి అనుసారం సాధనా చేయాలి? శాస్త్రవిధి అనుసారం

సాధనా ఏది? ఆ సాధనని చేయు విధానం ఎలాంటిది, ఏ మహాత్మాచేత ప్రాప్తింపబడుతుంది, పూర్ణ గురువు యొక్క గుర్తింపు ఏమిటి? అది కూడ ఈ పుస్తకంలో మీరు చదువుతారు.

ఈ పుస్తకం విశ్వపు మానవులని ఒక్కటి చేస్తుంది ఏవరైతే ధర్మములలో విభజింపబడి పరస్పరం కొట్లాడుకొనుచున్నారు. గీతా శాస్త్రము విశేషించి ఏ ధర్మముది కాదు. ఇది మానవ కళ్యాణం కోసం ఆ సమయంలో ప్రసాదించబడినది ఎప్పుడైతే ఎలాంటి ధర్మం లేకుండింది, కేవలం "మానవ" ధర్మం ఉండేను. నా పిలుపు ఉంది :-

జీవమే మన జాతి, మనది మానవ ధర్మం ।
హిందూ, ముస్లిం, సిక్కు, ఇసాయి, లేదు మరొక ధర్మం ॥

ఎలగైతే బాబా నానక్‌గారి జన్మ పవిత్ర హిందూ ధర్మంలో శ్రీ కాలురామ్ మెహతాగారి ఇంటిలో, ఖత్రి (అరోడా) కులంలో అయి ఉండేను. శ్రీ బ్రజలాల్ పాండే ద్వారా శ్రీ నానక్‌గారు గీతా జ్ఞానమును అర్థం చేసుకొనిరి మరియు వారి ద్వారా చెప్పబడిన భక్తి చేయుచుండిరి. శ్రీ విష్ణువు మరియు శ్రీ శంకరుల పూజ చేస్తుండేవారు. అన్య సర్వ దేవతల భక్తి కూడ చేస్తుండేవారు ఏదైతే నేటికి హిందూ ధర్మంలో నడుస్తున్నది. శ్రీ నానక్‌గారు సుల్తాన్‌పూర్ నగరంలో అక్కడి నవాబు దగ్గర మోదిఖానాలో ఉద్యోగం చేసేవారు. నగరానికి సుమారు అర్ధకిలోమీటరు దూరంలో బేయి నది ప్రవహించేది. ప్రతిరోజు శ్రీ నానక్ సాహెబ్‌గారు ఆ నదిలో స్నానం చేయడానికి పోయేవారు. పరమాత్మా మంచి ఆత్మలకీ ఎవరైతే దృఢ భక్తులుంటారో, వారికి లభిస్తారు. అధిక ప్రమాణంలు మీరు ఈ పుస్తకంలో చదువుతారు. ఆ విధానం అనుసారం పరమాత్మా శ్రీ నానక్ దేవ్ సాహెబ్ గారికి లభించిరి. వారికి తత్వజ్ఞానము చెప్పిరి, సత్య సాధనా ఏదైతే శాస్త్రానుకులమైనది, దాని జ్ఞానము చేయించిరి. శ్రీ నానక్‌దేవ్ గారి సంతృప్తి కోసం వారిని తనతోపాటు పైకి తన శాశ్వత స్థానము అనగా సచ్ఛుఖండంలోకి తీసుకొని పోయిరి. సర్వ బ్రహ్మాండాల భ్రమణం చేయించి యథార్థ భక్తివిధి చెప్పి "సనాతన్ భక్తి"ని మరల స్థాపన చేయాలి అను ఆదేశం ఇచ్చిరి. మూడు రోజుల తరువాత శ్రీ నానక్‌గారిని తిరిగి భూమిపై విడిచిపెట్టిరి. దాని తరువాత శ్రీ నానక్‌గారు హిందూ ధర్మంలో నడుస్తున్నటువంటి మనస్సుకు నచ్చిన ఆచరణని నిలిపివేసి గీతా (సప్తశ్లోకి గీతా) శాస్త్ర అనుసారం సాధనా యొక్క ప్రచారం చేసి యథార్థ భక్తి యొక్క ప్రచారం చేసిరి.

పరమాత్మ యొక్క సత్య సాధనా చేయడం కోసం మొట్టమొదట "గురు" ఉండుట అతి ఆవశక్యమైనది(తప్పనిసరి). దీని పాలన చేస్తునే శ్రీ నానక్‌గారు 'శిష్యులని' తయారు చేయుట ప్రారంభించిరి, స్వయం వారు గురువు పదవిపై విరాజమానమయ్యిరి. శ్రీ నానక్‌గారి శిష్యులని (పంజాబీ భాషలో) సిక్కులు అనేవారు. అందుచేత వారిది వేరే గుర్తింపు తయారైంది మరియు వర్తమానంలో ఆ అనుయాయుల సముహము ధర్మపు రూపమును తీసేసుకుంది. హిందువులు మరియు సిక్కులు పరస్పరం ధర్మపు నామంతో కొట్లాడుకుంటూ చనిపోతారు, ఇది వివేకం యొక్క లోపమే.

వివరణ :- భక్తి చేయండి, గురువును చేసుకొని. గురువు కూడ సమయపు గురువు అవ్వాలి ఎవరైతే తన ముఖ కమలం నుండి తత్వజ్ఞానము మరియు సాధనా విధానం చెబుతారు. గురువు శరీరం యొక్క నామం కాదు. ఆ శరీరంలోని ఏదైతే ఆత్మ కలదో, అది గురువు.

శరీరం ఐదు తత్వములది అయినా లేక ఎల్రక్టానిక్ (విడియో)ది అయినా, అది సమయపు గురువు అనబడుతుంది. హిందువులలో అధికముగా గురువు లేకుండానే తమ సంప్రదాయక సాధనా చేస్తారు. ఆ చెడిపోయిన రూపాన్నే శ్రీ నానక్‌గారు పరమాత్మా ప్రాప్త జ్ఞానముచేత సరి/బాగు చేసి ఉండిరి. వర్తమానంలో సిక్కులలో కూడ సమయ గురువు యొక్క లేమి ఉంది. సూక్ష్మవేదంలో చెప్పబడినది (సూక్ష్మవేదంలో ఏమి చెప్పబడినది, అది మీరు ఈ పుస్తకంలోనే తెలుసుకోండి) ఏమనంటే :-

రామ్-కృష్ణ సే కౌన్ బడా, ఉన్హోంనే నే భి గురు కిన్హ్।
తిన్ లోక్ కే వే ధని, గురు ఆగే ఆధీన్ ॥

భావార్థము :- ఏ హిందూ శ్రద్ధాలులు గురువు లేకుండా మనస్సుకు నచ్చిన ఆచరణ చేస్తారు, వారికి చెప్పబడినది ఏమనంటే మీరైతే శ్రీ రామ్ మరియు శ్రీ కృష్ణుడికంటే పెద్దగా ఎవరిని భావించరు. వారు మూడు లోకాల ధని అనగా యజమానులు అవుతూకూడ గురువు ధారణ చేసి భక్తి చేస్తుండేవారు మరియు తమ-తమ గురుదేవుల చరణాల్లో దండవత్(సాష్టాంగ) ప్రణామం చేసేవారు. (శ్రీ రామచంద్రుడి గురుదేవులు ఋషి వశిష్ఠగారు ఉండిరి మరియు శ్రీ కృష్ణుడిగారి గురువులు ఋషి దుర్వాసాగారు ఉండిరి. సందిపని ఋషిగారైతే అక్షర జ్ఞానము చేయించు అధ్యాపకులుండిరి. ఋషి దుర్వాసాగారు శ్రీ కృష్ణుడి ఆధ్యాత్మిక గురువులుండిరి.) మీ యొక్క పునాది ఏమిటి? మీరు గురువు లేకుండానే భక్తి చేసి కళ్యాణం కోరుకుంటున్నారా. సూక్ష్మవేదంలో మరల చెప్పినారు :-

కబీర్, గురు బిన్ మాలా ఫేరతే, గురు బిన్ దేతే దాన్ ।
గురు బిన్ దోనో నిష్ఫల్ హైం, ఛయే పుఛో వేద్ పురాణ్ ॥

ఈ పుస్తకంలో మీకు ఇంకా కూడ అనేక భక్తి గురువులు లభిస్తారు మరియు యథార్థ ఆధ్యాత్మిక జ్ఞానము మరియు సాధనా యొక్క సమాచారం కూడ తెలుస్తుంది. నేను ఆశిస్తున్నాను ఏమనంటే ఈ పుస్తకం మానవ (ఆత్మ)కళ్యాణం చేయిస్తుంది. నేను పరమేశ్వరుడిని ప్రార్థిస్తున్నా ఏమనంటే హే పరమాత్మా! నీ దాసుడి ఈ ప్రయత్నాన్ని సఫలం చేయండి. సర్వ ప్రాణులు మీ యొక్క పిల్లలే, మీ యొక్క ఆత్మలే. వీరికి యథార్థ భక్తి మార్గము అవగాహనలోకి వచ్చుగాకా మరియు మానవులందరూ తమ జీవనాన్ని ధన్యం చేసుకుందురుగాకా. విశ్వంలో శాంతి ఉండుగాకా.

" సత్ సాహేబ్ "

తేది :- 08-09-2012

లేఖకుడు
దాసన్ దాస్ రామపాల్ దాస్
పుత్ర/శిష్య స్వామి రామదేవానంద గారు
సతలోక ఆశ్రమం, బరవాలా
జి॥ హిసార్, హరియాణా (భారత్)

ఒక్క మాట...

జీవమే మన జాతి, మనది మానవ ధర్మం ।
హిందూ, ముస్లిం, సిక్కు, ఇసాయి, లేదు మరొక ధర్మం ॥

శ్రీమద్‌భగవత్ గీతా యొక్క జ్ఞానం ఏ సమయంలో అయితే (క్రీ.శ. **2012** కంటే సుమారు **5550** సంవత్సరాల పూర్వం) చెప్పబడినదో, ఆ సమయంలో ఏ ధర్మము లేకుండెను. హిందూ ధర్మం అనగా ఆది శంకరాచార్యులద్వారా నడిపించబడిన ఐదు దేవతల ఉపాసనా సంప్రదాయమును అనుసరించువారు హిందూవులుగా అనబడిరి. (వాస్తవంలో ఇది సనాతన పంథ్ లక్షల సంవత్సరాల నుండి నడుస్తు వస్తున్నది.) దాని (హిందూ ధర్మం) స్థాపనా ఆది(ప్రథమ) శంకరాచార్యులుగారు సం॥**2012** కంటే **2500** సం॥ల పూర్వం చేసిరి. ఆది శంకరాచార్యుల జననం యేసు మసీహ కంటే **508** సం॥ల పూర్వం అయి ఉండెను. ఏనిమిది సంవత్సరాల వయస్సులో ఆయనకీ ఉపనిషత్తుల జ్ఞానం అయినది. పదహారు సంవత్సరాల వయస్సులో ఆది శంకరాచార్యులు ఒక విరక్త సాధువు ద్వారా దీక్షని తీసుకొనిరి, సాధువు గుహలో ఉండేవారు. చాలా రోజులు బయటకు వచ్చేవారుకాదు. ఆ మహాత్మా ఆది శంకరాచార్యులకీ చెప్పినారు ఏమనంటే "జీవుడే బ్రహ్మ" అని. (అయమ్ ఆత్మా బ్రహ్మ) యొక్క పాఠంను బోదించిరి మరియు నాలుగు వేదాలలో ఈ ప్రమాణమే చెప్పిరి. ప్రజలు ఆది శంకరాచార్యులనీ అడిగిరి ఏమనంటే ఒకవేళ జీవుడే బ్రహ్మ అయితే పూజ యొక్క ఆవశక్యత ఏముంది? మీరు కూడ బ్రహ్మ, మేము కూడ బ్రహ్మ (బ్రహ్మ యొక్క అర్థం పరమాత్మా) ఈ ప్రశ్నచే ఆది శంకరాచార్యులు సందిగ్ధంలో పడిపోయా. ఆది శంకరాచార్యులు తన వివేకంతో అనిరి ఏమనంటే శ్రీ విష్ణువు, శ్రీ శంకరుల భక్తిని చేయండి.

తరువాత ఐదు దేవతల ఉపాసన విధానంను దృడపరిచిరి – **1.** శ్రీ బ్రహ్మగారు **2.** శ్రీ విష్ణువుగారు **3.** శ్రీ శివగారు **4.** శ్రీ దేవిగారు **5.** శ్రీ గణేష్‌గారు. కానీ మూల రూపంలో , ఇష్టమైన రూపంలో, తమోగుణ శంకరులనే భావించిరి. ఈ విధానం ఆది శంకరాచార్యులుగారు వారి **20** సంవత్సరాల ఆయువులో తయారుచేసిరి అనగా **488** సం॥ల క్రిస్తు పూర్వం హిందూ ధర్మం యొక్క స్థాపనా చేయబడినది. దాని ప్రచారం కోసం భారత దేశంలో నాలుగు దిశలలో ఒక్కోక్క శంకర మఠం స్థాపన చేసిరి. ఆది శంకరాచార్యులు **1.** గిరి సాధువులని తయారుచేసిరి,వారు పర్వతాలలో ఉండు జనులలో తమ ధర్మంను దృడపర్చుచుండిరి. **2.** పూరి సాధువులని తయారుచేసిరి, వారు గ్రామ-గ్రామానికీ వెళ్లి తమ ధర్మంను చెప్పి క్రియలని చేపించేవారు. **3.** సన్యాసి సాధువులని తయారుచేసిరి, వారు విరక్తులుగా ఉండి ప్రజలని ప్రభావితం చేసి తమతో పాటు జోడించేవారు. **4.** వానప్రస్థీ సాధువులని తయారుచేసిరి, వారు అడవులల్లో ఉండు జనులకీ తమ ఉద్దేశ్యంను వినిపించి వారిని తమతోపాటు కలుపుకొనేవారు. వేదాలలో (ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం మరియు అథర్వణవేదం) మరియు గీతా మరియు పురాణాలు, ఉపనిషత్తులని సత్‌జ్ఞానయుక్త పుస్తకములుగా భావించుచుండిరి, ఏవైతే నేటి వరకు హిందూ ధర్మపు భక్తజనులు ఈ ధార్మిక గ్రంథాలనే సత్యముగా భావిస్తారు. ఈ విధంగా హిందూ ధర్మ స్థాపన క్రి కంటే **488** సంవత్సరాల పూర్వం (సం॥ **2012** కంటే **2500** సం॥ల పూర్వం) అయినది. ఆది శంకరాచార్యులు **30** సంవత్సరాల వయస్సులో అసాధ్యరోగంచే శరీరం త్యాగంచేసి భగవాన్ శంకరులలోకంలోకి వెళ్లిపోయిరి ఎందుకంటే వారు శంకర్ భగవానుల ఉపాసకులుగా ఉండిరి, వారి లోకం నుండియే ఈ ధర్మంను స్థాపింపచేయదానికీ వచ్చినట్లు భావింపబడుతారు. ఆ

సమయంలో బౌద్ధ ధర్మం వేగంగా విస్తరించుచుండేను. దానిని వారు భారతదేశంలో విస్తరించకుండా ఆపి ఉండిరి. ఒకవేళ బౌద్ధ ధర్మం విస్తరించి ఉంటే చైనా దేశం మాదిరిగా భారతీయులు కూడ నాస్తికులుగా అయ్యేవారు.

2. క్రైస్తవ ధర్మ స్థాపనా :- శ్రీ ఇషా మసీహ(యేసు క్రీస్తు) ద్వారా ఇసాయి=క్రైస్తవ ధర్మపు స్థాపన జరిగినది. యేసుగారు 32 సంవత్సరాల వయస్సు ఉన్నపుడు, వారిని శిలువపై మొలలతో బంధించి విరోధి ధర్మ గురువులు గవర్నర్‌పై ఒత్తిడిని పెంచి చంపింపచేసి ఉండిరి.

యేసుగారికి ఆ ప్రభువే "ఇంజిల్" అను పేరుకల గ్రంథంను ఇచ్చి దించి ఉండిరి, ఏవరైతే గీతా మరియు వేదాల జ్ఞానంను ఇచ్చి ఉండిరి. "ఇంజిల్" పుస్తకంలో భిన్నమైన జ్ఞానము లేదు ఎందుకంటే ఆధ్యాత్మిక జ్ఞానం అయితే ముందే గీతా, వేదాలలో చెప్పిబడి యుండేను. అది వేరే ధర్మ విశేషంకోసం లేకుండేను. ఆ గీతా మరియు వేదాల సంబందిత జ్ఞానము మానవ మాత్రుల కోసం ఉంది. యేసుగారి సుమారు ఆరువందల సంవత్సరాల తరువాత హజరత్ ముహమ్మద్‌గారు ఇస్లాం ధర్మ స్థాపన చేసిరి. ముహమ్మద్‌గారికి పవిత్ర "ఖురాన్ షరీఫ్" గ్రంథం ఆ బ్రహ్మయే ఇచ్చిరి. ఇందులోను భక్తి విధానం సంపూర్ణముగా లేదు, సాంకేతికముగా ఉంది ఎందుకంటే భక్తి యొక్క జ్ఞానము వేదాలలో, గీతాలో చెప్పబడి ఉండెను. ఇందువలన ఖురాన్ షరీఫ్ గ్రంథంలో మరల చెప్పు ఆవశకృత లేకుండేను. గీతా అధ్యాయం 4 శ్లోకం 34లో, యజుర్వేదం అధ్యాయం 40 మంత్రం 10లో చెప్పబడినది ఏమిటంటే పూర్ణ పరమాత్మా ఎవరైతే సర్వ సృష్టిని రచించిరో, వారి విషయంలో తత్వదర్శి సంత్‌ని అడగండి, వారు సరియైన జ్ఞానము మరియు భక్తివిధానంను తెలియజేస్తారు. ఏ సంత్ అయితే పూర్ణ పరమాత్మా యొక్క జ్ఞానమును తెలిసినవారో, వారు సత్య సాధనని కూడ తెలిసినవారు.

బైబిల్ గ్రంథపు జ్ఞానము కూడ గీతా జ్ఞానధాతాయే ఇచ్చియుండిరి, (బైబిల్ గ్రంథం మూడు పుస్తకముల సంగ్రహం - 1. జబూర్, 2. తౌరత్, 3. ఇంజిల్) బైబిల్ గ్రంథం యొక్క ఉత్పత్తి గ్రంథ ప్రారంభంలో రాసి ఉంది ఏమనంటే పరమేశ్వరుడు మనుష్యులని తన రూపం అనగా స్వరూపముగా ఉత్పన్నం చేసినారు, నర-నారీలుగాచేసి ఉత్పన్నం చేసిరి. ఆరు రోజుల్లో సృష్టి రచనా చేసి పరమేశ్వరులు 7వ రోజుల విశ్రాంతిని తీసుకొనిరి.

ఖురాన్ షరీఫ్ :- పుస్తకం ఖురాన్ షరీఫ్‌లో సురతి ఫుర్కాని సంఖ్య 25 ఆయత్ సంఖ్య 52 నుండి 59లో చెప్పబడినది ఏమనంటే అల్లాహ్ కబీర్ ఆరు రోజులలో సృష్టిని రచించిరి, తరువాత పైన ఆకాశంలోని సింహాసనంపై విరాజితులైరి. ఆ పరమేశ్వరుడి గురించి బాహఖబర్ అనగా తత్వదర్శి సంత్‌ని అడగండి. ఖురాన్‌లోని ఈ లేఖద్వారా స్పష్టం అవుచున్నది ఏమిటంటే ఖురాన్ షరీఫ్ యొక్క జ్ఞానధాతా కూడ ఆ పూర్ణ పరమాత్మా అనగా అల్లాహు అకబర్ (అల్లాహు కబీర్) గారి విషయంలో పూర్తి జ్ఞానమును కలిగిలేరు.

ఖురాన్ షరీఫ్ సురతి 42 ఆయత్ 1లో ఆ మూడు మంత్రంల సాంకేతిక జ్ఞానము ఉంది ఏదైతే గీతా అధ్యాయం 17 శ్లోకం 23లో ఉంది. చెప్పబడినది ఏమనంటే బ్రహ్మణ: అనగా సచ్చిదానంద ఘన బ్రహ్మ యొక్క భక్తి కోసం "ఓం-తత్-సత్" మూడు నామముల స్మరణ చేయండి.

ఖురాన్ షరీఫ్‌లో సురతి 42 ప్రథమ ఆయత్‌లో వీటినే సాంకేతికంగా ఈ విధంగా రాసినారు :- "ఐన్-సీన్-కాఫ్"

"ఐన్" హింది యొక్క "అ" అక్షరం ఉంది దాని సంకేతం ఓం వైపు ఉంది. ఐన్ యొక్క

భావార్థం ఓమ్‌తో ఉంది, సీన్ = స అనగా ఏదైతే గీతా అధ్యాయం 17 శ్లోకం 23లో రెండవ తత్ మంత్రం ఉంది, దాని వాస్తవిక మంత్రమేదైతే ఉందో, దాని మొదటి అక్షరం "స" ఉంది, ఈ ఓమ్ + సీన్ లేదా తత్ కలిపి సత్‌నామం రెండు మంత్రంలది అవుతుంది మరియు ఖురాన్ షరీఫ్‌లో ఏదైతే మూడవ మంత్రం "కాఫ్" = "క" ఉందో, ఏదైతే గీతా అధ్యాయం 17 శ్లోకం 23లో రాసిన మూడు మంత్రంలలో చివరి "సత్" మంత్రం ఉంది. (ఎలాఐతే గురు ముఖిలో క ని కకా, ఖ ని ఖకా మరియు గ ని గగా, ఊ ని ఊడా, ఈని ఇడా అంటారు మరియు రాస్తారు. ఈవిధంగానే ఖురాన్‌లో అ, స, క ని రాసినారు.)

"స" మంత్రం సాంకేతికమైనది కానీ వాస్తవిక ఏదైతే నామం ఉందో, దాని మొదటి అక్షరం "క" ఉంది, (అది "కరీమ్" ఉంది) దానిని సార్‌నామం కూడ అంటారు. ఏ భక్తులైతే నా ద్వారా (సంత్‌రామపాల్ దాస్) మూడు మంత్రముల ఉపదేశంను పొందియున్నారో, వారు ఆ రెండు సాంకేతిక మంత్రంల వాస్తవిక నామంను తెలిసికొనియున్నారు.

" అన్ని గ్రంథాల్లోకల సమానత్వం"

బైబిల్ గ్రంథంలోని ఉత్పత్తి గ్రంథంలో ఇదికూడ చెప్పబడినది ఏమనంటే "ఎప్పుడైతే ఆదమ్‌గారు మరియు వారి ధర్మపత్ని 'హవ్వా' తోటలోని మధ్యనకల వృక్షముల ఫలములు తినినారో వారికి మంచి-చెడు జ్ఞానము అయింది. సాయంత్ర సమయంలో ప్రభు తోటలో తిరగడానికి వచ్చిరో వారికి తెలిసింది ఏమనంటే ఆదమ్ మరియు హవ్వాగారు మంచి-చెడు జ్ఞానము చేయించు వృక్షపు ఫలములను తినినారని, ఆ ప్రభువు అనిరి ఏమనంటే "మంచి-చెడు" యొక్క జ్ఞానము అవడంచేత ఆదమ్ మరియు అతని భార్య మాలో ఒక్కరుగా సమానంగా అయ్యిరి. ఎప్పుడైనా ఇలా జరిగితే ఏలాఅంటే వీరు ఆ అమర వృక్షపు ఫలములు తిని అమరులు (మరణంలేనివారిగా) అయితే (ఎలా?). ఇందువలనే ఆదమ్ మరియు వారి భార్యని స్వర్గంలోని తోటలోంచి తీసేసి పృథ్విపై విడిచిపెట్టిరి." (లేఖ సమాప్తం)

వివరచన :- దీనివలన సిద్ధిస్తున్నది ఏమిటంటే "ప్రభువులు ఒకరికంటే ఎక్కువ ఉన్నారని" ఎందుకంటే ప్రభు పైన చెప్పినారు ఏమనంటే వీరు మంచి-చెడు జ్ఞానము అవడంచేత మాలో ఒక్కరిగా సమానులుగా అయినారు. తరువాత బైబిల్ గ్రంథంలో చెప్పినారు ఏమనంటే "అబ్రాహిమ్" మామరే అనే వృక్షముల కింద కూర్చుని ఉండినారు. ఆయనికి ముగ్గురు ప్రభువులు కన్పించినారు, వారికి అన్నం తినిపించినారు, దండవత్ ప్రణామం చేసి ఆశీర్వాదం తీసుకొనిరి. దీనివలన సిద్ధిస్తున్నది ఏమిటంటే బైబిల్‌లో ముగ్గురు ప్రభులు భావింపబడినారని.

ముస్లిం ధర్మంలో "చార్ యారి" (= నలుగురు స్నేహితులు)గా భావింపబడినారు, వారు బాలుడి రూపంలో ఉంటారు, సూక్ష్మవేదంలో అనగా తత్వజ్ఞానలో చెప్పబడినది ఏమనంటే:-

వహి సనక్ సనన్దనా, వహి చార్ యారి । తత్వజ్ఞాన్ జానే బినా, బిగడీ బాత్ సారి ॥

భావార్థము :- హిందూ ధర్మంలో ఏవరైతే సనక, సనన్దన్, సనాతన్ మరియు సన్తకుమార్ బాలుడి రూపంలో ఉంటారో, వారు బ్రహ్మగారి(చతుర్ముఖి) మానస పుత్రులు. ముస్లిం ధర్మంలో వారినే "చార్ యారి" నలుగురు బాల్య మిత్రులు అంటారు.

తరువాత సూక్ష్మవేదంలో చెప్పినారు ఏమనంటే :-

వహి మోహమ్మద్ వహి మహాదేవ్, వహి ఆదమ్ వహి బ్రహ్మ ।
దాస్ గరీబ్ దుసరా కోయి నంహి, దేఖ్ ఆపనే ఘరమా ॥

భావార్థము:- ముస్లిం ధర్మం యొక్క ప్రవక్త హజరత్ ముహమ్మద్‌గారు భగవాన్ శివుల లోకం నుండి వచ్చిరి, పుణ్యాత్మా ఉండిరి, ఒక గుహయందు కూర్చుని సంప్రదాయక సాధన చేస్తుండేవారు. శివుడి ఒక గణం, ఏదైతే పదకొండు రుద్రములలో ఒకటి, హజరత్ ముహమ్మద్‌గారిని ఆ గుహలో కలిసినది. వారి భాషలోనే(అరబీ భాషా) కాల్ ప్రభువు అనగా బ్రహ్మ యొక్క సందేశమును వినిపించిరి. ఆ రుద్రుడినే ముస్లింలు జబరిల్ పరిస్థా(దేవదూత) అంటారు, ఆయనను నైతిక దేవదూతగా భావిస్తారు.

భావార్థము ఏమిటంటే హజరత్ ముహమ్మద్‌గారు కూడ శివ కుమారులే. ముస్లిం ధర్మపు పవిత్ర తీర్థ స్థలమైన "కాబా"లో భగవాన్ శంకరుల లింగపు ఆకారంలోని రాయి ఉంది, దానికి ముసలమాన్ శ్రద్ధాలులు సిజదా అనగా ప్రణామం చేస్తారు.

<u>2. ఆదమ్ బాబా :-</u> పురాణాలలో మరియు జైన్ ధర్మ గ్రంథాల్లో ప్రసంగం వస్తుంది అది ఈవిధంగా ఉంది:- ఋషభదేవ్‌గారు రాజా నాభిరాజ్‌గారి కుమారులుండిరి. నాభిరాజ్‌గారు అయోధ్య రాజుగా ఉండిరి. ఋషభదేవ్‌గారికి వంద పుత్రులు మరియు ఒక పుత్రిక ఉండేను. ఒక రోజు పరమేశ్వరులు ఒక సంత్ రూపంలో ఋషభదేవ్‌గారికి కలిసిరి, వారికి భక్తి చేయు ప్రేరణని ఇచ్చిరి, జ్ఞానము వినిపించిరి ఏమనంటే మానవ జీవనంలో ఒకవేళ శాస్త్రవిధి అనుసారం సాధన చేయనట్లయితే మానవ జీవనం వ్యర్థమైపోతుంది. వర్తమానంలో ఏదైతే మానవుడికి ప్రాప్తించబడిఉందో, అది జన్మ-జన్మలనుండి చేసిన పుణ్య మరియు పాపముల ఫలితమే. మీరు రాజు అయినారు అది మీ పూర్వపు శుభ కర్మ ఫలము. ఒకవేళ వర్తమానంలో భక్తి చేయకపోతే మీరు భక్తి శక్తిహీనులై మరియు పుణ్యహీనులై నరకంలో పడుతారు మరియు తరువాత వేరే ప్రాణుల శరీరంలో కష్టములని అనుభవిస్తారు.(ఎలాఐతే వర్తమానంలో ఇన్వర్టర్ యొక్క బ్యాటరీ ఛార్జింగ్ చేసినారు మరియు ఛార్జర్ తీసేసినారు. తరువాత కూడ ఆ బ్యాటరీ కూడ పనిచేస్తున్నది, ఇన్వర్టర్‌చే ప్యాన్ కూడ నడుస్తున్నది, బల్బు-ట్యూబ్ కూగ వెలుగుచున్నది. ఒకవేళ ఛార్జర్ పెట్టి మరల ఛార్జింగ్ చేయనట్లయితే కొంత సమయం తరువాత ఇన్వర్టర్ అన్ని పనులని వదిలేస్తుంది, ప్యాన్ నడవదు, బల్బు-ట్యూబ్ వెలుగదు. ఈవిధంగానే మానవ శరీరం ఒక ఇన్వర్టర్. శాస్త్ర అనుకూలమైన భక్తి ఛార్జర్, పరమాత్మా యొక్క శక్తిచే (విద్యుత్‌చే) మానవ శరీరం మరల ఛార్జింగ్ అవుతుంది అనగా భక్తి శక్తియొక్క ధనవంతుడు మరియు పుణ్యవంతుడైపోతాడు.

ఈ జ్ఞానము ఆ ఋషి/సంత్ రూపంలో ప్రకటిత పరమాత్మా యొక్క ముఖ కమలంనుండి విని ఋషదేవ్‌గారు భక్తిచేయాలని ఖచ్చితమైన మనస్సును చేసుకొనిరి. ఋషదేవ్‌గారు ఋషిగారి నామంను తెలియకోరగా ఋషిగారు తన పేరుని "కవి దేవ్" అనగా కవిర్దేవ్ అని చెప్పినారు. మరియు ఇది కూడ అనిరి ఏమనంటే నేను స్వయం పూర్ణ పరమాత్మని అని. నా నామం నాలుగు వేదాల్లో "కవిర్దేవ్" అని వ్రాసిఉంది, నేనే పరమ అక్షర బ్రహ్మను.

సూక్ష్మవేదంలో వ్రాసి ఉంది :-

ఋషభ్ దేవ్ కే ఆయియా, కబీ నామే కరతార్ ।
నౌ యోగేశ్వర్ కో సమఝాయియా, జనక్ విదేహ్ ఉద్ధార్ ॥

భావార్థము: ఋషభదేవ్‌గారికి "కబీ" నామంతో పరమాత్మా కలిసిరి, వారికి భక్తి యొక్క ప్రేరణని ఇచ్చిరి. ఆ పరమాత్మనే తొమ్మిది యోగిశ్వరులకీ మరియు రాజా జనకుడికి వివరించి వారి ఉద్ధరణకోసం భక్తి చేయు ప్రేరణని ఇచ్చిరి. ఋషభదేవ్‌గారికి ఈ మాట రుచించలేదు ఏమనంటే ఈ కవిర్దేవ్ ఋషియే ప్రభువు అని, కానీ భక్తి యొక్క దృడ మనస్సు చేసుకొనిరి. ఒక

తపస్వీ ఋషినుండి దీక్ష తీసుకొని ఓం నామ జపం మరియు హఠయోగం చేసిరి. ఋషదేవ్‌గారి పెద్ద పుత్రుడు "భరత్" ఉండేను, భరత్ యొక్క పుత్రుడు మారిచి ఉండేను. ఋషభదేవ్‌గారు మొదట ఒక సంవత్సరం వరకి నిరాహారముగా ఉండి తపస్సు చేసినారు. తరువాత ఒక వేయ్యి సంవత్సరాలవరకి ఘోర తపస్సు చేసినారు. తపస్సు సమాప్తం చేసి తన మనమడు అనగా భరతుడి పుత్రుడు మారిచికీ ప్రథమ ధర్మదేశనా (దీక్ష) ఇచ్చిరి. ఈ మారిచి ఆత్మయే 24వ తీర్థకారుదు మహావీర్ జైనుగారిది ఉండేను. ఋషభదేవ్‌గారు జైన్ ధర్మంను నడిపించలేదు, ఇదైతే శ్రీ మహావీర్ జైనుగారి ద్వారా నడిపించబడినది. శ్రీ మహావీర్‌గారు ఏ ధర్మపు స్థాపన కూడ చేయలేకుండిరి. కేవలం తన అనుభవాన్ని తన అనుసరులకీ చెప్పియుండిరి. అది ఒక భక్తి చేయువారి భక్త సముదాయము. ఋషభదేవ్‌గారు "ఓమ్" నామ జపము ఓంకార్ అంటూ చేస్తు ఉండేవారు. దానినే వర్తమానంలో మార్పు చేసి "ణోంకార్" మంత్రమని జైనులు చెబుతారు, దీని జపమే చేస్తారు, దీనినే ఓంకార్ మరియు ఓం కూడ అంటారు.

మనం మన ప్రసంగానికి వద్దాము. జైన్ ధర్మ గ్రంథం మరియు జైన్ ధర్మ అనుసరుల ద్వారా లిఖిత పుస్తకము "ఆవో జైన్ ధర్మ కో జానే" లో రాసి ఉంది ఏమనంటే ఋషభదేవ్‌గారి (జైనులు వారినే ఆదినాథులని అంటారు) జీవుడే బాబా ఆదమ్ రూపంలో జన్మించినారని. ఇపుడు అదే సూక్ష్మవేద వాణియొక్క సరళార్థము చేస్తాను :-

వహి ముహమ్మద్ వహి మహాదేవ్, వహి ఆదమ్ వహి బ్రహ్మా।
దాస్ గరీబ్ దుసరా కోయి నహి, దేఖ్ ఆపనే ఘరమా ॥

బాబా ఆదమ్‌గారు భగవాన్ బ్రహ్మాగారి లోకంనుండి వచ్చియుండిరి ఎందుకంటే మానవ జన్మలో చేయబడిన సాధన అనుసారంగా ప్రాణి, భక్తి అనుసారంగా పైన ముగ్గురు దేవతల లోకంలోకి పదే-పదే వెళ్లుతాడు, తన పుణ్యములు క్షీణించిన పిదప మరల పృథ్విపై సంస్కారవశముగా జన్మని పొందుతాడు.

సంత్ గరీబదాస్‌గారికి (గ్రామం-ఛూడానీ, జిలా-జజ్జర్, హరియాణా ప్రాంతం) స్వయముగా ఆ పరమాత్మయే కలిసిరి ఏవరైతే ఋషభదేవ్‌గారికి కలిసియుండిరి. సంత్ గరీబదాస్‌గారు పరమేశ్వరులతోపాటు పైకి వెళ్లి తన కళ్లతో సర్వ వ్యవస్థని చూసియుండిరి. తరువాత చెప్పిరి ఏమనంటే ఆదమ్‌గారు బ్రహ్మాగారి(చతుర్ముఖి) లోకంనుండి వచ్చియుండిరని, బ్రహ్మా అవతారమని. ముహమ్మద్‌గారు తమోగుణ శివుడి అవతారముగా ఉండిరి. ప్రియ పాఠకులారా! అవతారములు రెండు విధాలుగా ఉంటాయి. 1. స్వయముగా ఆ ప్రభువు అవతారం ఎత్తుతాడు ఎలాఐతే శ్రీరామ్, శ్రీ కృష్ణ మొదలగు రూపాలలో స్వయం శ్రీ విష్ణువుగారు అవతారం ధరించి వచ్చిరి. కానీ కపిల ఋషిగారు, పరశురామ్‌గారు కూడ విష్ణువుగారి అవతారాలలో లెక్కించబడుతారు. వీరు స్వయం విష్ణువుగారు కాకుండిరి, విష్ణు లోకంనుండి వచ్చిన దేవాత్మాలు ఉండిరి. వారి వద్ద కొంత శక్తి విష్ణువుగారిది ఉండింది ఎందుకంటే వారు ఆయనద్వారానే పంపించబడి ఉండిరి. ఈవిధంగా హజరత్ ముహమ్మద్‌గారు శ్రీ శివగారి(లోకంనుండి వచ్చిన దేవ ఆత్మా) అవతారం ఉండిరి మరియు బాబా ఆదమ్‌గారు శ్రీబ్రహ్మాగారి (లోకంనుండి వచ్చిన దేవాత్మా) అవతారముండిరి. ఈవిధంగా యేసు మసీహగారు శ్రీ విష్ణువుగారి(లోకంనుండి వచ్చిన దేవాత్మా) అవతారముండిరి. క్రైస్తవ శ్రద్ధాలులు కూడ యేసుగారిని ప్రభువు పుత్రులుగా భావిస్తారు(దైవ కుమారుడు), ప్రభువు కాదు.

సంత్ గరీబదాస్‌గారు చెప్పినారు ఏమనంటే ఒకవేళ మీకు నా మాటపై విశ్వాసం

కాకుండినచో నా ద్వారా చెప్పబడిన శాస్త్రవిధి అనుసారం భక్తి-సాధనచేసి మీ ఇంట్లో అనగా మీ మానవ శరీరంలో మీ కళ్లతో చూసుకోండి.

భావార్థము ఏమిటంటే:- శరీరం యొక్క రచనా సర్వ ధర్మముల మనుష్యులది ఒకేవిధంగా ఉంది. తత్వజ్ఞానం లేని కారణంచేత మనం ధర్మాల్లోకి పంచబడినాము. సంత్ గరీబదాస్‌గారు చెప్పినారు ఏమనంటే మానవ శరీరంలో పరమేశ్వరులు వేరు-వేరు అంగములని చేసియున్నారు, వెన్నెముక అనగా Back Bone (Spine) లోపలి వైపు (కంఠం వరకు) ఐదు కమల చక్రములు కలవు. కృపతో చూడండి ఈ చిత్రము :-

1. మూల చక్రము :- ఈ చక్రము వెన్నెముక చివరిలో ఒక ఇంచు పైన పిరదుల దగ్గర ఉంది. దీని దేవత శ్రీ గణేషుడు. ఈ కమలంకు నాలుగు దళములు(రెక్కలు) కలవు.

2. స్వాద్ చక్రము :- ఇది మూల కమలంకు రెండు ఇంచులు పైన వెన్నెముక లోపలివైపు అంటి ఉంది. దీని దేవత శ్రీ బ్రహ్మాగారు మరియు వారి ధర్మపత్ని సావిత్రిగారు. ఈ కమంలకు ఆరు దళములు కలవు.



3. నాభి కమల చక్రము :- ఇది నాభి ఎదుట అదే వెన్నెముకతో పాటు అంటిఉంది. దీని దేవత శ్రీ విష్ణువుగారు మరియు వారి ధర్మపత్ని లక్ష్మీగారు. ఈ కమలంకు ఎనిమిది దళములు కలవు.

4. హృదయ కమల చక్రము :- ఈ కమలం ఛాతీపైకల రెండు స్తనముల మధ్యన వెన్నెముకతోపాటు అంటుకొని ఉంది. దీని దేవత శ్రీ శివుడు మరియు వారి ధర్మపత్ని పార్వతీగారు. ఈ కమలంకు పన్నెండు దళములు కలవు.

5. కంఠ కమలము :- ఈ కమలము ఛాతీ ఎముకలకీ పైన ఎక్కడినుండైతే మెడ ప్రారంభమవుతుందో, దాని వెనుకాల వెన్నెముకతోపాటు చివరిలో ఉంటుంది. దీని దేవత శ్రీ దేవి అనగా దుర్గాదేవిగారు. ఈ కమంలకు పదహారు దళములు(రెక్కలు) కలవు. మిగిలిన కమల చక్రములు పైన కలవు.

6. సంగమ కమలం లేదా ఆరవ కమలం :- ఈ కమలం సుష్మనా పైనకల ద్వారముపై ఉంది. దీనికి మూడు దళములు కలవు. ఇందులో సరస్వతీ రూపంలో దేవి దుర్గా నివాసం ఉంటుంది. ఒక దళలములో దేవి దుర్గా సరస్వతీ రూపంలో ఉంటుంది. ఒక దళములో 72 కోట్ల ఊర్వశిలు (అందమైన దేవకన్యలు) ఉంటారు, వారు పైకి వెళ్లు భక్తులనీ తమ వలలోకి

ఇరుకించుకుంటారు. రెండవ దళములో సుందరమైన యువకులు ఉంటారు, వారు భక్తురాళ్లని ఆకర్షింపచేసుకొని కాల్‌వలలో ఉంచుతారు. కాల్ కూడ వేరే రూపంలో ఈ యువకుల కెప్టెన్ అయి ఉంటాడు. మూడవ దళములో స్వయం పరమాత్మయే అన్య రూపంలో ఉంటారు. తన భక్తులని వారి వల/చెర నుండి ముక్తులుగా చేస్తారు. జ్ఞానం వినిపించి జాగ్రత్తపరుస్తారు.

7. త్రికుటి కమల చక్రము :- ఇది కనుబొమ్మల మధ్యలో తల వెనుకభాగాన మిగత కమలముల వరుసలోనే పైన కలదు. దీని దేవత సత్‌గురు రూపంలో పరమేశ్వరులే. ఈ కమలంయందు రెండు దళములు కలవు. ఒకటి తెల్లని (వర్ణం) రంగుది, రెండవది నల్లని రంగుకల దళములు కలవు. తెల్లని దళములో సత్‌గురు రూపంలో సత్‌పురుషుడి నివాసం ఉంటుంది. నల్లని దళములో నకలీ సత్‌గురు రూపంలో కాల్ నిరంజన్ నివాసం ఉంటుంది.

8. సహస్ర కమల చక్రము :- ఈ కమలము తల మధ్యభాగం నుండి రెండు ఇంచుల కింద అన్య కమలముల వరుసలోనే ఉంటుంది. హిందూ ధర్మపు వ్యక్తులు తలపై చిన్న పిలక ఉంచుకొనేవారు, ఇప్పటికి కూడ కొందరు ఉంచుకుంటారు. దాని కిందనే సహస్ర కమల దళము ఉన్నది. దీని దేవత బ్రహ్మ, వీరిని క్షర పురుషుడని కూడ అంటారు, ఎవరైతే గీతా మరియు వేదాల జ్ఞానమును చెప్పినారు. ఈ కమలంయందు వెయ్యి దళములు కలవు. వీటిని కాల్ బ్రహ్మ ప్రకాశంతో నింపి ఉంచినాడు, స్వయం ఈ కమల చక్రంలోనే దూరంగా ఉంటాడు. ఆయన స్వయంగా కనిపించడు, కేవలం దళములు ప్రకాశిస్తు కనిపిస్తాయి.

(అష్ట కమల దళము :- ఈ కమలం యొక్క దేవత అక్షర పురుషులే, ఈయన్ని పరబ్రహ్మ కూడ అంటారు, దీనికి ఎనిమిది దళములు కలవు. దీని స్థితిని చెప్పను ఎందుకంటే నకలి గురువులు కూడ దీనిని తెలుసుకొని ప్రజలని భ్రమింపచేస్తారు)

9. సంఖ కమల దళము :- ఈ కమలంలో పూర్ణ బ్రహ్మ అనగా పరమ అక్షర బ్రహ్మ యొక్క నివాసం ఉంది. దీని సంఖ దళములు కలవు. దీని స్థితి కూడ చెప్పను, కారణం పైన చెప్పబడినది.

(చిత్రములో చూపించబడినది. ఇందులో ఆరవ కమలం మరియు తొమ్మిదవ కమలం చూపించలేదు. కారణం ఏమిటంటే విద్యార్థులకీ మెల్ల-మెల్లగా జ్ఞానవృద్ధి అవుతుంది. కమలములది నిగూడ రహస్యము. ఇది కబీర్ సాగర్ యొక్క సారాంశములో రాసి ఉంది.)

శరీరంలో ఈ కమలాలు ఏలా పనిచేస్తాయంటే, ఎలాఐతే టెలివిజన్‌లో ఛానెల్స్ ఉంటాయి. ఆ ఛానెల్లలో ఏ ఛానెల్‌నైతే పెడుతారో, దానిపై కార్యక్రమములు కనిపించబడుతాయి. ఆ కార్యక్రమమైతే నడుస్తున్నది స్టూడియోలో, కనిపించుచున్నదైతే టి.వి.లో. ఈవిధంగా ప్రతిఒక్క కమలం యొక్క పనితనం/కార్యక్రమం ఉంది. ఈ కమలంని నడిపింపచేయు మంత్రములు కలవు, వాటిని ఈ దాసుడు (సంత్ రామ్‌పాల్‌దాస్) జపం చేయుటకు ఇస్తాడు. మొదటసారి దీక్ష ఈ కమలములని వికసింపచేయునది ఇవ్వబడుతుంది. మంత్ర శక్తిచే సర్వ కమలంలు On (ప్రారంభమవుతాయి) అవుతాయి, తరువాత సాధకుడు తన శరీరంలో కల ఛానెల్స్‌లో ఆ దేవుల్ల ధామంలనీ చూడగలుగుతాడు, అక్కడినుండి సర్వ దృశ్యమును చూడగలుగుతాడు. ఇందువలన గరీబ్‌దాస్‌గారు చెప్పినారు ఏమనంటే మీరు మీ శరీరపు ఛానెల్లని On (ప్రారంభం) చేసుకొని స్వయముగ చూసుకోండి ఏమిటంటే ఆదమ్‌గారు మీకు బ్రహ్మలోకంనుండి వచ్చినట్లు కనిపించుతారు ఎందుకంటే అక్కడ రికార్డు/నమోదు అంతయు కల్పించబడియున్నది. ఎలాఐతే వర్తమానంలో You Tube ఉందో, ఆ విధంగానే ప్రతిఒక్క దేవ లోకంలో మీరు పూర్వపు గడిచిన ఏ ఘటననైనా

చూడాలనుకుంటే మీరు చూడగలుగుతారు.

ఈవిధంగా హజరత్ ముహమ్మద్‌గారు మీకు శివగారి లోకంనుండి వచ్చినట్లు కన్పిస్తారు. ఈవిధంగానే యేసుగారు కూడ శ్రీ విష్ణువుగారి లోకంనుండి వచ్చినట్లు మీకు కన్పిస్తారు.

"మక్కా మహాదేవుడి మందిరమే"

భాయిబాలే జన్మ సాఖిలో ప్రమాణం ఉంది :-

"సాఖి మదీనే కీ చలీ" హింది పుస్తకం పేజి **262** పై శ్రీ నానక్‌గారు నాలుగు ఇమాముల ప్రశ్నకీ సమాధానమిస్తూ అనిరి ఏమనంటే :-

ఆఖే నానక్ షాహ్ సచ్చ, సుణ్ హెూ చార్ ఇమామ్ ।
మక్కా హై మహాదేవ కా, బ్రాహ్మణ్ సన్ సుల్‌తాన్ ॥

ఇక మిముల్ని మన ఉద్దేశ్యంవైపు తీసుకెళ్తాను. మీకు స్పష్టం చేయదల్చాను ఏమిటంటే ఏ యథార్థ ఆధ్యాత్మిక జ్ఞానమైతే సూక్ష్మవేదం, గీతా మరియు నాలుగు వేదాల్లో ఉందో, అది పురాణాల్లో లేదు, ఖురాన్ షరీఫ్‌లో లేదు, బైబిల్‌లో లేదు, ఆరు శాస్త్రములు మరియు పదకొండు ఉపనిషత్తుల్లో లేదు. ఉదహరణ:- పదవ తరగతి వరకుకల విషయసూచిలో తప్పులు లేవు, కానీ అందులో B.A. మరియు M.A. లో ఉండు జ్ఞానము లేదు. ఆ విషయసూచి తప్పు కాదు, కానీ సంపూర్ణముగా లేదు. అర్థంచేసుకొనుటకు ఈమాత్రము సరిపోతుంది.

వేరే ఉదహరణలు:- గీతా అధ్యాయం **2** శ్లోకం **46**లో చెప్పబడినది ఏమనంటే హే అర్జున్! పెద్ద జలాశయం ప్రాప్తించిన పిదప చిన్న జలాశయం (చెరువు, కుంట)లో ఎంతైతే ఆస్థా (శ్రద్ద)ఉండిపోతుందో, ఆవిధముగానే పూర్ణ పరమాత్మా యొక్క జ్ఞానము అయిన పిదప వేరే జ్ఞానము మరియు భగవానులలో అలానే ఆస్థా(శ్రద్ద) ఉండిపోతుంది.

ఏ సమయంలోనైతే గీతా జ్ఞానము చెప్పబడియుండేనో, ఆ సమయంలో సర్వ మానవులు జలాశయముల దగ్గరలోనే నివసించేవారు, వర్షాలు పడేవి, చెరువులు నిండేవి. సంవత్సరం మొత్తము ఆ జలాశయంనుండే మానవులు స్వయంగా నీళ్లు త్రాగేవారు, పశువులకీ కూడ అవే త్రాగించేవారు. దానిని రెండు భాగాలుగా చేసుకొనేవారు. ఒకవేళ ఒక సంవత్సరం వర్షాలు పడకుంటే చిన్న జలాశయంపై ఆధారిత వ్యక్తులకీ సంకటం అయ్యేది, హాహాకారము ప్రారంభమయ్యేది.

సరస్సు చాలా పెద్ద లోతైన నీటిని కలిగి ఉంటుంది, అందులోని నీరు **10** సంవత్సరాలు వర్షాలు లేకపోయిన సమాప్తం కాదు. ఒకవేళ ఏదైన వ్యక్తికీ సరస్సు బాపతు జలాశయం లభించినట్లయితే అతను తక్షణమే చిన్న జలాశయమును విడిచి ఆ సరస్సు ఒడ్డుకు వెళ్లి నివసించేవాడు. ఈవిధంగానే మీరును ఈ పవిత్ర పుస్తకం "గీతా నీ జ్ఞాన అమృతం" లో ఆ సరస్సులాంటి జలమును కలిగి ఉంది. అతిశీఘ్రంగా వచ్చి నివసించండి మరియు మీ మానవ జీవనంను సుఖమయం చేసుకోండి. కృపతో తాగండి ఈ జ్ఞాన అమృతమును మరియు అమరులవ్వండి.

హిందూవులంటారు ఏమనంటే ముస్లింలు సర్వ వ్యతిరేక సాధన చేస్తారు. మేము ఉదయం అవగానే సూర్యునికి ప్రణామం చేస్తాము, ముస్లింలు అస్తమయం అవగానే సూర్యునికి సలామ్ చేస్తారు.

వివరణ:- ఇద్దరి ఆశయం సరియైనదే, కానీ వివేకం యొక్క లోపం ఉంది. హిందూవులు ఉదయం అవగానే సూర్యునికి ధన్యవాదములు చెబుతారు ఏమనంటే హే ప్రకాశంనిచ్చు దేవతా! మీకు ధన్యవాదము తెలుపుచున్నాము, మీరు నల్లని రాత్రి తరువాత వెలుగును ఇచ్చినారు దీనిచే మేము మా కార్యములని చేసుకోగలుగుతాము. మీరు మాపై ఇలానే కృపని వర్షింపచేయండి.

ముస్లింలకీ తెలుసు ఏమనంటే ఉదయం అయితే సూర్యదేవులకీ ధన్యవాదము మా పెద్ద సోదరులు హిందువులు మనందరికీ శుభమంగళములు కలగాలని చేసినారు. సూర్యుడు అస్తమించు సమయంలో మనము సూర్యుడికి ధన్యవాదములు చేద్దాము ఏమనంటే హే ప్రకాశమిచ్చు సూర్య! మీరు మా సర్వ జీవులకీ ప్రకాశమును ప్రదానంచేసి మాపై పెద్ద ఉపకారము చేసితిరి. మేము మీకు ధన్యవాదములు తెలుపుచుంటిమి. మీరు రేపు కూడ ఈవిధముగనే కృప చూడండి, మీరు కూడ అల్లాహ్ అకబీర్‌గారి రచనయే మరియు మేము కూడ ఆయన సంతానమే.

వాస్తవంలో ముస్లింలు సూర్యుని పూజ చేయరు, హిందువులు చేయరు. ఇద్దరు పక్షంలు పూర్వం-పశ్చిమంవైపు ముఖమును ఉంచి ఉదయం హిందువులు మరియు సాయంత్రం ముస్లింలు పరమాత్మ యొక్క పూజయే చేస్తారు.

పూజా కేవలం పూర్ణ పరమాత్మాదే చేయాలి. అన్య దేవతలను, దేవదూతలను ఆదరించాలి. అధిక జ్ఞానం కోసం ముందు చదవండి "గీతా యొక్క సత్య సారము" ఇదే పుస్తకములో.

నివేదన:- ఈ పుస్తకం యొక్క చివరిలో పేజి **190** పై గీతా ప్రెస్ గోరఖపూర్ ద్వారా ప్రకాశిత శ్రీ జయదయాల్ గోయందకాగారి ద్వారా అనువాదిత గీతా సంబంధిత అధ్యాయపు శ్లోకములు ఇవ్వబడినవి తద్వారా మీరు సత్యమును తక్షణమే తెలుసుకోగలరు మరియు మీకు ప్రమాణమును చూడదానికీ ఇంకో గీత ఖరీదు చేయవలిసిన అవసరం రాదు.

లేఖకుడు
సంత్ రామ్‌పాల్ దాస్

"గీతా యొక్క సత్య సారము"

❀ <u>గీతా = శ్రీమద్భగవత్ గీతా.</u>

<u>1. ప్రశ్న :-</u> గీతా యొక్క జ్ఞానమును ఎప్పుడు మరియు ఎవరు, ఎవరికీ వినిపించిరి, ఎవరు లిఖించిరి? కృపతో విస్తారముగా వివరించండి.

సమాధానము :- శ్రీ మద్భగవత్ గీతా జ్ఞానమును శ్రీ కృష్ణుడి శరీరంలో ప్రవేశించి కాల్ భగవానులు (వారు వేదాల్లో మరియు గీతాలో "బ్రహ్మ" నామంతో కూడ తెలియబడుతారు) అర్జునుడికీ వినిపించిరి. ఆ సమయంలో కౌరవులు మరియు పాండవులు తమ సంపత్తి అనగా డిల్లీ రాజ్యంపై తమ హక్కులను పొందడంకోసం యుద్ధం చేయడానికి తయారై ఉండిరి, ఇద్దరి సైన్యము ఎదురెదురుగా కురుక్షేత్రపు మైదానంలో నిలబడి ఉండేను. అర్జునుడు చూసినారు ఏమిటంటే ఎదురుగా నిలబడి సైన్యంలో భీష్మ పితామహుడు, గురువు ద్రోణాచార్యులు, బంధువులు, కౌరవుల కుమారులు, అల్లుళ్లు, బావలు, మామలు మొదలగు వారంతా పోరాడ్డానికి-చనిపోవుటకు నిలబడి ఉండిరి. కౌరవులు మరియు పాండవులు పరస్పరం అన్నదమ్ములుండిరి. అర్జునుడిలో సాధువు భావము జాగృమైనది మరియు విచారం చేసిరి ఏమనంటే రాజ్య ప్రాప్తికోసం మేము మా అన్నదమ్ములనీ, బాబాయి పిల్లల్ని, అల్లుళ్లలనీ, బావలనీ, భీష్మ పితామహులను మరియు గురుజనులనీ చంపాలి. ఇది కూడ తెలియదు ఏమనంటే మేము ఎన్ని రోజులు సంసారంలో ఉంటామో? ఇందువలన ఈవిధముగా ప్రాప్తింపబడు రాజ్య సుఖముకంటే మంచిది మేము భిక్షాటన చేసి మా జీవనాన్ని జీవిస్తాము, అంతేకానీ యుద్ధం చేయము. ఈ విచారము చేసి అర్జునుడు ధనుస్సు-బాణమును చేతినుండి వదిలేసినాడు మరియు రథము వెనుక భాగంలో కూర్చుండినాడు. అర్జునుడి ఇటువంటి స్థితిని చూసి శ్రీ కృష్ణుడు అనినారు :- చూసుకో ఎదుట ఏ యోధులతో మీరు పోరాటం చేయాలో. అర్జునుడు సమాధానం ఇచ్చినాడు ఏమనంటే హే కృష్ణ! నేను ఏది ఏమైనా కూడ యుద్ధం మాత్రము చేయను. తన ఉద్దేశ్యమును మరియు ఏ విచారములైతే మదిలో మెదులుచుండేనో, వాటిని కూడ అవగతం చేసిరి. అదే సమయంలో శ్రీకృష్ణుడిలో కాల్ భగవానుడు ప్రవేశించిరి ఎలాఐతే ప్రేతం వేరే వ్యక్తి శరీరంలోకి ప్రవేశించి మాట్లాడుతుంది. అలా కాల్ శ్రీకృష్ణుడి శరీరంలో ప్రవేశించి శ్రీ మద్భగవత్ గీతా యొక్క జ్ఞానమును యుద్ధం చేయుటకు ప్రేరణ ఇచ్చుటకోసం మరియు కలియుగంలో వేదాలని తెలుసుకొను వ్యక్తులు ఉండరు, ఇందువలన నాలుగు వేదాల సంక్షిప్త వర్ణన మరియు సారాంశమును "గీతా జ్ఞానము" రూపంలో **18** అధ్యాయంలలో **700** శ్లోకములలో వినిపించిరి. శ్రీ కృష్ణుడికైతే తెలియలేకుండేను ఏమనంటే నేను ఏమి చెప్పియుంటిని గీతా జ్ఞానములో?

(బ్రహ్మకుమారీ పంథ్‌వాళ్లు ఈ కాల్ బ్రహ్మనే నిరాకార శివబాబా అంటారు. వారి మాటకూడ ఉంది ఏమనంటే గీతా జ్ఞానము శివబాబాగారు ఏదో వృద్ధుడి శరీరంలో ప్రవేశించి చెప్పియున్నారని. ఈ శివబాబాగారు బ్రహ్మకుమారీవాళ్ల పూజ్య ప్రభువు.)

❀ కొన్ని సంవత్సరాల తరువాత వేదవ్యాస ఋషిగారు ఈ అమృతజ్ఞానమును సంస్కృత భాషలో దేవనాగరీ లిపిలో లిఖించిరి. తరువాత అనువాదకులు తమ బుద్ధి అనుసారంగా ఈ పవిత్ర గ్రంథము యొక్క హింది మరియు మిగత భాషలయందు అనువాదం చేసిరి, వర్తమానంలో గీతా ప్రెస్ గోరఖపూర్ (యూ.పి.) ద్వారా ప్రచురించబడుచున్నది. దాని ఫోటోకాపీలు ఈ పుస్తకం చివర పేజి **191** నుండి ఇవ్వబడినవి.

ప్రశ్న :- నేటివరకైతే(సం॥ 2012) ఇది వినుటకు వచ్చినది ఏమనంటే గీతా యొక్క జ్ఞానమును శ్రీ కృష్ణుడు చెప్పినారని. మీరు చెప్పుచున్నారు ఏమనంటే శ్రీకృష్ణుడి శరీరంలో ప్రవేశించి కాల్ గీతా జ్ఞానమును ఇచ్చినారని మరియు శ్రీ కృష్ణుడికైతే తెలియనే తెలియదు ఏమనంటే వారు ఏమి జ్ఞానము చెప్పినారని? ఇది అసత్యముగా అనిపిస్తున్నది, ఏదైన ప్రమాణంతో తెలపండి.

సమాధానము:- మీకు చాలా ప్రమాణములని తెలియజేస్తాను, దానిచే స్వసిద్ధమవుతుంది ఏమనంటే గీతా శాస్త్ర జ్ఞానము "కాల్" చెప్పినారని.

మొట్టమొదట గీతా నుండియే ప్రమాణీకరిస్తాను.

❋ ప్రమాణం నం. 1. :- గీతా అధ్యాయం 10 లో ఎప్పుడైతే గీతా జ్ఞానధాతా తన విరాట రూపమును చూపించినారో దానిని చూసి అర్జునుడు కంపించసాగాడు, భయభీతుడైనాడు. ఇక్కడ ఇది చెప్పడం కూడ తప్పనసరి ఏమనంటే అర్జునుడి బావమరిది శ్రీకృష్ణుడు ఉండేను ఎందుకంటే శ్రీ కృష్ణుడి సోదరి సుభద్రా వివాహం అర్జునుడితో అయి ఉండేను.

గీతా జ్ఞానధాతా ఏ సమయంలోనైతే తన భయంకర విరాట్‌రూపంను చూపించినారో, ఏదైతే వెయ్యి భుజములది ఉండేను. అప్పుడు అర్జునుడు అడిగినారు ఏమనంటే హే దేవ్! మీరు ఎవరు? (గీతా అధ్యాయం 11 శ్లోకం 31)

❋ హే సంహస్రబాహు (వెయ్యి భుజములుకల) మీరు మీ చతుర్భుజ రూపంలో దర్శనం ఇవ్వండి (ఎందుకంటే అర్జునుడు వారిని విష్ణు అవతారము కృష్ణుడిగా భావించుచుండేను, కానీ ఆ సమయంలో శ్రీ కృష్ణుడి శరీరం నుండి బయటకు వచ్చి కాల్ తన అపార విరాట్‌రూపంను చూపించి యుండేను) నేను భయభీతుడనైనాను, మీ ఈ రూపంను సహనం చేయలేకపోతున్నాను. (గీతా అధ్యాయం 11 శ్లోకం 46)

❋ విచారం చేయండి పాఠకజనులారా! మనము ఎప్పుడైనా మన బావమర్దులని అడుగతామా ఏమనంటే హే మహానుభావులు! చెప్పండి మీరు ఏవరు? అని. లేదు. ఒక సమయంలో ఒక వ్యక్తిలో ప్రేతం మాట్లాడసాగింది. తోడుగా కూర్చున్న వ్యక్తులు అడిగిరి మీరు ఎవరు మాట్లాడుచున్నారు? సమాధానం లభించింది ఏమనంటే నీ మామనీ మాట్లాడుచున్నానని. నేను దుర్ఘటనలో చనిపోయియుంటిని. ఏమి మనము మన సోదరుడిని గుర్తుపట్టలేమా? సరిగ్గా ఈవిధముగానే శ్రీ కృష్ణుడిలో కాల్ మాట్లాడుచుండేను.

❋ ప్రమాణం నం. 2. :- గీతా అధ్యాయం 11 శ్లోకం 21లో అర్జునుడు అనినారు ఏమనంటే మీరైతే దేవతల సమూహానికి సమూహమునే తినుచుంటిరి, వారైతే మీ స్తుతియే చేతులు జోడించి భయభీతులై చేయుచుండిరి. మహర్షులు మరియు సిద్ధుల సమూహం మీనుండి వారి జీవన రక్షణార్థము మంగళమును యాచించుచుండిరి. గీతా అధ్యాయం 11 శ్లోకం 32లో గీతా జ్ఞానధాతా చెప్పినారు ఏమనంటే హే అర్జున్! నేను పెద్దగా అయిన కాల్‌ను. ఇప్పుడు ప్రకటితమైనాను అనగా శ్రీ కృష్ణుడి శరీరంలో ఇప్పుడు ప్రవేశించి యున్నాను. సర్వ వ్యక్తుల నాశనం చేస్తాను. విపక్షంలోని సర్వ సైన్యం, నీవు యుద్ధం చేయకపోయినా కూడ నాశనం అవుతాది.

దీనివలన సిద్ధిస్తున్నది ఏమిటంటే గీతా జ్ఞానము శ్రీ కృష్ణుడి శరీరంలో ప్రవేశించి కాల్ చెప్పినారని. శ్రీ కృష్ణుడు మొదట ఎప్పుడు అనలేదు ఏమనంటే నేను కాల్‌ను అని. శ్రీకృష్ణులను చూసి ఎవ్వరును భయభీతులయ్యేవారు కాదు. గోపాలురు-గోపికలు, ఊరు-వాడ, పశు-పక్షాదులు అందరూ దర్శనం చేసుకొని ఆనందితులయ్యేవారు. అయితే " ఏమి శ్రీ కృష్ణుడుగారు కాల్ ఉండేనా?" లేదు. ఇందువలన గీతా జ్ఞానధాతా "కాల్"యే, ఆయనే శ్రీ కృష్ణుడిగారి శరీరంలో

ప్రవేశించి గీతా శాస్త్ర జ్ఞానమును ఇచ్చిరి.

❀ ప్రమాణం నం. 3. :- గీతా అధ్యాయం 11 శ్లోకం 47లో గీతా జ్ఞానధాతా చెప్పినారు ఏమనంటే హే అర్జున్! నేను ప్రసన్నుడనై నా శక్తిచే నీ దివ్య దృష్టిని తెరిపించి ఈ విరాట్ రూపంను చూపించితిని. ఈ విరాట్ రూపంను నీవు కాకుండా ఇంతకుముందు ఎవ్వరును చూడలేదు.

❀ విచారించదగిన విషయం :- ప్రియ పాఠకులారా! మహాభారత గ్రంథంలో ప్రకరణ వస్తుంది ఏమిటంటే ఒక సమయంలో శ్రీ కృష్ణుడుగారు కౌరవుల సభలో ఉపస్థితులై ఉండిరి మరియు వారిచే అనుచుండిరి ఏమనంటే మీరిద్దరును (కౌరవులు మరియు పాండవులు) పరస్పరం మాట్లాడుకొని మీ సంపత్తి (రాజ్యం)ని పంచుకోండి, యుద్ధంచేయుట శోభనివ్వదు(తగదు). పాండవులు అనిరి ఏమనంటే మాకు ఐదు ఊళ్లు ఇవ్వండి, మేము వాటితోనే జీవనం సాగిస్తాము. దుర్యోధనుడు ఇది కూడ అంగీకరించలేదు మరియు అనినాడు పాండవులకోసం సూదిమోనంత రాజ్యము కూడ లేదు, యుద్ధం చేసి తీసుకోగలరు. ఈ మాటచే శ్రీ కృష్ణ భగవానులు చాలా నిరాశచెందిరి మరియు దుర్యోధనుడితో అనిరి ఏమనంటే నీవు పృథ్వి నాశనమునకే జన్మించినావు, కులనాశనంచేసే మిగులుతావు. భలే మానవుడా! ఎక్కడ సగం, రాజ్యము ఎక్కడ ఐదు ఊళ్లు. కొంతైనా సిగ్గుపడు.

ఇంత మాట శ్రీ కృష్ణుడి ముఖమునుండి విని దుర్యోధనుడు అగ్గిమీద గుగ్గిలం అయ్యాడు మరియు సభయందు ఉపస్థిత తన సోదరులు మరియు మంత్రులతో అనినాడు ఏమనంటే ఈ కృష్ణ యాదవుడిని నిర్బంధించండి. అదే సమయంలో శ్రీ కృష్ణుడుగారు విరాట్‌రూపంను చూపించిరి. సభయందు ఉపస్థిత సర్వ సభాసభ్యులు ఆ విరాట్‌రూపంను చూసి భయభీతులై ఆసనాల కింద దాక్కొనిరి, కొందరు కళ్లపై చేతులు ఉంచుకొని భూమిపై పడిపోయిరి. శ్రీ కృష్ణుడుగారు సభని వదిలి వెళ్లిపోయిరి మరియు తన విరాట్ రూపంను సమాప్తం చేసిరి.

ఇపుడు ఆ విషయంపై విచారం చేద్దాము ఏదైతే గీతా అధ్యాయం 11 శ్లోకము 47లో గీతా జ్ఞానధాతా చెప్పియున్నారు ఏమనంటే ఈ నా విరాట్ రూపం నీవు కాకుండా అర్జున్! ఇంతకుముందు ఎవ్వరును చూసిలేరు. ఒకవేళ శ్రీ కృష్ణుడు గీత జ్ఞానము తెల్పుచున్నట్లయితే ఇలా ఎన్నటికి అనేవారు కాదు ఏమనంటే నా విరాట్ రూపం నీవు కాకుండా ఇంతకుముందు ఎవ్వరును చూడలేదు అని ఎందుకంటే శ్రీ కృష్ణుడుగారి విరాట్ రూపంను కౌరవులు మరియు మిగత సభాసభ్యులు ఇంతకుముందే చూసి ఉండిరి.

దీనిచే స్పష్టమవుతున్నది ఏమిటంటే శ్రీమద్ భగవత్ గీతా యొక్క జ్ఞానము శ్రీ కృష్ణుడు చెప్పలేదు, వారి శరీరంలో ప్రేతంలా ప్రవేశించి కాల్ (క్షర పురుషుడు) చెప్పి యుండిరి. ఇది మూడవ ప్రమాణం అయింది.

❀ ప్రమాణం నం. 4. :- శ్రీ విష్ణుపురాణం (గీతా ప్రెస్ గోరఖపూర్‌ద్వారా ప్రకాశిత) పేజి 233 పై ప్రమాణం ఉంది ఏమనంటే ఒక సమయంలో దేవతల మరియు రాక్షసుల యుద్ధం జరిగింది. దేవతలు పరాజీతులై సముద్రపు ఒడ్డుకు వెళ్లి దాక్కునిరి. తరువాత భగవాన్ యొక్క తపస్సు మరియు స్తుతి చేయుచుండిరి. కాల్ యొక్క విధానం ఉంది అనగా కాల్ ప్రతిజ్ఞ చేసియున్నారు ఏమనంటే నేను నా వాస్తవిక కాల్ రూపంలో ఎన్నడు ఎవ్వరికీ దర్శనం ఇవ్వను. నా యోగమాయచే దాక్కుని/రహస్యంగా ఉంటాను. (ప్రమాణం గీతా అధ్యాయం 7 శ్లోకం 24-25లో) ఇందువలన ఈ కాల్ (క్షర పురుషుడు) కొందరికీ విష్ణుగారి రూపంలో దర్శనం ఇస్తాడు,

కొందరికీ శంకర్‌గారి రూపంలో, కొందరికీ బ్రహ్మగారి రూపంలో దర్శనం ఇస్తాడు.

దేవతలకీ శ్రీ విష్ణుగారి రూపంలో దర్శనం ఇచ్చి అనిరి ఏమనంటే నేను మీ ఏదైతే సమస్య ఉందో, దానిని తెలుసుకుంటిని. మీరు పురంజ్య రాజుని యుద్ధం చేయడానికీ తయారు చేసుకోండి. నేను ఆ రాజా శ్రేష్ఠుల శరీరంలో ప్రవేశించి రాక్షసులనీ నాశనం చేస్తాను, ఇలానే చేయడం జరిగింది. (అధిక జ్ఞానముకోసం మీరు విష్ణుపురాణం చదవగలరు)

❈ ప్రమాణం నం. 5. :- శ్రీ విష్ణుపురాణం పేజి 242 (గీత ప్రెస్ గోరఖ్‌పూర్ హిందీ) పై ప్రమాణం ఉంది ఏమనంటే ఒక సమయంలో నాగవంశుల మరియు గంధర్వుల యుద్ధం జరిగినది. గంధర్వులు నాగుల సర్వ విలువైన వజ్రాలనీ, వైధుర్యాలనీ మరియు సంపత్తినంతా దోచుకొనిరి, వారి రాజ్యంపై కూడ కబ్జాచేసుకొనిరి. నాగులు భగవానుల స్తుతి చేసిరి, ఆ "కాల్" భగవాన్ విష్ణు రూపంను ధరించి ప్రకటితులైరి. అనిరి ఏమనంటే మీరు పురుకుత్స రాజుని గంధర్వులతో యుద్ధం చేయడానికీ తయారుచేయండి. నేను రాజు పురుకుత్సడి శరీరంలో ప్రవేశించి దుష్ట గంధర్వులని నాశనం చేస్తాను, అలానే జరిగింది.

❈ ప్రమాణం నం. 6. :- మహాభారత గ్రంథంలో (గీతా ప్రెస్ గోరఖపూర్ (యూ.పి.)ద్వారా ప్రకాశిత) భాగం-2, పేజి 667పై రాసి ఉంది ఏమనంటే మహాభారత యుద్ధం తరువాత రాజా యుధిష్టరుడిని రాజసింహాసనంపై కూర్చొపెట్టి శ్రీ కృష్ణుడు ద్వారకా వెళ్లుటకు తయారైరి. అప్పుడు అర్జునుడు శ్రీ కృష్ణుడితో అనిరి ఏమనంటే మీరు ఆ గీతా సంబంధిత జ్ఞానమును మరల ఒక్కసారి వినిపించండి. నేను ఆ జ్ఞానమును మరిచిపోయినాను. శ్రీ కృష్ణుడుగారు అనిరి ఏమనంటే హే అర్జున్! నీవు పెద్ద బుద్ధిహీనుడవు, పెద్ద శ్రద్ధాహీనుడవు. నీవు ఆ అమూల్యమైన జ్ఞానమును ఎందుకు మరిచితివి, ఇపుడు నేను ఆ జ్ఞానమును వినిపించలేను ఎందుకంటే నేను ఆ సమయంలో యోగయుక్తుడనై గీతా జ్ఞానమును వినిపించి యుంటిని.

❈ విచారం చేయండి :- యుద్ధ సమయంలో యోగయుక్తం అవగలిగినపుడు శాంత వాతావరణంలో యోగయుక్తం అవుటలో ఏమి సమస్య ఉంటుంది? వాస్తవంలో ఈ జ్ఞానము కాల్ శ్రీ కృష్ణుడి శరీరంలో ప్రవేశించి చెప్పియుండిరి.

❈ శ్రీ కృష్ణుడుగారికి స్వయముగానైతే గీతా జ్ఞానము గుర్తుకులేదు, ఒకవేళ వారే వక్తా అయితే వక్త కైతే సర్వ జ్ఞానము గుర్తుండాలి. శ్రోతలకైతే మొదటిసారే 40 శాతం జ్ఞానము గుర్తుండిపోతుంది. దీనివలన సిద్ధిస్తున్నది ఏమిటంటే గీతా జ్ఞానం శ్రీ కృష్ణుడిలో ప్రవేశించి కాల్ (క్షర పురుషుడు) చెప్పియున్నారని. పైన తెల్పిన ప్రమాణాల ద్వారా స్పష్టం అవుచున్నది ఏమిటంటే శ్రీమద్ భగవత్ గీతా జ్ఞానము శ్రీ కృష్ణుడు చెప్పలేదు. వారికైతే తెలియనే తెలియదు ఏమి చెప్పినారో, శ్రీ కృష్ణుడుగారి శరీరంలో ప్రవేశించి కాల్ పురుషుడు (క్షర పురుషుడు) చెప్పియుండేను.

<u>ప్రశ్న 2 :-</u> కాల్ పురుషుడు ఎవరు?

సమాధానం :- దీనికోసం చదవండి సృష్టిరచన అను అధ్యాయంను పేజి 125పై.

<u>ప్రశ్న 3 :-</u> కాల్ భగవాన్ అనగా బ్రహ్మ అవినాశియా లేక జన్మిస్తు-మరణిస్తారా?

సమాధానం :- జన్మిస్తు - మరణిస్తుంటాడు.

<u>ప్రశ్న 4 :-</u> ఎక్కడ ప్రమాణం ఉంది?

సమాధానం :- శ్రీ మద్‌భగవత్ గీతా అధ్యాయం 2 శ్లోకం 12, గీతా అధ్యాయం 4 శ్లోకం 5, గీతా అధ్యాయం 10 శ్లోకం 2లో గీతా జ్ఞానధాతా స్వయముగా స్వీకరిస్తున్నారు ఏమనంటే నాది కూడ జన్మ మరియు మృత్యువు అవుతుంది, నేను అవినాశిని కాను. చెప్పినారు

ఏమనంటే హే అర్జున్! నీవి మరియు నావి చాలా జన్మలు అయి ఉన్నవి, నీకు తెలియదు, నాకు తెలుసు. నీవు, నేను మరియు ఈ రాజులు మరియు సైనికులు ఇంతకుముందు కూడ ఉండిరి, ఇకపై కూడ ఉండేదరు, ఇది మాత్రమే అనుకోకు ఏమనంటే మనము కేవలం వర్తమానంలోనే ఉన్నామని. నా ఉత్పత్తి అయితే ఈ దేవతలకు తెలియదు మరియు ఋషిజనులకీ తెలియదు ఎందుకంటే వీరంతా నానుండి ఉత్పన్నం అయి ఉన్నారు.

దీనిచే సిద్ధిస్తున్నది ఏమిటంటే గీతా జ్ఞానధాతా కాల్ పురుషుడు అవినాశి (నాశనంలేనివారు) కాదని. ఇందువలన ఈయన్ని క్షర పురుషుడు అని అంటారు.

ప్రశ్న 5 :- ఏమి బ్రహ్మా, విష్ణు మరియు శివుడు అవినాశులా?

సమాధానం :- కాదు. వీరు నాశనం కలవారే, వీరిది కూడ జన్మ-మృత్యువు అవుతుంది, బ్రహ్మా, విష్ణు మరియు శివుల తల్లి-తండ్రికూడ ఉన్నారు.

ప్రశ్న 6 :- ఏదైనా ప్రమాణం చెప్పండి, తల్లిదండ్రుల నామం కూడ చెప్పండి.

సమాధానం :- శ్రీ దేవి మహాపురాణం (గీతా ప్రెస్ గోరఖపూర్ ద్వారా ప్రకాశిత) మూడవ స్కంధం పేజి **123**పై శ్రీ విష్ణువుగారు తన తల్లి దుర్గామాత యొక్క స్తుతి చేస్తు అనిరి ఏమనంటే హే మాతా! మీరు శుద్ధ స్వరూపురాలు, సంసారమంతయు మీ నుండియే ఉద్భవిస్తున్నది, మేము మీ కృపచే విధ్యామానమై ఉన్నాము, నేను, బ్రహ్మా మరియు శంకర్ అయితే జన్మిస్తు-మరణిస్తుంటాము, మాయొక్క ఆవిర్భావము (జన్మ) మరియు తిరోభావము (మృత్యువు) అవుతుంటుంది, మేము అవినాశులము కాము. మీరే జగత్ జనని మరియు సనాతన దేవి మరియు ప్రకృతిదేవి. శంకర్ భగవానులనిరి, హే మాతా! విష్ణువు తరువాత ఉత్పన్నం అగు బ్రహ్మా మీ పుత్రుడైతే ఏమి నేను తమోగుణ లీల చేయు శంకరుడను నీ సంతానం కానా అనగా నన్ను కూడ ఉత్పన్నం చేసినది నీవే. ఈ దేవి మహాపురాణం యొక్క లేఖనంతో సిద్ధిస్తున్నది ఏమనంటే శ్రీ బ్రహ్మాగారు, శ్రీ విష్ణువుగారు మరియు శ్రీ శంకర్‌గారికి జన్మనిచ్చు మాతా శ్రీ దుర్గాదేవి (అష్టంగి)గారే మరియు ముగ్గురు నాశనం కలవారే.

శ్రీ బ్రహ్మాగారు, శ్రీ విష్ణువుగారు మరియు శ్రీ శివగారి తండ్రి ఏవరు?

ప్రమాణం :- శ్రీ శివ మహాపురాణం (గీతా ప్రెస్ గోరఖపూర్ ద్వారా ప్రకాశిత)లో వీరి తండ్రి యొక్క జ్ఞానము ఉంది, శ్రీ శివ మహాపురాణం రుద్రసంహితా ఖండంలోని పేజి **100** నుండి **110** వరకు కింది ప్రకరణ ఉంది :-

తన పుత్రుడు నారదుడి ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ బ్రహ్మాగారు అనిరి ఏమనంటే హే పుత్ర్! నీవు సృష్టి ఉత్పత్తికర్తా విషయంలో ఏదైతే ప్రశ్నించినావో, దాని సమాధానం విను!

ప్రారంభంలో కేవలం ఒక “సద్‌బ్రహ్మా”యే శేషముగా ఉండిరి. అన్ని స్థానాలపై ప్రళయం ఉండేను. ఆ నిరాకార పరమాత్మా తన స్వరూపమును శివుడిలా చేసుకొనిరి. ఆయన్ని “సదాశివ” అంటారు, అతను తన శరీరం నుండి ఒక స్త్రీని తీసినాడు, ఆ స్త్రీ దుర్గా, జగదంబికా, ప్రకృతిదేవి మరియు త్రిదేవుల(బ్రహ్మా, విష్ణు మరియు శివ)జనని అనబడినది. ఆమెకీ ఎనిమిది భుజములు కలవు, ఈమెనే శివా కూడ అంటారు.

❊ “శ్రీ విష్ణుగారి ఉత్పత్తి” :- సదాశివ మరియు శివా (దుర్గా) భార్య-భర్తల రూపంలో ఉండి ఒక పుత్రుడిని ఉత్పత్తి చేసిరి, ఆయన పేరు విష్ణువు ఉంచిరి.

❊ “శ్రీ బ్రహ్మాగారి ఉత్పత్తి” :- శ్రీ బ్రహ్మాగారు చెప్పినారు ఏమనంటే ఏ విధంగానైతే

విష్ణువుగారి ఉత్పత్తి శివ మరియు శివా యొక్క సంయోగం(భోగ-విలాసం)తో అయిందో, అట్లే శివ మరియు శివా నా ఉత్పత్తి కూడ చేసిరి.

గమనిక :- ఇక్కడ శివ అనగా కాల్ బ్రహ్మ, శివా అనగా దుర్గాదేవిగా తెలుసుకోండి, ప్రియ పాఠకులారా! ఈ రుద్ర సహిత ఖండంలో శంకరుల ఉత్పత్తి ప్రకరణ లేదు, ఇది అనువాదకర్తల తప్పు. దేవిపురాణంలో శంకరులు స్వయముగా స్వీకరిస్తున్నారు ఏమనంటే నా జన్మ దుర్గా (ప్రకృతి) ద్వారా అయిందని.

❋ శ్రీ శంకర్‌గారు కూడ శివ మరియు శివా యొక్క పుత్రుడే :- శ్రీ శివ మహాపురాణం విద్యేశ్వర్ సంహితా ఖండం పేజి **24** నుండి **30** పై ప్రమాణము :- ఒక సమయంలో శ్రీ బ్రహ్మాగారి మరియు శ్రీ విష్ణువుగారికి ఈ విషయమై యుద్ధం అయింది అది ఏమిటంటే బ్రహ్మాగారు అనిరి నేను నీ తండ్రిని ఎందుకంటే ఈ సంసారమంతయు నా నుండే ఉత్పన్నం అయినది, నేను ప్రజాపితాను. విష్ణువుగారు అనిరి ఏమనంటే నేను నీ తండ్రిని, నీవు నా నాభి కమలం నుండి ఉత్పన్నం అయితివి. ఇద్దరు ఒకరినొకరు కొట్టుకోవడానికి సిద్దమైరి. అదే సమయంలో సదాశివ అనగా కాల్ బ్రహ్మ వారిద్దరి మధ్యన ఒక తెల్లని రంగుకల ప్రకాశవంతమైన స్థంభంను నిలబెట్టిరి, తరువాత స్వయం శంకరుడి రూపంలో ప్రకటితమై వారికీ చెప్పిరి ఏమనంటే మీరెవ్వరును కర్తలు కాదని.

హే పుత్రులారా! నేను మీకు జగత్తు ఉత్పత్తి మరియు స్థితి రూపి రెండు కార్యములను ఇచ్చితిని, ఈ విధముగానే శంకర్ మరియు రుద్రులకి రెండు కార్యములు సంహరించుట మరియు తిరోగతి ఇచ్చితిని, నన్ను వేదాల్లో బ్రహ్మ అంటారు. నావి ఐదు ముఖములు కలవు, ఒక ముఖంనుండి అకార్ (అ), రెండవ ముఖం నుండి ఉకార్ (ఉ) మరియు మూడవ ముఖం నుండి మకార్ (మ), నాల్గవ ముఖం నుండి బిందు (.) మరియు ఐదవ ముఖం నుండి నాద్ (శబ్దం) ప్రకటితమైనవి, అట్టి ఐదు అవయవాలన్ని ఒక్కటిగా అయి ఒక అక్షరం ఓమ్ (ॐ) తయారైనది, ఇది నా మూల మంత్రము.

పైన తెల్పిన శివ మహాపురాణం యొక్క ప్రకరణతో సిద్ధిస్తున్నది శ్రీ బ్రహ్మాగారు, శ్రీ విష్ణువుగారు మరియు శ్రీ శివగారి తల్లి శ్రీ దుర్గాదేవి (అష్టంగి దేవి) మరియు తండ్రి సదాశివ అనగా "కాల్ బ్రహ్మ" గారని, వారే శ్రీమద్ భగవత్ గీతా జ్ఞానమును శ్రీ కృష్ణుడిలో ప్రవేశించి చెప్పియుండిరి. వీరినే క్షర పురుషుడు, క్షర బ్రహ్మ అనికూడ అంటారు. ఈ ప్రమాణమే శ్రీ మద్‌భగవత్ గీతా అధ్యాయం **14** శ్లోకం **3** నుండి **5**లో కూడ ఉంది ఏమనంటే రజ్ (రజోగుణ బ్రహ్మ), సత్ (సతగుణ విష్ణువు), తమ్ (తమోగుణ శంకర్) మూడు గుణములు ప్రకృతి అనగా దుర్గాదేవి ద్వారా ఉత్పన్నం అయిఉన్నవి. ప్రకృతి అయితే అన్ని జీవులనీ ఉత్పన్నం చేయు తల్లి. నేను (గీతా జ్ఞానధాతా) అన్ని జీవులకీ తండ్రిని. నేను దుర్గా (ప్రకృతి) గర్భంలో బీజమును స్థాపితం(నాటుతాను) చేస్తాను దానిచే అందరి ఉత్పత్తి అవుతుంది.

<u>ప్రశ్న 7 :-</u> రజగుణ బ్రహ్మ, సతగుణ విష్ణువు మరియు తమోగుణ శంకరుడని ఎక్కడ ప్రమాణం ఉంది?

సమాధానం :- **1.** శ్రీ మార్కండేయ పురాణం (గీతా ప్రెస్ గోరఖపూర్‌ద్వారా ప్రకాశిత) పేజి **123** పై చెప్పబడినది ఏమనంటే రజగుణ బ్రహ్మాగారు, సతగుణ విష్ణువుగారు మరియు తమోగుణ శంకర్, ముగ్గురును బ్రహ్మ యొక్క ప్రధాన శక్తులు, వీరే ముగ్గురు దేవతలు. వీరే మూడు గుణములు.

2. శ్రీ దేవి మహాపురాణం సంస్కృతం మరియు హింది అనువాదం (శ్రీ వేంకటేశ్వర్ ప్రెస్ బంబయి ద్వారా ప్రకాశిత)లో మూడవ స్కంధం అధ్యాయం **5** శ్లోకం **8**లో రాసి ఉంది ఏమనంటే శంకర్ భగవాన్ అనిరి, హే మాత్! ఒకవేళ మీరు మాపై దయాకలవారైతే నన్ను తమోగుణి, బ్రహ్మని రజోగుణి మరియు విష్ణువుని సతగుణ యుక్తులుగా ఎందుకు చేసితిరి?

పై ప్రమాణములచే సిద్ధిస్తున్నది ఏమనంటే రజోగుణ బ్రహ్మాగారు, సతగుణ విష్ణువుగారు మరియు తమోగుణ శంకర్‌గారని.

<u>ప్రశ్న 8 :-</u> పరమాత్మని అజన్మ(జన్మించని), అజర్(వృద్ధుడుకానీ)-అమర్(మరణంలేని) అంటారు. పైన తెలిపిన ప్రకరణ మరియు ప్రమాణాలచే సిద్ధించింది ఏమిటంటే శ్రీ బ్రహ్మ, శ్రీవిష్ణువు మరియు శ్రీ శంకర్ ముగ్గురు నాశనం కలవారని, అయినచో అవినాశి పరమాత్మా ఎవరు, ఏమి బ్రహ్మ, విష్ణు మరియు శంకర్ మరియు కాల్ బ్రహ్మ పరమాత్మా కాదా? ప్రమాణ సహితముగా చెప్పగలరు :-

సమాధానం :- మొదట స్పష్టం చేస్తాము ఏమిటంటే శ్రీ బ్రహ్మ, శ్రీ విష్ణు మరియు శ్రీ శంకర్ మరియు బ్రహ్మ పరమాత్మా అవునా లేక కాదా? ఇదైతే మీరే మీ ప్రశ్నయందే సిద్ధింపచేసారు ఏమనంటే పరమాత్మా అయితే అజన్మ అనగా ఎన్నడు జన్మనించని వారని, ముందుతెలిపిన వివరణలచే మరియు ప్రమాణములచే సిద్ధించబడినది ఏమనంటే బ్రహ్మ, విష్ణు మరియు శంకరులకు తల్లి-తండ్రి ఉన్నారని. బ్రహ్మ కూడ నాశనం కలవారని, ఈయన జన్మకూడ అయినదని, దీనిచే స్పష్టం అయింది ఏమనంటే వీరు పరమాత్మా కారని. ఇక ప్రశ్న ఉంది మరి అవినాశి ఎవరని? దీనికి సమాధానం శ్రీ మద్‌భగవత్ గీతా నుండే ప్రమాణీతం చేస్తాను ఏమనంటే అవినాశి పరమాత్మా గీతా జ్ఞానం ఇచ్చు (బ్రహ్మ) కంటే వేరే ఉన్నారు. శ్రీమద్ భగవత్ గీతా అధ్యాయం **2** శ్లోకం **12**, గీతా అధ్యాయం **4** శ్లోకం **5**, గీతా అధ్యాయం **10** శ్లోకం **2**లో గీతా జ్ఞానధాతా తన స్థితిని స్పష్టం చేసిరి ఏమనంటే నా ఉత్పత్తి అయి ఉంది, నేను జన్మిస్తాను-మరణిస్తాను, అర్జున్ నీవి మరియు నావి చాలా జన్మలు అయిఉన్నవి, నేను కూడ నాశనం కలవాడను. గీతా అధ్యాయం **2** శ్లోకం **17**లో కూడ చెప్పబడినది ఏమనంటే అవినాశిగా ఆయన్ని తెలుసుకో, ఏవరినైతే చంపుటలో ఏవ్వరును సమర్థులు కారు మరియు ఆ పరమాత్మా సర్వమును రచించిరి, అవినాశి పరమాత్మా యొక్క ఇది ప్రథమ ప్రమాణం అయింది.

❀ ప్రమాణం నం. **2.** :- శ్రీ మద్‌భగవత్ గీతా అధ్యాయం **15** శ్లోకం **16-17**లో ముగ్గురు పురుషులు(ప్రభువులు) చెప్పబడినారు. గీతా అధ్యాయం **15** శ్లోకం **16**లో చెప్పబడినది ఏమనంటే ఇద్దరు పురుషులు ప్రసిద్ధులు :- క్షర పురుషుడు మరియు అక్షర పురుషుడు. ఈ ఇద్దరు ప్రభువులు మరియు వీరి అంతర్గతంగాకల సర్వ ప్రాణులు నాశనం కలవారు, ఆత్మ అయితే అందరిది అమరమైనది. గీతా అధ్యాయం **15** శ్లోకం **17** లో చెప్పబడినది ఏమనంటే ఉత్తమ పురుషుడు అనగా పురుషోత్తముడైతే వేరే ఉన్నారు, వారినే పరమాత్మా అంటారు. వారే మూడు లోకాల్లో ప్రవేశించి అందరి ధారణ-పోషణ చేస్తారు, వారే వాస్తవంలో అవినాశులు.

గీతా అధ్యాయం **7** శ్లోకం **29**లో చెప్పినారు ఏమనంటే ఏ సాధకులైతే కేవలం జరా (వృద్ధావ్యస్థ) మరణం (మృత్యువు), దు:ఖం నుండి ముక్తిపొందుటకు ప్రయత్నం చేస్తారో, వారు తత్ బ్రహ్మని తెలిసినవారు, అన్ని కర్మలని మరియు సంపూర్ణ ఆధ్యాత్మికతతో పరిచయం కలవారు. గీతా అధ్యాయం **8** శ్లోకం **1**లో అర్జునుడు అడిగినారు ఏమనంటే "తత్ బ్రహ్మ" ఏమిటి? గీతా జ్ఞానధాతా అధ్యాయం **8** శ్లోకం **3**లో సమాధానం ఇచ్చిరి ఏమనంటే "పరమ అక్షర బ్రహ్మ" అని

అనగా పరమ అక్షర పురుషుడు. (పురుషుడు అనండి లేదా బ్రహ్మ) గీతా అధ్యాయం 15 శ్లోకం 17లో ఏదైతే "ఉత్తమ పురుష: తు అన్య: పరమాత్మా ఇతి ఉదాహృత్:" చెప్పబడినది, ఆయనే "పరమ అక్షర బ్రహ్మ", వీరినే పురుషోత్తముడు అంటారు.

సందేహ సమాధానము

ఏమనంటే తత్వదర్శి సంత్ లభించిన తరువాత పరమేశ్వరుడి ఆ పరమపదంను అన్వేషించాలి, ఎక్కడికైతే వెళ్లిన తరువాత సాధకులు తిరిగి మరల సంసారంలోకి ఎన్నటికి జనన-మృత్యువు చక్రంలోకి రారు. గీతా అధ్యాయం 18 శ్లోకం 62లో దాని వర్ణన చేసినారు ఏమనంటే అర్జున్ నీవు సర్వభావంతో ఆ పరమేశ్వరుడి శరణులోకి వెళ్లు. ఆ పరమేశ్వరుడి కృపతోనే నీవు పరమ శాంతి మరియు సనాతన పరమధామంకు ప్రాప్తింపబడుతావు. ఇది పరమశాంతి ఎందుకంటే సాధకుడికి మరల జన్మ తీసుకోవలిసి ఉండదు. ఎల్లప్పటికి కోసం అమరలోకం (సనాతన పరమ ధామం)లో నివాసం ఉంటారు. అక్కడ నిష్కర్మయమైన మోక్షం ప్రాప్తింపబడుతుంది దాని భావార్థము ఏమిటంటే సత్యలోకం (సనాతన పరమ ధామం)లో ఎలాంటి పని(కర్మ) చేయకుండానే అన్ని సౌకర్యాలు మరియు పదార్థములు ప్రాప్తింపబడుతాయి మరియు మన పుణ్యములు ఎప్పటికి సమాప్తం కావు, అట్లయితే శ్రీ బ్రహ్మ, విష్ణువు, శివ, గణేష, దుర్గా, బ్రహ్మ మరియు పరబ్రహ్మ యొక్క భక్తిచే కూడ నిష్కర్మియ మోక్షం ప్రాప్తింపబడుతుంది, అది కొంత సమయం వరకు మాత్రమే ఉంటుంది, అది ప్రత్యేక దేవత లోకంలో తయారైఉన్న స్వర్గం(హోటల్)లో ప్రాప్తింపబడుతుంది. కానీ అక్కడ ప్రాణులకీ తన పుణ్యపు ప్రతిఫలమే ప్రాప్తింపబడుతుంది. పుణ్యములు సమాప్తం అయిన తరువాత పున: జన్మ మరియు మృత్యువు చక్రం మరల ప్రారంభమవుతుంది. ("నిష్కర్మియ" ముక్తి యొక్క వర్ణన గీతా అధ్యాయం 3 శ్లోకం 4 మరియు గీతా అధ్యాయం 18 శ్లోకం 49లో కలదు).

ఏ సనాతన పరమధామం మరియు శాంతి యొక్క ప్రాప్తికోసం మరియు ఆ పరమేశ్వరుడి శరణులోకి వెళ్లడం కోసం గీతా అధ్యాయం 18 శ్లోకం 62 మరియు గీతా అధ్యాయం 15 శ్లోకం 4లో చెప్పినారో, ఆయన గీతా జ్ఞానధాతా కంటే వేరైన పూర్ణ పరమాత్మా. గీతా అధ్యాయం 8 శ్లోకం 5 మరియు 7లో గీతా జ్ఞానధాతా తన భక్తిచేయమని చెప్పినారు. దానిచేత జన్మ-మృత్యువు రెండును అలానే ఉంటాయి. ఇందువలనే తరువాత గీతా అధ్యాయం 8 శ్లోకం 8,9,10లో ఆ పరమేశ్వరుడి భక్తి చేయడంకోసం చెప్పినారు దాని వర్ణన గీతా అధ్యాయం 18 శ్లోకం 62 మరియు గీతా అధ్యాయం 15 శ్లోకం 4లో ఉంది. తరువాత గీతా అధ్యాయం 8 లోని శ్లోకం 18లో చెప్పినారు. (గీతా అధ్యాయం 15 శ్లోకం 16-17లో ముగ్గురు పురుషులు చెప్పబడినారు :-

1 :- క్షర పురుషుడు, ఈయన స్వయం గీతా జ్ఞానధాతా, ఈయన్ని క్షర బ్రహ్మ కూడ అంటారు. ఈయన కేవలం 21 బ్రహ్మాండాలకీ ప్రభువు.

2 :- అక్షర పురుషుడు, ఈయన్ని పరబ్రహ్మ అని కూడ అంటారు. ఈయన కేవలం 7 సంఖ బ్రహ్మాండాలకీ ప్రభువు.

3 :- పరమ అక్షర పురుషుడు, ఆయన్ని పరమ అక్షర బ్రహ్మ, పరమేశ్వర్, సత్య పురుషుడు, అవినాశి పరమాత్మా అని కూడ అంటారు, ఆయనే అసంఖ్య బ్రహ్మాండాలకీ స్వామి. ఇక్కడ అంటే శ్రీమద్భగవత్ గీతా అధ్యాయం 8 శ్లోకం 8,9,10,20 మరియు 22లో పరమ అక్షర పురుషుడి విషయంలోని వర్ణన ఉంది. గీతా అధ్యాయం 8 శ్లోకం 18లో అక్షర పురుషుడి విషయంలో వర్ణన ఉంది.)

ఏ సమయంలో అక్షర పురుషుడి ఒక రోజు సమాప్తం అవుతుంది, ఎదైతే ఒక వెయ్యి యుగములది ఉంటుంది. ధ్యానంలో ఉంచుకోండి గీతా అధ్యాయం 8 శ్లోకం 17లోని మూల శ్లోకంలో కేవలం సహస్ర యుగ్ అని రాసి ఉంది, సహస్రచతుర్యుగ్ అని కాదు. ఇందువలన అక్షర పురుషుడి ఒక రోజు సమాప్తం అయినాకా సర్వ ప్రాణులు క్షర పురుషుడి మరియు అక్షర

పురుషుడి కొన్ని క్షేత్రములో నష్టం అవుతాయి. క్షర పురుషుడు మరియు ఇతని సర్వ (21) బ్రహ్మాండాల్లో కల సర్వ ప్రాణులు నష్టమైపోతాయి. ఎప్పుడైతే దినం ప్రారంభం అవుతుందో మరల అన్ని జీవులు తమ కర్మానుసారంగా ఉత్పనం అవుతాయి మరియు చనిపోతాయి. తరువాత గీతా అధ్యాయం 8 శ్లోకం 20లో చెప్పినారు ఏమనంటే కానీ ఈ అవ్యక్త అనగా అక్షర పురుషుడి కంటే (పర:) పైన వేరే సనాతన అవ్యక్త భావ్ అనగా పరమ అక్షర బ్రహ్మా ఉన్నారు, ఆ పరమేశ్వరుడైతే సర్వ ప్రాణులు నాశనం అయిన తరువాత కూడ నాశనం కారు. తరువాత గీతా అధ్యాయం 8 శ్లోకం 21లో చెప్పినారు ఏమనంటే ఆయన్ని అవినాశి అవ్యక్తుడు అని చెప్పినారు, ఆయన్నే పరమేశ్వర్ అని అంటారు. ఆయన ధామం యొక్క ప్రాప్తిచే పరమ గతి అనగా పరమశాంతి ప్రాప్తింపబడుతుంది, దేనినైతే పొందిన సాధకుడు తిరిగి మరల రారు, ఆయన విషయంలో గీతా అధ్యాయం 18 శ్లోకం 62 మరియు అధ్యాయం 15 శ్లోకం 4లో చెప్పబడినది. గీతా జ్ఞానధాతా చెప్పినారు ఏమనంటే ఆ ధామం నా ధామం కంటే పరమం అనగా శ్రేష్టమైనది, ఇందువలన దానిని సనాతన పరమ ధామం అంటారు. (గమనిక:- ఈ గీతా అధ్యాయం 8 శ్లోకం 21 అనువాదంలో తప్పు చేసినారు ఏంటంటే గీతా జ్ఞానధాతా అనిరి ఏమనంటే అది నా పరమ ధామము. వాస్తవంలో మూల శ్లోకంలో రాసి ఉంది “తత్ ధామ్ పరమమ్ మమ” ఇందులో “మమ” శబ్దంలో పొల్లు(మమ్) లేదు. ప్రమాణం కోసం అదే గీతా అనువాదకులు గీతా అధ్యాయం 3 శ్లోకం 23లో “మమ” యొక్క అర్థం చేసినారు ఏమనంటే “మమ”= “నా యొక్కయే”. ఈవిధంగా ఈ అధ్యాయం 8 శ్లోకం 21లో మమ యొక్క అర్థం నా కంటే పరమ ధామం ఉంది, సరియైనది. తరువాత గీతా అధ్యాయం 8 శ్లోకం 22లో స్పష్టం చేసినారు ఏమనంటే పురుష: స: పర: = (స:) ఆ (పర:) రెండవ=వేరే (పురుష:) పరమేశ్వరుడైతే అనన్య భక్తిచే ప్రాప్తింపచేసుకొను యోగ్యుడు, ఆయన అంతర్గతముగా అన్ని ప్రాణులు వస్తాయి. ఆయన సర్వ సంసారము యొక్క రచనా(ఉత్పత్తి) చేసిరి. గీతా అధ్యాయం 8 శ్లోకం 20 నుండి 22 లో గీతా జ్ఞానధాతా కంటే వేరే పరమ పురుషుడి వర్ణన ఉంది, ఇందువలన గీతా జ్ఞానధాతా ఆ ధామంను తన ధామం అని చెప్పలేరు. ఆయన తన ధామం అనగా లోకం కంటే పరమం అనగ శ్రేష్ట ధామం ఆ పరమేశ్వరుడి ధామంను చెప్పినారు, ఇది సరియైన అర్థం.

విచారం చేయండి :- గీతా అధ్యాయం 8 శ్లోకం 20లో “పర:” శబ్దం యొక్క అర్థం “పరే”(=వేరే) చేయబడినది అనగా అవ్యక్తం కంటే (పర:) = వేరే అనగా వేరే అయిన సనాతన అవ్యక్త భావపు పరమేశ్వరుడు ఉన్నారు. ఈవిధముగనే గీతా యొక్క ఈ అధ్యాయం 8 శ్లోకం 22లో చెప్పినారు ఏమనంటే (స:) ఆ (పర:) ఎవరైతే వేరే (పురుష:) పరమేశ్వరుడు ఉన్నారు. ఆయన ప్రాప్తి అనన్య భక్తితోనే సంభవం అవుతుంది.

దీని అన్య ప్రమాణము :- గీతా అధ్యాయం 7 శ్లోకం 12 నుండి 15 లో మూడు గుణముల (రజగుణ బ్రహ్మాగారు, సతగుణ విష్ణువుగారు మరియు తమోగుణ శంకర్‌గారు) భక్తి చేయువారిని రాక్షస స్వభావంను ధరించియున్న మనుషులలో నీచమైన, దూషిత కర్మ చేయు మూర్ఖులనీ చెప్పినారు మరియు గీతా జ్ఞానధాతా చెప్పినారు ఏమనంటే వీరు నన్ను భజించరు. తన భక్తి విషయంలో గీతా అధ్యాయం 7 శ్లోకం 16 నుండి 18లో చెప్పినారు ఏమనంటే నా భక్తిచే అగునట్టి గతి అనుత్త(వ్యర్థమైనది)మైనది. గీతా అధ్యాయం 7 శ్లోకం 19లో చెప్పినారు ఏమనంటే చాలా-చాలా జన్మలు ఎత్తినాకా చివరిలో ఏదో జన్మలో నా భక్తి చేస్తారు లేదంటే మిగతా దేవతల మరియు భైరవుల-భూతముల పూజ చేస్తూ ఉంటారు. కానీ ఇది చెప్పు సంత్

లభించుట దుర్లభం ఏమనంటే వాసుదేవుడు అనగా ఆ పూర్ణ పరమాత్మా, ఎవరి వాస్ అనగా సత్తా అందరి పైన కలదు. ఆయనే (సర్వమ్) అంతయు అనగ ఆయన పూజ యోగ్యులు, ఆయన భక్తిచేతనే పూర్ణ మోక్షం ప్రాప్తింపబడుతుంది. ఆయన సర్వ సృష్టి రచనా కర్తా. అందరి ధారణ-పోషణ చేయువారు. తరువాత గీతా అధ్యాయం 7 శ్లోకం 29లో గీతా జ్ఞానధాతా చెప్పినారు ఏమనంటే ఏ సాధకుడైతే నా జ్ఞానమును ఆధారం చేసుకొని తత్వదర్శి సంత్‌ల ద్వారా జ్ఞానము పొంది కేవలం జరా (వృద్ధాప్యపు దు:ఖముల నుండి) మరియు మరణం (మృత్యువు యొక్క దు:ఖం నుండి) నుండి విడుదలనీ పొందుట కోసం భక్తిచేసి ప్రయత్నం చేస్తారు, వారు సంసారపు అన్ని వస్తువులనీ నశించునవిగా భావించి వాటిని కోరుకొనరు, కేవలం మోక్ష ఉద్దేశ్యముతోనే భక్తి చేస్తారు. వారు (తత్ బ్రహ్మ) ఆ బ్రహ్మని (విదు) తెలిసినవారు, అన్ని కర్మలచేత పరిచితులు, సర్వ ఆధ్యాత్మిక జ్ఞానముచేత పరిచితులు. (గీతా అధ్యాయం 7 శ్లోకం 29)

గీతా అధ్యాయం 8 శ్లోకం 1లో అర్జునుడు ప్రశ్నిస్తారు ఏమనంటే హే భగవాన్! (కిమ్ తత్ బ్రహ్మ) ఆ బ్రహ్మ ఏమిటి? ఆయన తెలుసుకొని సాధకుడు కేవలం మోక్షమే కోరుకుంటాడు. దీనికి సమాధానం గీతా అధ్యాయం 8 శ్లోకం 3లో గీతా జ్ఞానధాతా ఇచ్చినారు. అనినారు ఏమనంటే "ఆయనే పరమ అక్షర బ్రహ్మ". గీతా జ్ఞానధాతా ఈ పరమ అక్షర బ్రహ్మ యొక్క సమాచారం గీతా అధ్యాయం 8లోని శ్లోకాలు 8,9,10, 20, 21, 22, లో కూడ ఇచ్చిరి, ఏవరైతే గీతాజ్ఞానధాతా కంటే వేరే ఉన్నారు. గీతా అధ్యాయం 2 శ్లోకం 17లో చెప్పినారు ఏమనంటే ఏ పరమేశ్వరులైతే సంపూర్ణ జగత్తు యొక్క రచనా చేసినారో, ఏవరిచే ఈ జగత్తు వ్యాప్తమై ఉందో, (అనగా ఎవరి శక్తిచేతనైతే అన్ని బ్రహ్మాండాలన్ని నిల్చి ఉన్నవో, ఆగి ఉన్నవో) ఆయనే వాస్తవంలో అవినాశి పరమాత్మా, ఆయన్ని నాశనం చేయుటలో ఏవ్వరును సమర్థులు లేరు. గీతా అధ్యాయం 15 శ్లోకం 17లో కూడ చెప్పినారు ఏమనంటే పురుషోత్తముడైతే వేరే ఉన్నారు (గీతా అధ్యాయం 15 శ్లోకం 16లో ఇద్దరు పురుషులనీ చెప్పబడినారు, క్షర పురుషుడు మరియు అక్షర పురుషుడు. ఉత్తమ పురుషుడు వీరికంటే వేరే ఉన్నారు, అనగా శ్రేష్ట పరమేశ్వరుడు) ఏవరైతే మూడు లోకాల్లో ప్రవేశించి అందరి ధారణ-పోషణ చేస్తారు. ఆయన పరమాత్మా అనబడుతారు. ఆయనే వాస్తవంలో అవినాశి పరమేశ్వరుడు. (గీతా అధ్యాయం 15 శ్లోకం 17), తరువాత గీతా అధ్యాయం 2 శ్లోకం 59లో కూడ గీతా జ్ఞానధాతా తన కంటే వేరేకల పరమాత్మా విషయంలో చెప్పినారు. గీతా అధ్యాయం 2 శ్లోకం 53 లో చెప్పినారు ఏమనంటే 'హే అర్జున్' వివిధ-వివిధ భ్రమింపచేయు జ్ఞానపు వచనాలచే విచిలితమైన నీ బుద్ధి ఎప్పుడైతే పరమాత్మాయందు నిశ్చలముగా అనగా స్థిరమవుతుందో, అప్పుడు నీవు యోగమునకు ప్రాప్తించబడేదవు (గీతా అధ్యాయం 2 శ్లోకం 53), తరువాత గీతా అధ్యాయం 2 శ్లోకం 59లో చెప్పినారు ఏమనంటే కొంత మంది నిరాహారంగా ఉండి (భోజనాన్ని త్యాగం చేసి కేవలం ఫలహారం లేదా తేలికైనదే తీసుకుంటారు, వారు కొంత సమయం వరకు విషయ-వికారాలనుండి నివృత్తులౌతారు, కానీ సంసారపు పదార్థాల యందు ఆసక్తి నివృత్తం అవజాలదు. శాస్త్రానుసారముగా సాధనా చేయడం చేతనే ఆ అన్య పరమేశ్వరుడి సాక్షాత్కారము అవుతుంది, దానిచే విషయ-వికారములు మరియు ఆసక్తి కూడ నివృత్తి అవుతుంది. గీతా అధ్యాయం 2 శ్లోకం 59 యొక్క మూల శ్లోకంలో "పరమ్" శబ్దం, దాని అర్థం "పర" అనగా 'వేరే=ఇతర' అవుతుంది. ఉదహరణ కోసం గీతా అధ్యాయం 7 శ్లోకం 13లోని మూల శ్లోకంలో ఈ 'పరమ్' శబ్దం ఉంది. ఇందులో గీతా జ్ఞానధాతా చెప్పినారు ఏమనంటే మూడు గుణముల (రజగుణ బ్రహ్మగారు, సతగుణ విష్ణువుగారు మరియు తమోగుణ శంకర్‌గారు) భావముచే

సంసారమంతయు మోహితమవుచున్నది, వీరికంటే వేరైన నన్ను తెలుసుకొనరు. (గీతా అధ్యాయం 7 శ్లోకం 13) ఇందులో పరమ్ = పర = పరే= = వేరే అనగా ఇతర అయ్యింది. ఈవిధముగానే గీతా అధ్యాయం 2 శ్లోకం 59లో "పరమ్" యొక్క అర్థం పర = పరే = ఇతర అనగా వేరే అని తెలుసుకోండి ఎందుకంటే గీతా అధ్యాయం 11 శ్లోకం 55 మరియు గీతా అధ్యాయం 12 శ్లోకం 1 నుండి 6లో ప్రమాణం ఉంది. గీతా అధ్యాయం 11 శ్లోకం 55లో సంకేతం చేసినారు ఏమనంటే (మత్ కర్మకృత్)= శాస్త్రానుకూల భక్తి కర్మ నా కోసం చేస్తూ (మత్ పరమ్) నాకంటే శ్రేష్టమైన పరమాత్మా కోసం చేస్తూ (మత్ భక్త) నా భక్తుడు నాకే ప్రాప్తింపబడుతాడు. ఎందుకంటే ఎప్పటివరకైతే తత్వదర్శి సంత్ లభింపడో, అప్పటివరకు వేదాల అనుసారమైన జ్ఞానముతో "ఓం" నామం యొక్క జపమే పూర్ణ పరమాత్మాదిగా భావించి చేస్తారు. అందుచే బ్రహ్మలోకంకు వెళ్లిపోతారు. ఇందువలనే చెప్పబడినది ఏమనంటే నా భక్తుడు నాకంటే వేరే కల పూర్ణ పరమాత్మా యొక్క భక్తి చేసి కూడ నాకే ప్రాప్తింపబడుతాడు. (గీతా అధ్యాయం 11 శ్లోకం 55)

తరువాత గీతా అధ్యాయం 12 శ్లోకం 1లో స్పష్టం చేసినారు ఏమనంటే అర్జునుడు ప్రశ్నించినారు ఏమనంటే ఏ భక్తులైతే పూర్వోక్తరీతిగా (గీతా అధ్యాయం 11 శ్లోకం 55లో సంకేతం ఉంది) (త్వామ్) మిమ్ముల్ని మరియు ఏవరైతే (అవ్యక్తమ్ అక్షరమ్) అవినాశి అవ్యక్త ("ఆయన వర్ణన గీతా అధ్యాయం 8 శ్లోకం 20 నుండి 22లో కలదు") ఆయన్ని భజిస్తారు, వారిలో ఉత్తమమైన భక్తి చేయు భక్తుడు ఎవరు? (గీతా అధ్యాయం 12 శ్లోకం 1)

తరువాత గీతా అధ్యాయం 12 శ్లోకం 2లో గీతా జ్ఞానధాతా చెప్పినారు ఏమనంటే నా భక్తుడు ఏవరైతే కేవలం నా ధ్యానములో నిమగ్నమై ఉండినాడో, అతను (యుక్తతమా: మతా:) నా విచారముచే అతనే సరియైన సాధకుడు. (గీతా అధ్యాయం 12 శ్లోకం 2)

గీతా అధ్యాయం 12 శ్లోకం 3 నుండి 4లో గీతా జ్ఞానధాతా చెప్పినారు ఏమనంటే " ఎవరైతే ఆ సర్వవ్యాపి, ఎవరి గురించి అయితే నాకును తెలియదో, ఎవరైతే ఎల్లప్పటికి ఒకే రసంలో ఉందునట్టి స్థిరమైన, అచంచల, అవ్యక్త అనగా పరోక్షమైన, అవినాశి పరమ అక్షర బ్రహ్మా యొక్క నిరంతర ఉపాసనా చేస్తారో, అన్ని ప్రాణుల హితముకోసం కాంక్షించు/వేదుకొను సాధకులు అందరి యందు సమాన భావమును ఉంచు సాధకులు నాకే ప్రాప్తింపబడుతారు. భావార్థం ఏమిటంటే ఏ సచ్చిదానంద ఘన బ్రహ్మా అనగా పరమ అక్షర బ్రహ్మా యొక్క జ్ఞానము గీతా జ్ఞానధాతకీ కూడ లేదో, ఆయన జ్ఞానము తత్వదర్శి సంత్‌కు ఉంటుంది. తత్వదర్శి సంత్ లభించకపోవుటచే బ్రహ్మా యొక్క ఓమ్ నామంనే పరమ అక్షర బ్రహ్మా యొక్క నామ జపముగా భావించి సాధనా చేస్తారు. అందుచేత కాల్ వలలోనే ఉండిపోతారు. ఇందువలనే చెప్పబడినది ఏమనంటే ఆ సాధకులు నాకే ప్రాప్తింపబడుతారని. పరమేశ్వర్ కబీర్‌గారు "సోహం" మంత్రమును ఆవిష్కరించి సాధకులకీ చెప్పినారు. కానీ సారనామంను అయినాకూడ రహస్యముగానే ఉంచినారు. సూక్ష్మవేదంలో రాసి ఉంది :-

సోహం శబ్ద హమ్ జగ్ మేం లాయే । సార్ శబ్ద హమ్ గుప్త ఛిపాంయే ॥
సోహం ఊపర్ ఔర్ సతసుకృత్ ఎక్ నామ్ ।
సబ్ హంసోం కా బాస్ హై, నంహి బస్తీ నంహి ఠామ్ ॥
సతగురు సోహం నామ్ దే, గుర్ఝ్ బీరజ విస్తార్ ।
బిన్ సోహం సీఝే నంహి, మూల్ మంత్ర నిజ సార్ ॥

"ఏ సాధకుడు 'సోహం' నామ జపం చేస్తారో, ఇది బ్రహ్మా (అక్షర పురుషుడు, గీతా

అధ్యాయం 15 శ్లోకం 16లో ప్రమాణం కలదు) యొక్క జపం. సారనామం లభించనంతవరకు 'సోహం' మరియు 'ఓం'(ॐ) పూర్ణ మోక్షదాయకం కాదు. "ఓం" నామ జపము బ్రహ్మ(గీతా జ్ఞానధాతా)ది. బ్రహ్మలోకంలో మహాఇంద్రుడి లోకం ప్రాప్తింపబడుతుంది అది బ్రహ్మలోకంలోనే తయారైఉంది మరియు "సోహం" నామ జపపు భక్తి సంపాదనచే బ్రహ్మలోకంలో తయారైఉన్న నకలీ సత్యలోకంకు ప్రాప్తింపబడుతారు. సాధనా కాలంలో సాధకుడు ఇది కూడ చెబుతుంటాడు "అన్ని ప్రాణులు బాగుండుగాకా"

సర్వే భవన్తు సుఖిన్, సర్వే సన్తు నిరామయా: ।
సర్వే భద్రాణి పశ్యన్తు, మా కశ్చిత్ దు:ఖభాగ భవేత్ ॥

భావార్థము :- " అందరూ సుఖంగా ఉండాలి, అందరూ అరోగ్య అనగా ఆరోగ్యంగా ఉండాలి, అందరూ బాగుపడాలి, ఎలాంటి దు:ఖము ఎవరికీ కలుగకుండుగాకా". ఇది మంగళకరమైన కాంక్ష మంత్రమును తయారుచేసి ఆశీర్వాదం ఇస్తాడు, దువా(ప్రార్థన) చేస్తూ ఉంటాడు. దానిచే ఈ సాధకుడి పుణ్యపు సంపాదన మరియు భక్తి ధనము ప్రార్థన ఆశీర్వాదముచే సమాప్తం అయిపోతాయి. తత్వదర్శి సంత్ యొక్క అనుయాయి ఇలాంటి తప్పు ఎన్నటికీ చేయడు. ఇందువలనే చెప్పబడినది ఏమనంటే ఆ పరమ అక్షర బ్రహ్మ యొక్క సాధకుడు కూడ నాకే ప్రాప్తింపబడుతాడు ఎందుకంటే భక్తి ఆశీర్వాదం మరియు మంగళకాంక్షని చేసి సమాప్తం చేసుకొనిరి, కొంత మహాస్వర్గం(బ్రహ్మ లోకం) తిని-ఖర్చుచేసుకొనిరి, తరువాత జన్మ-మరణ మరియు 84 లక్షల ప్రాణుల చక్రంలో పడిపోతారు.

❁ రాజా జనకుడి జీవితంతో సిద్ధికరిస్తాను :_

త్రేతాయుగంలో జనకుడు గారు ఒక ధార్మిక రాజుగా ఉండిరి. వారి పుత్రిక సీతాదేవి ఉండిరి ఏవరైతే త్రిలోకినాథ్ శ్రీ విష్ణు ఉర్ఫ శ్రీ రామచంద్రుడి (కుమారుడు శ్రీ దశరథగారు) గారి భార్య ఉండేను. సతయుగంలో రాజా జనకుడి ఆత్మయే(జీవుడే) రాజా అమ్బరీషుడిగా ఉండేను, ఆయన విష్ణువుగారి పరమ భక్తులుగా ఉండిరి. దానితోపాటు వేదాల అనుసారంగా "ॐ" నామ జపం కూడ చేసేవారు, ఏదైతే బ్రహ్మ సాధన ఉండేను. దాని పరిణామస్వరూపముగా లక్షల సంవత్సరాలు శ్రీ విష్ణువుగారి లోకంలోని స్వర్గంలో తన భక్తిచే కలిగిన సుఖములని అనుభవించిరి. తరువాత లక్షల సంవత్సరాలు బ్రహ్మలోకంలో బ్రహ్మ సాధనా యొక్క సుఖమును అనుభవించిరి. తరువాత త్రేతాయుగంలో పునర్జన్మ జనకుడిది అయ్యింది, వారు ఒక ధార్మిక రాజు ఉండిరి. తన జీవన కాలంలో అనేక యజ్ఞములని (ధార్మిక అనుష్టానములు) చేసిరి. శ్రీ విష్ణువుగారి భక్తి కూడ చేసిరి బ్రహ్మ సాధనా కూడ చేసిరి. ఎప్పుడైతే సంసారం విడిచి వెళ్ళుచుండిరో ఒక విమానం స్వర్గం నుండి వచ్చినది, రాజా జనకుడిని కూర్చుండ బెట్టుకొని ఎగురసాగింది. మార్గములో ఒక నరకం ఉండింది, అందులో 12 కోట్ల జీవులు తన కర్మఫల దండనని అనుభవించుచుండిరి, హా-హాకారం అవుచుండేను. జనకుడు దేవదూతలని అడిగినాడు ఏమనంటే ఇది ఏ దు:ఖితుల అరుపు? విమానం ఆపండి, విమానం ఆగింది. దేవదూతలు చెప్పినారు రాజన్! ఇది ఒక నరకం. ఇందులో ప్రాణులు తమ పాపకర్మల దండనని/శిక్షని అనుభవించుచున్నారు. జనకుడు అనినారు వీరిని ఈ నరకం నుండి తీసివేయండి. నాచే చూడబడలేకున్నది. దేవదూతలు అనినారు జనకుడుగారు ఇక్కడ మీ రాజ్యం లేదు. ఇక్కడ ధర్మరాజు యొక్క ఆజ్ఞ నడుస్తుంది. జనకుడు అనినారు ఏమనంటే వీలైతే వీరిని వదిలివేయండి లేదా నన్ను కూడ ఇదే నరకంలో పడేయండి. దేవదూతలు అనినారు దీని సమాధానం అయితే ధర్మరాజుగారే చెప్పగలరు. రాజా జనకుడు అనినారు ధర్మరాజుతో నా మాటని కలపండి. ధర్మరాజు అక్కడే ఉపస్థితులైరి మరియు సర్వ స్థితిని తెలుసుకొనిన పిదప

అనిరి ఏమనంటే నేను మిమ్ముల్ని ఈ నరకంలో వేయలేను మరియు ఈ 12 కోట్ల జీవులని నేను నరకం నుండి బయట పడేయలేను. ఒక ఉపాయం చెప్పగలను. మీరు (జనకుడుగారు) మీ కొంత భక్తి ధనమును (పుణ్యం మరియు మంత్ర జపం యొక్క భక్తి ధనము) ఈ 12 కోట్ల జీవులకీ ప్రధానం చేయండి. అప్పుడు వీరిని మీతోపాటు స్వర్గంకు పంపించగలను. జనకుడ దయావశమై తన సగం భక్తి సంపాదనని ఆ 12 కోట్ల జీవులకీ ఇచ్చివేసినారు. ఆ 12 కోట్ల ఆత్మలు రాజా జనకుడి ద్వారా ఇవ్వబడిన పుణ్యములచే స్వర్గంలోకి వెళ్లిపోయినవి మరియు రాజా జనకుడు కూడ స్వర్గంలో(విష్ణులోకపు స్వర్గంలో, తరువాత బ్రహ్మలోకపు మహాస్వర్గంలో) నివాసం ఉండి తన పుణ్యముల భోగములని అనుభవించిరి, దానిచే భక్తి ధనము సమాప్తం అయినది.

కథా సారము :- ఏ 12 కోట్ల జీవులకీ రాజా జనకుడు తన సగం పుణ్యములని ఇచ్చి ఉండిరో, ధర్మరాజు ఆ పుణ్యములని 12 కోట్ల జీవులకీ సమానముగా పంచిరి. ఆ పుణ్యముల ఫలస్వరూపముగా ఆ ఆత్మలు స్వర్గంలో ఉండినవి. తరువాత వాటి పుణ్యములు సమాప్తం అయిన తరువాత మరల అదే నరకంలో వేయబడినవి. ఏ పాపకర్మలు శేషంగా ఉండినవో, అవి మరల అనుభవించాల్సి వచ్చింది. రాజా జనకుడితో చాలా పెద్ద మోసం జరిగినది. ఆయన సగం పుణ్యములు అయితే దానం చేయుటచే సమాప్తం అయినవి మరియు సగం పైన స్వర్గంలో అనుభవించి సమాప్తం అయినవి, మరల జనన-మరణ చక్రంలోకి పడిపోయిరి. ఆ జనకుడి జీవాత్మయే

కలియుగంలో సిక్కుల గురువైన శ్రీ నానక్ దేవ్ సాహెబ్‌గారు అయింది. శ్రీ నానక్‌గారికి సుల్తాన్‌పూర్ నగరంలో బేయి నది యొక్క ఒడ్డుపై పూర్ణ పరమాత్మా ఒక జిందా సాధు వేశంలో కలిసిరి. వారిని ఆ సనాతన్ పరమ ధామం (సత్యలోకం = సచ్చ ఖండ్) లోకి తీసుకుపోయిరి. తరువాత మూడవ రోజున అదే బేయి నది ఒడ్డున తిరిగి వదిలిరి. సర్వ తత్వజ్ఞానమును చేయించిరి, వారికీ పూర్వపు అనేక మంచి జీవనపు జన్మలని చూపించిరి, వారికి సత్యనామం(అది రెండు అక్షరాల మంత్రము, అందులో ఒకటి ఓంకారం (ॐ) ఉంది మరియు రెండవది రహస్యమైనది, ఉపదేశికే తెలపబడుతుంది) యొక్క దీక్ష ఇచ్చిరి. అప్పుడు శ్రీ నానక్ దేవ్ సాహెబ్ గారు పూర్ణ మోక్షం అయినది. ఒకవేళ పరమాత్మా తత్వదర్శి సంత్ రూపంలో ప్రకటితులై తత్వజ్ఞానమును తెలియజేయకుంటే శ్రీ నానక్ దేవ్‌గారి జీవుడి జనన-మరణ చక్రం ఎన్నటికి సమప్తం అయ్యేది కాదు. ఆ సత్య సాధనా నా వద్ద (సంత్ రామ్‌పాల్ గారి వద్ద)ఉంది. ప్రసంగం నడుస్తున్నది ఏమనంటే భావనలోకి ప్రవహించి ఆశీర్వాదం ద్వారా తమ భక్తి ధనమును ఎన్నటికి నష్టం చేసుకోకూడదు. మీరు బుద్ధిమంతుడైన ధనవంతుడు తన డబ్బులని వేర్వేరికీ పంచుతుండగా చూసి ఉండరు. ఒకవేళ ఎవరికైనా సహాయం చేయాలనుకుంటే వారికీ సంపాదించు విధానమును తెలియజేయండి. దానిచే తన కాళ్లపై నిలబడి ధనవంతుడు అవ్వగలడు. ఈవిధముగనే భక్తజనులు ఎవరికైనా సహాయం చేయాలనుకుంటే వారికి పూర్ణ గురువు ద్వారా దీక్షని ఇప్పించి భక్తి ధనమును సంపాదించూ ప్రేరణని ఇవ్వండి.

గీతా అధ్యాయం 12 శ్లోకం 5లో చెప్పబడినది ఏమనంటే "ఎవరి ఆస్థా(శ్రద్ధ) సచ్చిదానంద ఘన బ్రహ్మ అనగా పరమ అక్షర బ్రహ్మ యందు కలదో మరియు ఆయన్ని తెలిసినవారో, వారికి చాలామట్టుకు (క్లేశ:) సందేహాల కారణంచేత గొడవ ఉంటు ఉంటుంది? ఆ మానవ శరీరం ధరించినవారి కోసం ఈ కారణంచేత దుఖపూర్వకముగా ప్రాప్తింపచేసుకొను గతిగా ఉంది.

భావార్థము ఏమిటంటే తత్వదర్శి సంత్ లభింపకపోవుటచే కబీర్ పంథి (ఘీసాదాస్ పంథి, గరీబదాస్ పంథి, దాదూ పంథి, నేకిరామ్ పంథి ఉండిరి. అందరూ కబీర్ పంథి అనబడుతారు)లు కూడ కఠినమైన తపస్సు చేస్తారు. వ్రతం-మౌనవ్రతం, మిగత కఠిన సాధనలు కూడ చేస్తారు. ఇందువలన చెప్పబడినది ఏమనంటే ఆ పూర్ణ పరమాత్మా యొక్క సాధనా క్లేషయుక్తముగా(సందేహరహిత) మరియు దుఖపూర్వకముగా ప్రాప్తింపచేసుకొనుటకు యోగ్యమైనది. వాస్తవంలో సర్వ సాధనా ఏదైతే శాస్త్రానుకులమైనదో, అది చాలా సునాయాసమైనది.

ప్రమాణం :- యజుర్వేదం అధ్యాయం 40 మంత్రం 15లో బ్రహ్మ సాధనా కోసం చెప్పబడినది :-

వాయు: అనిలమ్ అమృతమ్ అథ ఇదమ్ భస్మాన్తమ్ శరీరమ్ ।
ఓమ్ కృతమ్ స్మర్, కిలబే స్మర్ కృతు: స్మర్ ॥

భావార్థము :- బ్రహ్మ సాధనా యొక్క ఓమ్(ॐ) నామమే ఉంది. దీనిచే లభించునట్టి అమృతమ్ అనగా మోక్షం ప్రాప్తి కోసం "ఓమ్"(ॐ) నామ జపము (వాయు: అనిలమ్) శ్వాస-ఉ శ్వాసముతో పూర్తి లగ్నంతో(శ్రద్ధతో) పాటు శరీరం నష్టం అగు వరకు (కృతమ్) కార్యము చేస్తూ-చేస్తూ (స్మర్) స్మరణ చేయ్, (కిలబే స్మర్) పూర్తి పట్టుదలతో అనగా విలపించు లాంటి స్థితితో స్మరణ చేయ్, (కృతు: స్మర్) మనుష్య జీవనపు మూల కార్యముగా తెలుసుకోని స్మరణ చేయ్. (యజుర్వేదం అధ్యాయం 40 మంత్రం 15)

తరువాత యజుర్వేదం అధ్యాయం 40 మంత్రం 17లో వేద జ్ఞానధాతా(ఈయనే గీతా జ్ఞానధాతా) చెప్పినారు ఏమనంటే ఆ పూర్ణ పరమాత్మా అయితే పైన కల లోకంలో పరోక్షం అనగా అవ్యక్తముగా ఉన్నారు. (అహమ్ ఖమ్ బ్రహ్మ ఓమ్) నేను బ్రహ్మను, దివ్య ఆకాశ రూపి బ్రహ్మ లోకంలో ఉంటాను, నాది ఓమ్ నామము ఉంది. యజుర్వేదం అధ్యాయం 40 మంత్రం 10లో వేదజ్ఞానధాతా చెప్పినారు ఏమనంటే "కొందరు పరమాత్మని (సమ్భవాత్) ఉత్పన్నం అగునట్టి అవతార రూపంలో సాకారుడిగా భావిస్తారు, కొందరు (అసమ్భవాత్) ఉత్పన్నం కానట్టి అనగా నిరాకారుడిగా భావిస్తారు. ఆ పరమాత్మా ఉత్పన్నం అవుతాదా లేదా అవ్వదా లేదా ఎలా ఉన్నాడో, ఆయన జ్ఞానమును (ధీరాణామ్) తత్వదర్శి సంత్జనులు చెప్పెదరు, వారిచే (శ్రుణు:) వినండి. (యజుర్వేదం అధ్యాయం 40 మంత్రం 10) ఈ ప్రమాణమే గీతా అధ్యాయం 4 శ్లోకం 34లో ఉ ంది ఏమనంటే పరమాత్మా విషయంలో సంపూర్ణ జ్ఞానమును తత్వదర్శి సంత్యే చెప్పెదరు. వారిని అన్వేషించండి, వారితో నిష్కపట భావంతో మరియు దండవత్ ప్రణామం చేసి వినమ్రత తో ప్రశ్నంచడం వలన ఆ తత్వదర్శి సంత్ నీకు తత్వజ్ఞానమును ఉపదేశించేదరు. సూక్ష్మవేదంలో కూడ చెప్పినారు ఏమనంటే :-

నామ్ ఉఠత్ నామ్ బైఠత్, నామ్ సోవత్ జాగ్ రే ।
నామ్ ఖాత్ నామ్ పీతే, నామ్ సేతి లాగ్ రే ॥

భావార్థము :- పరమాత్మా సాధనా కేవలం నామ జపంచేతనే అవుతుంది, ఆ నామపు జపము కార్యము చేస్తు-చేస్తు చేయండి, పడుకోవడానికి పూర్వం, ఉదయం లేవగానే, తినుచున్నప్పుడు, ద్రావణాలు తాగుచున్న సమయంలో అనగా సర్వ కార్యములు చేస్తు-చేస్తు నామ స్మరణ చేయండి. భావార్థము ఏమనంటే హఠయోగం చేయకా కర్మయోగంలో సాధనా చేయండి.

"గీతాలో రెండు విధాలైన జ్ఞానము ఉంది"

గీతా యొక్క ఏ జ్ఞానము నాలుగు వేదాలు (ఋగ్వేదం, యజుర్వేదం, సామవేదం మరియు అథర్వణవేదం) మరియు సూక్ష్మవేదంతో(ఏదైతే సచ్చిదానంద ఘన బ్రహ్మ అనగ సత్య పురుషుడు తన ముఖ కమలం నుండి తత్వజ్ఞానమును పలికినారో) సరితూగినట్లయితే అది తప్పుడు జ్ఞానము అవుతుంది. అది గీతా జ్ఞానధాతా యొక్క సొంత అభిప్రాయం అవుతుంది, అది స్వీకరింపదగినది కాదు. గీతా జ్ఞానధాతా ఎన్నో శ్లోకాల్లో (గీతా అధ్యాయం **13** శ్లోకం **2**,గీతా అధ్యాయం **7** శ్లోకం **18**, అధ్యాయం **6** శ్లోకం **36**, అధ్యాయం **3** శ్లోకం **31**, మరియు అధ్యాయం **18** శ్లోకం **70**లో) చెప్పినారు ఏమనంటే ఇది నా అభిప్రాయము, ఇది నా విచారము. శ్రీమద్భగవత్ గీతాలో **95** శాతం వేదజ్ఞానము ఉంది, **5** శాతము గీతా జ్ఞానధాతా యొక్క సొంత అభిప్రాయం ఉంది. ఒకవేళ అది వేదాలతో సరితూగినట్లయితే సరియైనది, లేదంటే వ్యర్థమైనది. ఉదహరణ కోసం గీతా అధ్యాయం **2** శ్లోకం **37-38** సరిపోతుంది. ఇందులో విరోధాభాసము కలదు. గీతా అధ్యాయం **2** శ్లోకం **37**లో అయితే లాభం-హాని గురించి చెప్పుచున్నారు. చెప్పినారు ఏమనంటే నీవు యుద్ధంలో మరణించి స్వర్గంకు ప్రాప్తింపబడేదవు లేదా యుద్ధంను గెలిచి పృథ్వీ రాజ్యంను అనుభవించేదవు. ఇందువలన హే అర్జున్! యుద్ధం చేయదానికి నిలబడు. (గీతా అధ్యాయం **2** శ్లోకం **37**) తరువాత గీతా అధ్యాయం **2** శ్లోకం **38**లోనే తక్షణమే దీనికి వ్యతిరేకముగా చెప్పినారు ఏమనంటే జయం-పరాజయం అనగా గెలుపు-ఓటమి, సుఖం-దు:ఖంను సమానముగా తెలుసుకొని యుద్ధం కోసం తయారవు. ఈవిధముగా యుద్ధం చేయుటచేత నీవు పాపంకు ప్రాప్తింపబడవు. (గీతా అధ్యాయం **2** శ్లోకం **38**)

గీతా అధ్యాయం **11** శ్లోకం **33**లో కూడ స్పష్టం చేసినారు ఏమనంటే "నీవు లే, యశమును ప్రాప్తించుకో. శత్రువులని జయించి ధన-ధాన్యంతో సంపన్నముగా రాజ్యమును అనుభవించేదవు. నేను నీ ఎదుట కల యోధులని ముందే చంపి యున్నాను, నీవు కేవలం నిమిత్త మాత్రుడవు కా.

"పాండవుల ద్వారా చేయబడిన యజ్ఞము"

మహాభారత గ్రంథంలో ఒక ప్రకరణ వస్తుంది ఏమనంటే కురుక్షేత్రపు మైదానంలో యుద్ధం అయినది, కోట్ల సైనికులు చనిపోయిరి, కోట్ల సోదరిమణులు విధవలయ్యిరి, కోట్ల పిల్లలు అనాథలు అయ్యిరి. పాండవులు యుద్ధంను జయించిరి. కౌరవులు సర్వనాశనం అయ్యిరి. దిల్లీ (ఇంద్రప్రస్థ) సింహాసనంపై శ్రీ యుధిష్ఠురుడిని కూర్చుండపెట్టి శ్రీ కృష్ణుడు "ద్వారకా" వెళ్లిపోయిరి. యుధిష్ఠర్ రాజుకీ భయంకరమైన స్వప్నంలు రాసాగినవి, అందులో తలలు నరకబడిన వ్యక్తులు వారి భవనంలోకి ప్రవేశిస్తూ కనిపించసాగినవి. కోట్ల పిల్లలు తండ్రిగారు! తండ్రిగారు! అంటూ అరుపులతో కనిపించసాగిరి, కోట్ల సైనికుల విధవా భార్యలు కాంత్! కాంత్! అంటూ-అంటూ విలపిస్తూ-తపిస్తూ తన తల వెంట్రుకలని పీక్కుంటూ కనిపించసాగినవి. వారి ఆర్థనాదాలు భావించండి అనుచున్నవి ఏమనంటే మహల్ యొక్క సుఖమును అనుభవించడం కోసం మా ఐదోతనమును నాశనం చేయువారు ఈ పిల్లలతో పాటుగా మమ్ముల్ని కూడ చంపివేయండి, నీ ఐశ్వర్యము పూర్ణం అవుతుంది. ఎన్ని రోజులు ఉండేదరు ఈ సింహాసనంపై? ఒకరోజు ఉదయపు సమయంలో రాజా యుధిష్ఠరుడు స్నానం చేయదానికి గంగా ఒడ్డుకు వెళ్లిరి,

అక్కడ వేల సంఖ్యలో మహిలలు కూడ తమ ఐదోతనం యొక్క గాజులు, ఎవైతే విధవ అయినాకా తెంపబడుతాయో, వాటి జలప్రవాహం చేయడం కోసం అదే ఘట్టంపై వెళ్లిరి, ఎడ్చు చుండిరి, బాదపడుచుండిరి, కొందరు అచేతనులై కిందపడిపోయి ఉండిరి, వారి పిల్లలు ఆ విధవా తల్లిపై పడి ఎడ్చుచుండిరి. కొందరు ముసిలి ఆడవాళ్లు ఇద్దరిద్దరు మహిళలు చేతి సహాయంతో నడుచుచుండిరి మరియు అందరూ ఏడ్చుచుండిరి. ఈ వికృతమైన దృశ్యమును చూసి రాజా యుధిష్టరుడు స్నానం చేయకనే వెళ్లిపోయిరి. దినమంతయు అదే దృశ్యం కనుల ఎదుట తిరగసాగినది. ఏమియు తినలేదు-తాగలేదు, రాత్రి పడుకోగా అదే దృశ్యం కనుల ఎదుట ఉ ండింది. ఎలాగోలాగో పడుకుంటే అవే కలలు రాసాగినవి ఏవైతే రెండు-మూడు రోజుల క్రితం కనిపించినవి. రాజా యుధిష్ఠరుడు పడుకోలేకుండినారు, ఎడవలేకుండినారు, ఏమి తినలేకపోవుచుండిరి, కేవలం నామమాత్రముగా ఆహారం తీసుకొనేవారు. కళ్లు తెరిచినట్లుగా, ముఖము భయం-భయంగా ఉండేది. ద్రోపది తన పెద్ద భర్త యొక్క ఈ స్థితిని కొన్ని రోజుల నుండి చూచుచుండేను. ఎన్నోసార్లు కారణం కూడ అడిగింది. కానీ సమాధానం వచ్చేది ఏమియు లేదు-ఏమియు లేదు. ఎప్పుడైతే ద్రోపదికి సంతోషజనకమైన సమాధానం లభించలేదో మరియు యుధిష్టరుడి స్థితి ప్రతిరోజు దిగజారుతుండడం చూసి దానిని మిగతా పాండవులకీ చెప్పవలిసి వచ్చినది. నలుగురు పాండవులు (భీమ్, అర్జున్, నకుల్ మరియు సహదేవ్) యుధిష్టరుడుగారి వద్దకు వెళ్లిరి మరియు వినమ్రతాపూర్వకముగా ఆందోళనచెందు కారణంను అడిగిరి. యుధిష్టరుడు ఆ సమయంలో కూడ అనినాడు ఏమియు లేదని. ఎప్పుడైతే పెద్ద సోదరుడు జీవించి యుండగా చిన్నోళ్లు చింత(టెన్షన్) చేయకూడదు. కానీ అర్జునుడు అనినాడు ఏమనంటే పెద్దన్నయ్య మేము ఏమైనా చిన్న పిల్లలమా? మేము మా సోదరుని బాధని పంచుకోలేమా? మీరు మమ్మల్ని మీ సోదరులుగా భావించరా? యుధిష్టరుడి కళ్లనుండి నీళ్లు వచ్చినవి మరియు నలుగురిని దగ్గరగా తీసుకొని హృదయానికీ(ఛాతీకి) హత్తుకొని తరువాత వారి ముఖముపై చేతిని ఉంచి అనిరి ఏమనంటే అలా అనకండి, మీరు నా సోదరులు కాదు నా జీవితం మరియు తండ్రిగారి గుర్తులు, కానీ అలాంటి విషయం ఏమియు లేదు మీ నుండి దాచడానికీ. సహదేవుడు కళ్లలో నీళ్లు నిండి అనినాడు ఏమనంటే పెద్ద అన్నయ్య! అనిపిస్తుంది మీరు రాజై నీతిలేని-మోసపూరితులైనట్లు ఉన్నారు. మా నుండి తప్పకుండా ఏదో ఒకటి దాచుచున్నారు ఉన్నది ఉన్నట్లు సత్యముగా చెప్పండి లేదంటే మీకు మా నలుగురి మీద ఆనా. లేదంటే మేముకూడ తినడం-తాగడం త్యాగము చేస్తాము. యుధిష్టరుడికీ ఆ చిన్న సోదరుడి ప్రేమపూరిత మాటలు వివశుడిని చేసినది వారి ఎదుట తన దు:ఖమును వ్యక్తం చేయడం కోసం. అప్పుడు ఏ-ఏ స్వప్నములు మరియు గంగా నది ఒడ్డుకు ఏ దృశ్యములు చూసినారో, అన్ని చెప్పినారు. పాండవుల గురువు శ్రీ కృష్ణులుండిరి. (ప్రమాణం కోసం గీతా అధ్యాయం 2 శ్లోకం 7 మరియు గీతా అధ్యాయం 4 శ్లోకం 3లో)

ఇందువలన ఐదుగురు పాండవులు ద్వారకాకు వెళ్లిరి మరియు యుధిష్టరుడు పడు చింతని కృష్ణుడికి తెలిపిరి మరియు ఈ సంకటం వచ్చుటకు కారణం మరియు నివారణ(సమాధానం) అడిగిరి. శ్రీ కృష్ణుడు చూసి-ఆలోచించి చెప్పిరి ఏమనంటే యుధిష్టరుడిపైన చెడు ఆత్మల నీడ ఉ ంది మరియు యుద్ధంలో చేసిన బంధుసంహారం యొక్క పాపము తలపై ఎక్కి ఉంది.

సమాధానము:- శ్రీ కృష్ణుడు చెప్పినారు ఏమనంటే ఒక అశ్వమేఘ యజ్ఞము చేయండి. పృథ్విపై కల సాధు-సంత్, ఋషి-మహర్షి, బ్రాహ్మణులు, మీ బంధువులు మరియు స్వర్గలోకపు

సర్వ దేవతలకీ ఆ యజ్ఞంలోని భండారాలో భోజనాన్ని చేయించండి. ఒక పంచాయణ్ అనగా పంచముఖి శంఖువు తెండి. దానిని ఒక చక్కగా ఉంచబడిన బల్లపై పెట్టండి. ఎప్పుడైతే సర్వ ఉపస్థిత బంధువులందరూ భోజనం చేస్తారో, అప్పుడు ఆ శంకువు తనకు తానుగా శబ్దం చేస్తుంది. అప్పుడు మీ ఈ మూడు తాపముల సంకటం సమాప్తం అవుతుంది. ఒకవేళ శంకువు శబ్దం చేయనట్లయితే యజ్ఞం సంపూర్ణ కానట్లే, సంకటం అలానే ఉండిపోతుంది. ఇది విని అర్జునుడికి పాము పడగెత్తినట్లు అయ్యింది. ఆయన మెదడు పగిలినట్లు అయ్యింది. ఆలోచించసాగాడు ఏమనంటే ఎప్పుడైతే యుద్ధపు తయారి అగుచుండేనో, నేను యుద్ధం వద్దని అనుచుంటిని. అప్పుడు భగవానుడు యుద్ధం చేయడానికి పదే-పదే ప్రేరింపించుచుండిరి. అనిరి ఏమనంటే మీకు ఏమియు పాపం తగలదు, నీవైతే నిమిత్త మాత్రుడవు. నీ రెండు చేతుల్లో లడ్డు ఉంది. ఇప్పుడు అంటున్నారు ఏమనంటే యుద్ధంలో చేసిన నరసంహారం యొక్క పాపమే మీ సంకటం యొక్క కారణమని. సమాధానం కూడ ఎలాంటి చెప్పినారంటే ఆ సమయంలోని కోట్ల రూపాయలు (వర్తమానంలో అరబులు, ఖరబులు) ఖర్చుచేయవల్సి ఉంటుంది. ఈ విచారం చేసి అర్జునుడు విషపు గుక్కని తాగిరి ఏమనంటే ఒకవేళ నేను నేడు శ్రీ కృష్ణుడితో ప్రశ్నించి అడుగుతాను ఏమనంటే గీతా జ్ఞానం ఇచ్చు సమయంలో మీరు అనుచుంటిరి యుద్ధం చేయండి, మీరు పాపంకు ప్రాప్తింపబడరని. ఇప్పుడు అదే యుద్ధంలో చేసిన పాపమే సంకటం యొక్క కారణమని చెప్పినారు. సోదరుడు యుధిష్టరుడు ఇలా ఆలోచించేదడు ఏమనంటే ఖరబుల రూపాయలు నా చికిత్సకోసం ఖర్చు అవాల్సి ఉంది అర్జునుడు అందుచేతనే శ్రీ కృష్ణుడితో వాద-వివాదం చేస్తున్నాడు, ఇతడు నా చికిత్స చేయాలని అనుకోవడంలేదు. కొంత సందేహం కూడ యుధిష్టరుడు సోదరుడికి అనిపిస్తే ఇతడు చనిపోగలడు, చికిత్స చేయించుకోడు. ఈ విచారం చేసి అర్జునుడు యజ్ఞపు తిథి మరియు స్థానమును అడిగి యజ్ఞం యొక్క తయారి చేసిరి. ఆ యజ్ఞంలో మూఫైమూడు **(33)** కోట్ల దేవతలు, **88** వేల ఋషులు, **12** కోట్ల బ్రాహ్మణులు, **56** కోట్ల యాదవులు, (అర్జునుడి అత్తగారు ద్వారకా వైపు నుండి) తొమ్మిది నాథులు, **84** సిద్ధ మహాత్మా, మిగతా అనేక సామాన్య జనులు వచ్చిరి మరియు శ్రీ కృష్ణుడి సహితముగా అందరూ భోజనం చేసిరి. కానీ శంఖువు శబ్దం చేయలేదు. తరువాత సంత్ సుదర్శనులని(సూపచ్) పిలిపించిరి, అప్పుడు శంకువు శబ్దం చేసినది, యజ్ఞం సంపూర్ణం అయినది. ఆ సమయంలో కరుణామయ నామంతో ప్రకటిత పరమాత్మా, ఎవరైతే తత్వదర్శి సంత్ యొక్క లీలా చేయడానికి ప్రత్యేక యుగంలో వస్తారు, వచ్చిఉండిరి. సుదర్శన్ వారి శిష్యుడుండిరి మరియు సత్యనామం (సతనామం, ఎదైతే రెండు అక్షరములది, ఒకటి ఓమ్ రెండవది తత్) యొక్క భక్తి చేయుచుండిరి. ఈ కారణంచేతనే పాండవుల యజ్ఞం సఫలం అయి ఉండేను మరియు ఆ మూడు తాపములచే వచ్చిన సంకటం పాండవులది సమాప్తం అయినది, ఏదైతే శ్రీ కృష్ణుడు భోజనం చేయుటచేత మరియు పైన తెలిపిన మహానుభావులు భోజనం చేయుటచేత సమాప్తం కాలేదు. శ్రీ సుదర్శన్‌గారు ఆ పరమ అక్షర బ్రహ్మ అనగా పూర్ణ పరమాత్మా యొక్క భక్తి చేయుచుండేవారు. సూక్ష్మవేదంలో చెప్పిరి :-

తుమ్ కౌన్ రామ్ కా జపతే జాపమ్ । తాంతే కంటే నా తుమ్హారేం తింనో తాపమ్ ॥

భావార్థము :- మీరు ఏ రాముడి భక్తి నామంను జపిస్తారు, దానిచే మీ మూడు తాపములు కూడ సమాప్తం కావు, మోక్షం అయితే చాలా దూరపు విషయం. ఇందువలన నా (సంత్ రామ్‌పాల్ దాస్) దగ్గర ఆ సత్య సాధనా ఉంది, రెండు అక్షరముల సత్యనామం ఉంది. రండి మరియు దీక్షని తీసుకొని మీ ఆత్మ కళ్యాణం చేయించుకోండి.

ఇప్పుడు తిరిగి అదే ప్రసంగం పైకి వద్దాము ఏదంటే గీతాలో రెండు విధాలైన జ్ఞానము ఉంది అనగా విరోధాభాసం ఉంది. ఒకటైతే గీతా జ్ఞానధాతా యుద్ధం చేయించడం కోసం తన శాయశక్తులు ప్రదర్శించినారు, అవి వేద విరుద్ధం అగుటచేత మరియు సత్యం నుండి వేరే ఉండుటచే స్వీకరింపతగినవి కావు, ఇది ఈయన అభిప్రాయం. ఇందువలన గీతా అధ్యాయం 12 శ్లోకం 5లో చెప్పబడినది ఏమనంటే ఆ సచ్చిదానంద ఘన బ్రహ్మా యొక్క భక్తి సందేహం(క్లేషం) మరియు దు:ఖపూర్వకముగా ప్రాప్తింపబడుతుంది. కానీ వేదాల్లో రాసి ఉంది ఏమనంటే తత్వదర్శి సంత్ లభించిన తరువాత ఆ పరమాత్మా (పూర్ణబ్రహ్మా) యొక్క భక్తి కార్యములు చేస్తు-చేస్తు నామ జప సాధనా చేస్తూ చేయబడుతుంది, చాలా సరళమైనది. దీనిచే సిద్ధిస్తున్నది ఏమిటంటే గీతా జ్ఞానధాతా ఏదైతే తన అభిప్రాయంను చెప్పినారో, ఒకవేళ అది వేదాలతో(నాలుగు వేదాలు కలవు :- 1. ఋగ్వేదం, 2. యజుర్వేదం, 3. సామవేదం, 4. అథర్వణవేదం మరియు ఐదవ వేదం ఉంది సూక్ష్మవేదం) సరితూగనట్లయితే అది వ్యర్థమైన జ్ఞానము. అది గీతా జ్ఞానధాతా ఇంటిది, దానిని మనం గ్రహించకూడదు, దానిని మనం అంగీకరించాల్సిన అవసరం లేదు.

మిగతా ప్రమాణము :- గీతా అధ్యాయం 12 శ్లోకం 8 నుండి 19 వరకులో తన అభిప్రాయంను చెప్పినారు. గీతా అధ్యాయం 12 శ్లోకం 8లో గీతా జ్ఞానధాతా చెప్పినారు ఏమనంటే నాలో మనస్సు పెట్టు, నాయందు బుద్ధిని పెట్టు, నాకే ప్రాప్తించేదవు. ఈవిధముగనే (ఊర్ధ్వమ్) పైన కల అవ్యక్తుడి భక్తి చేసినట్లయితే అతనికీ ప్రాప్తింపబడుతావు, ఇందులో ఎలాంటి సందేహం లేదు. (గీతా అధ్యాయం 12 శ్లోకం 8)

గీతా అధ్యాయం 12 శ్లోకం 9లో గీతా జ్ఞానధాతా చెప్పుచున్నారు ఏమనంటే ఒకవేళ నన్ను పొందాలనుకుంటే మరియు ఒకవేళ నీవు మనస్సుని నాలో కేంద్రీకరించుటలో సమర్థుడవు కాకుంటే హే ధనంజయ్! "అర్జున్" అభ్యాస యోగంను అనగా నామ జపం మరియు నిత్య పాఠ్ చేయుట మొదలగునవి చేయుట అభ్యాసం అనబడుతుంది, చేసి నన్ను పొందాలని కోరికను ఉంచుకో.

గీతా అధ్యాయం 12 శ్లోకం 10లో గీతా జ్ఞానధాతా అంటున్నారు ఏమనంటే ఒకవేళ నామ-జపం, నిత్య పఠనం మొదలగు అభ్యాసములు చేయుటలోను సమర్థుడవు కాకుంటే (మత్ కర్మ పరమ:) నా కోసం శ్రేష్ట కర్మ చేయువానిగా అయిపో. ఈవిధముగా నా కోసం శుభ కర్మ చేస్తూ కూడ సిద్ధికి ప్రాప్తింపబడుతావు.

గీతా అధ్యాయం 12 శ్లోకం 11లో గీతా జ్ఞానధాతా అంటున్నారు ఏమనంటే ఒకవేళ (మధ్యోగమ = మత్ యోగమ్) నా ద్వారా చెప్పబడిన భక్తి సాధనా పై ఆశ్రితుడవై పైన తెలిపిన సాధనని చేయుటలోను నీవు సమర్థుడవు కాకుంటే (యతాత్మవాన్ = యత్ ఆత్మవాన్) యతి ఆత్మవంతుడవు కమ్ము. "యతి" అర్థం ఏమిటంటే తన భార్య కాకుండా వేరే ఏ స్త్రీ యెడల విషయవికారవశమై మనస్సులో ఎన్నడు ద్వేషం ఉత్పన్నం కాకున్నచో, అతన్ని యతి పురుషుడు అంటారు. ఎలాఐతే శ్రీ రామచంద్రుడిని యతి అనగా సంత్ భాషలో "జతి" అనబడుతారు. శ్రీ సుఖదేవ్ = సుఖదేవ్ (శ్రీ వ్యాసుడి పుత్రుడు) గారిని కూడ యతి=జతిగా భావింపబడినారు మరియు సీతాదేవి "సతీ" అని భావింపబడినారు. ఇందవలన చెప్పబడినది ఏమనంటే యతాత్మవాన్ అనగా యతి పురుషుడవై సర్వ కర్మల ఫలమును త్యాగము చేయ్. (గీతా అధ్యాయం 12 శ్లోకం 11)

గీతా అధ్యాయం 12 శ్లోకం 12లో గీతా జ్ఞానధాతా అంటారు ఏమనంటే (అభ్యాసాత్)

నామజపం, నిత్య పఠనం మొదలగు ఏదైతే అభ్యాసం చేయబడుతుందో, దానికంటే శ్రేష్ఠమైనది జ్ఞానము అనగా జిజ్ఞాసుడవై జ్ఞానమును ప్రాప్తింపచేసుకో. జ్ఞానముతో ధ్యానము అనగా హఠ యోగ సాధనా చేసి సమాధి పొందుట ఇక్కడ గీతా జ్ఞానధాతా అభిప్రాయం ప్రకారం ధ్యానం అని చెప్పబడినది. దానినే అందరూ ఋషిజనులు అనుసరించేవారు. దానినే వర్తమానంలో మెడిటేషన్ అంటారు. ధ్యానం కంటే శ్రేష్ఠం సర్వ కర్మల ఫలమును త్యాగము ఎందుకంటే త్యాగముచేత తత్కాల్ శాంతి ప్రాప్తింపబడుతుంది. (ఇది గీతా జ్ఞానధాతా యొక్క అభిప్రాయం)

గీతా అధ్యాయం 12 శ్లోకం 13-14లో గీతా జ్ఞానధాతా అంటున్నారు ఏమనంటే ఏ వ్యక్తి అయితే సర్వ ప్రాణులయందు ద్వేష భావ రహితుడు, అందరి మిత్రుడు మరియు దయాగుణం కలవాడు. ఎలాఐతే రాజా జనకుడు ఉండేవాడు. మమత రహితముగా అంహకార రహితముగా సుఖ-దు:ఖాల యందు సమానంగా ఉండువాడు, క్షమాగుణంకలవాడు, సర్వకాల సర్వావస్థల యందును సంతుష్టుడై ఉండు యోగి, (యతాత్మా) యతి పురుషుడు, దృఢ నిశ్చయుడో అనగా ఎదైతే నేను జ్ఞానమును నా అభిప్రాయం లేదా వేద జ్ఞానమును చెప్పినానో, దాని దృఢ నిశ్చయంతో పాలన చేస్తాడో, అతడు నాపై సమర్పితుడైన నా భక్తుడు నాకు ప్రియమైనవాడు.

ఈవిధముగా గీతా అధ్యాయం 12 శ్లోకం 15 నుండి 19 వరకులో తన అభిప్రాయం చెప్పినారో అది కేవలం నాస్తికతవైపు తీసుకెళ్లునదిగా ఉంది. పై తెలిపినట్టు (గీతా అధ్యాయం 12 శ్లోకం 8 నుండి 12 వరకు) ఏమనంటే :-

నాయందు మనస్సుని లగ్నం చేయ్, ఒకవేళ మనస్సు లగ్నం చేయలేకపోతే నామం, జపం మరియు నిత్య పఠనం మొదలగు వాటి అభ్యాసం చేస్తు ఉండు. అభ్యాసం యొక్క అర్థం నిత్య ప్రాప్తి పదే-పదే కర్మలు చేయుట. నామ-జపం, నిత్య పఠనం చేసి నాకే ప్రాప్తింపచేసుకొను కోరికని ఉంచుకో. ఒకవేళ నామజపం, నిత్య పఠనం కూడ చేయలేకుంటే నా కోసం అనగా పరమాత్మా కోసం కర్మచేయువానిగా అయిపో. ఉదహరణ కోసం ఎలాఐతే ధార్మిక కర్మలు చేస్తారు. చద్దరులు పంచుట, భోజన భండారా (అన్నదానం) చేయుట, మందిరాన్ని నిర్మించుట, బావులు తవ్వుట, పక్షులకీ గింజలు వేయుట మొదలగునవి భగవాన్ ప్రాప్తికోసం చేయు కర్మలు అనబడుతాయి. వీటిని చేయుటచే కొంత సిద్ధి ప్రాప్తింపబడుతుంది. ప్రియ పాఠకులారా! ధ్యానంతో ఆలోచించండి, ఈ శ్లోకంలో ఈ కర్మలచే అగునట్టి ఫలం కూడ చెప్పినారు ఏమనంటే "సిద్ధి" ప్రాప్తింపబడుతుంది. తరువాత సాధకుడు స్వయం మంత్ర-తంత్ర, ఆశీర్వాదము మరియు శాపం ఇచ్చు యోగ్యుడిగా అయిపోతాడు మరియు మహర్షిగా ప్రసిద్ధుడౌతాడు. (గీతా అధ్యాయం 12 శ్లోకం 10)

ఒకవేళ భగవానుడి కోసం కర్మ కూడ చేయలేకపోతే యతి (జతి) పురుషుడవై కర్మ ఫలమును త్యాగం చేయ్.

విచారం చేయండి :- భగవానుడి కోసం ధార్మిక కర్మలే చేయలేకపోయినట్లయితే ఎలాంటి కర్మలు శేషముగా ఉన్నవి, వేటి ఫలమును త్యాగం చేసేదవు. దీనిని అంటారు తల-తోక లేని జ్ఞానము. (గీతా అధ్యాయం 12 శ్లోకం 11) తరువాత గీతా అధ్యాయం 12 శ్లోకం 12లో అయితే అద్భుతమే చేసినారు. అనినారు ఏమనంటే అభ్యాసం అనగా నామజపం నిత్య పఠనం రూపి అభ్యాసం కంటే జ్ఞానము శ్రేష్ఠమైనది, ఎదైతే గీతా జ్ఞానధాతా తన అభిప్రాయం చెప్పుచున్నారు, ఇక్కడ ఈ జ్ఞానపు చర్చా ఉంది. జ్ఞానం కంటే ధ్యానం(మెడిటేషన్) అనగా హఠపూర్వకముగా ఒక స్థానంపై ఏకాంతంలో ఆసనంపై (గీతా అధ్యాయం 6 శ్లోకం 10 నుండి 15లో చెప్పబడిన

విధానం ఏదైతే గీతా జ్ఞానధాతా యొక్క అభిప్రాయం) కూర్చోవడం శ్రేష్టమైనది. ధ్యానం కంటే అన్ని ధార్మిక కర్మపు ఫలములని త్యాగం చేయడంచేత తక్షణమే శాంతి లభిస్తుంది. గీతా అధ్యాయం 12 శ్లోకం 11లో అన్ని ధార్మికతా కర్మలు కూడ త్యాగము చేయాలని ఆదేశం ఉంది. ఈవిధంగా ఈ జ్ఞానము సాధకులనీ నాస్తికతా వైపు త్రోసివేస్తున్నది. ఇది గీతా జ్ఞానధాతా యొక్క శాస్త్రవిరుద్ధమైన జ్ఞానము, అందుచేతనే సాధకులు శాస్త్రవిధిని త్యాగం చేసి మనస్సుకు నచ్చిన ఆచరణ చేయసాగిరి మరియు తమ అమూల్య మనుష్య జీవనాన్ని వ్యర్థం చేసుకుంటారు. ఒకవేళ ఈ జ్ఞానమే సరియైనదయితే అంటే భగవంతుడి యందు మనస్సు లగ్నం కాకుంటే అభ్యాసం (నామ జపం, నిత్య పఠనం) చేయ్, అభ్యాసం చేయలేకపోతే భగవంతుని కోసం కర్మ చేయ్, భగవంతునికోసం కర్మ చేయలేకపోతే సర్వ కర్మల ఫలమును త్యాగం చేయండి అట్లయితే నాలుగు వేదాల మరియు శ్రీ మద్భగవత్ గీతాలోని మిగతా 650 శ్లోకాల యొక్క (ఎందుకంటే సుమారు 50 శ్లోకాల్లో గీతా జ్ఞానధాతా అభిప్రాయపు జ్ఞానము ఉంది) ఆవశ్యకత ఏమి ఉండేను. ఇవే 4-5 సరిపోయేవి కదా. ఈవిధంగా గీతా జ్ఞానధాతా ఏదైతే తన అభిప్రాయంను చెప్పినారో, ఏదైతే వేదాలకీ విరుద్ధముగా ఉందో, అది స్వీకరించ యోగ్యమైనది కాదు. గీతా అధ్యాయం 12 శ్లోకం 20లో తన అజ్ఞానమును దాచిపెట్టుకోవడానికి మరల అనినారు ఏమనంటే కానీ ఏ (శ్రద్యానా:) సాధకుడు శ్రద్ధతో పాటు (మత్పరమా: = మత్ పరమా:) నా కంటే శ్రేష్టుడైన పరమేశ్వరుడిని (పర్యువాసతే) పూజిస్తారో, వారు నాకు మిక్కిలి ప్రియమైనవారు. ఎలాఐతే ప్రారంభంలో వర్ణన ఉంది ఏమనంటే గీతా అధ్యాయం 5 శ్లోకం 14 నుండి 16, 20, 24, 25, 26 లో కూడ ప్రమాణం ఉంది ఏమనంటే గీతా జ్ఞానధాతా తన కంటే వేరే ఉన్న ప్రభువు విషయంలో చెప్పినారు. గీతా అధ్యాయం 5 శ్లోకం 14లో గీతా జ్ఞానధాతా చెప్పినారు ఏమనంటే (ప్రభు) పరమాత్మా మానవుల యొక్క కర్తృత్వమునుగాని, వారి కర్మలని కానీ, కర్మఫల సంయోగమును కానీ ఉత్పత్తి (సృజింపదు) చేయదు. అయితే సర్వ ప్రాణులు తమ స్వభావవశముచే కర్మలు చేస్తాయి.

గీతా అధ్యాయం 5 శ్లోకం 15 :- (విభు:) సర్వవ్యాపి అనగా వాసుదేవుడు ఏవరి వర్ణన అయితే గీతా అధ్యాయం 3 శ్లోకం 14-15లో కలదు. చెప్పినారు ఏమనంటే సర్వ ప్రాణుల ఉత్పత్తి అన్నం నుండి అవుతుంది, అన్నం వర్షం వలన ఉత్పన్నం అవుతుంది, వర్షం ధార్మిక అనుష్టానములు అనగ యజ్ఞములచేత అవుతుంది. యజ్ఞము శాస్త్రానుకూల ధార్మిక కర్మలచేత ఉత్పన్నం అవుతంది. ధార్మిక కర్మలైతే బ్రహ్మా అనగా క్షర పురుషుడి నుండి ఉత్పన్నం అవుతాయి. బ్రహ్మని అనగా క్షర పురుషుడిని (అక్షర: సమ్ ఉద్భవమ్) అవినాశి పరమాత్మా అనగా పరమ అక్షర్ బ్రహ్మా నుండి ఉత్పన్నం అయిన వానిగా తెలుసుకో. దీనిచే సిద్దిస్తున్నది ఏమనంటే (సర్వగతమ్ బ్రహ్మా) సర్వవ్యాపి పరమాత్మా అనగా "విభు:" సర్వవ్యాపి పరమేశ్వరుడు కేవలం ఏవ్వరి పాపము మరియు శుభకర్మని గ్రహింపడు. ఆయనచేతనే సర్వ (జన్తవ:) జీవ-జంతు మరియు మనుషులు మోహితులగుచుండిరి.

గీతా అధ్యాయం 5 శ్లోకం 16 మరియు 17 చదవడం వలన స్పష్టం అవుతుంది ఏమనంటే గీతా జ్ఞానధాతా తన కంటే వేరైన పరమేశ్వరుడి విషయంలో చెప్పినారు. ఈవిధంగా గీతా అధ్యాయం 5 శ్లోకం 20, 24, 25, 26 ని గీతాలో అన్య అనువాదకుల ద్వారా చేయబడిన సరళార్థముచే అర్థం చేసుకోగలుగుతాము.

ఈవిధంగ గీతా అధ్యాయం 6 శ్లోకం 7లో స్పష్టంగా "పరమాత్మా" శబ్దం మూల శ్లోకంలో రాసి ఉంది ఏదైతే గీతా జ్ఞానధాతా కంటే అన్యుడైన "పరమాత్మా" యొక్క ప్రమాణం ఉ

ంది ఎందుకంటే గీతా అధ్యాయం 15 శ్లోకం 17లో చెప్పినారు ఏమనంటే శ్లోకం 16లో వర్ణిత ఇద్దరు పురుషులు, క్షర పురుషుడు మరియు అక్షర పురుషుడు కంటే వేరే ఉత్తమ పురుషుడు అనగా పురుషోత్తముడు ఉన్నాడు, ఆయన్ని (పరమాత్మా ఇతి ఉదాహృత్) పరమాత్మా అంటారు. ఆయనే మూడు లోకాల్లో ప్రవేశించి అందరి ధారణ-పోషణ చేస్తారు, ఆయనే అవినాశి పరమాత్మా. ఇందులో (గీతా అధ్యాయం 15 శ్లోకం 17లో) కూడ "పరమాత్మా" శబ్దం ఉంది. ఈవిధంగా గీతా యొక్క అమృత జ్ఞానమును అర్థం చేసుకోవాలి, కేవలం గీతానీ చదివినంత మాత్రమున కళ్యాణం కాదు, దీని అమృత జ్ఞానమును అర్థం చేసుకొని దీని అనుసారంగా తమ ధార్మిక క్రియలు చేయడంచేత మూడు లాభములు కలువు, ఎవైతే గీతా అధ్యాయం 16 శ్లోకం 23లో సుఖ ప్రాప్తి, సిద్ధి-శక్తి ప్రాప్తి మరియు పరమ గతి అనగా పూర్ణ మోక్షం ప్రాప్తికోసం చెప్పబడినది.

ఇప్పుడు మరల అదే ప్రసంగంపై చర్చా చేద్దాము ఏదైతే ప్రశ్నకర్తా తెలుసుకోవాలని అనుకున్నాడు ఏమనంటే "గీతా జ్ఞానధాతా కంటే అన్యుడైన పూర్ణ పరమాత్మా ఎవరు? మరియు ఆయన తన కంటే వేరైన ఏ పరమేశ్వరుడి శరుణులోకి వెళ్లమని చెప్పిరి?

సమాధానం నడుస్తున్నది. ఇదైతే స్పష్టం అయిఉంది ఏమనంటే గీతా జ్ఞానధాతా కంటే అన్య "పరమ అక్షర బ్రహ్మా" ఉన్నారు. గీతా అధ్యాయం 18 శ్లోకం 62లో ఆ పరమేశ్వరుడి (పరమ అక్షర బ్రహ్మా) శరుణులోకి వెళ్లమని చెప్పబడినది. గీతా అధ్యాయం 18 శ్లోకం 66, గీతా అధ్యాయం 8 శ్లోకం 28, గీతా అధ్యాయం 12 శ్లోకం 6 నుండి 7లో చెప్పబడినది ఏమనంటే పూర్ణ పరమాత్మాని ప్రాప్తింపచేసుకొనుటకు నా భక్తి కూడ చేయబడుతుంది, ఎలాంటే గీతా అధ్యాయం 17 శ్లోకం 23లో "ఓమ్ తత్ సత్" మూడు నామముల జపం పరమ అక్షర బ్రహ్మా ప్రాప్తికోసం ఉంది. గీతా అధ్యాయం 8 శ్లోకం 13లో గీతా జ్ఞానధాతా తన సాధనచేయుటకు కేవలం ఒక "ఓమ్" నామమే చెప్పినారు. పూర్ణ పరమాత్మా ప్రాప్తి కోసం "ఓమ్" నామ జపం కూడ సాధకుడు చేస్తాడు. ఇందువలన గీతా అధ్యాయం 8 శ్లోకం 28లో చెప్పినారు :- యోగి అనగా భక్తుడు తత్వజ్ఞానము ద్వారా ఈ రహస్యమును తెలుసుకొని ఎదైతే వేదానుసారం భక్తిచేయుటచేత, దాని ప్రకారమే యజ్ఞములు అనగా ధార్మిక అనుష్టానంలు చేయుటచేత, తపస్సు అనగా తమ ధర్మముపై దృఢత్వంతో ఉండడంచేత, ఎదైతే శారీరిక, మానసిక కఠినత్వం అనుభవించాల్సి వస్తుందో, ఆ తపస్సుచేత మరియు దానం చేయడంచేత ఏ పుణ్య ఫలము అయితే ఉంటుందో అనగా ధార్మిక కర్మ నుండి భక్తి ఫలము ఉంటుంది, దాని (అత్యేతి) ఉల్లంఘన చేస్తారు అనగా త్యాగం చేస్తాడో, అతడు (ఆధ్య) సనాతన (పరమ్) అన్య = వేరే (స్థానమ్) ధామంకు ప్రాప్తింపబడుతాడు.

గీతా అధ్యాయం 12 శ్లోకం 7 నుండి 8లో చెప్పినారు ఏమనంటే :- ఎవరైతే (మత్పరా:= మత్ పరా:) నాకంటే వేరుగాకల పరమాత్మా భక్తిచేయు భక్తజనులు నా భక్తి యొక్క సర్వ భక్తి కర్మలు నాకు అర్పణం చేసి నాయందే త్యాగం చేస్తారు. వారు అనన్య భక్తితో ఆ నా కంటే వేరైన అనగా ఇతరుడిని(పరమాత్మని) భజిస్తారు.

గీతా అధ్యాయం 12 శ్లోకం 7లో వర్ణన ఉంది ఏమనంటే హే అర్జున్! నాయందు చిత్తమును లగ్నం చేయు, నన్ను తెలిసినవారు (ఆవేశిత్) ఆవేశంతోపాటు (చేతాసామ్) నన్ను చేతనుడిగా తెలుసుకొనినారు, నన్ను తెలుసుకున్న అట్టి భక్తులని నేను శీఘ్రముగానే సంసార సముద్రం(భవసాగరం) నుండి (సమ్ ఉద్ధర్తా = సముద్ధర్తా) ఉద్ధరింప చేస్తాను. గీతా అధ్యాయం 18 శ్లోకం 66లో చెప్పబడినది ఏమనంటే :-

సర్వధర్మాన్ పరిత్యజ్య మామ్, ఎకమ్ శరణమ్ వ్రజ ।
అహమ్ త్వా సర్వ పాపేభ్య: మోక్షయిష్యామి మా శుచ: ॥

వేరే అనువాదకర్తలు ఏదైతే గీతా అధ్యాయం 18 శ్లోకం 66 యొక్క అనువాదం చేసినారు, అది ఈ ప్రకారం ఉంది, అది తప్పుగా ఉంది :- సంపూర్ణ ధర్మాలని అనగా సంపూర్ణ కర్మలని నాయందు త్యాగం చేసి నీవు కేవలం ఏకైక సర్వశక్తిమంతుడను సర్వాధారుడను పరమేశ్వరుడను ఐన నా శరణులోకి (వ్రజ) వచ్చేయ్. నేను నిన్ను సర్వ పాపముల నుండి ముక్తి గావించెదను, శోకింపకు.

వివరణ :- ఏదైతే అనువాదం చేయబడినది ఏమనంటే సంపూర్ణ ధర్మాలని అనగ కర్తవ్య కర్మలని నాయందు త్యాగం చేసి కేవలం నీవు సర్వ శక్తిమంతుడను, సర్వాధారా, పరమేశ్వరుడైన నా శరణులోకి రా, ఇది తప్పు.

విచారం చేద్దాం :- గీతా అధ్యాయం 18 శ్లోకం 46,62, అధ్యాయం 15 శ్లోకం 1-4 మరియు 17లో సర్వ శక్తిమాన్ సర్వాధారా, పరమాత్మా అయితే వేరే అన్యులున్నారని చెప్పబడినది, ఆయన్నే గీతా అధ్యాయం 8 శ్లోకం 3లో పరమ అక్షర బ్రహ్మ అనినారు. ఇక్కడ గీతా అధ్యాయం 18 శ్లోకం 66లో అనువాదకులు తమ వైపునుండి మహిమని జోడించినారు, అది వ్యర్థమైనది. తరువాత అనినారు ఏమనంటే సంపూర్ణ కర్మలని నాయందు త్యాగం చేసి నా శరణులోకి రా. దీనిచే కూడ స్పష్టంగా ఉంది ఏమనంటే సర్వ ధార్మిక కర్మల భక్తి సంపాదనని నాయందు విడిచిపెట్టి అన్యుల శరణులోకి వెళ్లిపో. వాస్తవాని "వ్రజ్" యొక్క అర్థం వెళ్లుట అవుతుంది, వచ్చుట అని చేయరాదు. ఎలాఅంటే ఇంగ్లీషులోని శబ్దం Go యొక్క అర్థం వెళ్లుట అవుతుంది, దాని అర్థం వచ్చుట అనేది సరియైనది కాదు. ఇంకా వేరే ప్రమాణాలు గీతా అధ్యాయం 2 శ్లోకం 7లో అర్జునుడు అనినాడు ఏమనంటే నేను మీ ప్రియ శిష్యుడను, మీ శరణులోనే ఉన్నాను, నాకు ఉచితమైన శిక్షణని/విద్యని ఇవ్వండి. తరువాత గీతా జ్ఞానధాతా గీతా అధ్యాయం 4 శ్లోకం 3లో అనినారు ఏమనంటే నీవు నా భక్తుడవు మరియు సఖుడవు. ఇక్కడ గీతా అధ్యాయం 18 శ్లోకం 66లో ఇలా అనువాదం చేయడం ఏమనంటే నా శరణులోకి రా/వచ్చేయ్, పూర్తిగా సరియైనదికాదు ఎందుకంటే అర్జునుడు మొదటినుండియే శ్రీకృష్ణుడి శరణులో ఉండినాడు, పైన సిద్ధించబడినది. తత్వజ్ఞానం లేకపోవడంచేత అనువాదకర్తలు అర్థాల యొక్క అనర్థం చేసి ఉంచినారు.

గీతా జ్ఞానధాతా గీతా అధ్యాయం 18 శ్లోకం 62లో చెప్పినారు ఏమనంటే ఆ పరమేశ్వరుడి శరణులోకి వెళ్లు, ఆ పరమేశ్వరుడి కృపతోనే నీవు పరమశాంతి మరియు సనాతన పరమధామంకు ప్రాప్తింపబడుతావు. గీతా అధ్యాయం 18 శ్లోకం 46లో చెప్పబడినది ఏమనంటే "ఏ పరమేశ్వరుడిచేత సంపూర్ణ ప్రాణుల ఉత్పత్తి అయినదో మరియు ఎవరిచేత ఈ సమస్త జగత్తు వ్యాపింపబడి ఉందో, ఆ పరమేశ్వరుడి పూజా తమ స్వాభావిక కర్మలు చేస్తు-చేస్తు చేసి మనుష్యుడు పరమ సిద్ధికీ ప్రాప్తింపబడుతాడు. గీతా అధ్యాయం 15 శ్లోకం 17లో స్పష్టం చేసినారు ఏమనంటే శ్లోకం 16 చెప్పబడిన ఇద్దరు పురుషుల (క్షర పురుషుడు మరియు అక్షర పురుషుడు) కంటే ఉత్తమ పురుషుడైతే వేరే అన్యులు ఉండినారు, ఆయన్ని పరమాత్మా అంటారు. ఆయనే మూడు లోకాల్లో ప్రవేశించి అందరి ధారణ-పోషణ చేస్తారు. ఆయనే వాస్తవంలో అవినాశి పరమేశ్వరులు. గీతా అధ్యాయం 15 శ్లోకం 4లో చెప్పబడినది ఏమనంటే తత్వదర్శి సంత్ ప్రాప్తించిన పిదప పరమేశ్వరుడి ఆ పరమపదంను అన్వేషించాలి, ఎక్కడికైతే వెళ్లిన తరువాత సాధకులు తిరిగి సంసారంలోకి రారు. ఏ పరమేశ్వరుడిచేత సంసారరూపి వృక్షపు ప్రవృత్తి విస్తరింపబడి ఉందో, ఆయన భక్తియే చేయండి.

గీతా జ్ఞానధాతా తన స్థితిని గీతా అధ్యాయం 2 శ్లోకం 12, అధ్యాయం 4 శ్లోకం 5, అధ్యాయం 10 శ్లోకం 2లో స్పష్టం చేసి ఉంచినారు ఏమనంటే అర్జున్! నీవి మరియు నావి అనేక జన్మలు అయి ఉన్నవి, ఇకముందు అవుతుంటాయి, నీకు తెలియదు, నాకు తెలుసు. ఏ ప్రభువు యొక్క జన్మ-మృత్యువు అవుతుందో ఆయన కూడ అవినాశి కాజాలదు, అతన్ని ఉపాసనా చేయువాడు కూడ జననం-మరణం పొందుతుంటాడు, బ్రహ్మా సాధకుడు ఆ మోక్షంను ప్రాప్తింపచేసుకోలేకపోతాడు ఎదైతే గీతా అధ్యాయం 15 శ్లోకం 4లో చెప్పబడినది ఏమనంటే ఎక్కడికైతే వెళ్లిన తరువాత మరల జన్మ అవదు. గీతా అధ్యాయం 18 శ్లోకం 66 యొక్క వాస్తవిక అనువాదం ఈవిధంగా ఉంది.

అనువాదం :- ("సర్వ ధర్మాన్") సంపూర్ణ ధార్మిక కర్మలు ఏవైతే నా ఉపాసనవి కలవో, వాటి భక్తి సంపాదన కలదో. దానిని (మామ్) నాయందు (పరిత్యజ్య) త్యాగం చేసి నీవు (ఎకమ్) ఆ ఒక్కడైన/ఏకైక అంటే ఆయన సమానం వేరేవ్వరు లేని, అద్వితీయ సర్వ శక్తిమంతుడైన పరమేశ్వరుడి అనగా పరమ అక్షర బ్రహ్మా యొక్క (శరణమ్) శరణులోకి (వ్రజ్) వెళ్లు. (అహమ్ త్వా) నేను నిన్ను (సర్వ పాపేభ్య:) సంపూర్ణ పాపముల నుండి (మోక్షయిష్యామి) ముక్తిగావిస్తాను, (మా శుచ:) శోకింపకు. గీతా అధ్యాయం 18 శ్లోకం 66లో గీతా జ్ఞాన ధాతా అనినారు ఏమనంటే ఏ మంత్రములైతే నన్ను ఉపాసించుటకు కలవో, వాటి భక్తి సంపాదనని నాయందు త్యాగం చేసి నీవు కేవలం ఆ ఒక్క అనగా ఎవరికైతే సమానముగా వేరే ఏ శక్తిలేదో, అద్వితీయ సర్వ శక్తిమంతుడగు పరమేశ్వరుడి అనగా పరమ అక్షర బ్రహ్మా శరణులోకి వెళ్లు, నేను నిన్ను సర్వ పాపముల నుండి ముక్తిని ప్రసాదిస్తాను, శోకింపకు. (గీతా అధ్యాయం 18 శ్లోకం 66)

విశ్లేషణ :- గీతా అధ్యాయం 17 శ్లోకం 23లో గీతా జ్ఞాన ధాతా సంకేతం చేసినారు ఏమనంటే ఆ (బ్రాహ్మణ:) సచ్చిదానంద ఘన బ్రహ్మ అనగా పరమ అక్షర బ్రహ్మాని ప్రాపింపచేసుకొనుటకు "ఓమ్ తత్ సత్" అను మూడు మంత్రముల జపం కలదు. దీని జపం చేయు నిర్దేశం కలదు. తరువాత గీతా అధ్యాయం 8 శ్లోకం 13లో తనని ఉపాసించు మంత్రము చెప్పినారు ఏమనంటే :- బ్రహ్మనైన నా భక్తి యొక్క కేవలం ఒక్క "ఓమ్" అక్షరం ఉంది, ఎవరైతే దీని ఉచ్చరణ చేస్తూ శరీరాన్ని త్యాగం చేసి వెళ్తాడో అతడికి నా పరమ గతి (మోక్షం) ప్రాప్తింపబడుతుంది. "ఓమ్" జపం బ్రహ్మా జపము అవుతుంది, దానిచేత బ్రహ్మాలోకం ప్రాప్తింపబడుతుంది, ఈ పరమగతియే ఓమ్ నామ జపం చేత అవుతుంది, ఎదైతే గీతా అధ్యాయం 7 శ్లోకం 18లో అతి అనుత్తమం అనగా వ్యర్థమైనదిగా అనగా అశ్రేష్టమైనదిగా చెప్పబడినది. గీతా అధ్యాయం 8 శ్లోకం 16లో చెప్పబడినది ఏమనంటే బ్రహ్మాలోకం వరకు ఎన్ని లోకంలు కలవో, అందులోకి వెళ్లిన సాధకులు పునరావృత్తిలో కలరు అనగా బ్రహ్మాలోకం వరకు వెళ్లిన సాధకులు మరల జనన-మరణ చక్రంలో ఉంటారు, ఇందువలనే పైన తెలిపిన గీతా అధ్యాయం 18 శ్లోకం 46, 62,66, అధ్యాయం 15 శ్లోకం 4 మరియు 17లో వేరే సమర్థ పరమేశ్వరుడి శరణులోకి వెళ్లమని చెప్పడం జరిగినది. ఏదైతే "ఓమ్ తత్ సత్" నామ జపం(గీతా అధ్యాయం 17 శ్లోకం 23లో మూడు మంత్రములు ఓమ్ తత్ సత్) కలదో, ఇందులో 'ఓమ్' నామం ఉంది, అది బ్రహ్మా యొక్క జపము. ఈ బ్రహ్మనే గీతా అధ్యాయం 15 శ్లోకం 16లో క్షర పురుషుడు అని అనినారు మరియు రెండవ పురుషుడుని అక్షర పురుషుడు అన్నారు. అక్షర పురుషుడి జపముది 'తత్' మంత్రము కలదు, ఇది సాంకేతికమైనది మరియు గీతా అధ్యాయం 15 శ్లోకం 17లో అనినారు ఏమనంటే "ఉత్తమ పురుష: తు అన్య:" పురుషోత్తముడైతే అనగా సర్వశ్రేష్టుడు సర్వ శక్తిమంతుడైన పురుషుడైతే క్షర పురుషుడు మరియు అక్షర పురుషుని కంటే వేరే ఉన్నారు.

ఆయన మంత్రము "సత్" ఉంది, అది సాంకేతికమైనది. ఆ పరమేశ్వరుడు అనగా పరమ అక్షర బ్రహ్మ, ఆయన్ని సంత్ భాషలో "సత్యపురుషుడు" అంటారు. ఆ పరమపదమును అనగా సనాతన పరమ ధామంను దేనినైతే సంత్ భాషలో "సత్యలోకం" అంటారు, లోకి వెళ్లడానికి అనగా పూర్ణ మోక్షం పొందుటం కోసం గీతా అధ్యాయం **17** శ్లోకం **23**లో తెలిపిన "ఓమ్ తత్ సత్" మంత్ర జపం చేయవలిసి ఉంటుంది. వేరే ఏ నామ జపము పూర్ణ మోక్షంది లేదు. "తత్–సత్" ఈ రెండును అన్య మంత్రములు అనగా అవి ఉపదేశం తీసుకొనువారికి ఉపదేశం తీసుకొను సమయంలోనే తెలియజేయబడుతాయి. "ఓమ్" నామ జపము బ్రహ్మ=క్షర పురుషుడిది, గీతా జ్ఞాన ధాతాది. ఈయన ఉపాసనా "ఓమ్" నామ జపముచేత అవుతుంది. "ఓమ్" నామ జపము యొక్క సంపాదన అనగా ధార్మిక కర్మలు బ్రహ్మయందు త్యాగం చేయవలిసి ఉంటుంది. మనము మొదట తత్వజ్ఞానం లేనప్పుడు "ఓమ్" నామ జపము యొక్క సంపాదనని (భక్తి ధనము) బ్ర బ్రహ్మలోకంలోకి వెళ్లి సమాప్తం చేసుకొనేవారము, పాపము అనగా ఋణము శేషముగా ఉండేది. దానిని నరకంలో మరియు **84** లక్షల రకాలైన ప్రాణుల శరీరాల్లో కష్టాల్ని పొంది అనుభవిస్తూ ఉండేవారము. ఇప్పుడు మనము "ఓమ్" నామ జపము యొక్క భక్తి ధనమును బ్రహ్మకు త్యాగం చేస్తాము, దీని ఫలము బ్రహ్మలోకంలో అనుభవించము, దానిచేత ప్రతిఫలముగా ఈ బ్రహ్మ అనగా క్షర పురుషుడు మన సర్వ పాపములను అనగా ఋణమును సమాప్తం చేస్తాడు. ఈ గీతా అధ్యాయం **18** శ్లోకం **66** యొక్క భావార్థము ఇదియే. తరువాత మనము "తత్" మంత్ర జపపు సంపాదనని అక్షర పురుషుడు అనగా పరబ్రహ్మ (గీతా జ్ఞాన ధాతా కంటే వేరైన బ్రహ్మ) కీ త్యాగం చేస్తాము. ఆయనది **7** శంఖ బ్రహ్మాండాల క్షేత్రము ఉంది, దానిని దాటి సనాతన పరమ ధామం (సత్యలోకం)లోకి వెళ్లుటకు కిరాయి ఇవ్వవలిసి ఉంటుంది. ఇంకో విధంగా చెప్పాలంటే టోల్ టాక్స్(రవాణా పన్ను), అది "తత్" మంత్రపు జపపు సంపాదనచేత పూర్తి అయిపోతుంది. తరువాత "సత్" మంత్రం, ఎదైతే సత్య పురుషుడు (పరమ అక్షర బ్రహ్మ) యొక్క జపమంత్రమో, దీని సంపాదనని తీసుకొని మనం పరమేశ్వరుడి ఆ పరమపదంలోకి అనగా సనాతన పరమ ధామం (సత్యలోకం)కు ప్రాప్తింపబడుతాము, ఎక్కడికైతే వెళ్లిన తరువాత సాధకులు తిరిగి మరల సంసారంలోకి ఎన్నటికి రారు, పరమశాంతి అనగా పూర్ణ మోక్షంకు ప్రాప్తింపబడుతాడు. ఈ సంపూర్ణ భక్తి సాధనా నా (సంత్ రామ్‌పాల్ దాస్) వద్ద ఉంది, రండి మరియు మీ కళ్యాణం చేయించుకోండి.

ఇది గీతా అధ్యాయం **18** శ్లోకం **66** యొక్క యథార్థ అనువాదము. ఇందువలనే అనబడినది "గీతా నీ జ్ఞాన అమృతం". ఉదహరించిన ప్రమాణాలచే సిద్ధిస్తున్నది ఏమిటంటే గీతా జ్ఞాన ధాతా కంటే వేరే పరమాత్మా ఉన్నారని. ఆయన శరణులోకి వెళ్లమని గీతా జ్ఞానధాతా (గీతా అధ్యాయం **18** శ్లోకం **62,66**)లో చెప్పినారు. అమూల్యమైన గీతా జ్ఞానమును సరియైన విధంగా అర్థం చేసుకొనకా అజ్ఞాని వ్యక్తులు వ్యతిరేక అర్థమును చేసినారు, రాసినారు ఏమనంటే గీతా జ్ఞానము ఇచ్చువారు తన శరణులోకే రమ్మని అనుచున్నారు అని.

ఎలాఅంటే ఒక వ్యక్తి కార్యము ముఖ్యమంత్రి యొక్క అధికారంలో ఉంది మరియు అతడు మంత్రి దగ్గర నిలబడి ఉన్నాడు, మంత్రిని వేడుకొనుచున్నాడు తన కార్యము చేసిపెట్టండని. మంత్రి బుద్ధిమంతుడుంటాడు, ఆయన భ్రమింపచేయడు. ఆయన అంటాడు ఏమనంటే ఒకవేళ మీకు ఈ కార్యము చేయాలంటే మీరు ముఖ్యమంత్రి దగ్గరకు వెళ్లండి, ఆయన కృపతోనే మీ కార్యము నెరవేరుతుంది. ఆ మంత్రి ఒక లేఖ రాసి ఇచ్చినారు ఏమనంటే మీరు ముఖ్యమంత్రి

దగ్గరకు వెళ్లండి, ఆయన కృపతోనే మీ కార్యము సంభవం అవుతుంది. ఇంకో వ్యక్తి దాని అర్థం చేస్తే ఏమనంటే మంత్రిగారు తన వద్దకే రమ్మని అంటున్నారు అంటే ఆ వ్యక్తి తప్పుడు అర్థం చేస్తున్నట్లే, మంత్రి వద్దకైతే ఆ వ్యక్తి వచ్చే ఉన్నాడు. ఈవిధంగా గీతా యొక్క అమృత జ్ఞానమును అర్థం చేసుకొనకా "చలనంలేని" అనువాదం చేసి పాఠకులని అజ్ఞాని సంత్‌లు భ్రమింపచేసినారు మరియు జనన-మరణ చక్రంలోకి స్వయం కూడ పడినారు మరియు తమ అమాయకపు అనుయాయులని కూడ జనన-మరణ చక్రంలో పడేసి ఉంచినారు, వారంతా ఆ అజ్ఞానులను పూర్ణ విద్వాన్ గీతా మనిషిగా భావించి యున్నారు. గీతా జ్ఞానము ఎవరు చెప్పినారు, ఇది పూర్వపు ప్రశ్నోత్తరాలచే స్పష్టం చేయబడినది, చదవండి ప్రశ్న **1** యొక్క సమాధానము :-

<u>ప్రశ్న 27 :-</u> పరమాత్మా సాకారుడా లేక నిరాకారుడా? అవ్యక్తం యొక్క అర్థం నిరాకారుడు అవుతుంది?

సమాధానము :- పరమాత్మా సాకారుడు(ఆకారం కలవాడు), నర స్వరూపుడు అనగా మనిషిలాంటి ఆకారం కలవాడు. అవ్యక్తం యొక్క అర్థం నిరాకారుడు కాదు, సాకారుడు. ఉదహరణ కోసం సూర్యుని ఎదుట మబ్బులు కమ్ముకుంటాయి, ఆ సమయంలో సూర్యుడు అవ్యక్తం అవుతాడు. మనకు కనిపించడు కావచ్చు, కానీ సూర్యుడు అవ్యక్తంగా ఉన్నాడు, సాకారుడిగా ఉన్నాడు. ఏ ప్రభువులు మనకు సామాన్య సాధనచే కనిపించరో, వారు అవ్యక్తం అని చెప్పబడుతారు.

గీతా అధ్యాయం **7** శ్లోకం **24-25**లో గీతా జ్ఞాన ధాతా తనని తాను అవ్యక్తుడిగా చెప్పినారు ఎందుకంటే ఆయన శ్రీ కృష్ణుడిలో ప్రవేశించి మాట్లాడుచుండేను. ఎప్పుడైతే వ్యక్తం అయ్యాడో తన విరాట్ రూపంను చూపించి యుండేను. ఇతను మొదటి అవ్యక్త ప్రభు అయినాడు, ఆయనే క్షర పురుషుడు అనబడుతాడు. ఆయన్ని కాల్ అని కూడ అంటారు. గీతా అధ్యాయం **8** శ్లోకం **17** నుండి **19** వరకు రెండవ అక్షర పురుషుడు ఉన్నాడు. గీతా అధ్యాయం **8** శ్లోకం **20**లో అనినారు ఏమనంటే ఈ అవ్యక్త అనగా అక్షర పురుషుడు కంటే వేరైన సనాతన అవ్యక్త పరమేశ్వర్ అనగా పరమ అక్షర పురుషుడు ఉన్నాడు. ఈ విధంగా ఈ ముగ్గురు సాకార (నరాకార) ప్రభువులు ఉన్నారు. అవ్యక్తం యొక్క అర్థం నిరాకారం అవదు. క్షర పురుషుడు (బ్రహ్మ) ప్రతిజ్ఞ చేసి ఉన్నారు ఏమనంటే నేను ఎన్నడు కూడ నా వాస్తవిక రూపంలో ఎవరికీ కూడ దర్శనం ఇవ్వను.

ప్రమాణం :- గీతా అధ్యాయం **11** శ్లోకం **47-48** లో చెప్పబడినది ఏమనంటే హే అర్జున్! ఇది నా విరాట్ రూపం మీరు చూసినారు, ఈ నా రూపము మీరు కాకుండా మొదట ఎవ్వరుని చూడలేదు, నేను నీ పై అనుగ్రహించి చూపించితిని.

గీతా అధ్యాయం **11** శ్లోకం **48**లో చెప్పినారు ఏమనంటే ఈ నా స్వరూపము వేదాల్లో వర్ణిత విధానంచేత, జపముచే, తపముచే, యజ్ఞముచే మొదలగు వాటిచేత చూపింపబడదు. దీనిచే సిద్ధింపబడినది ఏమనంటే క్షర పురుషుడుని (గీతా జ్ఞాన ధాతా) ఏ ఋషి-మహర్షి మరియు సాధకులు చూడలేదు అని. ఈ కారణంగా నిరాకారుడు అని భావించడం జరిగింది. సూక్ష్మవేదం (తత్వజ్ఞానం)లో చెప్పబడినది ఏమనంటే :- "ఖోజత్-ఖోజత్ థాకియా, అన్త మే కహా బేచూన్ ।
(నిరాకార్) న గురు పురా న సాధనా, సత్య హెూ రహే జూనమం-జూన్ (జన్మ-మరణ్) ॥

ఇప్పుడు గీతా అధ్యాయం **7** శ్లోకం **24-25**లో గీతా జ్ఞానధాతా స్పష్టం చేసియే ఉంచినారు ఏమనంటే నేను నా యోగ మాయాచేత దాక్కొని/రహస్యముగా ఉంటాను. ఎవరికీ గోచరింపను(ప్రత్యక్షం), నేను అవ్యక్తుడను. దాగి ఉంటాడంటే సాకారుడే కదా. అక్షర పురుషుడు

కూడ అవ్యక్తుడే, ఇది పైన ప్రమాణీతమై ఉంది. ఈ ప్రభువు (అక్షర పురుషుడు)ది ఇక్కడ ఎలాంటి భూమిక లేదు. ఈయన తన **7** సంఖ బ్రహ్మాండాల వరకు పరమితముడు. ఇందువలన ఈయన్ని ఎవ్వరును చూడలేకపోయిరి.

❁ పరమ అక్షర పురుషుడు :- ఈ ప్రభువు యొక్క భూమిక సర్వ బ్రహ్మాండాల్లో ఉంది. వీరు సత్యలోకంలో ఉంటారు ఏదైతే భూమి నుండి **16** సంఖ కోస్/యోజనాల (ఒక కోస్/యోజనం సుమారు **3** కి.మీ.లది ఉంటుంది) దూరం ఉంటుంది. దీన్ని ప్రాప్తింపచేసుకొను సాధనా వేదాల్లో (నాలుగు వేదాలు) వర్ణించబడిలేదు. అందుచేతనే ఈ ప్రభువును ఏవ్వరును చూడలేకపోయిరి. ఎప్పుడైతే ఈ ప్రభువు (పరమ అక్షర బ్రహ్మ) భూమిపై శహశరీముగా ప్రకటితమవుతారో అప్పుడు ఎవరును ఆయన్ని గుర్తించేకపోతారు. పరమాత్మా అంటారు కూడ ఏమనంటే :-

"హమ్ హీ అలఖ అల్లాహ్ హై, కుతుబ్-గోస్ ఔర్ పీర్ ।
గరీబ్ దాస్ ఖాలిక్ ధనీ, హమరా నామ్ కబీర్ ॥"

మేమే పూర్ణ పరమాత్మా, మేమే పీరును అనగా సత్య జ్ఞానము ఇచ్చు సతగురువులము. సర్వ సృష్టి యొక్క యజమానిని కూడ నేనే, నా పేరు కబీర్. కానీ సర్వ సాధకులు, మహర్షి-ఋషులు ఈ జ్ఞానమే దృడపర్చుకుని యున్నారు ఏమనంటే పరమాత్మా అయితే నిరాకారుడు, ఆయన కనిపించబడడు. ఈ పృథ్విపై సంచరించు జులాహా(నేతపనివాడు) కబీర్ ఒక కవి ఎలా పరమ అక్షర బ్రహ్మ అవుతాడు?

దాని సమాధానం ఈ విధంగా ఉంది :-

అవ్యక్తమ్, వ్యక్తిమ్, ఆపన్నమ్, మన్యన్తే, మామ్, అబుద్ధయః।
పరమ్, భావమ్, అజానన్తః, మమ, అవ్యయమ్, అనుత్తమమ్ ॥24॥

అనువాదం:- (అబుద్ధయః) బుద్ధిహీనులైన జనులు (మమ) నా (అనుత్తమమ్) అ శ్రేష్టమైన (అవ్యయమ్) శాశ్వత (పరమ్) పరమ (భావమ్) భావాన్ని (అజానన్తః) తెలియనివారై (అవ్యక్తమ్) అదృష్యమానమైన (మామ్) కాల్ అయిన నన్ను (వ్యక్తమ్) ఆకారంలో కృష్ణ అవతారం (ఆపన్నమ్) ప్రాప్తించబడిన వాడిగా (మాన్యన్తే) భావిస్తారు.

గీతా అధ్యాయం 7 శ్లోకం 25

న, అహమ్, ప్రకాషః, సర్వస్య, యోగమాయసమావృతః ।
ముఢః, అయమ్, న, అభిజానాతి, లోకః, మామ్, అజమ్, అవ్యయమ్ ॥25॥

అనువాదం:- (అహమ్) నేను (యోగమాయాసమావృతః) యోగమాయద్వారా దాగబడిన (సర్వస్య) అందరి (ప్రకాషః) ప్రత్యక్షం (న) కాను అనగా అవ్యక్తంగా ఉంటాను ఇందువలన (అజమ్) జన్మ తీసుకొని (అవ్యయమ్) అవినాశి శాశ్వత భావాన్ని (అయమ్) ఈ (ముఢః) అజ్ఞాని (లోకః) జనసముదాయ సంసారం (మామ్) నన్ను (న) (అభిజానాతి) తెలుసుకోనలేదు అనగా నన్ను అవతార రూపంలో వచ్చినట్లు భావిస్తారు. ఎందుకంటే బ్రహ్మ తన శబ్ద శక్తితో వివిధ రూపాలని తయారు చేసుకుంటాడు, ఇతడు దుర్గా యొక్క భర్త ఇందువలననే ఈ మంత్రంలో అంటున్నాడు నేను శ్రీ కృష్ణ మొదలుగు వారిలా దుర్గా నుండి జన్మించను.

"తన తండ్రి(కాల్/భ్రహ్మ)ని పొందుటకు బ్రహ్మ చేయు ప్రయత్నం"

బ్రహ్మ తల్లిని ఆ విధంగా అడగగానే దుర్గా బ్రహ్మతో అంటుంది అలఖ్ నిరంజన్ మీ తండ్రి.కానీ ఆయన నీకు దర్శనం ఇవ్వడు. బ్రహ్మ అంటాడు నేను దర్శించాకే వస్తాను అని.ఒకవేళ తండ్రి దర్శనం కాకుంటే ఏమి చేస్తావు? అని తల్లి అడగగా బ్రహ్మ ప్రతిజ్ఞ చేస్తాడు నాకు తండ్రి దర్శనం కానట్లయితే నేను మీ సమక్షానికి రాను. ఇలా అంటు బ్రహ్మ వ్యాకులతతో ఉత్తరదిశ వైపు వెళ్లిపోతారు అక్కడ చీకటే చీకటి ఉంటుంది. అక్కడ బ్రహ్మ నాలుగు యుగాల వరకి ధ్యానం చేస్తాడు కానీ ఏమియు ప్రాప్తించదు. కాల్ ఆకాశవాణి చేస్తాడు దుర్గా సృష్టి రచన ఎందుకు చేయలేదని? భవాని అంటుంది మీ పెద్ద కొడుకు బ్రహ్మ మొండిపట్టు పట్టి మీ దర్శనార్థం వెళ్లాడు. బ్రహ్మ (కాల్) అంటాడు అతడిని వెనకకి పిలిపించుకో అని. నేను అతడికి దర్శనం ఇవ్వను. బ్రహ్మ లేకుండా జీవుల ఉత్పత్తి కార్యము అసంభవం. అప్పుడు దుర్గా (ప్రకృతి) తన శబ్ద శక్తితో గాయత్రి నామంగల బాలికని ఉత్పత్తి చేస్తుంది మరియు బ్రహ్మని వెనక్కి తెమ్మని చెబుతుంది. గాయత్రి బ్రహ్మ దగ్గరికి వెళ్తుంది కానీ బ్రహ్మ సమాధి స్థితిలో ఉంటారు. వారికి తన దగ్గరికి ఒకరు వచ్చారు అన్న సంగతి కూడ తెలియని స్థితిలో ఉంటారు. అప్పుడు ఆదికుమారి (ప్రకృతి) గాయత్రికి ధ్యానం ద్వారా అతడి చరణాలని స్పృశించమని చెబుతుంది. గాయత్రి అలానే చేస్తుంది. బ్రహ్మగారి ధ్యానం భంగం అయింది.

క్రోధంతో ఏ పాపి నా ధ్యానంను భంగం చేసింది. నేను నిన్ను శపిస్తాను అని అనిరి. గాయత్రి అనసాగింది ఇందులో నా దోషం ఏమియు లేదు ముందుగా నా మాట వినండి తరువాత శాపం ఇవ్వండి. నన్ను తల్లి మిముల్ని వెనక్కి తీసుకురమ్మన్ని చెప్పింది, ఎందుకంటే మీరు లేకుండా జీవుల ఉత్పత్తి కాజాలదు. బ్రహ్మా అంటాడు నేను ఏలా రాను? తండ్రి దర్శనం కాలేదు. ఇలా వెళ్తె నాకు అవమానం కదా. ఒకవేళ మీరు నా తల్లితో బ్రహ్మాగారికి వారి తండ్రి దర్శనం అయింది, నేను నా కళ్లతో చూశాను అని చెబితే నీ వెంట వస్తాను. అప్పుడు గాయత్రి అంటుంది మీరు నాతో సంభోగం (రతిక్రియ) చేస్తే నేను మీకు అబద్దపు సాక్షంను భరిస్తాను. బ్రహ్మాకి వేరే దారి కనపడలేదు. తల్లి ముందుకు వెళ్లడానికి సిగ్గు అనిపించింది, తరువాత గాయత్రితో రతిక్రియ (సంభోగం) చేస్తాడు.

అప్పుడు గాయత్రి అంటుంది మనం ఇంకో సాక్షిని ఎందుకు తయారు చేసుకోకూడదు? బ్రహ్మా అంటాడు చాలా మంచిది. అప్పుడు గాయత్రి శబ్ద శక్తితో ఒక బాలిక (పుహపవతి పేరు గల) ని పుట్టిస్తుంది మరియు తనతో ఇద్దరును అంటారు నీవు సాక్ష్యం ఇవ్వాలి, ఏమనంటే బ్రహ్మాగారికి తండ్రి దర్శనం అయింది అని. అప్పుడు పుహపవతి అంటుంది నేనెందుకు అబద్దపు సాక్ష్యం ఇవ్వాలి? అవును, ఒకవేళ బ్రహ్మానాతో రతి క్రియా చేస్తే సాక్ష్యం ఇవ్వగలను. గాయత్రి బ్రహ్మాకి నచ్చచెబుతుంది వేరే మార్గం లేదు అని. అప్పుడు బ్రహ్మా పుహపవతితో సంభోగిస్తాడు. ముగ్గురు కలిసి ఆదిమాయ (ప్రకృతి) దగ్గరికి వస్తారు. ఇద్దరు దేవతలు పై షరతులు ఎందుకు పెట్టారంటే ఒకవేళ బ్రహ్మా తల్లి ఎదుట వారి అబద్దపు సాక్ష్యంను చెబితే మాతా వాళ్లని శపిస్తుంది. ఇందువలనే అతడిని కూడ దోషిగా చేసుకున్నారు.

ఇక్కడ మహారాజ్ గరీబ్‌దాస్ జీ అంటారు– "దాస్ గరీబ్ యహ చుక్ ధూరో (ధూర్")

"మాతా(దుర్గా)ద్వారా బ్రహ్మాకి శాపం కలగడం"

దుర్గా బ్రహ్మాని తండ్రి దర్శనం అయిందా అని అడుగుతుంది. అవునని బ్రహ్మా అనగానే సాక్ష్యం చూపించమని అడుగుతుంది. బ్రహ్మా అంటాడు వీరిద్దరి సమక్షంలో సాక్షాత్కారం అయింది.దుర్గా ఆ ఇద్దరు అమ్మాయిలని మీ ఎదుటనే సాక్షాత్కారం అయిందా అని అడుగుతుంది. అప్పుడు వాళు ్ల అంటారు అవును మేము మా కళ్లతో చూశాము. భవానికి అనుమానం వస్తుంది. బ్రహ్మా (కాల్) ఏవరికి దర్శనం ఇవ్వను అని ప్రతిజ్ఞ చేసిరి.వీళ్లేమో దర్శనం అయింది అంటున్నారు. అప్పుడు అష్టంగి (ప్రకృతి) ధ్యానం చేసి కాల్‌ని ఏంటి ఇది నిజమా?అబద్దమా? అని అడుగుతుంది. జ్యోతి నిరంజన్ అంటాడు వీళ్లు ముగ్గురు అబద్దం చెబుతున్నారు. అప్పుడు మాతా అంటుంది నీవు అబద్దం చెబుతున్నావు. ఆకాశవాణి అయింది మీకు ఏమియు దర్శనం అవలేదు అని. ఈ మాట విని బ్రహ్మా తల్లితో అమ్మా! నేను శపథం చేసి తండ్రి వెదకడానికి వెళ్లితిని. కానీ నాకు తండ్రి దర్శనం అవలేదు.తిరిగి రావడానికి సిగ్గుగా అనిపించింది.అందువలనే మేము ఈ అబద్దము చెప్పాల్సి వచ్చింది. అప్పుడు తల్లి అంటుంది నేను మిముల్ని శపిస్తాను.

బ్రహ్మాకి శాపం:– నీ పూజ జగంలో జరుగదు. మునుముందు నీ వంశస్థులు ఉంటారు వాళ్లు మోసాలు చేస్తారు. అబద్దాలని తయారుచేసి జగత్తుని భ్రమింపజేస్తారు. పైకి కర్మలు చేస్తు కనిపిస్తారు కానీ లోపల వికారాలు ఉంటుయి. కథా పురాణాల్ని చదివి వినిపిస్తారు, స్వయంగా సద్‌గ్రంథాలలో ఉన్న వాస్తవికత తెలియకపోయిన , మాన వశంతో మరియు ధనం కోసం గురువులుగా మారి అనుసరించువారికి లోకవేదం (శాస్త్ర విరుద్ధ కల్పిత కథ) వినిపిస్తారు. దేవి–దేవతల పూజా చేస్తూ మరియు చేయిస్తూ, ఇతరులని నిందిస్తూ కష్టంపై కష్టంను భరిస్తారు. వీరిని అనుసరించు వారికి

పరమార్థంను చెప్పరు. దక్షిణ కోసం జగత్‌ని భ్రమింపజేస్తారు. తమని తాము గొప్పగా భావిస్తారు, ఇతరులని నీచులుగా చూస్తారు. ఎప్పుడైతే తల్లి ముఖం నుండి ఇది వినగానే బ్రహ్మ స్పృహని కోల్పోయి నేలపై పడిపోతాడు. చాలా సమయం పిదప స్పృహలోకి వస్తాడు.

గాయత్రికి శాపం:- నీవు మృతలోకంలో ఆవు అవుతావు. నీకు ఎన్నో ఎద్దులు పతులుగా ఉంటాయి.

పుహపవతికి శాపం:- నీ స్థానం మురకి గల, చెడు స్థలంలో ఉంటుంది. నీ పువ్వులని ఏవరు పూజకి ఉపయోగించరు. ఈ అబద్ధపు సాక్ష్యం వలన నీవు నరకంను అనుభవించాలి. నీ పేరు ' కేవదా కేతకి' అగును. (హరియాణాలో 'కూసోంధి' అంటారు.ఇది మురికి ఉన్న చోట ఉంటుంది.)

ఈ విధంగా ముగ్గురిని శపించి మాతా భవాని చాలా పశ్చాత్తాపం చెందింది. (ఈ విధంగా మొదట జీవుడు ఆలోచించక మనసు (కాల్ నిరంజన్) ప్రభావంతో తప్పు పని చేసేస్తాడు.కానీ ఆత్మ (సత్‌పురుష్ అంశం) ప్రభావంతో అతడికి జ్ఞానం అవుతుంది అప్పుడు పశ్చాత్తాపడుతాడు. ఎలాగైతే తల్లి తండ్రులు తమ పిల్లలని చిన్న తప్పుకి శిక్షిస్తారు (క్రోధవశమై). కానీ తరువాత చాల బాధపడుతారు. ఈప్రక్రియ మనసు (కాల్-నిరంజన్) ప్రభావంతో అన్ని జీవులలో పనిచేస్తుంటుంది). అవును, ఇక్కడ ఒక విశేషం ఉంది, ఏమనంటే నిరంజన్ (కాల్-బ్రహ్మ) కూడ తను న్యాయాన్ని చేసిఉన్నాడు- ఒకవేళ ఎదైన జీవి, ఎదైన బలహీన జీవిని సతాయిస్తే (బాదపెడితే) , దానికి బదులు చెల్లించాల్సి ఉ ంటుంది. ఎప్పుడైతే ఆది భవాణి (ప్రకృతి, అష్టంగి) బ్రహ్మ, గాయత్రి మరియు పుహపవతికి శాపంను ఇచ్చిందో అలఖ్ నిరంజన్ (బ్రహ్మ-కాల్) అంటాడు హే భవాని! ఇది నువు మంచిగా చేయలేదు. ఇక నేను (నిరంజన్) నిన్ను కూడ శపిస్తాను. ద్వాపర యుగంలో నీకు కూడ ఐదుగురు భర్తలు ఉ ంటారు. (ద్రోపది ఆదిమాయ యొక్క అవతారం) ఎప్పుడైతే ఈ ఆకాశవాణి వినిందో ఆదిమాయ అంటుంది హే జ్యోతినిరంజన్! నేను నీ వశమై ఉన్నాను నీ ఇష్టంవచ్చినట్టు చేసుకో.

"విష్ణువు తన తండ్రి(కాల్/బ్రహ్మ)ప్రాప్తి కోసం చేయు ప్రస్థానం మరియు మాతా యొక్క ఆశీర్వాదం పొందడం"

దీని తరువాత ప్రకృతి విష్ణువుని అంటుంది కుమారా! నీవు కూడ నీ తండ్రి జాడను తెలుసుకో. అప్పుడు విష్ణు తన తండ్రిని వెదుకుతూ-వెదుకుతూ పాతాల లోకంకు వెళ్లుతాడు. అక్కడ శేషనాగం ఉండింది.విష్ణువు తన హద్దులోకి ప్రవేశించడం చూసి క్రోధితుడై విషంను చీమ్ముతుంది. దాని విష ప్రభావంతో విష్ణుగారి రంగు నీలంగా మారుతుంది,ఎలాఐతే స్ప్రే పెంట్ చేస్తే అవుతుంది. అప్పుడు విష్ణు ఈ నాగుకు మజా చూపించాలి అని అనుకుంటాడు. అప్పుడు జ్యోతినిరంజన్ (కాల్) చూస్తాడు ఇక విష్ణుని శాంతపరచాలి అని ఆకాశవాణి చేస్తాడు విష్ణు నీవు నీ మాతా దగ్గరికి వెళ్ళు మరియు సత్యం చెప్పు. ఏ కష్టమైతే శేషనాగు వలన కలిగిందో, దాని ప్రతిశోధం ద్వాపర యుగంలో తీసుకో. ద్వాపర యుగంలో మీరు (విష్ణు) కృష్ణ అవతారంను ధరిస్తారు మరియు కాలిదహ్ లో కాళింద్రి పేరుగల నాగు, శేషనాగు యొక్క అవతారం అవుతుంది.

ఊంచ్ హోయి నే నీచ సతావై, తాకర్ ఓఏల్ (బదలా) మోహి సోం పావై ।
జో జీవ్ దేయి పిర్ పుని కాహుం, హమ్ పునీ ఓఏల్ దివావైం తాహుం ॥

విష్ణువు మాతా వద్దకి వచ్చిరి మరియు తనకి తండ్రి దర్శనం కాలేదు అని నిజం చెప్పిరి. ఈ మాట విని మాతా (ప్రకృతి) చాలా ప్రసన్నురాలైంది మరియు అంది కుమారా నీవు సత్యవాదివి. ఇక నేను నా శక్తితో నిన్ను నీ తండ్రితో కలిపిస్తాను మరియు నీ మనసులోగల సంశయాలని తొలగిస్తాను.

కబీర్ దేఖ్ పుత్ర తోహి పితా భిటాఊం, తౌరే మన్ కా ధోఖా మిటాఊ ।

మన్ స్వరూప కర్తా కహ్ జానోం, మన్ తే దుజా ఔర్ న మానో ।
స్వర్గ పాతాల దౌర్ మన్ కేరా, మన్ అస్థిర్ మన్ అహై అనేరా ।
నిరంకార్ మన్ హీ కో కహియే, మన్ కి ఆస్ నిశ్ దిన్ రహియే ।
దేఖ్ హూం పలటి సున్య మహ్ జ్యోతి, జహాం పర్ ఝిల్‌మిల్ ఝూలర్ హెూతి ॥

మాతా విష్ణువుతో అంటుంది మనస్సే జగత్తు యొక్క కర్త.ఈయనే జ్యోతి నిరంజన్. ధ్యానంలో ఒక వెయ్యి జ్యోతులు కనిపిస్తాయి అదియే ఆయన రూపం. శంఖువు, ఘంటా మొదలగు వాటి శబ్దం వింటే, అది మహాస్వర్గంలో నిరంజన్ యొక్క శబ్దం అవుతున్నట్లు. నీవు సకల దేవతలకి మకుటంలాంటి వాడవు మరియు నీ ప్రతి కోరిక మరియు కార్యము నేనే పూర్తి చేస్తాను. నీ పూజా సర్వ జగత్తులో జరుగుతుంది. నీవు నాకు సత్యం చెప్పావు. కాల్ యొక్క 21 బ్రహ్మాండాలలోని ప్రాణులకి ఒక విశేష అలవాటు ఉంది,ఏమిటంటే తమ వ్యర్థమైన మహిమని తయారు చేస్తారు. ఏలాఐతే దుర్గదేవి శ్రీ విష్ణుగారితో అంటుంది నీ పూజ సర్వ జగత్తులో అవుతుంది. నేను నీకు తండ్రి దర్శనం చేయించాను. దుర్గాదేవి కేవలం ప్రకాశాన్ని చూపించి విష్ణువుని నమ్మిస్తుంది. శ్రీ విష్ణువు గారు కూడ ప్రభువు యొక్క ఈ స్థితినే తనని అనుసరించువారికి (మునులు, ఋషులు) తెలియజేసిరి, పరమాత్మ యొక్క ప్రకాశం మాత్రమే కనిపిస్తుంది మరియు పరమాత్మా నిరాకారుడని.దీని తరువాత భవాని మహేశ్వరుడి దగ్గరికి వెళ్లి అంటుంది మహేష్! నీవు కూడ వెళ్లి నీ తండ్రిని వెదుకు. నీ ఇద్దరు అన్నయ్యలకి తండ్రి దర్శనం అవలేదు. వారికి ఏమి ఇవ్వాలో అది ప్రసాదించబడింది. ఇక నీవు అడుగు నీకేమి కావాలో. అప్పుడు మహేషుడు అంటాడు హే జననీ! నా ఇద్దరు పెద్దన్నలకి తండ్రి దర్శనం అవలేదు ఇక ప్రయత్నం చేయడం వ్యర్థమవుతుంది. కృపతో నాకు నేను అమరుడిగా (మృత్యుంజయుడు) ఉండు వరమును ప్రసాదించు. అప్పుడు మాతా అంటుంది ఇది నేను చేయలేను. కానీ యుక్తిని చెప్పగలను, దాని వలన నీ ఆయస్సు అందరికంటే ఎక్కువగా అవుతుంది. యుక్తి యోగ సమాధియే. (ఇందువలనే మహాదేవుడు ఎక్కువగా సమాధిలోనే ఉంటారు). ఈ ప్రకారంగా మాతా (అష్టంగి, ప్రకృతి) ముగ్గురు పుత్రులకి విభాగాలని పంచుతుంది:-

భగవాన్ బ్రహ్మాగారికి కాల్‌లోకం యందు 84 లక్షల శరీరాల్ని రచించు (తయారుచేయు) అనగా రజోగుణాన్ని ప్రభావితం చేసి సంతానం ఉత్పత్తి చేసేలా వివశులని చేసే, జీవ ఉత్పత్తి చేయు విభాగంను ప్రధానం చేసిరి.

భగవాన్ విష్ణుగారికి ఈ జీవుల పాలన పోషణ (కర్మానుసారంగా) చేయు, మరియు మోహ-మమతను ఉత్పత్తి చేసి జీవులని స్థితిలో ఉంచు విభాగం ఇచ్చిరి.

భగవాన్ శివశంకరుడికి సంహారం చేయు విభాగం ప్రధానం చేయబడింది. ఎందుకంటే వీరి తండ్రి నిరంజనుడికి ప్రతిరోజు ఒక లక్ష మానవ శరీర ధారి జీవులని తినాల్సి ఉంటుంది.

ఇక్కడ ఒక ప్రశ్న ఉత్పన్నమవుతుంది బ్రహ్మా, విష్ణు మరియు శంకరుడి ద్వారా ఉత్పత్తి, స్థితి మరియు సంహారం ఏలా జరుగుతుంది. ఈ ముగ్గురు ఎవరి లోకంలో వారుంటారు. ఎలాఐతే నేడు సమాచార వ్యవస్థకోసం, ఉపగ్రహాలని ఆకాశంలోకి పంపిస్తారు మరియు కింద నేలపై నుండి సమాచార వ్యవస్థని నడిపిస్తారు. సరిగ్గా ఈ విధంగానే ముగ్గురు దేవతలు ఎక్కడ ఉన్నా వీరి శరీరం నుండి వెలువడు సూక్ష్మగుణాల తరంగాలు మూడులోకాలలో స్వయంచాలకంగా ప్రతి ప్రాణిపై ప్రభావాన్ని చూపిస్తూంటాయి.

పై వివరణ ఒక బ్రహ్మాండంలోని బ్రహ్మ (కాల్) యొక్క రచనది. ఇలాంటివి క్షర పురుషుడివి ఇరవైఒక్క బ్రహాండాలు కలవు.

బ్రహ్మలోకం యొక్క లఘు చిత్రం



జ్యోతి నిరంజన్ (కాల్) బ్రహ్మ యొక్క లోకాల (21 బ్రహ్మాండాల) లఘు చిత్రం



క్షర పురుషుడు (కాల్) స్వయంగా ప్రకటితము కాదు అనగా వాస్తవిక శరీర రూపంలో అందరి ముందుకు రాదు. ఆయనని ప్రసన్నం చేసుకోవడానికి ముగ్గురు దేవతలు (బ్రహ్మా, విష్ణు మరియు శివుడు) వేదాలలో వర్ణింపబడిన విధంగా కఠోర సాధన చేసిన కూడ కాల్ దర్శనం కాలేదు. తరువాత వేదాలను ఋషులు చదివారు. కానీ వారు అర్థం చేసుకోలేకపోయారు. ఎందుకంటే అందరి బుద్ధి కాల్ ఆధీనంలో ఉంది. వేదాలలో రాసి ఉంది 'అగ్నే: తనుర్ అసి' (పవిత్ర యజుర్వేద అ.1,మంత్రం 15) అనగా పరమేశ్వరుడు సశరీరుడు అని. పవిత్ర యజుర్వేదం అ.5 మ.1 రెండుసార్లు రాసి ఉంది'అగ్నే: తనుర్ అసి విష్ణవే త్వా సోమస్య తనుర్ అసి' ఈ మంత్రంలో వేదం రెండుసార్లు సాక్ష్యం ఇస్తుంది ఏమనంటే సర్వవ్యాపక, సర్వులని పాలించు కర్త సతపురుషుడు సశరీరుడై ఉన్నాడు. పవిత్ర యజుర్వేదం అ 40 మ. 8లో చెప్పబడింది (కవీర్ మనిషి) ఏ పరమేశ్వరుడి సర్వ ప్రాణులకి కోరిక ఉందో ఆయనే కవీర్ అర్థంలో కబీర్ పరమేశ్వరుడు. ఆయన (కబీర్) శరీరం నాడులు లేని (అస్నావీరమ్) ది, వీర్యం, ఐదు తత్వాల ద్వారా తయారుచేయబడిన భౌతిక శరీర రహితంగా (అకామయ) ఉంది. సర్వజీవుల ప్రభువు అన్నింటికంటే పైనగల సత్యలోకంలో విరాజిల్లుతున్నారు. అట్టి పరమేశ్వరుడికి తేజోమయమైన (స్వర్జ్యోతి) స్వయం ప్రకాశిత శరీరం ఉంది, అది శబ్ద రూపంలో ఉంది అనగా అవినాశియై ఉంది. ఈ కవిర్దేవ్ (కబీర్ పరమేశ్వర్) యే సకల బ్రహ్మాండాలని రచించిన (వ్యదధాతా) సర్వ బ్రహ్మాండాల రచనకర్త (స్వయంభు:) స్వయం ప్రకటితమగు (యథా తథ్య అర్థాన్) వాస్తవంలో అవినాశియై ఉన్నారు (గీతా అ. 15 శ్లోకం 17లో కూడ ప్రమాణం ఉంది). భావార్థ ఏమిటంటే పూర్ణ బ్రహ్మా యొక్క శరీర నామం కబీర్ (కవిర్ దేవ్). ఆ పరమేశ్వరుడి శరీరం కాంతిపుంజ తత్వంతో చేయబడినది. పరమాత్మా యొక్క శరీరం అతి సుక్ష్మంగా ఉంటుంది అది దివ్య దృష్టి తెరవబడిన సాధకులకి మాత్రమే కనిపిస్తుంది. ఈ విధంగానే జీవుడికి కూడ సూక్ష్మ శరీరం ఉంటుంది దాని పైననే ఐదు తత్వాల అతుకు (కవరు) అనగా ఐదు తత్వాల కాయం ఉంటుంది. ఏదైతే మాతా-పితల సంయోగంతో (శుక్రం) వీర్యముతో తయారుచేయబడింది. శరీరం విడిచిన తరువాత కూడ జీవుడి సూక్ష్మ శరీరం తోడుగా ఉంటుంది. ఆ శరీరం కూడ దివ్యదృష్టి తెరవబడిన సాధకులకి కనిపిస్తుంది. ఈ విధంగా పరమాత్మ మరియు జీవుడి సాకార స్థితిని తెలుసుకోండి. వేదాలలో ఓం నామ స్మరణ యొక్క ప్రమాణం ఉంది.అది కేవలం బ్రహ్మా సాధన వరకు మాత్రమే. ఓం నామ జపం ద్వారా పూర్ణ ప్రభువుని పొందవచ్చు అని తెలుసుకుని ఋషులు కొన్ని వేల సంవత్సరాలు హఠయోగం (సమాధి) చేసిరి. కానీ ప్రభువు దర్శనం అవలేదు, కొన్ని సిద్ధులు ప్రాప్తించాయి. ఆ సిద్ధులతో ఆడుకుని, వాడుకొని ఋషులు కూడ జనన మృత్యువు చక్రంలోనే ఉండిపోయినారు.వారి అనుభవాన్ని లిఖిబద్ధం (గ్రంథస్తం) చేసి, అందులో పరమాత్మని నిరాకారుడిగా పేర్కొన్నారు. బ్రహ్మా (కాల్) ప్రతిజ్ఞ చేశాడు, ఏమనంటే నేను నా వాస్తవిక రూపంలో ఏవరికి దర్శనం ఇవ్వను. నన్ను అవ్యక్తుడిగా భావిస్తారు. (అవ్యక్తం యొక్క భావార్థం ఏమిటంటే ఆకారం ఉంటుంది కానీ వ్యక్తిగత రూపంలో స్థూల అనగా వాస్తవిక రూపంలో దర్శనం ఇవ్వరు. ఎలాగైతే ఆకాశంలో మేఘాలు కమ్మివేయడం వలన పగటి పూట సూర్యుడు కనిపించడు. సూర్యుడు కనిపించడు కానీ వాస్తవంలో మేఘాల వెనుక వైపున ఎలా ఉండాలో అలానే ఉంటాడు, ఈ స్థితిని అవ్యక్త అంటారు.) (ప్రమాణం కోసం గీతా అ. 7 శ్లోకం 24-25, అ. 11 శ్లోకం 48 & 32).

పవిత్ర గీతా చెప్పు బ్రహ్మా (కాల్) శ్రీ కృష్ణుడి శరీరంలో ప్రేతంలా ప్రవేశించి అంటున్నాడు. హే అర్జున్! నేను పెద్దగా అయిన కాల్ను మరియు అందరిని తినడానికి వచ్చియున్నాను. (గీతా అ.11 శ్లోకం 32). ఇది నా వాస్తవ రూపం, దీనిని నీవు కాకుండా అంతకుముందు ఎవరు

చూడలేకపోయారు మరియు ఇక ముందు కూడ ఎవరు చూడలేరు.అనగా వేదాలలో వర్ణిత యజ్ఞం-జపం-తపం మరియు ఓం నామం మొదలగు విధులతో నా ఈ వాస్తవిక స్వరూపం యొక్క దర్శనం కాదు. (గీతా అ. 11 శ్లోకం 48) నేను కృష్ణుడను కాను, ఈ మూర్ఖ మనుషులు కృష్ణ రూపంలో అవ్యక్తం కానీ నన్ను వ్యక్తుడిగా (మనుష్య రూపంగా) భావిస్తున్నారు. వీరు నా వ్యర్థ నియమంతో అపరిచితులై ఉన్నారు, అది ఎమిటంటే నేను ఎప్పటికి వాస్తవిక ఈ కాల్ రూపంలో అందరి ఎదుటకు రాను. నా యోగ మాయ ద్వారా దాగి ఉంటాను. (గీతా అ. 7 శ్లోకం 24-25) <u>విచారం చేయండి:-</u> తను దాగి ఉండే విధానంను స్వయంగా అశ్రేష్టమైనదిగా ఎందుకు అంటున్నారో?

ఒకవేళ ఒక తండ్రి తన బిడ్డలకి కూడ దర్శనం ఇవ్వకుంటే అందులో ఏదో ఒక లోపం ఉన్నట్లు. ఆ కారణంగానే దాగి ఉంటాడు మరియు సౌకర్యాలని కూడ ప్రసాదిస్తున్నాడు. కాల్‌కి శాపం తగలడం వలన ఒక లక్ష మానవ శరీర ధారి జీవులని ప్రతిరోజు తినాల్సి ఉంటుంది మరియు 25శాతం ఎక్కువగా ఉత్పన్నం అవుతారో వారికి ఆశ్రయం కల్పించడానికి మరియు కర్మ భోగం యొక్క దండన ఇవ్వడానికి 84 లక్షల యోనిల రచన చేయబడి ఉంది. ఒకవేళ అందరి ఎదుట కూర్చొని ఒకరి కుతురిని, ఒకరి భార్యని, ఒకరి కొడుకుని, తల్లి తండ్రులని తిన్నట్లయితే అందరికి కాల్ (బ్రహ్మ) పై ద్వేషం కలుగుతుంది మరియు ఎప్పుడైన పూర్ణ పరమాత్మ కవిరగ్ని (కబీర్ పరమేశ్వర్) స్వయంగా వచ్చి లేదా తన సందేశ వాహకుడిని (దూతని) పంపితే అన్ని ప్రాణులు సత్‌భక్తి చేసి కాల్ యొక్క చెరనుండి వెళ్ళిపోతారు. అందువలననే కాల్ మోసం చేసి ఉంచుతాడు. గీతా అధ్యాయం 7 శ్లోకం 18, 24, 25లో తన సాధన ద్వారా అగు ముక్తిని (గతి) కూడ (అనుత్తమం) అతి అశ్రేష్టమైనదిగా అనినాడు మరియు తన విధానాన్ని (నియమం) కూడ (అనుత్తమ్) అశ్రేష్టమైనదిగా చెప్పినాడు.

ప్రతిఒక బ్రహ్మాండంలోని బ్రహ్మలోకంలో ఒక మహాస్వర్గం తయారు చేసినాడు. మహాస్వర్గంలో ఒక స్థానంపై నకిలి సత్‌లోకం- నకిలి అలఖ లోకం-నకిలి అగమ లోకం మరియు అనామి లోకం యొక్క రచనని ప్రాణులని మోసం చేయడానికి ప్రకృతి (దుర్గా/ఆదిమాయ) ద్వారా చేయబడి ఉంది. కబీర్ సాహెబ్ గారి ఒక శబ్దం కలదు' కర్ నైనో దిదార్ మహల్ మే ప్యారా హై'లో వాణి కలదు 'కాయ భేద్ కియా నిరవారా, యహ్ సబ్ రచనా పిండ మంఝూరా హై। మాయ అవిగత్ జాల్ పసారా, సో కారిగర్ భారా హై। ఆదిమాయ కిన్హి చతురాయి, ఝూఠి బాజి పిండ దిఖాయి, అవిగత్ రచనా రచి అండ మాహి వాకా ప్రతిబింబ డారా హై।'

ఒక బ్రహ్మాండంలో మిగత లోకాల యొక్క రచన ఉంది. అవి శ్రీ బ్రహ్మగారి బ్రహ్మ లోకం, శ్రీ విష్ణుగారి లోకం, శ్రీ శివుడి లోకం. వారి వారి లోకాలలో కూర్చొని ముగ్గురు ప్రభువులు కిందగల మూడు లోకాలపై (స్వర్గలోకం అనగా ఇంద్రలోకం-పృథ్విలోకం మరియు పాతాలలోకం) ఒక్కోక్క విభాగం యొక్క యజమానులై పనులు (మంత్రులై ప్రభుత్వాన్ని నడిపిస్తారు) చేస్తారు మరియు తమ తండ్రి కాల్ యొక్క ఆహారం కోసం ప్రాణుల ఉత్పత్తి, స్థితి మరియు సంహారం యొక్క కార్యాన్ని చేస్తుంటారు. ముగ్గురు ప్రభువుల యొక్క జన్మ మృత్యువు అవుతుంది. అప్పుడు కాల్ వీరిని కూడ తింటాడు. ఈ బ్రహ్మండలో (దీనిని అండం (గుడ్డు) అని కూడ అంటారు.ఎందుకంటే బ్రహ్మాండం గుండ్రంగా ఉంటుంది, దీనిని పిండం అని కూడ అంటారు. ఎందుకంటే శరీరం (పిండం) లో ఒక బ్రహ్మాండం యొక్క రచన కమలాలలో టి.వి. లాగా చూడవచ్చు) ఒక మానసరోవరం మరియు ధర్మరాయ్ (న్యాయాధీశుడు) యొక్క లోకం కలదు మరియు ఒక రహస్య స్థానంపై పూర్ణ పరమాత్మ వేరే రూపాన్ని ధరించి ఉంటాడు. ఎలాఐతే వేరే దేశస్థుడికి రాయబార కార్యాలయం, క్వార్టర్స్ ఉంటుంది. అక్కడికి ఎవరు వెళ్లలేరు. సత్‌లోకం యొక్క భక్తి అసంపూర్ణంగా గల ఆత్మలు అక్కడ ఉ

ంటాయి. ఎప్పుడైతే భక్తి యుగం వస్తుందో ఆ సమయంలో పరమేశ్వర కబీర్ తన ప్రతినిధి పూర్ణ సంత్, సతగురుని పంపిస్తారు. ఈ పుణ్య ఆత్మలు భక్తియుగ సమయంలో భూమిపై మానవ శరీరాన్ని పొందుతాయి మరియు వీరు శీఘ్రంగా సత్‌భక్తిని చేస్తారు. సత్‌గురువు ద్వారా దీక్షని పొంది పూర్ణ మోక్షాన్ని పొందుతారు. ఆ స్థానంపై ఉండునటువంటి హంస ఆత్మల యొక్క నిజ భక్తి సంపాదన ఖర్చు అవదు. పరమాత్మ యొక్క భాండాగారంతో అన్ని సౌకర్యాలు లభిస్తాయి. బ్రహ్మ (కాల్) యొక్క ఉపాసకుల భక్తి సంపాదన స్వర్గం-మహాస్వర్గంలో సమాప్తం అయిపోతుంది. ఎందుకంటే ఈ కాల్ లోకం (బ్రహ్మలోకం) మరియు పంబ్రహ్మ లోకంలో ప్రాణులకి వారు చేసిన కర్మఫలమే లభిస్తుంది.

క్షర పురుషుడు తన **20** బ్రహ్మండాలని నాలుగు మహాబ్రహ్మండాలుగా విభజించినాడు. ఒక మహాబ్రహ్మండంలో ఐదు బ్రహ్మండాల సమూహంను తయారుచేశాడు. నాలుగు వైపుల గుండ్రటి పరిధిలో ఆపి ఉంచినాడు. (పటం చూడండి) **21**వ బ్రహ్మండం యొక్క రచన ఒక మహాబ్రహ్మండం అంత తీసుకుని చేసిరి. **21**వ బ్రహ్మండంలోకి ప్రవేశించగానే మూడు దారులు ఉంటాయి. **21**వ బ్రహ్మండంలో కూడ ఎడమవైపు నకలి సత్‌లోకం, నకలి అలఖ్‌లోకం, నకలి అగమలోకం మరియు నకలి అనామి లోకం యొక్క రచనా ప్రాణులని మాయలో ఉంచడానికి ఆదిమాయ (దుర్గా) ద్వారా చేయబడినది మరియు కుడివైపు పన్నెండు సర్వ శ్రేష్ఠమైన బ్రహ్మ సాధకులని (భక్తులని) ఉంచుతాడు. మరల ప్రత్యేక యుగంలో వాటిని తన సందేశ వాహకుడిగా (సంత్/ సత్‌గురు) తయారు చేసి పృథ్విపైకి పంపిస్తాడు, అతడు శాస్త్రవిధి రహిత సాధన మరియు జ్ఞానంను చెబుతాడు మరియు స్వయం కూడా భక్తిహీనులౌతారు మరియు అనుసరించెవారిని కాల్ చెరలో పడేసి పోతారు. తరువాత గురువుగారు మరియు అనుసరించెవారు ఇద్దరును నరకానికి పోతారు. ఇంకా ఎదుట ఒక తాళం వేసి ఉంటుంది. ఆ మార్గం కాల్ (బ్రహ్మ) యొక్క నిజలోకానికి వెళ్తుంది. అక్కడ ఈ బ్రహ్మ (కాల్) తన వాస్తవిక మానవ సదృశ కాల్ రూపంలో ఉంటాడు. ఈ చోటనే ఒక రాయి ముక్క రొట్టె పెనం ఆకారంలో (రొట్టెలు కాల్చడానికి ఇనుముతో చేసిన గుండ్రటి పెనం) స్వత: (ఎప్పటికి) వేడిగా ఉంటుంది. దానిపై ఒక లక్ష మానవ శరీర ధారి ప్రాణుల సూక్ష్మ శరీరాలని వేయించుకుని వాటినుండి మురికిని తీసి తింటాడు. ఆ సమయంలో అన్ని ప్రాణులు చాలా బాధని అనుభవిస్తాయి మరియు హాహాకారం మొదలవుతుంది. తరువాత కొంత సమయం పిదప అవి మూర్ఛపోతాయి. జీవం చనిపోదు. తరువాత ధర్మరాయుడి లోకంలోకి వెళ్లి కర్మాధారంపై మిగత జన్మలని పొందుతాయి మరియు జన్మ మృత్యువు చక్రంలో ఉండిపోతాయి. పైన చెప్పిన ఎదుట గల తాళాన్ని బ్రహ్మ (కాల్) కేవలం తన ఆహారమైన ప్రాణులకోసం కొన్ని క్షణాల వరకు మాత్రమే తెరుస్తాడు. పూర్ణ పరమాత్మా యొక్క సత్‌నామం మరియు సార్‌నామంతో ఈ తాళం స్వయంగానే తెరచుకుంటుంది. ఈ విధంగా కాల్ యొక్క వలని పూర్ణ పరమాత్మ కవిర్దేవ్ (కబీర్ సాహెబ్) స్వయంగా తన నిజ భక్త ధర్మదాసుడికి వివరించారు.

"పరబ్రహ్మ యొక్క ఏడు సంఖ బ్రహ్మండాల స్థాపన"

కబీర్ పరమేశ్వర్ (కవిర్దేవ్) ఇంకా చెబుతున్నారు ఏమినంటే పర్‌బ్రహ్మ (అక్షర పురుషుడు) తన కార్యంలో తప్పుని చేసినాడు. ఎందుకంటే ఇతడు మానసరోవరంపై పడుకుని ఉండేను మరియు ఎప్పుడైతే పరమేశ్వరుడు (నేను అనగా కబీర్‌సాహెబ్) ఆ సరోవరంలోకి గుడ్డుని పంపినారో అక్షర పురుషుడు దానిని క్రోధంతో చూసినాడు. ఈ రెండు అపరాధాల వలన ఇతడిని ఏడు సంఖ బ్రహ్మండాల సహితంగా సతలోకంనుండి బయటకు పంపించబడినాడు. రెండవ కారణం అక్షర పురుషుడు తన మిత్రుడు బ్రహ్మ (క్షర పురుషుడి) వియోగంలో వ్యాకులుడై పరమపిత కవిర్దేవ్ (కబీర్‌పరమేశ్వర్) ని

మరిచి అతడినే గుర్తుచేసుకొనసాగాడు. మరియు ఆలోచించాడు ఏమనంటే క్షరపురుషుడు (బ్రహ్మ) చాలా ఆనందం (ఎంజాయ్) చేస్తున్నాడు కావచ్చు, నేను వెనుక ఉండిపోయాను మరియు మిగత కొన్ని ఆత్మలు ఏవైతే పర్‌బ్రహ్మతోపాటు ఏడు సంఖ బ్రహ్మండంలలో జన్మ మృత్యువు యొక్క కర్మదండనని అనుభవిస్తున్నాయో, ఆ హంస ఆత్మలు కాల్ (బ్రహ్మ) యొక్క ఇరవై ఒక్క బ్రహ్మండాలలో ఇరికినవో తోటి ఆత్మల జ్ఞాపకంలో ఉండిపోయినవి మరియు పూర్ణ పరమాత్మ సుఖదాయి కబీర్‌దేవ్ యొక్క జ్ఞాపంకంను మరిచిపోయాయి. పరమేశ్వర్ కబీరదేవ పలుమార్లు వివరించిన కూడ వారి ఆసక్తి తక్కువ కాలేదు. పరబ్రహ్మ (అక్షర పురుషుడు) ఆలోచించాడు. నేను కూడా వేరొక స్థానంను పొందితే మంచిగా ఉంటుంది. ఇలా ఆలోచించి రాజ్యప్రాప్తి యొక్క ఇచ్చతో (కోరికతో) సారనామం యొక్క జపాన్ని ప్రారంభిస్తాడు. ఈ విధంగా మిగత ఆత్మలు (ఏవైతే పరబ్రహ్మ యొక్క ఏడు సంఖ బ్రహ్మాండంలలో ఇరికి ఉన్నవో) ఆలోచించాయి. బ్రహ్మ (కాల్) తో వెళ్లిన ఆత్మలు అక్కడ చాలా సంతోషంతో ఉండవచ్చు, మనం వెనుక ఉండిపోయాం అని. పరబ్రహ్మ మనసులో ఈ ధారణ ఏర్పడింది, ఏమనంటే క్షరపురుషుడు వేరుపడి చాలా సంతోషంగా ఉన్నాడు. ఇలా విచారం చేసి అంతరాత్మలో వేరు వేరు స్థానాలని పొందాలి అను పట్టుదలని పెంచుకుంటాడు. పర్‌బ్రహ్మ (అక్షర పురుషుడు) హఠయోగం చేయలేదు, కానీ కేవలం వేరొక రాజ్యప్రాప్తి కోసం సహజ ధ్యాన యోగం విశేషంగా పట్టుదలతో చేయసాగాడు. వేరొక స్థానాన్ని పొందడం కోసం పిచ్చివాడిలాగా సంచరించసాగాడు, అన్నం, నీరు తాగడం మానేశాడు.మిగతా కొన్ని ఆత్మలు అతడి వైరాగ్యంపై ఆసక్తులై అతడిని ఇష్టపడసాగాయి. పూర్ణ ప్రభువు అడగగా పరబ్రహ్మ (అక్షర పురుషుడు) వేరొక స్థానంను అడిగినాడు మరియు కొన్ని హంస ఆత్మలు కావాలని యాచించాడు. అప్పుడు కవిర్దేవ్ ఏ ఆత్మలైతే స్వేచ్ఛగా నీతో వెళ్ళాలి అనుకుంటాయో వాటిని పంపిస్తాను అని అంటారు. పూర్ణ ప్రభువు అడిగినారు ఏ హంస ఆత్మ పరబ్రహ్మతో పాటు వెళ్లాలి అనుకుంటుందో, ఇష్టాన్ని వ్యక్తం చేయండి అని. చాలా సమయం తరువాత ఒక హంస ఆత్మ స్వీకృతిని ఇస్తుంది, పిదప చూస్తు చూడగానే అన్ని ఆత్మలు కూడ స్వీకృతిని ఇస్తాయి. మొట్టమొదట స్వీకృతిని ఇచ్చిన హంస ఆత్మని స్త్రీగా చేసినారు. ఆమె పేరు ఈశ్వరీయ మాయ (ప్రకృతి సురతి) అని పెట్టినారు మరియు మిగత ఆత్మలని ఆ ఈశ్వరీయ మాయలో ప్రవేశింపజేసి అచింతుడి ద్వారా పరబ్రహ్మ (అక్షర పురుషుడు) వద్దకి పంపిస్తారు. (పతివ్రతా స్థానంనుండి పడిపోయిన శిక్షని పొందినారు). చాలా యుగాల వరకి ఇద్దరు ఏడు సంఖ బ్రహ్మండాలలోనే ఉండినారు, కానీ పరబ్రహ్మ చెడు వ్యవహారం చేయలేదు. ఈశ్వరీయ మాయ యొక్క స్వేచ్ఛతో అంగీకరించి మరియు తన శబ్ద శక్తి ద్వారా గోళ్లతో స్త్రీ ఇంద్రి (యోనిని) ని చేసినాడు. ఈశ్వరీ దేవి యొక్క అంగీకారంతో సంతానంను ఉత్పత్తి చేసినాడు. ఇందువలన పరబ్రహ్మ లోకంలో (ఏడు సంఖ బ్రహ్మండాల్లో) ప్రాణులకి తప్తశిల యొక్క కష్టం లేదు మరియు అక్కడ పశు పక్షిలు కూడ బ్రహ్మలోక దేవుళ్లతో మంచి చరిత్ర యుక్తమై ఉన్నవి. ఆయుష్షు కూడ చాలా పెద్దదిగా ఉంటుంది. కానీ జన్మ మృత్యువు కర్మాధారంపై కర్మదండన మరియు పరిశ్రమ చేసే పొట్ట నింపుకోవాలి. స్వర్గం మరియు నరకం కూడ అదే విధంగా తయారు చేయబడినవి.పరబ్రహ్మాడ (అక్షర పురుషుడు) కి ఏడు సంఖ బ్రహ్మండాలు అతడి ఇచ్చా రూపి భక్తి ధ్యానం అనగా సహజ సమాధి విధి ద్వారా చేసిన సంపాదన ప్రతిఫలంగా ప్రసాదించబడినవి మరియు సత్‌లోకం నుండి వేరువేరు స్థానాలపై గోళాకారపు పరిధిలో బంధించి ఏడు సంఖ బ్రహ్మండాలతో పాటు పరబ్రహ్మ (అక్షర పురుషుడు మరియు ఈశ్వరీయ మాయని బహిష్కరించినారు.

పూర్ణబ్రహ్మ (సత్‌పురుషుడు) అసంఖ్య బ్రహ్మండాలు సత్‌లోకం మొదలగు వాటిలో కలదు మరియు బ్రహ్మ యొక్క 21 బ్రహ్మండాలు మరియుపరబ్రహ్మ యొక్క ఏడు సంఖ బ్రహ్మండాలకి కూడ

ప్రభువు (మాలిక్). అనగా పరమేశ్వర్ కవిర్దేవ్ సముహం యొక్క ప్రభువు (కుల్ కా మాలిక్=జీవుల సమూహానికి యజమాని).

శ్రీ బ్రహ్మగారికి, శ్రీ విష్ణువుగారికి మరియు శ్రీ శివగారికి నాలుగు-నాలుగు భుజాలు కలవు మరియు 16 కళలు కలవు. దుర్గాదేవికి ఏనిమిది భుజాలు మరియు 64 కళలు కలవు. బ్రహ్మ (కాల్) కి ఒక వేయ్యి భుజాలు మరియు ఒక వేయ్యి కళలు కలవు మరియు 21 బ్రహ్మాండాలకి ప్రభువు.పర్‌బ్రహ్మ (అక్షర పురుషుడు) కి పదివేల భుజాలు కలవు మరియు పది వేల కళలు కలవు మరియు ఏడు సంఖ బ్రహాండాలకి ప్రభువు. పూర్ణ భ్రహ్మ (పరమ అక్షర పురుషుడు అనగా సత్‌పురుషుడు) కి అసంఖ్య భుజాలు మరియు అసంఖ్య కళలు కలవు మరియు భ్రహ్మ యొక్క 21 బ్రహ్మాండాలు మరియు పర్‌బ్రహ్మ యొక్క ఏడు సంఖ బ్రహ్మాండాలతో పాటు అసంఖ్య బ్రహ్మాండాలకి ప్రభువు. ప్రతి ఒక్క ప్రభువు తన అన్ని భుజాలని కుదించకుని కేవలం రెండు భుజాలు కూడ ఉంచుకోగలరు మరియు ఎప్పుడు పడితే అప్పుడు అన్ని భుజాలని కూడ ప్రకటించుకోగలరు. పూర్ణ పరమాత్మ పర్‌భ్రహ్మ యొక్క ప్రతిఒక్క బ్రహ్మాండంలో కూడ వేరొక స్థానాన్ని తయారుచేసుకుని వేరే రూపంలో రహస్యంగా ఉంటాడు. ఎలాఅర్థం చేసుకోవాలంటే తిరిగే ఒక కెమెరాని బయట పెట్టెస్తారు మరియు లోపల టి.వి. (టెలివిజన్) పెట్టెస్తారు. టి.వి.పై దృశ్యం కనిపిస్తుంది మరియు టి.వి.ని బయట పెట్టి లోపల కెమెరాని బిగించుతారు, అందులో కేవలం లోపల కూర్చొను ప్రతినిధుల చిత్రం కనిపిస్తుంది. దానివలన అందరు పనివాళ్లు అప్రమత్తంగా ఉంటారు.

ఈ విధంగా పూర్ణ పరమాత్మ తన సత్‌లోకంలో కుర్చొని అందరిని నియంత్రించి ఉండినారు మరియు ప్రత్యేక బ్రహ్మాండంలో కూడ సత్‌గురు కవిర్దేవ్ విద్యామానులై ఉంటారు. ఎలా అంటే సూర్యుడు దూరంగా ఉంటు కూడ తన ప్రభావాన్ని మిగత లోకాలలో కూడ ఉంచి ఉన్నారు.

"పవిత్ర అధర్వణవేదంలో సృష్టి రచన యొక్క ప్రమాణం"

ఖండం సంఖ్య 4 అనువా సంఖ్య 1 మంత్ర సంఖ్య 1 :-

బ్రహ్మ జజ్ఞానం ప్రథమం పురస్తాద్ ని సీమత: సురుచో వేన ఆవ: ।
స బుద్ధ్యా ఉపమా అస్య వీష్ఠా: సతశ్చ యోనిమసతశ్చ వి వ: ॥1॥

బ్రహ్మ-జ-జ్ఞానమ్-పథ్రమం-పురస్తాత్-విసిమత:-సురుచ:-వేన:-ఆవ:-స:-బుధ్యా:-ఉపమా-అస్య-విష్ఠా-సత:-చ-యోనిం-అసత:-చ-వి వ:

అనువాదం: (పథ్రమం) పూర్వపు అర్థంలో సనాతన (బ్రహ్మ) పరమాత్మా (జ) ప్రకటితమై (జ్ఞానం) తన ఆలోచనతో (పురస్తాత్) శిఖరంలో అనగా సత్‌లోకం మొదలగు వాటిని (సురుచ:) స్వ ఇచ్చతో పెద్ద ఇష్టంతో స్వప్రకాశిత (విసిమత:) హద్దులేకుండా అనగా విశాలంగా వివిధ లోకాలని ఆ (వేన:) నేయువాడైన అతనే అనగా బట్ట మాదిరి నేసి (ఆవ:) సురక్షితం చేశారు (చ) మరియు (స:) ఆ పూర్ణ బ్రహ్మయే సర్వ రచనా కర్తా (అస్య) అందువలన ఆ (బుధ్యా:) ముఖ్య మాలికు యే (యోనిమ్) మూలస్థానమైన సత్‌లోకం యొక్క రచనా చేసిరి (అస్య) దీని (ఉపమా) సదృశ అనగా పోలికతో (సత:) అక్షర పురుషుడు అనగా పర్‌బ్రహ్మ యొక్క లోకాలు కొన్ని స్థాయి (స్థిర) (చ) మరియు (అసత:) క్షర పురుషుడి అస్థాయి లోకాలు మొదలగు (వి వ:) ఆవాస స్థానలు భిన్నంగా (విష్ఠా:) స్థాపించినారు.

భావార్థం:- పవిత్ర వేదాలను చెప్పు భ్రహ్మ (కాల్) **అంటున్నాడు సనాతనమైన పరమేశ్వరుడే స్వయంగా అనామయ లోకం నుండి సత్యలోకంలో ప్రకటితమై తన ఆలోచనతో బట్టలాగా రచనా చేసి పైనగల సత్‌లోకం మొదలగు వాటిని హద్దులేని విధంగా, స్వప్రకాశితంగా, అజర-అమర్**

అనగా అవినాశి గా ఆపాదు మరియు కిందగల పర్‌బ్రహ్మ యొక్క ఏడు సంఖ బ్రహ్మాండాలు మరియు బ్రహ్మ యొక్క 21 బ్రహ్మాండాలు మరియు వీటిలోని చిన్న చిన్న రచన కూడ ఆ పరమాత్ముడే స్థాపించినారు అనగా రచించినారు.

ఖండం 4 అనువాక్యం సంఖ్య 1 శ్లోకం 2 :-

ఇయం పిత్ర్యా రాష్ట్ర్యేత్వగ్రె ప్రథమాయ జనుషే భువనేష్ఠా: ।

తస్మా ఏతం సూరూచం హ్వారమహ్యం ధర్మం శ్రీణన్తు ప్రథమాయ్ ధాస్యవే ॥2॥

ఇయమ్-పిత్ర్యా-రాష్ట్రి-ఎతు-అగ్రే-ప్రథమాయ-జను షే-భువనేష్ఠా:-తస్మా-ఎతమ్- సురుచమ్ - హవారమహ్యమ్ - ధర్మమ్-శ్రీణాన్తు-ప్రథమాయ-ధాస్యవే

అనువాదం:- (ఇయమ్) ఈ (పిత్ర్యా) జగతపితా పరమేశ్వరుడె (ఎతూ) ఈ (అగ్రే) సర్వోత్తమ (ప్రథమాయ) అన్నింటి కంటే ముందు అనగా మొదటి మాయ పరానందిని (రాష్ట్రి) రాజేశ్వరి శక్తి అనగా పరాశక్తి దేనినైతే ఆకర్షణ శక్తి అని కూడ అంటారు, దానిని (జనుషే) ఉత్పన్నం చేసి (భూవనేష్ఠా:) లోక స్థాపన చేసిరి (తస్మా) ఆ పరమేశ్వరుడే (సురుచమ్) పెద్ద కోరికతో స్వేచ్ఛతో (ఎతమ్) ఈ (ప్రథమాయ) ప్రథమ ఉత్పత్తి శక్తి అనగా పరాశక్తి ద్వారా (హారమహ్యమ్) ఒకరినొకరి వియోగాని ఆపుకునే అనగా ఆకర్షణ శక్తి యొక్క (శ్రీణాన్తు) గురుత్వ ఆకర్షణకి పరమాత్ముడు ఆదేశించారు ఎల్లప్పటికి ఉండండి, దానిని ఎప్పటికిని సమాప్తం అవని (ధర్మమ్) స్వభావంతో (ధాస్యవే) ధారణ చేసి తానే అనగా బట్ట మాదిరిగా నేయబడి ఆపబడినవి.

భావార్థం:- జగతపితా పరమేశ్వర్ తన శబ్ద శక్తితో రాష్ట్రి అనగా సర్వ ప్రథమ మాయ రాజేశ్వరిని ఉత్పన్న చేసినారు మరియు ఆ పరాశక్తి ద్వారానే ఒకరినొకరు ఆకర్షణ శక్తి నుండి ఆపుకును, ఎప్పటికిని సమాప్తం కానీ గుణాలతో పైన తెల్పిన అన్ని బ్రహ్మాండాల్ని స్థాపించినారు.

ఖాండ నం. 4 అనువాకం సం. 1 మంత్రం సం.3 :-

ప్ర యో జజ్ఞే విద్వానస్య బన్ధుర్విశ్వా దేవానాం జనిమా వివక్తి ।

బ్రహ్మ బ్రహ్మణ ఉజ్జభార్ మధ్యాన్నిచైరుచ్చై: స్వధా అభి ప్ర తస్థౌ ॥3॥

ప్ర- య:-జజ్ఞే-విద్వానస్య-బన్ధు-విశ్వా-దేవానామ్-జనిమా-వివక్తి-బ్రహ్మ:-బ్రహ్మణ: - ఉజ్జభార్- మధ్యాత్- నిచై:-ఉచ్చై:- అభి:-ప్రతస్థౌ

అనువాదం:- (ప్ర) సర్వ ప్రథమ (దేవానామ్) దేవతల మరియు బ్రహ్మాండాల (జజ్ఞే) ఉత్పత్తి జ్ఞానంను (విధ్వానస్య) జిజ్ఞాస గల భక్తుడి (య:) ఎవరైతే (బన్ధు:) వాస్తవిక స్నేహితుడు అనగా పూర్ణ పరమాత్మయే తన నిజసేవకుడికి (జనిమా) తన ద్వారా సృష్టించబడిన దానిని (వివక్తి) స్వయంగా ఉన్నది ఉన్నట్లు చెబుతాడు ఏమనంటే (బ్రహ్మణ:) పూర్ణ పరమాత్మా (మధ్యాత్) తన మధ్యనుండి అనగా శబ్ద శక్తితో (బ్రహ్మ:) బ్రహ్మ క్షర పురుషుడు అనగా కాల్‌ని (ఉజ్జభార్) ఉత్పన్నం చేసి (విశ్వా) పూర్ణ సంసారాన్ని అనగా అన్ని లోకాలని (ఉచ్చై:) పైన సత్‌లోకాన్ని మరియు (నిచై:) కింద పర్‌బ్రహ్మ మరియు బ్రహ్మ యొక్క అన్ని బ్రహ్మాండాలని (స్వధా) తనని ధారణ చేయునటువంటి (అభి:) ఆకర్షణ శక్తితో (ప్ర తస్థౌ) రెండింటిని సరియైన విధంగా స్థాపింపచేసినారు.

భావార్థం :- పూర్ణ పరమాత్మా తన ద్వారా రచింపబడిన సృష్టి జ్ఞానాన్ని మరియు అన్ని ఆత్మల యొక్క ఉత్పత్తి జ్ఞానంను తన నిజమైన దాసుడికి స్వయంగా చెబుతాడు.ఏమనంటే పూర్ణ పరమాత్మ తన మధ్యనుండి అనగా తన శరీరంతో తన శబ్ద శక్తి ద్వారా బ్రహ్మ (క్షర పురుషుడు) ని ఉత్పత్తి చేసినారు మరియు సర్వ బ్రహ్మాండాలు పైన సతలోకం, అలఖ లోకం, అగమలోకం, అనామి లోకం మొదలగు మరియు కిందగల పర్‌బ్రహ్మ ఏడు సంఖ బ్రహ్మాండాలు మరియు బ్రహ్మ యొక్క



పైకి వేర్లు కిందకు శాఖలు కలగి తలకిందులుగా
వ్రేలాడదీయబడిన సంసార రూపి వృక్షం

21 బ్రహ్మాండాల్ని తనని ధారణ చేయు ఆకర్షణ శక్తితో ప్రతిష్టించి(ఆపి) ఉంచినాడు.

పూర్ణ పరమాత్మ కబీర్ పరమేశ్వర్ (కవిర్దేవ్) తన నిజ సేవకులు అనగా దాసులు, సఖులైన శ్రీ ధర్మదాస్‌జీ, ఆదరణీయ గరీబ్‌దాస్‌జీ మొదలగు వారికి తన ద్వారా రచించిన సృష్టి జ్ఞానంను స్వయంగా తెలిపిరి. పై వేద మంత్రం కూడ ఈ సమర్థనే చేయుచున్నది.

కాండం సం. 4 అనువాకం సం. 1 మంత్రం సం. 4

స: హి దావ: స: పృథివ్యా ఋతస్థా మహీ క్షేమం రోదసి అస్కభాయత్ ।

మహాన్ మహీ అస్కభాయద్ వి జాతో ధ్యాం సద్మ పార్థివం చ రజ: ॥

స:-హి-దివ:-స-పృథివ్యా-ఋతస్థా-మహీ-క్షేమమ్-రోదసి-అకస్భాయత్-మహాన్-మహీ-అకస్భాయద్- విజాత: - ధామ్-సదమ్-పార్థివమ్-చ-రజ:

అనువాదం:- (స:) ఆ సర్వశక్తిశాలి పరమాత్ముడే (హి) సందేహంలేకుండా (దివ:) పైనగల నాలుగు దివ్య లోకాలని -సతలోకం,అలఖలోకం, అగమలోకం, మరియు అనామి లోకం అనగా అకహలోకం, అనగా దివ్య గుణాలుకల లోకాల్ని (ఋతస్థా) సత్యంగా స్థిరపరిచి అనగా చీరస్థాయిగా స్థిరికరించి (స) వాటికి సమానమైన (పృథివ్యా) కిందకల పృథ్విలోకాల్ని-పరబ్రహ్మా ఏడు సంఖ బ్రహ్మాండాలు మరియు కాల్ యొక్క 21 బ్రహ్మాండాలు (మహి) పృథ్వితత్వంతో (క్షేమం) సురక్షితంగా (అస్కభాయత్) ఆపినారు (రోదసి) ఆకాశ్ తత్వం మరియు పృథ్వితత్వం రెండిటికి పైన కిందకల బ్రహ్మాండాల్ని (ఏలాఅంటే ఆకాశం ఒక సూక్ష్మతత్వం, ఆకాశం యొక్క గుణం శబ్దం, పూర్ణ పరమాత్మ పై లోకాల్ని శబ్ద రూపంతో రచించిరి అవి తేజోమయమై ఉన్నవి.మరియు కిందకల పర్‌బ్రహ్మా ఏడు సంఖ బ్రహ్మాండాలు మరియు బ్రహ్మా యొక్క 21 బ్రహ్మాండాలను పృథ్వితత్వంతో రచించిరి.) (మహాన్) పూర్ణ పరమాత్మ (పార్థివమ్) పృథ్వి వంటి (వి) వివిధ వివిధ (ధామ్) లోకాల్ని (చ) మరియు (సదమ్) ఆవాస స్థానాలు (మహి) పృథ్వితత్వంతో (రజ:) ప్రత్యేక బ్రహ్మాండంలో చిన్న చిన్న లోకాలయొక్క (జాత:) రచనా చేసి (అస్కభాయత్) స్థిరపరిచిరి.

భావార్థం:- పైనగల నాలుగు లోకాలు సత్‌లోకం, అలఖ్‌లోకం, అగమ్‌లోకం, మరియు అనామిలోకం వీటిని అజర్-అమర అనగా చీరస్థాయి అనగా అవినాశిగా మరియు కిందకల బ్రహ్మా మరియు పరబ్రహ్మా యొక్క లోకాలను అస్థాయిగా అనగా నాశనం కలవిగా రచనా చేసి మరియు మిగతా చిన్న-చిన్న లోకాలని కూడ ఆ పరమాత్ముడే రచించి స్థిరపరిచినాడు.

కాండం సం. 4 అనువాకం సం. 1 మంత్రం 5

స: బుధ్న్యాదాష్ట్ర జనుషోఽభ్యగ్రం బృహస్పతిర్దేవతా తస్య సమ్రాట్ ।

అహర్యచ్ఛుక్రం జ్యోతిషో జనిష్టాథ ద్యుమన్తో వి వసన్తు విప్రా: ॥5॥

స:- బుధ్న్యాత్-ఆష్ట్ర-జనుషే: -అభి-అగ్రం- బృహస్పతి:-దేవతా-తస్య -సమ్రాట-అహ: -యత్ -శుక్రం- జ్యోతిష:- జనిష్ట- అథ- ద్యుమన్త: -వి -వసన్తు- విప్రా:

అనువాదం:- (స:) ఆ (బుధ్న్యత్) మూల యజమాని ద్వారా (అభి-అగ్రమ్) మొట్టమొదటి స్థానంపై (ఆష్ట్ర) అష్టంగి మాయ-దుర్గా అనగా ప్రకృతిదేవి (జనుషే:) ఉత్పన్నం అయింది ఎందుకంటే కిందకల పరబ్రహ్మా మరియు బ్రహ్మా యొక్క లోకాల ప్రథమ స్థానం సత్‌లోకమే దీనిని మూడవ ధామం అని కూడ అంటారు (తస్య) ఈ దుర్గా యొక్క మాలిక్ కూడ ఈ (సమ్రాట్) రాజాధిరాజ (బృహస్పతి:) అందరికంటే పెద్దపతి మరియు జగత్‌గురు (దేవతా) పరమేశ్వరుడే. (యత్) ఎవరినుండి (అహ:) అందరి వియోగం అయిందో (అథ) దీని తరువాత (జనిష్ట) దుర్గాదేవి కడుపునుండి ఉత్పన్నం అయి (విప్రా:) భక్త ఆత్మలు (వి) వేరొక (ద్యుమన్త:) మనుష్యలోకం లేదా స్వర్గలోకంలో

జ్యోతినిరంజన్ యొక్క ఆదేశంతో దుర్గా అంటుంది (వసన్తు) నివాసం ఉండండి అనగా అవి (ఆత్మలు) నివాసం ఉండసాగినవి.

భావార్థం:- పూర్ణ పరమాత్మ పైనకల నాలుగు లోకాలలోని కిందినుండి మొదటి అనగా సత్యలోకంలో అష్ట్రా అనగా అష్టంగి (ప్రకృతి/దుర్గా) ని ఉత్పత్తి చేసినారు. ఈయనే రాజాధిరాజు, జగత్‌గురు, పూర్ణ పరమేశ్వరుడు (సత్‌పురుషుడు). వీరినుండియే అందరి వియోగం అయింది. పిదప అన్ని జీవులు/ప్రాణులు జ్యోతినిరంజన్ (కాల్) యొక్క (వీర్య) బీజంతో దుర్గా యొక్క గర్భం ద్వారా ఉత్పన్నం అయి స్వర్గ లోకం మరియు పృథ్విలోకంపై నివాసం ఉంగసాగిరి.

కాండం సం. 4 అనువాకం 1 మంత్రం 6

నూనం తదస్య కావ్యో హినోతి మహో దేవస్య పూర్వస్య ధామ్ ।

ఎష జజ్ఞే బహుభి: సాకమిత్థా పుర్వే అర్ధే విషితే ససన్ ను ॥6॥

నూనమ్-తత్-అస్య-కావ్య:-మహ:-దేవస్య- పూర్వస్య-ధామ్-హినోతి-పూర్వే- విషితే- ఎష- జజ్ఞే- బహుభి:- సాకమ్- ఇత్థా-అర్ధే-ససన్-ను.

అనువాదం:- (నూనమ్) నిస్సందేహంగా (తత్) ఆ పూర్ణ పరమేశ్వర్ అనగా బ్రహ్మా యే (అస్య) ఈ (కావ్య:) భక్త ఆత్మ ఎదైతే పూర్ణ పరమేశ్వరుడి భక్తి విధిప్రకారం చేస్తుందో దానిని తిరిగి (మహ:) సర్వశక్తిశాలి (దేవస్య) పరమేశ్వర్ యొక్క (పూర్వస్య) మొదటగల (ధామ్) లోకంలో అనగా సత్యలోకంలో (హినోతి) పంపిస్తాడు.

(పూర్వే) మొదటి వాళ్లు (విషితే) విశేషాన్ని కోరుకుంటు (ఎష) ఈ పరమేశ్వరుడిని మరియు (జజ్ఞే) సృష్టి ఉత్పత్తి జ్ఞానంను తెలుసుకుని (బహుభి:) చాలా ఆనందం (సాకమ్) తో పాటు (అర్ధే) సగం (ససన్) నిద్రించినవాడై (ఇత్థా) విధిప్రకారం ఈ విధంగా (నూ) నిజమైన ఆత్మతో స్తుతి చేస్తాడు.

భావార్థం:- ఆ పూర్ణ పరమేశ్వరుడు సత్యసాధనా చేయునటువంటి సాధకుడిని అదే పూర్వపు స్థానానికి (సత్యలోకినికి) తీసుకుపోతాడు, ఎక్కడైతే వేరుపడి వచ్చామో అక్కడికి. అక్కడ వాస్తవ సుఖదాయి ప్రభుని ప్రాప్తింపచేసుకుని,సంతోషంతో ఆత్మ పరవశించి ఆనందంతో స్తుతిచేస్తుంది ఏమనంటే హే పరమాత్మ! అసంఖ్య జన్మలనుండి మర్చిపోయి తిరుగుతున్న వాళ్లకి వాస్తవిక స్థానం దొరికింది. ఈ ప్రమాణం పవిత్ర ఋగ్వేదం మండల 10 సూక్త 90 మంత్ర 16లో కూడ ఉంది.

ఆదరణీయ గరీబదాస్‌జీగారికి ఈ విధంగా పూర్ణ పరమాత్మ కవిర్దేవ్ (కబీర్ పరమేశ్వర్) స్వయంగా సత్యభక్తిని ప్రసాదించి సత్యలోకానికి తీసుకెళ్లిరి, అప్పుడు తన అమృతవాణిలో ఆదరణీయ గరీబదాస్ జీ మహారాజ్ కళ్ళతో చూసి అనినారు :-

గరీబ్, అజబ్ నగర్ మే లే గయే, హమకుం సత్‌గురు ఆన్।

ఝిలకే బింబ అగాధ గతి, సుతే చాదర్ తాన్ ॥

కాండం సం. 4 అనువాకం సం. 1 మంత్రం 7

యోఎథర్వాణం పిత్తరం దేవబన్ధుం బృహస్పతిం నమసావ చ గఛ్చాత్ ।

త్వం విశ్వేషాం జనీతా యథాస: కవిర్దేవో న దభాయత్ స్వధావాన్ ॥7॥

య:-అథర్వాణమ్-పిత్తరమ్-దేవబన్ధుం-బృహస్పతిమ్-నమసా-అవ-చ-గఛ్చాత్- త్వమ్-విశ్వేషామ్-జనితా-యథా-స:-కవిర్దేవ:-న-దభాయత్-స్వధావాన్.

అనువాదం:- (య:) ఏ (అథర్వాణమ్) అచల అనగా అవినాశి (పితరమ్) జగతపితా (దేవబన్ధుమ్) భక్తుల యొక్క వాస్తవిక తోడు అనగా ఆత్మ యొక్క ఆధారం (బృహస్పతిమ్) జగత్‌గురు (చ) మరియు (నమసా) వినమ్రుడైన పూజారి అనగా విధానం తెలిసిన సాధకుడికి (అవ) సురక్షణతో పాటు (గఛ్చాత్) సత్‌లోకంకు వెళ్లినవారిని సతలోకం తీసుకెల్లువాడు (విశ్వేషామ్) అన్ని బ్రహ్మండాల (జనితా) రచనా

చేసేవాడు జగదంబ అనగా తల్లి గుణాలతో యుక్తమైన (న దభాయత్) కాల్ లాగా మోసం చేయని (స్వధావాన్) స్వభావం అనగా గుణం కలవాడు (యథా) ఉన్నది ఉన్నట్టు అనగా అలానే (స:) ఆ (త్వమ్) మీరు (కవిర్దేవ్:) కవిర్దేవులే. భాషాభేదం వలన వీరిని కబీర్ పరమేశ్వర్ అని అంటారు.

భావార్థం:- ఈ మంత్రం ద్వారా స్పష్టంగా తెలుస్తుంది ఆ పరమేశ్వరుడి నామం కవిర్దేవ్ అనగా కబీర్ పరమేశ్వరుడే, ఎవరైతే సర్వ సృష్టిరచన చేశారు. ఏ పరమేశ్వరుడు అచల అనగా వాస్తవంలో అవినాశి (గీతా అధ్యాయం 15 శ్లోకం 16-17లో ప్రమాణం) జగత్‌గురు, ఆత్మాధారం, ఎవరైతే పూర్ణ ముక్తి పొంది సత్‌లోకం వెళ్లారో వారిని సత్‌లోకం తీసుకుపోయినవాడు, అన్ని బ్రహ్మాండాలని రచించినవాడు. కాల్ (బ్రహ్మ) లాగా మోసం చేయనివాడు. ఉన్నది ఉన్నట్లు ఆయన స్వయం కబీర్‌దేవులే అనగా కబీర్ ప్రభువే. ఈ పరమేశ్వరుడే సకల బ్రహ్మాండాలని మరియు ప్రాణుల్ని తన శబ్ద శక్తి ద్వారా ఉత్పన్నం చేయడం వలన తల్లి కూడ అనబడుతాడు మరియు (పితరమ్) పితా మరియు (బన్ధు)బంధువు మరియు అన్నయ్య కూడ వాస్తవంలో వీరే అవుతారు మరియు (దేవ) పరమేశ్వరుడు కూడ వీరే. ఇందువలననే ఈ కవిర్దేవ (కబీర్ పరమేశ్వర్) ని స్తుతి చేస్తు ఉంటారు. త్వమేవ మాతా చ పితా త్వమేవ బన్ధు చ సఖా త్వమేవ, త్వమేవ విధ్యా ద్రవిణం త్వమేవ, త్వమేవ సర్వం మమ దేవ దేవ: . ఈ పరమేశ్వరుడి మహిమ యొక్క పవిత్ర ఋగ్వేద మండల్ సం. 1 సూక్తం సం. 24 లో విస్తృత వివరణ ఉంది.

"పవిత్ర ఋగ్వేదంలో సృష్టి రచనా యొక్క ప్రమాణం"

మండల 10 సూక్తం 90 మంత్రం 1

సహస్రశిర్షా పురుష: సహస్రాక్ష: సహస్రపాత్ ।

స భూమిం విశ్వతోం వృత్వాత్యతిష్ఠద్దశాఙ్గులమ్ ॥1॥

సహస్రశిర్షా-పురుష:-సహస్రాక్ష:-సహస్రపాత్-స-భుమిమ్-విశ్వత:- వృత్వా- అత్యాతిష్ఠిత్- దశంగులమ్।

అనువాదం:- (పురుష:) విరాట రూప కాల్ భగవాన్ అనగా క్షర పురుషుడు (సహస్రశిర్షా) వెయ్యి శిరస్సులు గల (సహస్రాక్ష:) వెయ్యి కనులు కల (సహస్రపాత్) వెయ్యి కాళ్లు కల (స) ఆ కాల్ (భూమిమ్) పృథ్వి వంటి 21 బ్రహ్మాండాలని (విశ్వత:) అన్ని వైపుల నుండి (దశంగులమ్) పది వేళ్లతోటి అనగా పూర్ణ రూపంగా ఆక్రమించుకుని (వృత్వా) గుండ్రటి వలయంలో బందించి (అత్యాతిష్ఠత్) దీనికి మించి అనగా తన కాల్‌లోకంలో అందరికంటే వేరుగా 21 బ్రహ్మాండాలలో ఆగి ఉన్నాడు అనగా ఉంటాడు.

భావార్థం:- ఈ మంత్రంలో విరాట్ (కాల్) యొక్క వర్ణన ఉంది. (గీతా అ. 10-11లో కూడ ఇలాంటి వర్ణనే ఉంది. గీతా అ. 11 మంత్రం సంఖ్య 46లో అర్జునుడు అంటాడు హే సహస్రబాహు అనగా వెయ్యి భుజములు కలవారు మీరు మీ చతుర్భుజ రూపంలో దర్శనం ఇవ్వండి)

ఎవరివైతే వెయ్యి చేతులు, వెయ్యి కాళ్లు, వెయ్యి కళ్లు, వెయ్యి చెవులు మొదలగు ఉన్నవో ఆ విరాట రూపి కాల్ ప్రభువు తన ఆధీనంలో అన్ని ప్రాణులని పూర్తిగా వశపరుచుకుని అనగా 20 బ్రహ్మాండాలని గుండ్రటి పరిధిలో ఆగబట్టి స్వయంగా వీటి పైన (వేరొక) 21వ బ్రహ్మాండంలో కూర్చొని ఉన్నాడు.

మండల 10 సూక్తం 90 మంత్రం 2

పురుష ఏవేదం సర్వం యద్‌భూతం యచ్చ భావ్యమ్ ।

ఉతామృతత్వస్యేశానో యదన్నేనాతిరోహతి ॥2॥

పురుష-ఎవ- ఇదమ్- సర్వమ్- యత్- భూతమ్- యత్- చ- భావ్యమ్-ఉత- అమృతత్వస్య- ఇశాన: -యత్- అన్నేన- అతిరోహతి

అనువాదం:- (ఎవ) ఇదేవిధంగా కొంత నిజంగా (పురుష) భగవానుడున్నాడు అతడు అక్షర పురుషుడు అనగా పర(బహ్మ (చ) మరియు (ఇదం) ఇది (యత్) ఎదైతే (భూతం) ఉత్పన్నం అయిందో (యన్) ఎదైతే (భావ్యం) భవిష్యత్తులో అవుతుందో (సర్వం) సర్వం (యత్) ప్రయత్నంతో అనగా శ్రమ ద్వారా (అన్నేన) అన్నం నుండి (అతిరోహతి) వికసితం అవుతాడు. ఈ అక్షర పురుషుడు కూడా (ఉత్) సందేహంగా (అమృతత్వస్య) మోక్షం యొక్క (ఇశాన:) స్వామి అనగా భగవానుడు అక్షర పురుషుడు కూడ కొంచెం నిజమే కానీ పూర్ణ మోక్షం ఇచ్చువాడు మాత్రము కాదు.

భావార్థం:- ఈ మంత్రంలో పర్(బహ్మ (అక్షర పురుషుడి) వివరణ ఉంది. ఎవరైతే కొన్ని భగవానుడి గుణాలు కలిగినవాడు, కానీ ఈయన భక్తి ద్వారా కూడ పూర్ణ మోక్షం పొందలేం. అందువలన ఈయన సందేహయుక్త ముక్తిదాతా అని అనబడింది. ఈయన్ని కొన్ని భగవానుడి గుణాలు కలిగిన అని ఎందుకు అన్నారంటే ఈయన కాల్‌లాగా తప్తశిలపై ఆత్మలని వేయించుకుని తినడు. కానీ ఈయన యొక్క లోకంలో కూడ ప్రాణులకి కష్టపడి కర్మాధారంపైననే ఫలం ప్రాప్తమవుతుంది మరియు అన్నం ద్వారానే అన్ని ప్రాణుల శరీరాలు వికసితం అవుతాయి. జనన మరణాల సమయం కాల్ లోకం కంటే ఎక్కువగా ఉంటుంది, అయినకానీ ఉత్పత్తి లయం మరియు 84 లక్షల యోనిల యందు యాతన ఉంటుంది.

మండల 10 సూక్తం 90 మంత్రం 3

ఎతావానస్య మహిమాతో జ్యాయాంశ్చ పురుష: ।
పాదోఎస్య విశ్వా భూతాని త్రిపాదస్యామృతం దివి ॥3॥

అనువాదం:- (అస్య) ఈ అక్షర పురుషుడి యొక్క (ఎతావాన్) ఇంతయే (మహిమా) గొప్పతనం ఉంది మరియు (పురుష:) ఆ పరమ అక్షర బ్రహ్మ అనగా పూర్ణ బ్రహ్మ పరమేశ్వరుడైతే (అత:) ఇతనికంటే (జ్యాయాన్) పెద్దవాడు (విశ్వా) సమస్త (భూతాని) క్షర మరియు అక్షర పురుషుడు మరియు వీరి లోకంలో మరియు సత్‌లోకంలో కలిపి ఎన్ని ప్రాణులైతే ఉన్నాయో (అస్య) ఈ పూర్ణ పరమాత్మ పరమ అక్షర పురుషుడి యొక్క (పాద:) ఒక పాదం మాత్రమే అనగా ఒక అంశ మాత్రమే (అస్య) ఈ పరమేశ్వరుడి (త్రి) మూడు (దివి) దివ్యలోకాలు (సత-అలఖ-అగమ- లోకాలు) (అమృతమ్) అవినాశి (పాద్) రెండవ పాదము అనగా అది ఎదైన కూడ సర్వ బ్రహ్మాండాలలో ఉత్పన్నం అయి ఉందో,అది సత్‌పురుష్ పూర్ణ పరమాత్మా యొక్క అంశంమే లేదా అంగమే.

భావార్థం:- ఈ మంత్రంలో అక్షర పురుషుడి మహిమా ఇంతయే ఉంది మరియు ఆ పూర్ణ పరమాత్మా కవిర్దేవ్ ఇతనికంటే పెద్దవాడు అనగా సర్వశక్తిశాలి మరియు సర్వ బ్రహ్మాండాలు ఈయన అంశ మాత్రముపై ఆగి ఉన్నవి. ఈ మంత్రంలో మూడు లోకాల వర్ణన ఎందుకు ఇవ్వబడినది అంటే నాలుగవ అనామి (అనామయ) లోకం అన్ని లోకాల్ని రచించడం కంటే ముందు నుండి ఉంది. ఈ మూడు ప్రభువుల వివరణ గీతా అధ్యాయం 15 శ్లోకం 16-17లో ఉంది. ఈ ప్రమాణమే ఆదరణీయ గరీబ్‌దాస్ సాహెబ్ అంటారు:-

గరీబ్, జాకే అర్ధ రూమ్ పర్ సకల్ పసారా, ఐసా పూర్ణ బ్రహ్మ హమారా ॥
గరీబ్, అనన్త కోటి బ్రహ్మాండ కా, ఏక రతి నహి భార్। సతగురు పురుష కబీర్ హై, కుల్ కే సృజనహార్॥

ఈ ప్రమాణమే ఆదరణీయ దాదు సాహెబ్ అంటున్నారు ఇలా:

జిన్ మోకు నిజ్ నామ్ దియా।సోయి సతగురు హమారా। దాదు దుసరా కోయి నహి,కబీర్ సృజనహార్ ॥

ఈ ప్రమాణమే ఆదరణీయ నానక్ సాహెబ్ ఇస్తున్నారు:

యక్ అర్జ గుఫతమ్ పేశ్ తో దర్ కున్ కరతార్ । హక్కా కబీర్ కరిమ్ తు, బేయేబ్ పరవరదిగార్ ॥

శ్రీ గురుగ్రంథ సాహెబ్ పేజి సం. 721, మహలా 1, రాగ తిలంగ)

కున కరతార్ యొక్క అర్థం సర్వంను రచించినవారు, అనగా శబ్ద శక్తితో రచనా చేయువాడు శబ్ద స్వరూపి ప్రభు, హక్కా కబీర్ యొక్క అర్థం సత్ కబీర్, కరీమ్ యొక్క అర్థం దయాలు, పరవరదిగార్ యొక్క అర్థం పరమాత్మా.

మండల 10 సూక్తం 90 మంత్రం 4

త్రిపాదుర్ధ్వ ఉదైత్పురుష: పాదో2స్యేహాభవత్పున:।

తతో విష్వ ద్వ్యక్రామత్సాశనానశనే అభి ॥ 4॥

త్రి- పాద - ఊర్ధ్వ- ఉదైత్- పురుష:-పాద:-అస్య-ఇహ-అభవత్- పున: -తత: - విశ్వడ్ - వ్యక్రామత్ - స:- అశనానశనే-అభి

అనువాదం:- (పురుష:) ఈ పరమ అక్షర బ్రహ్మ అనగా అవినాశి పరమాత్మ (ఊర్ధ్వ) పైన (త్రి) మూడు లోకాలు సత్‌లోకం-అలఖ్‌లోకం-అగమ్‌లోకం రూపం (పాద) కాళ్ళు అనగా పై భాగంలో (ఉదైత్) ప్రకటితం అవుతాడు అనగా విరాజిల్లుతాడు అనగా ఆసినుడై ఉన్నాడు. (అస్య) ఈ పరమేశ్వర పూర్ణ బ్రహ్మ యొక్క (పాద:) ఒక పాదం అనగా ఒక భాగం జగత్ రూపం (పునర్) తిరిగి (ఇహ) ఇక్కడ (అభవత్) ప్రకటితమవుతాడు (తత:) ఇందువలన (స:) ఆ అవినాశి పూర్ణ పరమాత్మ (అశనానశనే) తినేటువంటి కాల్ మరియు తిననటువంటి పరబ్రహ్మ కంటే (అభి) పైన (విశ్వక్ష:) అంతయు (వ్యక్రామత్) వ్యాపించి ఉన్నాడు అనగా ఆయన ప్రభుత్వం అన్ని బ్రహ్మండాలు మరియు ప్రభువులపై ఉంది. ఆయన ఈ మొత్తం సమూహంకు యజమాని, ఎవరైతే తన శక్తిని అందరిపైన వ్యాపింపచేసినారు.

భావార్థం:- ఈ సకల సృష్టి రచించిన ప్రభు తన రచనా కంటే పైన భాగంలో మూడు స్థానాలలో (సత్‌లోకం, అలఖ్‌లోకం, అగమ్‌లోకం) మూడు రూపంలలో స్వయం ప్రకటితమవుతాడు. అనగా స్వయంగా విరాజిల్లుతున్నాడు.ఇక్కడ అనామి లోకం యొక్క వర్ణన లేదు ఎందుకంటే అనామిలోకం యందు ఎలాంటి రచనా చేయలేదు మరియు అకహ లోకం మిగతా రచనలకంటే ముందుది. మళ్లీ చెప్పబడినది ఏమిటంటే అదే పరమాత్మ యొక్క సత్‌లోకం నుండి వియోగం/వేరుపడి కిందకల బ్రహ్మ మరియు పర్‌బ్రహ్మ యొక్క లోకాలు ఉత్పత్తి అవుతాయి మరియు ఆ పూర్ణ పరమాత్మ తినునటువంటి కాల్ కంటే (ఎందుకంటే కాల్ కి విరాట్ శాపం వలన ఒక లక్ష మానవ శరీరధారి ప్రాణులని తింటాడు) మరియు తిననటువంటి పర్‌బ్రహ్మ కంటే (ఈయన జీవులని తినడు కానీ జననం-మరణం, కర్మదండన ఉంటుంది) పైన అంతయు వ్యాప్తమై ఉన్నాడు అనగా ఈ పూర్ణ పరమాత్మ యొక్క ప్రభుత్వం అందరిపైన ఉంది. కబీర్ పరమేశ్వరుడే మొత్తం సమూహంకు యజమాని, ఎవరైతే తన శక్తిని అందరిపైన వ్యాపింపచేశారు.ఎలాఅంటే సూర్యుడు తన ప్రకాశాన్ని అందరిపైన ప్రసరింపచేసి ప్రభావింపచేస్తాడో, అలానే పూర్ణ పరమాత్మ శక్తి రూపి (రేంజ్-పరిమానం- కెపాసిటి) సామర్థ్యాన్ని అన్ని బ్రహ్మండాలని నియంత్రించడానికి / అజమాయిషి చేయడానికి విడిచి పెడతాడు. ఎలాగైతే మొబైల్ ఫోన్ యొక్క టవర్ ఒక దేశంలో ఉంటు తన శక్తిని ఫోన్ యొక్క రేంజ (పరిమానం) నాలుగు వైపుల వ్యాపింపచేయబడి ఉంటుంది. ఇదే విధంగా పూర్ణ ప్రభువు తన నిరాకార శక్తిని అన్ని వైపుల వ్యాపింపచేశారు. దానివలన పూర్ణ పరమాత్మ అన్ని బ్రహ్మండాల్ని ఒక స్థానంపై కూర్చొని నియంత్రిస్తాడు.

ఈ ప్రమాణమే ఆదరణీయ గరీబ్‌దాస్ మహారాజ్ ఇస్తున్నారు. (అమృతవాణి రాగ కళ్యాణ)

తిన్ చరణ్ చిన్తామణి సాహెబ్, శేష బదన్ పర్ ఛాయే ।

మాతా, పితా, కుల కా బన్ధు, నా కిన్హే జనని జాయే ॥

మండల 10 సూక్తం 90 మంత్రం 5

తస్మాద్విరాట్జాయత్ విరాజో అధి పురుష: ।
స జాతో అత్యరిచ్యత్ పశ్చాద్ భూమిమథో పుర: ॥5॥

తస్మాత్, విరాట్, అజాయత్, విరాజ:, అధి, పురుష:, స, జాత:, అత్యరిచ్యత్, పశ్చాత్, భూమిమ్, అథ:, పుర: ।

అనువాదం:-(తస్మాత్) దాని తరువాత ఆ పరమేశ్వరుడు సత్యపురుషుడి శబ్ద శక్తితో (విరాట్) విరాట్ అనగా బ్రహ్మ (అజాయత్) ఉత్పన్నం అయ్యాడు (పశ్చాత్) దీని తరువాత (పురుష్) పరమేశ్వరుడు (భూమిమ్) పృథ్విలోకాలను, కాల్ మరియు పర్బ్రహ్మ యొక్క లోకాల్ని (అత్యరిచ్యత్) సరియైన విధంగా రచించారు (అథ:) పిదప (పుర:) మిగిలిన చిన్న చిన్న లోకాల్ని (స) ఆ పూర్ణ పరమాత్ముడే (జాత:) ఉత్పన్నం చేశాడు అనగా స్థాపించాడు.

భావార్థం:- పై మంత్రం 4 లో తెలిపిన మూడు లోకాల్ని రచించిన పిదప పూర్ణ పరమాత్మా జ్యోతి నిరంజన్ (కాల్/బ్రహ్మ) ని ఉత్పత్తి చేశాడు అనగా ఆ సర్వ శక్తిమాన్ పరమాత్మా పూర్ణ బ్రహ్మ కవిర్దేవ్ (కబీర్ ప్రభు) ద్వారానే విరాట్ అనగా బ్రహ్మ ఉత్పత్తి అయినారు. ఈ ప్రమాణమే గీతా అధ్యాయం 3 మంత్రం 15 లో ఉంది, ఏమనంటే అక్షర పురుషుడు అనగా అవినాశి ప్రభువు ద్వారా బ్రహ్మ ఉత్పన్నం అయినాడు. ఈ ప్రమాణమే అథర్వణవేదం కాండం 4 అనువాకం 1 సూక్తం 3 లో ఉంది, పూర్ణ పరమాత్మా ద్వారా బ్రహ్మ యొక్క ఉత్పత్తి అయింది. ఆ పూర్ణ బ్రహ్మ యే (భూమిమ్) భూమి మొదలగు చిన్న పెద్ద అన్ని లోకాల యొక్క రచనా చేశారు. ఆ పూర్ణ బ్రహ్మ ఈ విరాట్ భగవాన్ అనగా బ్రహ్మ కంటే కూడ పెద్దవాడు అనగా బ్రహ్మ యజమాని కూడ అవుతాడు.

మండల 10 సూక్తం 90 మంత్రం 15

సప్తాస్యాసన్పరిధయస్త్రి: సప్త సమిధ: కృతా: ।
దేవా యద్యజ్ఞ తన్వానా అబధ్నన్పురుషం పశుమ్ ॥5॥

సప్త, అస్య, ఆసన్, పరిధయ:, త్రిసప్త, సమిధ:, కృతా:, దేవా, యత్, యజ్ఞం, తన్వానా:, అబుధ్నన్, పురుషమ్, పశుమ్ ।

అనువాదం:- (సప్త) ఏడు సంఖ బ్రహ్మాండలు మరియు (త్రసప్త) 21 బ్రహ్మాండాలు కాల్వి (సమిధ:) కర్మదండ, దు:ఖి రూపి అగ్నితో దు:ఖి (కృతా:) చేయునటువంటి (పరిధయ:) గుండ్రటి పరిధి రూపంలో కల హద్దులో (ఆసన్) ఆసినుడై ఉన్నాడు. (యత్) ఎవరైతే (పురుషమ్) పూర్ణ పరమాత్మ యొక్క (యజ్ఞమ్) విధానంగా ధార్మిక కర్మలు చేస్తాడో (పశుమ్) బలి తీసుకునే పశువు రూపి కాల్ చెరలో, కర్మ బంధనలో బందింపబడిన (దేవా) భక్త ఆత్మలని (తన్వానా) కాల్ ద్వారా రచించబడిన అనగా వ్యాపింపచేసిన పాప కర్మ బంధన వలనుండి (అబధ్నన్) బంధన రహితం అనగా విడిపిస్తాడు అనగా బంధిని విడిపించునటువంటి బంధి విముక్తి (బంధి ఛోడ్) పూర్ణ పరమాత్మా.

భావార్థం:- పరబ్రహ్మ ఏడు సంఖ బ్రహ్మాండాలు మరియు బ్రహ్మ 21 బ్రహ్మాండాలు , దేనిలోనైతే గుండ్రటి పరిధిలో బంధింపబడి పాపకర్మల అగ్నిలో కాలుచున్న ప్రాణులకి వాస్తవిక పూజా విధానం తెలిపి సరియైన ఉపాసన చేయిస్తాడు. ఏ కారణం వలన బలి ఇచ్చునటువంటి పశువుల మాదిరిగా జన్మ మృత్యువు, కాల్ తినడంకోసం తప్తశిలపై కష్టంతో పీడిత భక్తాత్మలని , కాల్చే వ్యాపిత వలని ఛేదించి బందన రహితం అనగా బందనం నుండి విడిపించు బంది ఛోడ్. ఈ ప్రమాణమే పవిత్ర యజుర్వేదం అధ్యాయం 5 మంత్రం 32లో ఉంది, కవిరంఘారసి (కవిర్) కబీర్ పరమేశ్వర్ (అంఘ)

పాపం యొక్క (అరి) శత్రువు (అసి) యే (అవుతాడు) అనగా బంది విముక్తి కబీర్ పరమేశ్వరుడే.
మండల 10 సూక్తం 90 మంత్రం 16

యజ్ఞేన యజ్ఞమయజన్త దేవాస్తాని ధర్మాణి ప్రథమాన్యాసన్ ।
తే హ నాకం మహిమాన: సచన్త యత్ర పూర్వే సాధ్యా: సన్తి దేవా: ॥

యజ్ఞేన, యజ్ఞమ్, అ, యజన్త, దేవా:, తాని, ధర్మాణి, ప్రథమాని, ఆసన్, తే, హ, నాకమ్, మహిమాన:, సచన్త, యత్ర, పూర్వే, సాధ్యా:, సన్ని, దేవా: ।

అనువాదం:- ఏ (దేవా:) నిర్వికార దేవుడి స్వరూప భక్త ఆత్మలు (అ యజ్ఞమ్) వ్యర్థమైన ధార్మిక పూజలకి బదులుగా (యజ్ఞేన) సత్‌భక్తి ధార్మిక కర్మ యొక్క ఆధారంపై (అయజన్త) పూజా చేస్తారో (తాని) వారు (ధర్మాణి) ధార్మిక శక్తి సంపన్నులు (ప్రథమాని) ముఖ్యం అనగా ఉత్తము (ఆసన్) లు (తే హ) వారే వాస్తవంలో (మహిమాన్:) మహోన్నతమైన భక్తి శక్తి యుక్తులై (సాధ్యా:) సఫలులైన భక్తజనులు (నాకమ్) పూర్ణ సుఖదాయి ఐన పరమేశ్వరుడిని (సచన్త) భక్తి నిమిత్తం కారణం అనగా సత్‌భక్తి యొక్క సాధన వల్ల ప్రాప్తింపచేస్తారు. వారు అక్కడికి వెళ్ళిపోతారు (యత్ర) ఎక్కడైతే (పూర్వే) సృష్టికంటే ముందుగల (దేవా:) పాపరహిత దేవ స్వరూప భక్త ఆత్మలు (సన్తి) ఉంటాయో అక్కడికి.

భావార్థం:- ఎవైతే నిర్వికార (ఎవరైతే మాంసం, మద్యం, పొగాకు తాగడాన్ని త్యాగం చేసిన మరియు వేరే చెడు పనులు రహితమైన) దేవ స్వరూపి భక్త ఆత్మలు శాస్త్రనుకూలమైన సాధన చేస్తాయో అవి భక్తి అను సంపాదనచే ధనవంతులై కాల్ యొక్క ఋణంనుండి ముక్తి అయి తన సత్‌భక్తి యొక్క సంపాదనచే ఆ సర్వ సుఖదాయి పరమాత్మని పొందుతారు అనగా సత్‌లోకం వెళ్లిపోతారు,ఎక్కడైతే మొట్టమొదట రచించిన సృష్టి యొక్క దేవ స్వరూప అనగా పాపరహిత హంస ఆత్మలు ఉంటాయి.

కొన్ని ఆత్మలు కాల్ యొక్క వలలో చిక్కి ఇక్కడికి వచ్చినాయి, కొన్ని పర్‌బ్రహ్మాతో పాటు ఏడు సంఖ బ్రహ్మాండాలలోకి వెళ్ళాయి, అయినకూడ అసంఖ్య/అనంత ఆత్మలు ఎవరి విశ్వాసం ఐతే పూర్ణ పరమాత్మపై స్థిరంగా ఉందో, పతివ్రత పాదం నుండి కిందికి జారలేదోఆ ఆత్మలు అక్కడే ఉ ండిపోయినవి.అందువలన ఇక్కడ ఆ వర్ణననే పవిత్ర వేదాలు కూడ సత్యం అని చెప్పాయి. ఈ ప్రమాణమే గీతా అధ్యాయం8 శ్లోకం 8 నుండి 10లో ఉంది, ఏ సాధకుడు పూర్ణ పరమాత్మ యొక్క సత్‌సాధనా శాస్త్రవిధి అనుసారం చేస్తాడో అతడు భక్తి యొక్క సంపాదన బలంతో ఆ పూర్ణ పరమాత్మని పొందుతాడు. అనగా పూర్ణ పరమాత్మ దగ్గరికి వెళ్లిపోతాడు. దీనివలన సిద్ధికరించింది ఏమనంటే ముగ్గురు ప్రభులు ఉన్నారు. బ్రహ్మా- పర్‌బ్రహ్మా-పూర్ణ బ్రహ్మా. వీరినే 1. బ్రహ్మా-ఈశ-క్షర పురుషుడు 2. పర్‌బ్రహ్మా-అక్షర పురుషుడు/ అక్షర బ్రహ్మా ఈశ్వర్ మరియు 3. పూర్ణ బ్రహ్మా-పరమ అక్షర బ్రహ్మా-పరమేశ్వర్-సత్‌పురుష మొదలగు పర్యాయపదాలతో తెలుపబడుతారు.

ఈ ప్రమాణమే ఋగ్వేదం మండల 9 సూక్తం 96 మంత్రం 17-20లో స్పష్టం అయింది. పూర్ణ పరమాత్మ కబీర్ దేవ్ శిశు రూపాన్ని ధరించి ప్రకటితమవుతారు మరియు తన నిర్మల జ్ఞానం అనగా తత్వజ్ఞానంను(కవిర్గిర్భి:) కబీర్ వాణి ద్వారా తనని అనుసరించువారికి చెప్పుచు-చెప్పుచు వర్ణన చేస్తారు. ఆ కబీర్‌దేవ్ బ్రహ్మా యొక్క ధామం మరియు పర్‌బ్రహ్మా యొక్క ధామంకంటే భిన్నంగా ఏ పూర్ణ బ్రహ్మా (పరమ అక్షర పురుష్) యొక్క మూడవ ఋత(నిజ)ధామం (సత్‌లోకం) ఉందో, అక్కడ మనుష్య ఆకారంలో విరాజితమై ఉన్నారు మరియు సత్‌లోకం తరువాత నాలుగవది అనామిలోకం, అందులోను ఈ కబీర్‌దేవ (కబీర్ పరమేశ్వర్) అనామి పురుషుడు రూపంలో మనుష్య సదృశ ఆకారంలో విరాజితమై ఉన్నారు.

"పవిత్ర శ్రీమద్ దేవి మహాపురాణంలో సృష్టి రచనా యొక్క ప్రమాణం"

"బ్రహ్మా, విష్ణు మరియు శివ యొక్క తల్లి-తండ్రి"

(దుర్గా మరియు బ్రహ్మ సంయోగంతో బ్రహ్మా, విష్ణు మరియు శివ యొక్క జననం)

పవిత్ర శ్రీ మద్దేవి మహాపురాణం మూడవ స్కందం అధ్యాయం**1-3** (గీతాప్రెస్ గోరఖపుర్ ప్రచురిత, అనువాద కర్తా శ్రీ హనుమాన్ ప్రసాద్ పొద్దార్ మరియు చిమన్‌లాల్ గోస్వామి, పేజి సంఖ్య **114** నుండి).

పేజి సం. **114-118** వరకు వివరణ ఉంది. ఏమనంటే ఎంతో మంది ఆచార్యులు భవానిని సంపూర్ణ కోరికలని పూర్తి చేస్తుంది అని చెబుతారు. ఆమె ప్రకృతిగా పిలవబడుతుంది మరియు బ్రహ్మతో పాటు అభేదమైన సంబంధం ఉంది ఎలాఅంటే భార్యని అర్ధాంగి అని కూడ అంటారు అనగా దుర్గా బ్రహ్మ (కాల్) కి భార్య. ఒక బ్రహ్మాండం యొక్క సృష్టి రచన విషయంలో రాజా శ్రీ పరిక్షిత్ అడగడంతో శ్రీ వ్యాసుదు ఇలా చెప్పాడు- నేను ఈ ప్రశ్న శ్రీ నారదురుడిని అడిగితిని హే దేవర్షి! ఈ బ్రహ్మాండం రచన ఏలా జరిగింది? నా ప్రశ్నకి సమాధానంగా శ్రీ నారదుడు ఇలా చెప్పారు నేను నా తండ్రి శ్రీ బ్రహ్మని అడిగాను ఏమనంటే తండ్రి! ఈ బ్రహ్మాండం యొక్క రచన మీరు చేశారా? లేక శ్రీ విష్ణువు దీన్ని రచించారా?లేదా శ్రీ శివుడు రచించారా? సత్యం చెప్పవల్సిందిగా ప్రార్థిస్తున్నాను. అప్పుడు నా పూజ్య తండ్రి చెప్పారు కుమారు నారదా! నన్ను నేను కమలంపై ఉండగా చూసి ఉంటిని, నాకు తెలియలేదు ఈ అగాదమైన జలంలో నేను ఎక్కడినుండి ఉత్పత్తి అయ్యానో. ఒక వెయ్యి సంవత్సరాల వరకి పృథ్వి యొక్క అన్వేషణ చేసితిని, ఎక్కడ జలం యొక్క అంతము కనబడలేదు.తరువాత ఆకాశవాణి అయింది తపం చేయమని. ఒక వెయ్యి సంవత్సరాల వరకి తపస్సు చేసితిని. పిదప సృష్టి చేయమని ఆకాశవాణి అయింది. ఇంతలో మధు మరియు కైటభ అను రాక్షసులు వచ్చారు. వారి భయంతో కమలం యొక్క కాండం పట్టుకుని కిందకు దిగాను.అక్కడ భగవాన్ శ్రీ విష్ణువు శేషశయ్యపై అచేతనస్థితిలో ఉండెను, అందులోంచి ఒక స్త్రీ (పేతవత్ ప్రవిష్ట దుర్గా) వచ్చింది. ఆమె ఆకాశంలో ఆభరణాలు ధరించినట్టు కన్పించింది. అప్పుడు భగవాన్ శ్రీ విష్ణువు స్పృహలోకి వచ్చాడు.. అప్పుడు నేను విష్ణు ఇద్దరం ఉంటిమి. ఇంతలో భగవాన్ శంకురుడు కూడ వచ్చారు. దేవి మమ్మల్ని విమానంలో కుర్చొబెట్టి బ్రహ్మలోకంలోకి తీసుకెళ్లింది. అక్కడ ఇంకో ఒక బ్రహ్మా, ఒక విష్ణు మరియు ఒక శివుడిని చూసితిమి. తరువాత ఒక దేవిని చూశాము, ఆమెను చూడగానే విష్ణువు వివేకంతో కింద తెలిపినట్లు వర్ణన చేశాదు (బ్రహ్మ/కాల్ భగవాన్ విష్ణువుకి చేతనని ప్రధానం చేస్తాడు, అతనికి తన బాల్యం గుర్తుకు వస్తుంది. అప్పుడు చిన్ననాటి కథ చెబుతాడు.)

పేజి **114-120**లో భగవాన్ విష్ణువు , శ్రీ బ్రహ్మ మరియు శ్రీ శివుడితో ఇలా అంటారు ఈమె మన ముగ్గరికి తల్లి. ఈమె జగత జనని, ప్రకృతిదేవి. నేను ఈ దేవిని చూసి ఉంటిని, ఎప్పుడైతే నేను చిన్న బాలుడిగా ఉన్నానో అప్పుడు, ఈమె నన్ను ఉయ్యాలలో పదుకొబెదుచుండెను.

మూడవ స్కందం పేజి **123**పై శ్రీ విష్ణు శ్రీ దుర్గాదేవిని స్తుతి చేస్తూ అంటారు- మీరు శుద్ధ స్వరూపురాలు, ఈ సకల సంసారం మీ నుండే ఉద్భవించింది. నేను (విష్ణు) , బ్రహ్మ మరియు శంకర్ మేమంత మీ యొక్క కృపతోనే విద్యామానమై ఉన్నాం. మా ఆవిర్భావం (జననం) మరియు తిరోభావం (మరణం) అవుతుంటుంది. అనగా మేము ముగ్గరం నాశనం కలవారము. మీరు మాత్రమే నిత్యం (అవినాశి) , జగత్ జనని, ప్రకృతిదేవి అయి ఉన్నారు.

భగవాన్ శంకరుడు అంటాడు- దేవి ఒకవేళ విష్ణువు మీ నుండే ప్రకటితం (ఉత్పన్నం) అయినారు అనగా దీని తరువాత ఉత్పన్నం అయిన బ్రహ్మ కూడ మీ బాలుదు అయినాడు. మరి ఇక

తమోగుణి లీలాచేయు శంకరుడు మీ సంతానమే (కదా) అవుతాను. అనగా నన్ను కూడ ఉత్పన్నం చేసినవారు మీరే.

దేహమ్, త్యక్త్వా = తనువును వీడిన పిమ్మట
పునః, జన్మ, న, ఏతి = మఱల జన్మను పొందడు
మామ్, ఏతి = నన్నేపొందును

వీతరాగభయక్రోధా మన్మయా మాముపాశ్రితాః ।
బహవో జ్ఞానతపసా పూతా మద్భావమాగతాః ॥ 10 ॥

వీతరాగ, భయక్రోధాః = రాగభయ క్రోధరహితులు
మన్మయాః = నాయందే అనన్యభక్తితో స్థితమైనవారు

మామ్, ఉపాశ్రితాః = నన్ను ఆశ్రయించినవారు (అగు)
బహవః = పెక్కుమంది భక్తులు

జ్ఞానతపసా = జ్ఞానరూప తపస్సుచే
పూతాః = పవిత్రులై
మద్భావమ్, ఆగతాః = నా స్వరూపమును పొందియుండిరి

యే యథా మాం ప్రపద్యంతే తాంస్తథైవ భజామ్యహమ్ ।
మమ వర్త్మానువర్తంతే మనుష్యాః పార్థ సర్వశః ॥ 11 ॥

పార్థ! = ఓపార్థా!
యే = ఎవరు
మామ్ = నన్ను
యథా, ప్రపద్యంతే = ఎట్లు సేవింతురో?
అహమ్ = నేను
తాన్ = వారిని
తథా, ఏవ = అట్లే

భజామి = అనుగ్రహింతును
మనుష్యాః = మనుష్యులు
సర్వశః = అన్నివిధముల
మమ = నాయొక్క
వర్త్మ = మార్గమును
అనువర్తంతే = అనుసరించుచుందురు.

కాంక్షంతః కర్మణాం సిద్ధిం యజంత ఇహ దేవతాః ।
క్షిప్రం హి మానుషే లోకే సిద్ధిర్భవతి కర్మజా ॥ 12 ॥

ఇహ, మానుషే, లోకే = ఈ మనుష్య లోకమునందు
కర్మణామ్ = కర్మలయొక్క
సిద్ధిమ్ = ఫలమును
కాంక్షంతః = కోరుకొనువారు
దేవతాః = (ఇతర) దేవతలను
యజంతే = పూజింతురు
హి = ఏలనన
కర్మజా, సిద్ధిః = కర్మలను ఆచరించుట వలన కలుగు ఫలము
క్షిప్రమ్, భవతి = (వారికి) శీఘ్రముగా లభించును.

చాతుర్వర్ణ్యం మయా సృష్టం గుణకర్మవిభాగశః ।
తస్య కర్తారమపి మాం విద్ధ్యకర్తారమవ్యయమ్ ॥ 13 ॥

గుణకర్మవిభాగశః = గుణ, కర్మల విభజనను అనుసరించి
చాతుర్వర్ణ్యమ్ = బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర రూప (నాలుగు) వర్ణముల సమూహము
మయా = నాచేత
సృష్టమ్ = సృష్టింపబడినది
తస్య = ఆసృష్టికి
కర్తారమ్, అపి = కర్తను ఐనప్పటికిని
అవ్యయమ్ = శాశ్వతుడ (పరమేశ్వరుడ)నైన
మామ్ = నన్ను
అకర్తారమ్ = అకర్తనుగా
విద్ధి = ఎఱుంగుము.

న మాం కర్మాణి లింపంతి న మే కర్మఫలే స్పృహా ।
ఇతి మాం యోఽభిజానాతి కర్మభిర్న స బధ్యతే ॥ 14 ॥

కర్మఫలే = కర్మఫలమునందు
మే, స్పృహా,న = నాకు ఆసక్తి లేదనియు
మామ్ = నన్ను
కర్మాణి = కర్మలు
న, లింపంతి, ఇతి = అంటవు అనియు
యః = ఎవడైతే
మామ్ = నన్ను
అభిజానాతి = తెలిసికొనునో
సః, కర్మభిః = అతడు కర్మలచేత
న, బధ్యతే = బంధింపబడడు.

ఏవం జ్ఞాత్వా కృతం కర్మ పూర్వైరపి ముముక్షుభిః ।
కురు కర్మైవ తస్మాత్ త్వం పూర్వైః పూర్వతరం కృతమ్ ॥ 15 ॥

పూర్వైః = ప్రాచీనులైన
ముముక్షుభిః అపి = ముముక్షువులచేతగూడ
ఏవమ్ = ఈ విధముగా
జ్ఞాత్వా = తెలిసికొనబడి
కర్మ, కృతమ్ = కర్మలు చేయబడినవి
తస్మాత్ = అందువలన
త్వమ్ = నీవును
పూర్వైః = ప్రాచీనులచేత
పూర్వతరమ్, కృతమ్ = నిరంతరము చేయబడుచువచ్చిన
కర్మ, ఏవ = కర్మలనే
కురు = చేయుము.

కిం కర్మ కిమకర్మేతి కవయోఽప్యత్ర మోహితాః ।
తత్తే కర్మ ప్రవక్ష్యామి యద్ జ్ఞాత్వా మోక్ష్యసేఽశుభాత్ ॥ 16 ॥

కర్మ, కిమ్	= కర్మ అనగానేమి?	అశుభాత్	= కర్మబంధమునుండి
అకర్మ, కిమ్	= అకర్మయనగానేమి?	మోక్ష్యసే	= విముక్తి పొందుదువో?
ఇతి, అత్ర	= (అను) ఈ విషయమును నిర్ణయించుటలో	తత్, కర్మ	= ఆకర్మతత్త్వమును
కవయః, అపి	= బుద్ధిమంతులును	తే	= నీకు
మోహితాః	= మోహితులగుచున్నారు	ప్రవక్ష్యామి	= విశద పరచుచున్నాను
యత్, జ్ఞాత్వా	= (కావున) దేనిని తెలిసికొని, (నీవు)		

కర్మణో హ్యపి బోద్ధవ్యం బోద్ధవ్యం చ వికర్మణః ।
అకర్మణశ్చ బోద్ధవ్యం గహనా కర్మణో గతిః ॥ 17 ॥

కర్మణః, అపి	= కర్మ యొక్క తత్త్వముగూడ	వికర్మణః, చ	= వికర్మలక్షణముగూడ
బోద్ధవ్యమ్	= తెలిసికొనదగినది	బోద్ధవ్యమ్	= తెలిసికొనదగినది
చ, అకర్మణః, అపి	= అట్లే అకర్మయొక్క స్వరూపముగూడ	హి	= ఏలనన
బోద్ధవ్యమ్	= ఎఱుంగదగినది	కర్మణః, గతిః	= కర్మయొక్క గతి (తత్త్వము)
		గహనా	= అతివిగూఢమైనది.

కర్మణ్యకర్మ యః పశ్యేత్ అకర్మణి చ కర్మ యః ।
స బుద్ధిమాన్ మనుష్యేషు స యుక్తః కృత్స్నకర్మకృత్ ॥ 18 ॥

యః	= ఎవరయితే	సః	= అతడు
కర్మణి	= కర్మయందు	మనుష్యేషు	= మనుష్యులలో
అకర్మ, పశ్యేత్	= అకర్మను దర్శించునో	బుద్ధిమాన్	= బుద్ధిశాలి
యః, చ	= ఎవరైతే	సః, యుక్తః	= అట్టియోగి
అకర్మణి	= అకర్మయందు	కృత్స్న-కర్మకృత్	= సమస్త కర్మలను చేయువాడు.
కర్మ	= కర్మను (దర్శించునో)		

యస్య సర్వే సమారంభాః కామసంకల్పవర్జితాః ।
జ్ఞానాగ్నిదగ్ధకర్మాణం తమాహుః పండితం బుధాః ॥ 19 ॥

యస్య సర్వే, సమారంభాః	= ఎవనియొక్క శాస్త్రసమ్మతములైన కర్మలన్నియును	తమ్	= ఆ మహాపురుషుని
కామసంకల్ప-వర్జితాః	= కామసంకల్ప రహితములై (జరుగునో)	బుధాః	= జ్ఞానులు
జ్ఞానాగ్నిదగ్ధ-కర్మాణమ్	= ఎవనియొక్క కర్మలన్నియును జ్ఞానాగ్నిచే భస్మమగునో	పండితమ్, (ఇతి)	= పండితుడని
		ఆహుః	= అందురు.

త్యక్త్వా కర్మఫలాసంగం నిత్యతృప్తో నిరాశ్రయః ।
కర్మణ్యభిప్రవృత్తోఽపి నైవ కించిత్ కరోతి సః ॥ 20 ॥

కర్మఫలాసంగమ్	= సమస్తకర్మలయందును, వాటి ఫలముల యందును ఆసక్తిని	సః	= అట్టి పురుషుడు
త్యక్త్వా	= (సర్వథా)వీడి	కర్మణి	= కర్మలయందు
నిరాశ్రయః	= ప్రాపంచిక-ఆశ్రయరహితుడై	అభిప్రవృత్తః, అపి	= పూర్తిగా ప్రవృత్తుడు అయినప్పటికిని
నిత్యతృప్తః	= (పరమాత్మయందే) నిత్య తృప్తిని పొందిన	కించిత్, ఏవ	= ఏ కొంచెముగూడ
		న, కరోతి	= (వాస్తవముగా) చేయువాడు కాడు

నిరాశీర్యతచిత్తాత్మా త్యక్తసర్వపరిగ్రహః ।
శారీరం కేవలం కర్మ కుర్వన్ నాప్నోతి కిల్బిషమ్ ॥ 21 ॥

యతచిత్తాత్మా	= అంతఃకరణమును, శరీరేంద్రియములను జయించినవాడును	కేవలమ్	= కేవలము
త్యక్తసర్వపరిగ్రహః	= సమస్త భోగసామగ్రిని పరిత్యజించినవాడును	శారీరమ్, కర్మ	= శారీరిక కర్మలను
నిరాశీః	= ఆశారహితుడైనవాడును-(అగు సాంఖ్యయోగి)	కుర్వన్	= ఆచరించుచును
		కిల్బిషమ్	= పాపము(ల)ను
		న, ఆప్నోతి	= పొందడు.

యదృచ్ఛాలాభసంతుష్టో ద్వంద్వాతీతో విమత్సరః ।
సమః సిద్ధావసిద్ధౌ చ కృత్వాపి న నిబధ్యతే ॥ 22 ॥

యదృచ్ఛాలాభ-సంతుష్టః	= అప్రయత్నముగా అమరిన లాభములతో సంతుష్టుడైన వాడు	సిద్ధౌ, అసిద్ధౌ, చ	= సిద్ధి, అసిద్ధులయందును
విమత్సరః	= అసూయలేనివాడు	సమః	= సమదృష్టి కలిగియుండువాడు- అగు కర్మయోగి
ద్వంద్వాతీతః	= హర్షశోకాది ద్వంద్వములకు అతీతుడు	కృత్వా, అపి	= కర్మలను చేయుచును
		న, నిబధ్యతే	= బంధింపబడడు.

గతసంగస్య ముక్తస్య జ్ఞానావస్థితచేతస: ।
యజ్ఞాయాచరత: కర్మ సమగ్రం ప్రవిలీయతే ॥ 23 ॥

గతసంగస్య	= సర్వథా ఆసక్తిరహితుడును	యజ్ఞాయ	= కేవలము యజ్ఞార్థమే
ముక్తస్య	= దేహాభిమానము, మమకారము ఏమాత్రమూ లేనివాడును	ఆచరత:	= కర్మలను ఆచరించు వాడును అగు పురుషునియొక్క
జ్ఞానావస్థితచేతస:	= పరమాత్మ జ్ఞానమునందే నిరంతరము మనస్సును లగ్నమొనర్చినవాడును	సమగ్రమ్, కర్మ	= కర్మలన్నియును
		ప్రవిలీయతే	= విలీనములగును

బ్రహ్మార్పణం బ్రహ్మ హవిర్బ్రహ్మాగ్నౌ బ్రహ్మణా హుతమ్ ।
బ్రహ్మైవ తేన గంతవ్యం బ్రహ్మకర్మసమాధినా ॥ 24 ॥

అర్పణమ్, బ్రహ్మ	= యజ్ఞకర్మలయందు ఉపయుక్తములగు స్రువాది సాధనములు బ్రహ్మము	బ్రహ్మణా	= బ్రహ్మరూపకర్తద్వారా
		బ్రహ్మాగ్నౌ	= బ్రహ్మరూపాగ్ని యందు
		హుతమ్	= హోమముచేయబడి నదియు బ్రహ్మము
హవి:, బ్రహ్మ	= హోమద్రవ్యము	తేన, బ్రహ్మకర్మ-	= అట్టి బ్రహ్మరూపకర్మ యందు స్థితుడైన
సమాధినా	యోగి ద్వారా	బ్రహ్మ, ఏవ	= బ్రహ్మమే
గంతవ్యమ్	= పొందదగినది (ఫలము) కూడ		

దైవమేవాపరే యజ్ఞం యోగిన: పర్యుపాసతే ।
బ్రహ్మాగ్నావపరే యజ్ఞం యజ్ఞేనైవోపజుహ్వతి ॥ 25 ॥

అపరే	= ఇతరులు (కొందఱు)	బ్రహ్మాగ్నౌ	= పరబ్రహ్మ పరమాత్మ రూప-అగ్నియందు
యోగిన:	= యోగులు		
దైవమ్, యజ్ఞమ్, ఏవ	= దైవపూజారూప యజ్ఞమునే	యజ్ఞేన, ఏవ	= (అభేద దర్శనరూప) యజ్ఞముద్వారా మాత్రమే
పర్యుపాసతే	= చక్కగా అనుష్ఠింతురు	యజ్ఞమ్, ఉపజుహ్వతి[1]	= ఆత్మరూపయజ్ఞమును ఆచరింతురు.
అపరే	= మఱికొందరు		

శ్రోత్రాదీనీంద్రియాణ్యన్యే సంయమాగ్నిషు జుహ్వతి ।
శబ్దాదీన్ విషయానన్య ఇంద్రియాగ్నిషు జుహ్వతి ॥ 26 ॥

అన్యే	= కొందరు యోగులు	ఇంద్రియాణి	= ఇంద్రియములను
శ్రోత్రాదీని,	= శ్రోత్రాది సమస్త-	సంయమాగ్నిషు	= సంయమనరూపాగ్నులయందు

జుహ్వతి = హోమము చేయుదురు
అన్యే = మఱికొందరు యోగులు
శబ్దాదీన్, విషయాన్ = శబ్దాది సమస్త విషయములను
ఇంద్రియాగ్నిషు = ఇంద్రియ రూపాగ్నుల యందు
జుహ్వతి = హవనము చేయుదురు

సర్వాణీంద్రియకర్మాణి ప్రాణకర్మాణి చాపరే ।
ఆత్మసంయమయోగాగ్నౌ జుహ్వతి జ్ఞానదీపితే ॥ 27 ॥

అపరే = మఱికొందరు యోగులు
సర్వాణి, ఇంద్రియకర్మాణి = ఇంద్రియ కర్మలను అన్నింటిని
చ = మఱియు
ప్రాణకర్మాణి = ప్రాణక్రియలను అన్నింటిని
జ్ఞానదీపితే = జ్ఞానముచే ప్రకాశితమైన
ఆత్మసంయమ-యోగాగ్నౌ = ఆత్మసంయమ యోగ రూపాగ్ని యందు
జుహ్వతి(1) = హవనము చేయుచుందురు

ద్రవ్యయజ్ఞాస్తపోయజ్ఞా యోగయజ్ఞాస్తథాపరే ।
స్వాధ్యాయజ్ఞానయజ్ఞాశ్చ యతయః సంశితవ్రతాః ॥ 28 ॥

అపరే = కొందఱు
ద్రవ్యయజ్ఞాః = ద్రవ్యసంబంధ యజ్ఞములను
తపోయజ్ఞాః = (కొందరు) తపోరూప యజ్ఞములను
తథా = అట్లే
యోగయజ్ఞాః = (కొందరు) యోగరూప యజ్ఞములను
చ = మఱియు
సంశితవ్రతాః = అహింసాది తీక్ష్ణ వ్రతములను చేపట్టిన
యతయః = యత్నశీలురైన వారు
స్వాధ్యాయజ్ఞాన-యజ్ఞాః = స్వాధ్యాయరూప జ్ఞానయజ్ఞములను ఆచరింతురు

అపానే జుహ్వతి ప్రాణం ప్రాణేఽపానం తథాపరే ।
ప్రాణాపానగతీ రుద్ధ్వా ప్రాణాయామపరాయణాః ॥ 29 ॥
అపరే నియతాహారాః ప్రాణాన్ ప్రాణేషు జుహ్వతి ।
సర్వేఽప్యేతే యజ్ఞవిదో యజ్ఞక్షపితకల్మషాః ॥ 30 ॥

అపరే = కొందఱుయోగులు
అపానే = అపానవాయువునందు
ప్రాణమ్ = ప్రాణవాయువును
జుహ్వతి = హోమము చేయుదురు
తథా = అట్లే మరికొందరు యోగులు
ప్రాణే = ప్రాణవాయువునందు
అపానమ్ = అపానవాయువును (హవనము చేయుదురు)
అపరే = మఱికొందరు
నియతాహారాః = నియమితాహారనిష్ఠితులై
ప్రాణాయామ పరాయణాః = ప్రాణాయామ పరాయణులైనవారు
ప్రాణాపానగతీ = ప్రాణాపానగమనములను

రుధ్వా = నిలిపి
ప్రాణాన్ = ప్రాణములను
ప్రాణేషు = ప్రాణములయందు
జుహ్వతి = హోమము చేయుదురు
ఏతే, యజ్ఞవిదః = యజ్ఞవిదులైన–
ఈ సాధకులు
సర్వే, అపి = అందఱును
యజ్ఞక్షపిత-కల్మషాః = యజ్ఞముల ద్వారాపాపములను రూపుమాపినవారు

యజ్ఞశిష్టామృతభుజో యాంతి బ్రహ్మ సనాతనమ్ ।
నాయం లోకోఽస్త్యయజ్ఞస్య కుతోఽన్యః కురుసత్తమ ॥ 31 ॥

కురుసత్తమ! = కురుశ్రేష్ఠుడవైన ఓ అర్జునా!
యజ్ఞశిష్టామృత భుజః = యజ్ఞపూత శేషమైన అమృతమును అనుభవించు యోగులు
సనాతనమ్ = సనాతనుడైన
బ్రహ్మ = పరబ్రహ్మమును
యాంతి = పొందుచున్నారు
అయజ్ఞస్య = యజ్ఞము చేయనివానికి
అయమ్,లోకః, న, అస్తి = ఈ లోకమే సుఖప్రదము కాదు
అన్యః = (ఇంక) పరలోక (విషయ)ము
కుతః = ఎట్లు? (ఎక్కడిది?)

ఏవం బహువిధా యజ్ఞా వితతా బ్రహ్మణో ముఖే ।
కర్మజాన్ విద్ధి తాన్ సర్వాన్ ఏవం జ్ఞాత్వా విమోక్ష్యసే ॥ 32 ॥

ఏవమ్ = ఇట్లు
బహువిధాః, = బహువిధములైన
యజ్ఞాః = యజ్ఞములు
బ్రహ్మణః, ముఖే = వేదము(ల) ద్వారా
వితతాః = విశదపఱచబడినవి
తాన్, సర్వాన్ = వాటినన్నింటిని
కర్మజాన్ = మనోవాక్కాయ కర్మల ద్వారా సుసంపన్నమగునని
విద్ధి = తెలిసికొనుము
ఏవమ్, జ్ఞాత్వా= ఇట్లు తెలిసికొని
విమోక్ష్యసే = విముక్తుడవయ్యెదవు

శ్రేయాన్ ద్రవ్యమయాద్యజ్ఞాత్ జ్ఞానయజ్ఞః పరంతప ।
సర్వం కర్మాఖిలం పార్థ జ్ఞానే పరిసమాప్యతే ॥ 33 ॥

పరంతప! పార్థ! = ఓ పరంతపా! ఓ పార్థా!
ద్రవ్యమయాత్ = ద్రవ్యములతో ఆచరింపబడు
యజ్ఞాత్ = యజ్ఞము కంటెను
జ్ఞానయజ్ఞః, = జ్ఞానయజ్ఞము
శ్రేయాన్ = మిక్కిలిశ్రేష్ఠమైనది
అఖిలమ్, సర్వమ్, కర్మ = కర్మలన్నియును
జ్ఞానే = జ్ఞానమునందు
పరిసమాప్యతే = పరిసమాప్తమగును

తద్విద్ధి ప్రణిపాతేన పరిప్రశ్నేన సేవయా ।
ఉపదేక్ష్యంతి తే జ్ఞానం జ్ఞానినస్తత్త్వదర్శినః ॥ 34 ॥

తత్త్వదర్శినః = పరమాత్మతత్త్వమును ఎఱింగిన
జ్ఞానినః = జ్ఞానులు
జ్ఞానమ్ = తత్త్వజ్ఞానమును
తే = నీకు
ఉపదేక్ష్యంతి = ఉపదేశించెదరు

ప్రణిపాతేన = (వారికి) దండప్రణామములు ఆచరించుటద్వారా
సేవయా = సేవలొనర్చుటద్వారా
పరిప్రశ్నేన = వినయముతో ప్రశ్నించుటవలన
తత్ = ఆ తత్త్వజ్ఞానమును
విద్ధి = (నీవు) తెలిసికొనుము

యద్ జ్ఞాత్వా న పునర్మోహమ్ ఏవం యాస్యసి పాండవ ।
యేన భూతాన్యశేషేణ ద్రక్ష్యస్యాత్మన్యథో మయి ॥ 35 ॥

పాండవ! = ఓ అర్జునా!
యత్, జ్ఞాత్వా = దేనిని తెలిసికొని
పునః = మఱల
ఏవమ్, మోహమ్ = ఇట్టి మోహమును
న, యాస్యసి = పొందవో
యేన = ఎట్టి జ్ఞానప్రభావముచేత
భూతాని = సమస్త భూతములను

అశేషేణ = నిశ్శేషముగా
ఆత్మని(1) = (మొదట) నీయాత్మయందును
అథో = పిమ్మట
మయి = పరమాత్మనైన నాయందును
ద్రక్ష్యసి(2) = చూడగలవో (దానిని ఎఱుంగుము)

అపి చేదసి పాపేభ్యః సర్వేభ్యః పాపకృత్తమః ।
సర్వం జ్ఞానప్లవేనైవ వృజినం సంతరిష్యసి ॥ 36 ॥

(త్వమ్) = నీవు
సర్వేభ్యః, పాపేభ్యః, అపి = పాపులందఱికంటెను
పాపకృత్తమః, అసి, చేత్ = అధికముగా పాపములను చేసినవాడవైనచో

జ్ఞానప్లవేన, ఏవ = జ్ఞానమనెడి నౌక ద్వారా
సర్వమ్, వృజినమ్ = సమస్త పాప సముద్రమును
సంతరిష్యసి = పూర్తిగా దాటగలవు.

యథైధాంసి సమిద్ధోఽగ్నిః భస్మసాత్కురుతేఽర్జున ।
జ్ఞానాగ్నిః సర్వకర్మాణి భస్మసాత్కురుతే తథా ॥ 37 ॥

అర్జున! = ఓ అర్జునా!
యథా = ఎట్లైతే,
సమిద్ధః, అగ్నిః = ప్రజ్వలించుచున్న అగ్ని
ఏధాంసి = ఇంధనములను
భస్మసాత్, కురుతే = భస్మమొనర్చునో

తథా = అట్లే
జ్ఞానాగ్నిః = జ్ఞానమనెడి అగ్ని
సర్వకర్మాణి = కర్మలను అన్నింటిని
భస్మసాత్, కురుతే = భస్మ మొనరించును

న హి జ్ఞానేన సదృశం పవిత్రమిహ విద్యతే ।
తత్స్వయం యోగసంసిద్ధః కాలేనాత్మని విందతి ॥ 38 ॥

ఇహ	=	ఈ జగత్తునందు	హి	=	నిస్సందేహముగా
జ్ఞానేన, సదృశమ్	=	జ్ఞానముతో సమానముగా	న, విద్యతే	=	(ఏదియును) లేదు
పవిత్రమ్	=	పవిత్రమైనది	తత్	=	ఆ జ్ఞానమును

కాలేన	=	దీర్ఘకాలమువఱకును	స్వయమ్	=	స్వయముగనే
యోగసంసిద్ధః	=	కర్మయోగముద్వారా శుద్ధాంతఃకరణము గలవాడు	ఆత్మని	=	ఆత్మయందు
			విందతి	=	పొందును

శ్రద్ధావాన్ లభతే జ్ఞానం తత్పరః సంయతేంద్రియః ।
జ్ఞానం లబ్ధ్వా పరామ్ శాంతిమచిరేణాధిగచ్ఛతి ॥ 39 ॥

సంయతేంద్రియః	=	జితేంద్రియుడు	జ్ఞానమ్, లబ్ధ్వా	=	(ఈ) జ్ఞానమును పొంది
తత్పరః	=	సాధనపరాయణుడు			
శ్రద్ధావాన్	=	శ్రద్ధగలవాడు	అచిరేణ	=	తత్క్షణముననే
జ్ఞానమ్	=	ఈ తత్త్వజ్ఞానమును	పరామ్, శాంతిమ్	=	పరమశాంతిని
లభతే	=	పొందును	అధిగచ్ఛతి	=	పొందును

అజ్ఞశ్చాశ్రద్దధానశ్చ సంశయాత్మా వినశ్యతి ।
నాయం లోకోఽస్తి న పరో న సుఖం సంశయాత్మనః ॥ 40 ॥

అజ్ఞః	=	వివేకహీనుడును	సంశయాత్మనః	=	సంశయాత్మునకు
చ	=	మఱియు	అయమ్, లోకః	=	ఈ లోకము
అశ్రద్దధానః	=	శ్రద్ధారహితుడు	న, అస్తి	=	ఉండదు
సంశయాత్మా	=	సంశయగ్రస్తుడైనవాడు	న, పరః, చ	=	పరలోకమూ ఉండదు
వినశ్యతి	=	భ్రష్టుడై నశించును	న, సుఖమ్	=	సుఖమూ ఉండదు

యోగసన్న్యస్తకర్మాణం జ్ఞానసంఛిన్నసంశయమ్ ।
ఆత్మవంతం న కర్మాణి నిబధ్నంతి ధనంజయ ॥ 41 ॥

ధనంజయ!	=	ఓ ధనంజయా! అర్జునా!	ఆత్మవంతమ్	=	అంతఃకరణమును వశమునందు ఉంచుకొనిన వాడును అగువానిని
యోగసన్న్యస్త-కర్మాణమ్	=	విధ్యుక్త కర్మలను ఆచరించుచు వాటిని భగవదర్పణము చేయువాడును			

జ్ఞానసంఛిన్న- సంశయమ్	=	వివేకముద్వారా సంశయములను అన్నింటిని తొలగించుకొనినవాడును	కర్మాణి	=	కర్మలు
			న, నిబధ్నంతి	=	ఏమాత్రము బంధింపవు

తస్మాదజ్ఞానసంభూతం హృత్‌స్థం జ్ఞానాసినాత్మనః ।
ఛిత్త్వైనం సంశయం యోగమ్ ఆతిష్ఠోత్తిష్ఠ భారత ॥ 42 ॥

ఆత్మనః, సంశయమ్	=	నీ సంశయమును	యోగమ్	=	సమత్వ రూపకర్మ యోగమునందు
			ఆతిష్ఠ	=	స్థితుడవుకమ్ము
జ్ఞానాసినా	=	వివేకమనెడి ఖడ్గముచే	ఉత్తిష్ఠ	=	యుద్ధమునకై లెమ్ము
ఛిత్త్వా	=	ఛేదించి			

అథ పంచమోఽధ్యాయః - కర్మసన్న్యాసయోగః

అర్జున ఉవాచ

సన్న్యాసం కర్మణాం కృష్ణ పునర్యోగం చ శంససి ।
యచ్ఛ్రేయ ఏతయోరేకం తన్మే బ్రూహి సునిశ్చితమ్ ॥ 1 ॥

కృష్ణ!	=	కృష్ణా!	ఏతయోః	=	ఈ రెండింటిలో
కర్మణామ్, సన్న్యాసమ్	=	(ఒకసారి) కర్మసన్న్యాసమును	యత్	=	ఏది
			సునిశ్చితమ్	=	నిశ్చయముగా
			మే, శ్రేయః	=	నాకు శ్రేయస్కరమో
పునః	=	మఱియొకసారి			
యోగమ్ చ,	=	కర్మయోగమునూ	తత్, ఏకమ్	=	ఆ ఒక్కదానిని
శంససి	=	ప్రశంసించుచున్నావు	బ్రూహి	=	తెలుపుము

శ్రీభగవాన్ ఉవాచ

సన్న్యాసః కర్మయోగశ్చ నిఃశ్రేయసకరావుభౌ ।
తయోస్తు కర్మసన్న్యాసాత్ కర్మయోగో విశిష్యతే ॥ 2 ॥

సన్న్యాసః[1]	=	సన్న్యాసము	తు	=	అయితే
చ	=	మఱియు	తయోః	=	ఆ రెండింటిలో
కర్మయోగః	=	కర్మయోగము	కర్మసన్న్యా- సాత్	=	కర్మసన్న్యాసము కంటెను
ఉభౌ	=	(అను) ఈ రెండును	కర్మయోగః[2]	=	(సాధనసులభమైన) కర్మయోగము
నిఃశ్రేయసకరౌ	=	పరమశ్రేయస్సును గూర్చునవియే	విశిష్యతే	=	శ్రేష్ఠమైనది

జ్ఞేయః స నిత్యసన్న్యాసీ యో న ద్వేష్టి న కాంక్షతి ।
నిర్ద్వంద్వో హి మహాబాహో సుఖం బంధాత్ ప్రముచ్యతే ॥ 3 ॥

మహాబాహో	= ఓ అర్జునా!	హి	= ఏలనన
యః	= ఎవడైతే	నిర్ద్వంద్వః	= రాగద్వేషాది ద్వంద్వరహితుడు
న, ద్వేష్టి	= (ఎవరినీ) ద్వేషింపడో		
న, కాంక్షతి	= (దేనినీ) ఆసింపడో	సుఖమ్	= సుఖముగా
సః	= అట్టి కర్మయోగి	బంధాత్	= సంసార బంధముల నుండి
నిత్యసన్న్యాసీ	= సదా సన్న్యాసిగా		
జ్ఞేయః	= తెలిసికొనదగినవాడు	ప్రముచ్యతే	= ముక్తుడగును

సాంఖ్యయోగౌ పృథగ్బాలాః ప్రవదంతి న పండితాః ।
ఏకమప్యాస్థితః సమ్యగుభయోర్విందతే ఫలమ్ ॥ 4 ॥

బాలాః	= మూర్ఖులు	(హి)	= ఎందుకనగా
సాంఖ్యయోగౌ	= సన్న్యాసయోగము, కర్మయోగము	ఏకమ్, అపి	= ఆ రెండింటిలో ఏ ఒక్క దానియందైనను
పృథక్	= వేర్వేఱు ఫలములను ఇచ్చునవిగా	సమ్యక్, ఆస్థితః	= బాగుగా స్థితుడైనవాడు
		ఉభయోః, ఫలమ్	= రెండింటి ఫలమగు పరమాత్మను
ప్రవదంతి	= చెప్పుచుందురు		
న, పండితాః	= పండితులు అట్లు చెప్పరు	విందతే	= పొందును.

యత్సాంఖ్యైః ప్రాప్యతే స్థానం తద్యోగైరపి గమ్యతే ।
ఏకం సాంఖ్యం చ యోగం చ యః పశ్యతి స పశ్యతి ॥ 5 ॥

యత్, స్థానమ్	= ఏ పరంధామము	చ	= మఱియు
సాంఖ్యైః	= జ్ఞానయోగులచేత	యోగమ్	= కర్మయోగమును
ప్రాప్యతే	= పొందబడునో	ఏకమ్	= ఫలవిషయమున ఒక్కదానినిగా
తత్	= ఆస్థానము		
యోగైః, అపి	= కర్మయోగులచేతనూ	పశ్యతి	= చూచునో
గమ్యతే	= పొందబడును	సః, చ	= అతడే
యః	= ఏ పురుషుడు	పశ్యతి	= నిజముగా చూచువాడు (నిజమైన ద్రష్ట).
సాంఖ్యమ్	= జ్ఞానయోగమును		

సన్న్యాసస్తు మహాబాహో దుఃఖమాప్తుమయోగతః ।
యోగయుక్తో మునిర్బ్రహ్మ నచిరేణాధిగచ్ఛతి ॥ 6

తు	= అయితే	దుఃఖమ్	= కష్టము
మహాబాహో!	= ఓ మహాబాహూ!	మునిః	= భగవత్స్వరూపము

అయోగత: = కర్మయోగమును అనుష్ఠింపక
సన్న్యాస: = సన్న్యాసము (శరీరేంద్రియ మనస్సులద్వారా జరుగు కర్మలన్నింటి యందును కర్తృత్వమును త్యజించుట)
ఆప్తుమ్ = పొందుట

మననము చేయు
యోగయుక్త: = కర్మయోగి
బ్రహ్మ = పరబ్రహ్మ పరమాత్మను
నచిరేణ = శీఘ్రముగా
అధిగచ్ఛతి = పొందును.

యోగయుక్తో విశుద్ధాత్మా విజితాత్మా జితేంద్రియః ।
సర్వభూతాత్మభూతాత్మా కుర్వన్నపి న లిప్యతే ॥ 7 ।

విజితాత్మా = మనస్సును వశము నందుంచుకొనిన వాడును
జితేంద్రియః = జితేంద్రియుడును
విశుద్ధాత్మా = అంతఃకరణశుద్ధి కలవాడును
సర్వభూతాత్మభూతాత్మా = సర్వప్రాణులలో ఆత్మ స్వరూపుడైన

పరమాత్మను తన ఆత్మగా కలవాడునగు
యోగయుక్తః = కర్మయోగి
కుర్వన్, అపి = కర్మలను ఆచరించుచున్నను
న, లిప్యతే = ఆ కర్మలు వానిని అంటవు

నైవ కించిత్ కరోమీతి యుక్తో మన్యేత తత్త్వవిత్ ।
పశ్యన్ శృణ్వన్ స్పృశన్ జిఘ్రన్నశ్నన్ గచ్ఛన్ స్వపన్ శ్వసన్ ॥ 8 ॥
ప్రలపన్ విసృజన్ గృహ్ణన్నున్మిషన్ నిమిషన్నపి ।
ఇంద్రియాణీంద్రియార్థేషు వర్తంత ఇతి ధారయన్ ॥ 9 ॥

తత్త్వవిత్, యుక్తః = తత్త్వజ్ఞుడైన సాంఖ్యయోగి
పశ్యన్ = చూచుచు
శృణ్వన్ = వినుచు
స్పృశన్ = స్పృశించుచు
జిఘ్రన్ = ఆఘ్రాణించుచు
అశ్నన్ = తినుచు
గచ్ఛన్ = నడుచుచు
స్వపన్ = నిద్రించుచు
శ్వసన్ = శ్వాసక్రియలను నడుపుచు
ప్రలపన్ = భాషించుచు
విసృజన్ = త్యజించుచు

గృహ్ణన్ = గ్రహించుచు
ఉన్మిషన్ = కనులను తెరచుచు
నిమిషన్, అపి = మూయుచును
ఇంద్రియాణి = ఇంద్రియములు
ఇంద్రియార్థేషు = తమ తమ శబ్దాది విషయములయందు
వర్తంతే, ఇతి = ప్రవర్తించుచున్నవని
ధారయన్ = తలంచుచు
కించిత్, న, ఏవ, కరోమి = నేను ఏ కొంచెమూ (ఏమియు)చేయుట లేదు
ఇతి, మన్యేత = అని భావించును

బ్రహ్మణ్యాధాయ కర్మాణి సంగం త్యక్త్వా కరోతి యః ।
లిప్యతే న స పాపేన పద్మపత్రమివాంభసా ॥ 10 ॥

యః	= ఎవడైతే	అంభసా,	= జలబిందువులచే
కర్మాణి	= కర్మలనన్నింటిని	పద్మపత్రమ్, ఇవ	= పద్మపత్రమువలె (తాకబడకుండునట్లు)
బ్రహ్మణి, ఆధాయ	= భగవదర్పణము గావించి	పాపేన	= పాపము(ల)చే
సంగమ్, త్యక్త్వా	= ఆసక్తిని త్యజించి	న, లిప్యతే	= తాకబడడు (పాపములు ఆపురుషుని ఏ మాత్రముఅంటవు)
కరోతి	= (కర్మలను) ఆచరించుచున్నాడో		
సః	= ఆ పురుషుడు		

కాయేన మనసా బుద్ధ్యా కేవలైరింద్రియైరపి ।
యోగినః కర్మ కుర్వంతి సంగం త్యక్త్వాత్మశుద్ధయే ॥ 11 ॥

యోగినః	= కర్మయోగులు	బుద్ధ్యా	= బుద్ధిచేతను
సంగమ్,	= మమతాసక్తులను	కాయేన, అపి	= శరీరముచేతను
త్యక్త్వా	= వీడి	ఆత్మశుద్ధయే	= ఆత్మశుద్ధికొఱకు మాత్రమే
కేవలైః	= కేవలము		
ఇంద్రియైః	= ఇంద్రియములచేతను	కర్మ, కుర్వంతి	= కర్మలను ఆచరించుచుందురు.
మనసా	= మనస్సుచేతను		

యుక్తః కర్మఫలం త్యక్త్వా శాంతిమాప్నోతి నైష్ఠికీమ్ ।
అయుక్తః కామకారేణ ఫలే సక్తో నిబధ్యతే ॥ 12 ॥

యుక్తః	= నిష్కామకర్మయోగి	అయుక్తః	= సకామపురుషుడు
కర్మఫలమ్	= కర్మఫలము(ల)ను	కామకారేణ	= వాంఛల ప్రేరణలచే
త్యక్త్వా	= త్యజించి	ఫలే, సక్తః	= ఫలాసక్తితో (కర్మలనుఆచరించి)
నైష్ఠికీమ్, శాంతిమ్	= భగవత్ప్రాప్తిరూపమైన శాంతిని	నిబధ్యతే	= బంధింపబడును (బద్ధుడగును)
ఆప్నోతి	= పొందును		

సర్వకర్మాణి మనసా సన్న్యస్యాస్తే సుఖం వశీ ।
నవద్వారే పురే దేహీ నైవ కుర్వన్ న కారయన్ ॥ 13 ॥

వశీ, దేహీ	= అంతఃకరణమును వశమునందుంచుకొని, సాంఖ్యయోగమును ఆచరించు పురుషుడు	సర్వకర్మాణి	= సమస్తకర్మలను
		మనసా	= మానసికముగా
		సన్న్యస్య	= త్యజించి
		సుఖమ్	= సుఖముగా
న, కుర్వన్	= కర్మలను ఆచరింపక	ఆస్తే	= (సచ్చిదానంద ఘనపరమాత్మ స్వరూపమున) స్థితుడైయుండును.
న, కారయన్, ఏవ	= ఆచరింపజేయకయే		
నవద్వారే, పురే	= నవద్వారములుగల శరీరమను పురమునందు		

న కర్తృత్వం న కర్మాణి లోకస్య సృజతి ప్రభుః ।
న కర్మఫలసంయోగం స్వభావస్తు ప్రవర్తతే ॥ 14 ॥

ప్రభుః	= పరమేశ్వరుడు	న (సృజతి)	= సృజింపడు
లోకస్య, కర్తృత్వమ్	= మానవుల కర్తృత్వమును	తు	= అయితే
న, సృజతి	= సృజింపడు		
కర్మాణి	= (వారి) కర్మలను	స్వభావః	= (ఈయన్నింటియందును) ప్రకృతియే
న (సృజతి)	= సృజింపడు		
కర్మఫలసంయోగమ్	= కర్మఫలసంయోగమును	ప్రవర్తతే	= ప్రవర్తిల్లును

నాదత్తే కస్యచిత్పాపం న చైవ సుకృతం విభుః ।
అజ్ఞానేనావృతం జ్ఞానం తేన ముహ్యంతి జంతవః ॥ 15 ॥

విభుః	= సర్వవ్యాపియైన భగవంతుడు	అజ్ఞానేన	= అజ్ఞానముచేత
కస్యచిత్	= ఏ ఒక్కనియొక్క	జ్ఞానమ్	= జ్ఞానము
పాపమ్, న, ఆదత్తే	= పాపకర్మమును గ్రహింపడు	ఆవృతమ్	= ఆవరింపబడును
		తేన	= ఆకారణముచేత
చ	= మఱియు	జంతవః	= ప్రాణులు(మానవులు)
సుకృతమ్, ఏవ, న, (ఆదత్తే)	= పుణ్యకర్మలను గ్రహింపడు (కాని)	ముహ్యంతి	= మోహితులగుచున్నారు

జ్ఞానేన తు తదజ్ఞానం యేషాం నాశితమాత్మనః ।
తేషామాదిత్యవత్ జ్ఞానం ప్రకాశయతి తత్పరమ్ ॥ 16 ॥

తు	= అయితే	జ్ఞానమ్	= ఆ జ్ఞానము
యేషామ్,	= ఎవరియొక్క	తత్పరమ్	= సచ్చిదానంద ఘనపరమాత్మను
తత్, అజ్ఞానమ్	= ఆ అజ్ఞానము		
ఆత్మనః, జ్ఞానేన	= పరమాత్మ తత్త్వజ్ఞానముచేత	ఆదిత్యవత్	= సూర్యునివలె (సూర్యప్రభవలె)
నాశితమ్	= నశింపజేయబడునో	ప్రకాశయతి[1]	= ప్రకాశింప (దర్శింప)జేయును.
తేషామ్	= వారికి		

తద్బుద్ధయస్తదాత్మానః తన్నిష్ఠాస్తత్పరాయణాః ।
గచ్ఛంత్యపునరావృత్తిం జ్ఞాననిర్ధూతకల్మషాః ॥ 17 ॥

తదాత్మానః, తద్బుద్ధయః	= తద్రూపమును పొందిన, మనోబుద్ధులు గలవారును	తత్పరాయణాః	= తత్పరాయణులును అగు పురుషులు
		జ్ఞాననిర్ధూత-కల్మషాః	= జ్ఞానసాధనతో పాపరహితులై
తన్నిష్ఠాః	= ఆ సచ్చిదానందఘన పరమాత్మయందే నిరంతరము ఏకీభావముతో స్థితులైనవారును	అపునరావృత్తిమ్	= పునరావృత్తిరహితమైన పరమగతిని
		గచ్ఛంతి	= పొందుదురు

విద్యావినయసంపన్నే బ్రాహ్మణే గవి హస్తిని ।
శుని చైవ శ్వపాకే చ పండితాః సమదర్శినః ॥ 18 ॥

పండితాః	=	జ్ఞానులు	హస్తిని	=	ఏనుగునందును
విద్యావినయ-సంపన్నే	=	విద్యతో, వినమ్రతతో ఒప్పుచున్న	శుని	=	కుక్కయందును
			శ్వపాకేచ	=	చండాలునియందును
బ్రాహ్మణే, చ	=	బ్రాహ్మణునియందును	సమదర్శినః ఏవ	=	సమదృష్టినే కలిగియుందురు.(1)
గవి	=	గోవునందును			

ఇహైవ తైర్జితః సర్గో యేషాం సామ్యే స్థితం మనః ।
నిర్దోషం హి సమం బ్రహ్మ తస్మాద్ బ్రహ్మణి తే స్థితాః ॥ 19 ॥

యేషాం, మనః	=	ఎవరి మనస్సు	నిర్దోషమ్, సమమ్	=	దోషరహితుడు, సముడు
సామ్యే, స్థితమ్	=	సమభావమునందు స్థితమై యుండునో	తస్మాత్	=	అందువలన
తైః	=	వారిచే	తే	=	వారు (అట్టిజ్ఞానులు)
ఇహ, ఏవ	=	ఈ జన్మయందే	బ్రహ్మణి, స్థితాః	=	సచ్చిదానందఘన పరమాత్మయందు స్థితులు అనగా వారు త్రిగుణా తీతులు, జీవన్ముక్తులు
సర్గః	=	జగత్తంతయు			
జితః(2)	=	జయింపబడినది యగును			
హి	=	ఏలనన			
బ్రహ్మ	=	సచ్చిదానంద ఘనపరమాత్మ			

న ప్రహృష్యేత్ ప్రియం ప్రాప్య నోద్విజేత్ ప్రాప్య చాప్రియమ్ ।
స్థిరబుద్ధిరసమ్మూఢో బ్రహ్మవిద్బ్రహ్మణి స్థితః ॥ 20 ॥

ప్రియమ్, ప్రాప్య	=	ప్రియమును పొంది	అసమ్మూఢః	=	మోహవివశుడు కానివాడును అగు
న, ప్రహృష్యేత్	=	పొంగిపోనివాడును			
చ	=	అట్లే	బ్రహ్మవిత్	=	బ్రహ్మవేత్త
అప్రియమ్, ప్రాప్య	=	అప్రియమును పొంది			
న, ఉద్విజేత్	=	ఉద్వేగమునకులోను కానివాడును	బ్రహ్మణి	=	సచ్చిదానంద ఘన పరబ్రహ్మమునందు
స్థిరబుద్ధిః	=	నిశ్చలమైన బుద్ధి గలవాడును	స్థితః	=	ఏకీభావస్థితుడై యుండును.

బాహ్యస్పర్శేష్వసక్తాత్మా విందత్యాత్మని యత్సుఖమ్ ।
స బ్రహ్మయోగయుక్తాత్మా సుఖమక్షయమశ్నుతే ॥ 21 ॥

బాహ్యస్పర్శేషు	= ప్రాపంచిక విషయములయందు		ఆత్మని యత్, సుఖమ్	= ఆత్మయందు(స్థితమైన) ధ్యాన జనితమైన ఏ సాత్త్వికానందము కలదో
అసక్తాత్మా	= అనాసక్తమైన అంతః కరణముగల సాధకుడు		(తత్)	= దానిని
విందతి	= పొందును			అభిన్న భావస్థితుడై
సః	= (పిదప) అతడు		అక్షయమ్, సుఖమ్	= అక్షయానందమును
బ్రహ్మయోగ-యుక్తాత్మా	= సచ్చిదానందఘన పరబ్రహ్మ పరమాత్మ ధ్యానయోగమునందు		అశ్నుతే	= పొందును (అనుభవించును).

యే హి సంస్పర్శజా భోగా దుఃఖయోనయ ఏవ తే ।
ఆద్యంతవంతః కౌంతేయ న తేషు రమతే బుధః ॥ 22 ॥

కౌంతేయ!	= ఓ అర్జునా!	దుఃఖయోనయః, ఏవ	= దుఃఖహేతువులే
యే, సంస్పర్శజాః, భోగాః	= విషయేంద్రియ సంయోగము వలన ఉత్పన్నములగు భోగములు ఏవి గలవో	ఆద్యంతవంతః	= (అవి) ఆదియు, అంతము గలవి (అనిత్యములు)
తే	= (భోగలాలసులకు సుఖములుగ భాసించు) ఆ భోగములు అన్నియును	బుధః	= వివేకి
		తేషు	= వాటియందు
హి	= నిస్సందేహముగా	న, రమతే	= రమింపడు

శక్నోతీహైవ యః సోఢుం ప్రాక్శరీరవిమోక్షణాత్ ।
కామక్రోధోద్భవం వేగం స యుక్తః స సుఖీ నరః ॥ 23 ॥

యః	= ఏ సాధకుడు	సోఢుమ్	= సహించుటకు
ఇహ	= ఈజన్మయందు	శక్నోతి	= సమర్థుడగుచున్నాడో
శరీరవిమోక్షణాత్, ప్రాక్, ఏవ	= శరీరమును విడువకముందే	సః, నరః	= ఆ సాధకుడు
		యుక్తః	= నిజమైన యోగి
కామక్రోధో-ద్భవమ్, వేగమ్	= కామక్రోధాదులవలన కలిగిన ఉద్వేగమును	సః	= అతడే
		సుఖీ	= నిజమైన సుఖి

యోఽంతఃసుఖోఽంతరారామః తథాంతర్జ్యోతిరేవ యః ।
స యోగీ బ్రహ్మనిర్వాణం బ్రహ్మభూతోఽధిగచ్ఛతి ॥ 24 ॥

యః = ఏ పురుషుడు
ఏవ = నిశ్చయముగా
అంతఃసుఖః = సమష్టి, అంతరాత్మ యందు సుఖించువాడును
అంతరారామః = ఆత్మయందు రమించువాడును
తథా = అట్లే
యః = ఎవడు
అంతర్జ్యోతిః = ఆత్మజ్ఞానముకల వాడు అగునో
సః = ఆ (అట్టి)
బ్రహ్మభూతః = సచ్చిదానందఘన పరబ్రహ్మ పరమాత్మ యందు ఏకీభావస్థితుడైన
యోగీ = సాంఖ్యయోగి
బ్రహ్మ-నిర్వాణమ్ = బ్రహ్మనిర్వాణ (పరమపద)మును
అధిగచ్ఛతి = పొందును

లభంతే బ్రహ్మనిర్వాణమ్ ఋషయః క్షీణకల్మషాః ।
ఛిన్నద్వైధా యతాత్మానః సర్వభూతహితే రతాః ॥ 25 ॥

క్షీణకల్మషాః = పాపరహితులును
ఛిన్నద్వైధాః = జ్ఞాన ప్రభావమునసమస్త సంశయముల నివృత్తిని సాధించిన వారును
సర్వభూతహితే, రతాః = సర్వప్రాణుల హితమును గోరువారును
యతాత్మానః = నిశ్చల స్థితితో మనస్సును పరమాత్మ యందు లగ్నము చేసినవారును అగు
ఋషయః = బ్రహ్మవేత్తలు
బ్రహ్మ నిర్వాణమ్ = బ్రహ్మనిర్వాణమును (శాంతబ్రహ్మను)
లభంతే = పొందుదురు.

కామక్రోధవియుక్తానాం యతీనాం యతచేతసామ్ ।
అభితో బ్రహ్మనిర్వాణం వర్తతే విదితాత్మనామ్ ॥ 26 ॥

కామక్రోధ-వియుక్తానామ్ = కామక్రోధ రహితులును
యతచేతసామ్ = చిత్తమును జయించినవారును
విదితాత్మనామ్ = పరబ్రహ్మపరమాత్మ సాక్షాత్కారమును పొందినవారును అగు
యతీనామ్ = జ్ఞానులకు
అభితః = అంతట
బ్రహ్మ-నిర్వాణమ్ = శాంత పరబ్రహ్మ పరమాత్మయే
వర్తతే = పరిపూర్ణుడై యుండును (గోచరించును).

స్పర్శాన్కృత్వా బహిర్బాహ్యాన్ చక్షుశ్చైవాంతరే భ్రువోః ।
ప్రాణాపానౌ సమౌ కృత్వా నాసాభ్యంతరచారిణౌ ॥ 27 ॥
యతేంద్రియమనోబుద్ధిః మునిర్మోక్షపరాయణః ।
విగతేచ్ఛాభయక్రోధో యః సదా ముక్త ఏవ సః ॥ 28 ॥

బాహ్యాన్, స్పర్శాన్	= బాహ్యావిషయ భోగములను	యతేంద్రియ-మనోబుద్ధిః	= మనోబుద్ధీంద్రియము లను జయించినట్టి
బహిః ఏవ, కృత్వా	= బయటికి పారద్రోలి	యః	= ఎవడైతే
చ	= మఱియు	మోక్షపరాయణః	= మోక్షపరాయణుడై
చక్షుః	= దృష్టిని	మునిః	= మననశీలుడై
భ్రువోః,అంతరే	= భ్రూమధ్యమున (నిలిపి)	విగతేచ్ఛా భయక్రోధః	= ఇచ్ఛాభయక్రోధరహితు డైనవాడును అగునో
నాసాభ్యంతర-చారిణౌ	= నాసికా రంధ్రముల యందు చరించుచున్న	సః	= అతడు
ప్రాణాపానౌ	= ప్రాణాపానవాయువులను	సదా	= సర్వదా
సమౌ, కృత్వా	= సమముగాచేసి	ముక్తః, ఏవ	= ముక్తుడే యగును

భోక్తారం యజ్ఞతపసాం సర్వలోకమహేశ్వరమ్ ।
సుహృదం సర్వభూతానాం జ్ఞాత్వా మాం శాంతిమృచ్ఛతి ॥ 29 ॥

మామ్	= నన్ను	సర్వభూతానామ్	= సకలప్రాణులకును
యజ్ఞతపసామ్	= యజ్ఞములకును, తపస్సులకును	సుహృదమ్	= ఆత్మీయునిగాను
భోక్తారమ్	= భోక్తనుగాను	జ్ఞాత్వా	= తెలిసికొని (తత్త్వ జ్ఞానముతో గ్రహించి)
సర్వలోక-మహేశ్వరమ్	= సమస్త లోకములకును, లోకేశ్వరులకును అధిపతిగాను	శాంతిమ్	= (భక్తుడు) పరమశాంతిని
		ఋచ్ఛతి	= పొందును.

అథ షష్ఠోఽధ్యాయః - ఆత్మసంయమయోగః

శ్రీభగవాన్ ఉవాచ

అనాశ్రితః కర్మఫలం కార్యం కర్మ కరోతి యః ।
స సన్న్యాసీ చ యోగీ చ న నిరగ్నిర్నచాక్రియః ॥ 1 ॥

యః	= ఏ పురుషుడు	చ	= కాని
కర్మఫలమ్	= కర్మఫలమును	నిరగ్నిః	= కేవలము అగ్నికార్యములను త్యజించినవాడు
అనాశ్రితః	= ఆశ్రయింప (ఆశింప)నివాడై	న	= సన్న్యాసికాడు
కార్యమ్, కర్మ	= కర్తవ్యకర్మను	చ	= అట్లే
కరోతి	= ఆచరించునో	అక్రియః	= కేవలము క్రియలను త్యజించినవాడు
సః	= అతడే	న	= (యోగియు)కాడు.
సన్న్యాసీ	= నిజమైన సన్న్యాసి		
చ	= మఱియు		
యోగీ	= నిజమైన యోగి		

యం సన్న్యాసమితి ప్రాహుః యోగం తం విద్ధి పాండవ ।
న హ్యసన్న్యస్తసంకల్పో యోగీ భవతి కశ్చన ॥ 2 ॥

పాండవ!	= ఓ అర్జునా!	హి	= ఏలనన
యమ్	= దేనిని	అసన్న్యస్త-సంకల్పః	= సంకల్పత్యాగము చేయనివాడు
సన్న్యాసమ్, ఇతి(1)	= సన్న్యాసము-అని	కశ్చన	= ఎవ్వడును
ప్రాహుః	= చెప్పుదురో		
తమ్, యోగమ్,(1) విద్ధి	= దానిని యోగమని యెఱుంగుము	యోగీ, న, భవతి	= యోగి కాలేడు.

ఆరురుక్షోర్మునేర్యోగం కర్మ కారణముచ్యతే ।
యోగారూఢస్య తస్యైవ శమః కారణముచ్యతే ॥ 3 ॥

యోగమ్, ఆరురుక్షోః	= యోగారూఢస్థితిని పొందగోరు	యోగారూఢస్య తస్య	= యోగారూఢుడైన ఆ పురుషునకు
మునేః	= మననశీలుడైన పురుషునకు	శమః, ఏవ	= సర్వసంకల్పరాహిత్యమే
కర్మ	= నిష్కామ కర్మాచరణమే	కారణమ్	= (మోక్షప్రాప్తికి) మూలము (సాధన)గా
కారణమ్ ఉచ్యతే	= కారణమని చెప్పబడుచున్నది	ఉచ్యతే	= చెప్పబడు చున్నది.

యదా హి నేంద్రియార్థేషు న కర్మస్వనుషజ్జతే ।
సర్వసంకల్పసన్న్యాసీ యోగారూఢస్తదోచ్యతే ॥ 4 ॥

యదా	= ఎప్పుడయితే	తదా	= అప్పుడు
ఇంద్రియార్థేషు	= శబ్దాది విషయములయందు	సర్వసంకల్ప సన్న్యాసీ	= సమస్త సంకల్పములను త్యజించిన పురుషుడు
న, అనుషజ్జతే	= ఆసక్తుడుకాడో	యోగారూఢః,	= యోగారూఢుడు
కర్మసు, హి	= కర్మలయందును	ఉచ్యతే	= అనబడును.
న, (అనుషజ్జతే)	= ఆసక్తుడుకాడో		

ఉద్ధరేదాత్మనాత్మానం నాత్మానమవసాదయేత్ ।
ఆత్మైవ హ్యాత్మనో బంధుః ఆత్మైవ రిపురాత్మనః ॥ 5 ॥

ఆత్మనా	= (ప్రతివ్యక్తియు) తనచేత	హి	= ఏలనన
ఆత్మానమ్	= తనను	ఆత్మా, ఏవ	= (మనుష్యుడు) తానే
ఉద్ధరేత్	= (సంసార సముద్రము నుండి) ఉద్ధరించు కొనవలెను	ఆత్మనః	= తనకు
		బంధుః	= బంధువు
		ఆత్మా, ఏవ	= తానే
ఆత్మానమ్	= తనను	ఆత్మనః	= తనకు
న, అవసాదయేత్	= (తాను) అధోగతిలో	రిపుః	= శత్రువు.

బంధురాత్మాత్మనస్తస్య యేనాత్మైవాత్మనా జితః ।
అనాత్మనస్తు శత్రుత్వే వర్తేతాత్మైవ శత్రువత్ ॥ 6 ॥

యేన, ఆత్మనా,	= ఏ జీవాత్మద్వారా	అనాత్మనః	= మనస్సుతో, ఇంద్రియములతో గూడిన శరీరమును జయింపనివానికి
ఆత్మా	= మనస్సుతో, ఇంద్రియములతో గూడిన శరీరము		
జితః	= జయింపబడినది యగునో	ఆత్మా, ఏవ	= తానే
		శత్రువత్	= శత్రువువలె
తస్య, ఆత్మనః	= అట్టి జీవాత్మకు	శత్రుత్వే	= శత్రుత్వమునందు (లక్ష్యసాధనకు అవరోధముగా)
ఆత్మా, ఏవ	= తానే		
బంధుః	= మిత్రుడు		
తు	= మఱియు	వర్తేత	= వర్తించును.

జితాత్మనః ప్రశాంతస్య పరమాత్మా సమాహితః ।
శీతోష్ణసుఖదుఃఖేషు తథా మానావమానయోః ॥ 7 ॥

శీతోష్ణసుఖ-దుఃఖేషు	= శీతోష్ణసుఖదుఃఖముల యందును	ప్రశాంతస్య	= అంతఃకరణవృత్తులు నిశ్చలముగా ఉన్నట్టి
తథా	= అట్లే	జితాత్మనః	= స్వాధీనమైన ఆత్మ గలవానియొక్క (జ్ఞానమునందు)
మానావ-మానయోః	= మానావమానముల యందును		

పరమాత్మా	= సచ్చిదానందఘన పరమాత్మ	సమాహితః	= చక్కగా స్థితుడై యుండును.

జ్ఞానవిజ్ఞానతృప్తాత్మా కూటస్థో విజితేంద్రియః ।
యుక్త ఇత్యుచ్యతే యోగీ సమలోష్టాశ్మకాంచనః ॥ 8 ॥

జ్ఞానవిజ్ఞాన-తృప్తాత్మా	= అంతఃకరణము నందు జ్ఞాన విజ్ఞానములు నిండి యున్నట్టి	సమలోష్టాశ్మ-కాంచనః	= మట్టిని, ఱాతిని, బంగారమును సమానముగా చూచువాడును, అగు
కూటస్థః	= వికారరహితుడును	యోగీ	= యోగి
విజితేంద్రియః	= ఇంద్రియములను జయించినవాడును	యుక్తః, ఇతి	= పరమాత్మ ప్రాప్తినందినవాడు అని
		ఉచ్యతే	= చెప్పబడును.

సుహృన్మిత్రార్యుదాసీనమధ్యస్థద్వేష్యబంధుషు ।
సాధుష్వపి చ పాపేషు సమబుద్ధిర్విశిష్యతే ॥ 9 ॥

సుహృన్మిత్రార్యు-దాసీన-మధ్యస్థద్వేష్య-బంధుషు	= సుహృదులు,(1) మిత్రులు,శత్రువులు, ఉదాసీనులు(2) మధ్యస్థులు,(3) ద్వేషింపదగినవారు, బంధువులు మొదలగు వారియందును	సాధుషు, చ	= సత్పురుషుల యందును
		పాపేషు, అపి	= పాపులయందును
		సమబుద్ధిః	= సమానభావముగలవాడు
		విశిష్యతే	= మిక్కిలిశ్రేష్ఠుడు

యోగీ యుంజీత సతతమ్ ఆత్మానం రహసి స్థితః ।
ఏకాకీ యతచిత్తాత్మా నిరాశీరపరిగ్రహః ॥ 10 ॥

యతచిత్తాత్మా	= శరీరేంద్రియ మనస్సులను వశమునందుంచు కొనినవాడును	ఏకాకీ	= ఒంటరిగా
		రహసి	= నిర్జన ప్రదేశమున
		స్థితః	= ఉన్నవాడై
నిరాశీః	= ఆశారహితుడును	ఆత్మానమ్	= ఆత్మను
అపరిగ్రహః	= భోగసామగ్రిని ప్రోగు చేయనివాడును అగు	సతతమ్	= నిరంతరము
		యుంజీత	= పరమాత్మయందు లగ్నము చేయవలెను.
యోగీ	= యోగి		

శుచౌ దేశే ప్రతిష్ఠాప్య స్థిరమాసనమాత్మనః ।
నాత్యుచ్ఛ్రితం నాతినీచం చైలాజినకుశోత్తరమ్ ॥ 11 ॥

శుచౌ, దేశే	= పరిశుభ్రమైన ప్రదేశమున	న, అత్యుచ్ఛ్రితమ్	= మిక్కిలి ఎత్తుగా లేనట్టిదియు

చైలాజిన-కుశోత్తరమ్ = క్రమముగా దర్భాసనమును, జింకచర్మమును వస్త్రమును (ఒకదానిపై నొకటి) పఱచబడి నట్టిదియు
న, అతినీచమ్ = మిక్కిలి నిమ్నముగా లేనట్టిదియు ఐన
ఆత్మనః, ఆసనమ్ = తన ఆసనమును
స్థిరమ్ = స్థిరముగా
ప్రతిష్ఠాప్య = ఏర్పఱచుకొని

తత్రైకాగ్రం మనః కృత్వా యతచిత్తేంద్రియక్రియః ।
ఉపవిశ్యాసనే యుంజ్యాత్ యోగమాత్మవిశుద్ధయే ॥ 12 ॥

తత్ర, ఆసనే = ఆ ఆసనముపై
ఉపవిశ్య = కూర్చుండి
యతచిత్తేంద్రియ-క్రియః = చిత్తేంద్రియక్రియలను వశమునందుంచుకొని
మనః = మనస్సును
ఏకాగ్రమ్, కృత్వా = ఏకాగ్రమొనర్చి
ఆత్మవిశుద్ధయే = అంతఃకరణశుద్ధి కొఱకు
యోగమ్ = యోగమును
యుంజ్యాత్ = అభ్యసింపవలెను.

సమం కాయశిరోగ్రీవం ధారయన్నచలం స్థిరః ।
సంప్రేక్ష్య నాసికాగ్రం స్వం దిశశ్చానవలోకయన్ ॥ 13 ॥

కాయ-శిరోగ్రీవమ్ = శరీరమును, శిరస్సును, మెడను
సమమ్ = నిటారుగా
అచలమ్ = నిశ్చలముగా
ధారయన్ = ఉంచుచు(ఉంచి)
చ = మఱియు
స్థిరః = స్థిరముగానున్నవాడై
స్వమ్, నాసికాగ్రమ్ = తన నాసికాగ్రముపై
సంప్రేక్ష్య = దృష్టిని ఉంచి
దిశః, అనవ-లోకయన్ = చూపులను దిక్కుల వైపునకు పోనీయక ఉంచవలెను.

ప్రశాంతాత్మా విగతభీః బ్రహ్మచారివ్రతే స్థితః ।
మనః సంయమ్య మచ్చిత్తో యుక్త ఆసీత మత్పరః ॥ 14 ॥

యుక్తః = ధ్యానయోగి
బ్రహ్మచారివ్రతే = బ్రహ్మచర్యవ్రతము నందు
స్థితః = ఉన్నవాడై
విగతభీః = భయములేనివాడై
ప్రశాంతాత్మా = ప్రశాంతమైన అంతః కరణము గలవాడై
మనః = మనస్సును
సంయమ్య = వశము నందుంచుకొని
మచ్చిత్తః = నాయందే చిత్తము గలవాడును
మత్పరః = మత్పరాయణుడును ఐ
ఆసీత = ఉండవలెను.

యుంజన్నేవం సదాత్మానం యోగీ నియతమానసః ।
శాంతిం నిర్వాణపరమాం మత్సంస్థామధిగచ్ఛతి ॥ 15 ॥

నియతమానసః యోగీ = మనోనిగ్రహముగల వాడగు యోగి
ఏవమ్ = ఈ ప్రకారముగా
ఆత్మానమ్ = ఆత్మను
సదా = నిరంతరము
యుంజన్ = (పరమేశ్వరుడనైన నాస్వరూపమునందే) లగ్నమొనర్చుచు

మత్సంస్థామ్ = నాయందు స్థితమై యున్న
నిర్వాణ పరమామ్, శాంతిమ్ = పరమానందమునకు పరాకాష్ఠ రూపమైన శాంతిని
అధిగచ్ఛతి = పొందును.

నాత్యశ్నతస్తు యోగోఽస్తి న చైకాంతమనశ్నతః ।
న చాతిస్వప్నశీలస్య జాగ్రతో నైవ చార్జున ॥ 16 ॥

అర్జున! = ఓ అర్జునా!
యోగః = ధ్యానయోగము
అతి, అశ్నతః, తు = అతిగా భుజించు వానికిని
న, అస్తి = కలుగనేరదు
ఏకాంతమ్, అనశ్నతః, చ = ఏ మాత్రము భుజింపని వానికినీ

న = కలుగనేరదు
అతి, స్వప్న శీలస్య, చ = మిక్కిలి నిద్రించు వానికినీ
జాగ్రతః, చ = పూర్తిగా మేల్కొని యుండువానికినీ
న, ఏవ = కలుగనే కలుగదు.

యుక్తాహారవిహారస్య యుక్తచేష్టస్య కర్మసు ।
యుక్తస్వప్నావబోధస్య యోగో భవతి దుఃఖహా ॥ 17 ॥

యుక్తాహార-విహారస్య = యుక్తమైన (తగిన) ఆహారవిహారములు గలవాడును
కర్మసు = కర్మాచరణముల యందు
యుక్తచేష్టస్య = యోగ్యముగ ప్రవర్తించువాడును

యుక్తస్వప్నావ-బోధస్య = నిద్రయందును, మేల్కొనియుండుట యందును యథాయోగ్యముగ ఉండువాడును-అగు మనుష్యునకు
దుఃఖహా = దుఃఖనాశకమగు
యోగః = ధ్యానయోగము
భవతి = అగును (సిద్ధించును

తం విద్యాద్దుఃఖసంయోగవియోగం యోగసంజ్ఞితమ్ ।
స నిశ్చయేన యోక్తవ్యో యోగోఽనిర్విణ్ణచేతసా ॥ 23 ॥

దుఃఖసంయోగ-వియోగమ్ = దుఃఖరూప సంసార బంధములనుండి విముక్తిని కలిగించు
తమ్ = అట్టి స్థితిని
యోగసంజ్ఞితమ్ = యోగమను పేరుతో
విద్యాత్ = ఎఱుంగవలెను

సః, యోగః = ఆ యోగము
అనిర్విణ్ణచేతసా = విసుగులేని చిత్తముతో (ధైర్యోత్సాహములతో)
నిశ్చయేన = నిశ్చయముగా
యోక్తవ్యః = సాధన చేయదగినది.

సర్వభూతస్థితం యో మాం భజత్యేకత్వమాస్థితః ।
సర్వథా వర్తమానోఽపి స యోగీ మయి వర్తతే ॥ 31 ॥

యః	=	ఏ పురుషుడు (యోగి)	భజతి	=	భజించునో
ఏకత్వమ్, ఆస్థితః	=	భగవంతునియందు ఏకీభావస్థితుడై	సః, యోగీ	=	అట్టి యోగి
సర్వభూత-స్థితమ్	=	సమస్తభూతముల యందును ఆత్మరూపమున స్థితుడనైయున్న	సర్వథా, వర్తమానః, అపి	=	సర్వవ్యవహారముల యందు ప్రవర్తించు చున్నను
మామ్	=	సచ్చిదానంద ఘన వాసుదేవుడనైన నన్ను	మయి	=	(వాసుదేవుడనైన) నాయందే
			వర్తతే	=	ప్రవర్తించును.

ఆత్మౌపమ్యేన సర్వత్ర సమం పశ్యతి యో ఽర్జున ।
సుఖం వా యది వా దుఃఖం స యోగీ పరమో మతః ॥ 32 ॥

అర్జున!	=	ఓ అర్జునా!	సుఖమ్, వా, యది, వా, దుఃఖమ్	=	సుఖమునుగాని, దుఃఖమునుగాని (సమానముగా భావించునో)
యః	=	ఏ యోగి			
సర్వత్ర	=	అంతట (సమస్త ప్రాణులను)			
ఆత్మౌపమ్యేన(1)	=	తనవలె (తనతో)	సః, యోగీ	=	అట్టి యోగి
సమమ్	=	సమానముగా	పరమః, మతః	=	పరమశ్రేష్ఠుడు అని భావింపబడును.
పశ్యతి	=	చూచునో			

శ్రీభగవాన్ ఉవాచ

అసంశయం మహాబాహో మనో దుర్నిగ్రహం చలమ్ ।
అభ్యాసేన తు కౌంతేయ వైరాగ్యేణ చ గృహ్యతే ॥ 35 ॥

మహాబాహో !	=	ఓ అర్జునా!	తు	=	అయితే
అసంశయమ్	=	నిస్సందేహముగా	కౌంతేయ!	=	ఓ కుంతీసుతా!
మనః	=	మనస్సు	అభ్యాసేన, చ	=	అభ్యాసముచేతను
చలమ్	=	చంచలమైనదే	వైరాగ్యేణ	=	వైరాగ్యమువలనను
దుర్నిగ్రహమ్	=	నిగ్రహింపశక్యము కానిదే	గృహ్యతే	=	నిగ్రహింపబడును (నిగ్రహించుట సాధ్యమే)

అసంయతాత్మనా యోగో దుష్ప్రాప ఇతి మే మతిః ।
వశ్యాత్మనా తు యతతా శక్యోఽవాప్తుముపాయతః ॥ 36 ॥

అసంయ-తాత్మనా	=	మనస్సును వశపఱచు కొనని వానికి	వశ్యాత్మనా, యతతా	=	మనస్సువశమైన ప్రయత్నశీలునకు

యోగః	= యోగము (యోగసిద్ధి)	ఉపాయతః	= సాధనద్వారా
దుష్ప్రాపః	= దుష్ప్రాప్యము (పొందుట అశక్యము)	అవాప్తుమ్, శక్యః	= (దానిని) పొందుట శక్యమే
		ఇతి	= అని
తు	= అయితే	మే, మతిః	= నా అభిప్రాయము

అర్జున ఉవాచ

అయతిః శ్రద్ధయోపేతో యోగాచ్చలితమానసః ।
అప్రాప్య యోగసంసిద్ధిం కాం గతిం కృష్ణ గచ్ఛతి ॥ 37 ॥

కృష్ణ!	= ఓ కృష్ణా!	యోగసంసిద్ధిమ్	= యోగసిద్ధిని
శ్రద్ధయా, ఉపేతః	= (యోగమునందు) శ్రద్ధాదరములు గలవాడైనను	అప్రాప్య	= పొందక
అయతిః	= సంయమికానివాడై		
యోగాత్, చలితమానసః	= అవసాన దశయందు యోగమునుండి చలించిన మనస్సుకల వాడైన (సాధకుడు)	కామ్, గతిమ్	= ఎట్టిగతిని
		గచ్ఛతి	= పొందును?

కచ్చిన్నోభయవిభ్రష్టః ఛిన్నాభ్రమివ నశ్యతి ।
అప్రతిష్ఠో మహాబాహో విమూఢో బ్రహ్మణః పథి ॥ 38 ॥

మహాబాహో!	= ఓ కృష్ణా!	ఛిన్నాభ్రమ్, ఇవ	= ఛిన్నాభిన్నమైన మేఘమువలె
బ్రహ్మణః, పథి	= భగవత్ప్రాప్తి రూప మార్గమునందు	ఉభయవిభ్రష్టః	= ఉభయభ్రష్టుడై
విమూఢః	= మోహితుడై	కచ్చిత్, న, నశ్యతి	= అధోగతిపాలుకాడు గదా?
అప్రతిష్ఠః	= ఆశ్రయరహితుడై		

ఏతన్మే సంశయం కృష్ణ ఛేత్తుమర్హస్యశేషతః ।
త్వదన్యః సంశయస్యాస్య ఛేత్తా న హ్యుపపద్యతే ॥ 39 ॥

కృష్ణ	= ఓ కృష్ణా!	అర్హసి	= (నీవే) అర్హుడవు
మే	= నా యొక్క	హి	= ఏలనన
ఏతత్, సంశయమ్	= ఈ సందేహమును	త్వదన్యః	= నీవు తప్ప మఱి యెవ్వడును
అశేషతః	= పూర్తిగా	అస్య, సంశయస్య, ఛేత్తా	= ఈ సంశయమును తొలగింప గలవాడు
ఛేత్తుమ్	= ఛేదించుటకు (తొలగించుటకు)	న, ఉపపద్యతే	= లభింపడు

శ్రీభగవాన్ ఉవాచ

పార్థ నైవేహ నాముత్ర వినాశస్తస్య విద్యతే ।
న హి కల్యాణకృత్ కశ్చిత్ దుర్గతిం తాత గచ్ఛతి ॥ 40 ॥

పార్థ!	=	ఓ పార్థా!	హి	=	ఏలనన
తస్య	=	అట్టి పురుషునకు	తాత!	=	ఓ నాయనా!
ఇహ	=	ఈ లోకమున	కల్యాణకృత్	=	భగవత్ప్రాప్తికై కర్తవ్య కర్మలను ఆచరించువాడు
వినాశః	=	వినాశము			
న, విద్యతే	=	ఉండదు	కశ్చిత్	=	ఎవ్వడును
అముత్ర, ఏవ	=	పరలోకమునందును	దుర్గతిమ్, న గచ్ఛతి	=	దుర్గతిపాలుగాడు
న(విద్యతే)	=	(వినాశము) ఉండదు			

ప్రాప్య పుణ్యకృతాం లోకానుషిత్వా శాశ్వతీః సమాః ।
శుచీనాం శ్రీమతాం గేహే యోగభ్రష్టోఽభిజాయతే ॥ 41 ॥

యోగభ్రష్టః	=	యోగభ్రష్టుడైన పురుషుడు	శాశ్వతీః,సమాః ఉషిత్వా	=	పెక్కు సంవత్సరములు గడిపి
పుణ్యకృతామ్, లోకాన్	=	పుణ్యాత్ములు పొందు లోకములను అనగా స్వర్గాది-ఉత్తమ లోకములను	శుచీనామ్, శ్రీమతామ్	=	పవిత్రులైన సంపన్నుల యొక్క
			గేహే	=	గృహమునందు
ప్రాప్య	=	పొంది (అచట)	అభిజాయతే	=	జన్మించును

అథవా యోగినామేవ కులే భవతి ధీమతామ్ ।
ఏతద్ధి దుర్లభతరం లోకే జన్మ యదీదృశమ్ ॥ 42 ॥

అథవా	=	అథవా (విరాగియైన పురుషుడు ఆ పుణ్య లోకములకు పోకుండగనే)	ఈదృశమ్, జన్మ	=	ఈ విధమైన జన్మ
			యత్	=	ఏది కలదో
			ఏతత్	=	ఇది
ధీమతామ్	=	జ్ఞానులైన	లోకే	=	లోకమునందు (లభించుట)
యోగినామ్ కులే, ఏవ	=	యోగుల కుటుంబములోనే	హి	=	నిస్సందేహముగా
భవతి	=	జన్మించును	దుర్లభతరమ్	=	మిక్కిలి దుర్లభము.

తత్ర తం బుద్ధిసంయోగం లభతే పౌర్వదేహికమ్ ।
యతతే చ తతో భూయః సంసిద్ధౌ కురునందన ॥ 43 ॥

కురునందన!	=	ఓ అర్జునా!	లభతే	=	(అనాయాసముగా) పొందును
తత్ర	=	అచ్చట			
పౌర్వదేహికమ్	=	పూర్వదేహమున సాధించిన	చ	=	మఱియు
			తతః	=	దానిప్రభావమున
తమ్, బుద్ధి-సంయోగమ్	=	ఆ బుద్ధి యోగమును (అనగా సమత్వబుద్ధి రూపయోగ సంస్కారములను),	సంసిద్ధౌ	=	పరమాత్మ ప్రాప్తికై
			భూయః యతతే	=	మునుపటికంటె ఎక్కువగా మఱల ప్రయత్నించును

పూర్వాభ్యాసేన తేనైవ హ్రియతే హ్యవశోఽపి సః ।
జిజ్ఞాసురపి యోగస్య శబ్దబ్రహ్మాతివర్తతే ॥ 44 ॥

సః	=	అతడు
అవశః, అపి	=	పరాధీనుడైనను
తేన, పూర్వా భ్యాసేన, ఏవ	=	ఆ పూర్వాభ్యాస ప్రభావముననే
హి	=	నిస్సందేహముగా
హ్రియతే	=	(భగవంతునివైపు) ఆకర్షితుడగును
యోగస్య, జిజ్ఞాసుః,	=	అట్లే సమబుద్ధిరూప యోగ జిజ్ఞాసువు
అపి	=	గూడ
శబ్దబ్రహ్మ	=	వేదములలో తెల్పబడిన సకామ కర్మఫలములను
అతివర్తతే	=	అధిగమించును.

ప్రయత్నాద్యతమానస్తు యోగీ సంశుద్ధకిల్బిషః ।
అనేకజన్మసంసిద్ధః తతో యాతి పరాం గతిమ్ ॥ 45 ॥

తు	=	అయితే
ప్రయత్నాత్	=	ప్రయత్నపూర్వకముగా
యతమానః, యోగీ	=	అభ్యాసము చేయు యోగి
అనేకజన్మ- సంసిద్ధః	=	అనేక జన్మల సంస్కారముల ప్రభావమున ఈజన్మ యందే సిద్ధిని పొంది
సంశుద్ధ- కిల్బిషః	=	సంపూర్ణముగా పాపరహితుడై
తతః	=	తత్ క్షణమే
పరామ్, గతిమ్	=	పరమగతిని
యాతి	=	పొందును

తపస్విభ్యోఽధికో యోగీ జ్ఞానిభ్యోఽపి మతోఽధికః ।
కర్మిభ్యశ్చాధికో యోగీ తస్మాద్యోగీ భవార్జున ॥ 46 ॥

యోగీ	=	యోగి
తపస్విభ్యః, అధికః	=	తాపసులకంటెను శ్రేష్ఠుడు
జ్ఞానిభ్యః,అపి అధికః	=	శాస్త్రజ్ఞానులకంటెను శ్రేష్ఠుడు అని
మతః	=	భావింపబడును
చ	=	మఱియు
యోగీ	=	యోగి
కర్మిభ్యః, అధికః	=	సకామ కర్మలనుఆచరించు వారి కంటెను శ్రేష్ఠుడు
తస్మాత్	=	అందువలన
అర్జున!	=	ఓ అర్జునా!
యోగీ, భవ	=	యోగివి కమ్ము

యోగినామపి సర్వేషాం మద్గతేనాంతరాత్మనా ।
శ్రద్ధావాన్ భజతే యో మాం స మే యుక్తతమో మతః ॥ 47 ॥

సర్వేషామ్, యోగినామ్, అపి	=	యోగులందఱిలోను
యః	=	ఎవడయితే
శ్రద్ధావాన్	=	శ్రద్ధగలవాడై
మామ్	=	నన్ను
భజతే	=	నిరంతరము భజించునో
సః	=	అట్టియోగి
మే	=	నాకు

మద్గతేన, అంతరాత్మనా	= నాయందు లగ్నమైన అంతరాత్మతో	యుక్తతమః	= పరమశ్రేష్ఠుడు అని
		మతః	= భావింపబడును

అథ సప్తమోఽధ్యాయః - జ్ఞాన, విజ్ఞానయోగః

శ్రీ భగవాన్ ఉవాచ

మయ్యాసక్తమనాః పార్థ యోగం యుంజన్ మదాశ్రయః ।
అసంశయం సమగ్రం మాం యథా జ్ఞాస్యసి తచ్ఛృణు ॥ 1 ॥

పార్థ!	= ఓ పార్థా!	మామ్	= నన్ను
మయి, ఆసక్తమనాః	= అనన్యభక్తితో నాయందే ఆసక్తమైన మనస్సు కలవాడవై	యథా	= ఎట్లు (నీవు)
మదాశ్రయః	= మత్పరాయణుడవై	అసంశయమ్	= నిస్సందేహముగా
యోగమ్, యుంజన్	= యోగమునందు నిమగ్నుడవగుచు	జ్ఞాస్యసి	= తెలిసికొనగలవో
సమగ్రమ్	= సంపూర్ణ విభూతి, బలము, ఐశ్వర్యాది గుణయుక్తుడను, సర్వప్రాణులకు, ఆత్మస్వరూపుడను ఐన	తత్	= దానిని (ఆవిధమును)
		శృణు	= వినుము

జ్ఞానం తేఽహం సవిజ్ఞానమ్ ఇదం వక్ష్యామ్యశేషతః ।
యద్జ్ఞాత్వా నేహ భూయోఽన్యత్ జ్ఞాతవ్యమవశిష్యతే ॥ 2 ॥

యత్	= దేనిని	సవిజ్ఞానమ్, ఇదమ్, జ్ఞానమ్	= విజ్ఞానసహితమైన ఈ తత్త్వ జ్ఞానమును
జ్ఞాత్వా	= ఎఱింగినచో		
ఇహ	= ఈ లోకమున		
భూయః	= మఱల	అహమ్	= నేను
అన్యత్	= మఱియొకటి	తే	= నీకు
జ్ఞాతవ్యమ్	= తెలిసికొనదగినది	అశేషతః	= సంపూర్ణముగా
న, అవశిష్యతే	= మిగిలియుండదో అట్టి	వక్ష్యామి	= తెలిపెదను

మనుష్యాణాం సహస్రేషు కశ్చిద్యతతి సిద్ధయే ।
యతతామపి సిద్ధానాం కశ్చిన్మాం వేత్తి తత్త్వతః ॥ 3 ॥

మనుష్యాణామ్, సహస్రేషు	= వేలకొలది మనుష్యులలో	యతతామ్ సిద్ధానామ్, అపి	= (అట్లు) ప్రయత్నించినట్టి యోగులలో గూడ
కశ్చిత్	= ఒకానొకడు మాత్రమే	కశ్చిత్	= ఒకానొకడు మాత్రమే (మత్పరాయణుడై)
సిద్ధయే	= భగవత్ప్రాప్తి సిద్ధించుటకై	మామ్	= నన్ను
		తత్త్వతః	= నా యథార్థ స్వరూపమును

యతతి = ప్రయత్నించును

వేత్తి = ఎఱుంగును

భూమిరాపోఽనలో వాయుః ఖం మనో బుద్ధిరేవ చ ।
అహంకార ఇతీయం మే భిన్నా ప్రకృతిరష్టధా ॥ 4 ॥
అపరేయమితస్త్వన్యాం ప్రకృతిం విద్ధి మే పరామ్ ।
జీవభూతాం మహాబాహో యయేదం ధార్యతే జగత్ ॥ 5 ॥

భూమిః = భూమి
ఆపః = నీరు
అనలః = అగ్ని
వాయుః = వాయువు
ఖమ్ = ఆకాశము
మనః = మనస్సు
బుద్ధిః = బుద్ధి
చ = మఱియు
అహంకారః,ఏవ= అహంకారమూ
ఇతి = అని
మే = నాయొక్క
ఇయమ్ = ఇట్టి (ఈ)
ప్రకృతిః = ప్రకృతి
అష్టధా, భిన్నా = ఎనిమిది విధములుగా (కలదు)
మహాబాహో = ఓ అర్జునా!

ఇయమ్, తు = ఈ అష్టవిధప్రకృతి అయితే
అపరా = అపరాప్రకృతి అనియు లేక జడప్రకృతి అనియు (చెప్పబడుచున్నది)
యయా = దేనిచేత
ఇదమ్, జగత్ = ఈ జగత్తు
ధార్యతే = ధరింపబడుచున్నదో
మే = నాయొక్క
జీవభూతామ్ = జీవరూపమైన
పరామ్, ప్రకృతిమ్= పరా ప్రకృతిని
ఇతః, అన్యామ్ = ఈ అష్టవిధ ప్రకృతి కంటెను వేరైన దానినిగా
విద్ధి = ఎఱుంగుము

ఏతద్యోనీని భూతాని సర్వాణీత్యుపధారయ ।
అహం కృత్స్నస్య జగతః ప్రభవః ప్రలయస్తథా ॥ 6 ॥

సర్వాణి, భూతాని= సమస్తప్రాణులును
ఏతద్యోనీని = ఈ రెండు ప్రకృతుల నుండియే ఉత్పన్నములు అగుచున్నవి
అహమ్ = (మఱియు) నేను
కృత్స్నస్య, జగతః = సమస్త జగత్తునకు

ప్రభవః = పుట్టుకస్థానము
తథా = అట్లే
ప్రలయః = విలీనస్థానము (అనగా సమస్త జగత్తునకు నేనే మూలకారణము)
ఇతి, ఉపధారయ = అని, ఎఱుంగుము

మత్తః పరతరం నాన్యత్ కించిదస్తి ధనంజయ ।
మయి సర్వమిదం ప్రోతం సూత్రే మణిగణా ఇవ ॥ 7 ॥

ధనంజయ! = ఓ ధనంజయా!
మత్తః = నాకంటెను
అన్యత్, కించిత్ = వేఱైనదేదియును
పరతరమ్ = పరమకారణమైనది
న, అస్తి = లేదు

ఇదమ్, సర్వమ్ = ఈ సంపూర్ణ జగత్తు
సూత్రే = సూత్రమునందు
మణిగణాః, ఇవ = మణులవలె
మయి = నాయందు
ప్రోతమ్ = కూర్చబడినది

రసోఽహమప్సు కౌంతేయ ప్రభాస్మి శశిసూర్యయోః ।
ప్రణవః సర్వవేదేషు శబ్దః ఖే పౌరుషం నృషు ॥ 8 ॥

కౌంతేయ!	= ఓ అర్జునా!	ప్రణవః	= ఓంకారమును
అహమ్	= నేను	ఖే	= ఆకాశమునందు
అప్సు	= నీటియందు	శబ్దః	= శబ్దమును
రసః	= రసతన్మాత్రను		
శశిసూర్యయోః	= సూర్యచంద్రులయందు	నృషు	= మానవులయందు
ప్రభా	= ప్రకాశమును	పౌరుషమ్	= పౌరుషమును
సర్వవేదేషు	= వేదములన్నింటియందును	అస్మి	= ఐ యున్నాను

పుణ్యో గంధః పృథివ్యాం చ తేజశ్చాస్మి విభావసౌ ।
జీవనం సర్వభూతేషు తపశ్చాస్మి తపస్విషు ॥ 9 ॥

పృథివ్యామ్	= పృథ్వియందు	చ	= మఱియు
పుణ్యః, గంధః	= పవిత్రమైన గంధతన్మాత్రను	సర్వభూతేషు	= సమస్తప్రాణులయందు
		జీవనమ్	= జీవశక్తిని (చైతన్యమును)
చ	= మఱియు	చ	= మఱియు
విభావసౌ	= అగ్నియందు	తపస్విషు	= తాపసులయందు
తేజః	= తేజస్సును	తపః	= తపస్సును
అస్మి	= ఐ యున్నాను	అస్మి	= ఐ యున్నాను

బీజం మాం సర్వభూతానాం విద్ధి పార్థ సనాతనమ్ ।
బుద్ధిర్బుద్ధిమతామస్మి తేజస్తేజస్వినామహమ్ ॥ 10 ॥

పార్థ!	= ఓ పార్థా!	అహమ్	= నేను
సర్వభూతానామ్	= సమస్తభూతములకును	బుద్ధిమతామ్	= ప్రజ్ఞావంతులలో
సనాతనమ్	= శాశ్వతమైన	బుద్ధిః	= ప్రజ్ఞను
బీజమ్	= బీజముగా	తేజస్వినామ్	= తేజోవంతులలో
మామ్	= నన్ను	తేజః	= తేజస్సును
విద్ధి	= ఎఱుంగుము	అస్మి	= ఐ యున్నాను

బలం బలవతాం చాహం కామరాగవివర్జితమ్ ।
ధర్మావిరుద్ధో భూతేషు కామోఽస్మి భరతర్షభ ॥ 11 ॥

భరతర్షభ!	= ఓ అర్జునా!	భూతేషు	= సమస్తప్రాణులయందును
అహమ్	= నేను	ధర్మావిరుద్ధః	= ధర్మమునకు విరుద్ధముకాని (శాస్త్రానుకూలమైన)
బలవతామ్	= బలవంతులలో		
కామరాగవివర్జితమ్	= కామరాగ రహితమైన		
బలమ్	= బలమును	కామః	= కామమును
చ	= మఱియు	అస్మి	= ఐ యున్నాను.

యే చైవ సాత్త్వికా భావా రాజసాస్తామసాశ్చ యే ।
మత్త ఏవేతి తాన్ విద్ధి న త్వహం తేషు తే మయి ॥ 12 ॥

యే, చ, ఏవ	= ఏవైతే	విద్ధి	= ఎఱుంగుము
సాత్త్వికాః, భావాః	= సాత్త్వికభావములుగలవో	తు	= ఐతే నిజముగా[1]
యే, చ, రాజసాః	= రాజస భావములేవిగలవో	తేషు	= ఆ త్రిగుణ భావములయందు
తామసాః	= తామసభావములేవిగలవో	అహమ్, చ	= నేనుగాని
తాన్	= వాటిని	తే	= అవి
మత్తః, ఏవ, ఇతి	= నానుండియే కలుగుచున్నవానివిగా	మయి,చ	= నాయందుగాని
		న	= లేవు (నేను త్రిగుణాతీతుడను)

త్రిభిర్గుణమయైర్భావైః ఏభిః సర్వమిదం జగత్ ।
మోహితం నాభిజానాతి మామేభ్యః పరమవ్యయమ్ ॥ 13 ॥

గుణమయైః	= గుణములయొక్క కార్యరూపములైన	ఏభ్యః	= (కనుక) ఈ మూడు గుణములకంటెను
ఏభిః, త్రిభిః, భావైః[2]	= మూడు విధములైన సాత్త్విక, రాజస, తామస భావములచే	పరమ్	= శ్రేష్ఠుడనైన
		అవ్యయమ్	= శాశ్వతుడనైన
		మామ్	= నన్ను
ఇదమ్, సర్వమ్, జగత్	= ఈ సమస్త జగత్తు (ప్రాణి సముదాయము)	న, అభిజానాతి	= (ఆప్రాణి సముదాయము) తెలిసికొనలేకున్నది
మోహితమ్	= మోహితమగుచున్నది		

దైవీ హ్యేషా గుణమయీ మమ మాయా దురత్యయా ।
మామేవ యే ప్రపద్యంతే మాయామేతాం తరంతి తే ॥ 14 ॥

హి	= ఏలననగా	మామ్, ఏవ	= కేవలము, నిరంతరము నన్నే
ఏషా	= ఈ	ప్రపద్యంతే	= భజించుచున్నారో
మమ, మాయా	= నా మాయ	తే	= వారు
దైవీ	= అలౌకికమైనది	ఏతామ్, మాయామ్	= ఈ, మాయను
గుణమయీ	= త్రిగుణాత్మకమైనది	తరంతి	= ఉల్లంఘించి, సంసార సముద్రమునుండి బయటపడుదురు
దురత్యయా	= అధిగమింప సాధ్యముకానిది		
యే	= ఎవరైతే		

న మాం దుష్కృతినో మూఢాః ప్రపద్యంతే నరాధమాః ।
మాయయాపహృతజ్ఞానా ఆసురం భావమాశ్రితాః ॥ 15 ॥

మాయయా	=	మాయచేత	దుష్కృతిన:	=	దుష్కర్మలను ఆచరించువారును అగు
అపహృతజ్ఞానా:	=	అపహృతమైన జ్ఞానముగల వారును			
ఆసురమ్, భావమ్	=	ఆసుర స్వభావమును	మూఢా:	=	మూర్ఖులు
ఆశ్రితా:	=	ఆశ్రయించిన వారును	మామ్	=	నన్ను
నరాధమా:	=	నరులలో అధములును	న, ప్రపద్యంతే	=	భజింపరు

చతుర్విధా భజంతే మాం జనా: సుకృతినోఽర్జున ।
ఆర్తో జిజ్ఞాసురర్థార్థీ జ్ఞానీ చ భరతర్షభ ॥ 16 ॥

భరతర్షభ!	=	ఓ భరతశ్రేష్ఠా!	జిజ్ఞాసు:	=	ఐహిక విషయములపై ఆసక్తిని వీడి, పరమాత్మతత్త్వ జ్ఞానమును పొందుటకు ఇచ్ఛగలవారును
అర్జున!	=	అర్జునా!	చ	=	మఱియు
సుకృతిన:	=	శుభకర్మలను ఆచరించువారై	జ్ఞానీ	=	పరమాత్మ ప్రాప్తినందిన జ్ఞానులును ఐన
అర్థార్థీ	=	సంపదలను కోరువారును	చతుర్విధా:	=	నాలుగువిధములైన
ఆర్త:	=	(శారీరిక, మానసిక సంతాపములకు గురియైన) ఆర్తులును	జనా:	=	భక్తులు
			మామ్	=	నన్ను
			భజంతే	=	భజింతురు

తేషాం జ్ఞానీ నిత్యయుక్త ఏకభక్తిర్విశిష్యతే ।
ప్రియో హి జ్ఞానినోఽత్యర్థమ్ అహం స చ మమ ప్రియ: ॥ 17 ॥

తేషామ్	=	వారిలో	జ్ఞానిన:	=	యథార్థముగ నాతత్త్వమును ఎఱింగిన జ్ఞానికి
నిత్యయుక్త:	=	నిరంతరమునాయందే ఏకీభావస్థితుడును	అహమ్	=	నేను
ఏకభక్తి:	=	అనన్యమైనభక్తిగల	అత్యర్థమ్	=	అత్యంతము
			ప్రియ:	=	ఇష్టుడను
జ్ఞానీ	=	జ్ఞానియైనవాడు	చ	=	మఱియు
విశిష్యతే	=	శ్రేష్ఠుడు	స:, మమ	=	అతడును నాకు
హి	=	ఏలనన	ప్రియ:	=	ఇష్టుడు

ఉదారా: సర్వ ఏవైతే జ్ఞానీ త్వాత్మైవ మే మతమ్ ।
ఆస్థిత: స హి యుక్తాత్మా మామేవానుత్తమాం గతిమ్ ॥ 18 ॥

ఏతే	= ఈ చతుర్విధభక్తులు	సః	= అట్టిభక్తుడు
సర్వే, ఏవ	= అందఱును	యుక్తాత్మా	= తన మనస్సును, బుద్ధిని నాయందే స్థిరముగా నిల్పినవాడై
ఉదారాః	= ఉదారులే	అనుత్తమామ్, గతిమ్	= అత్యుత్తమ గతి స్వరూపమైన
తు	= కాని	మామ్, ఏవ	= నాయందే
జ్ఞానీ	= జ్ఞానియైనవాడు మాత్రము	ఆస్థితః	= స్థితుడై ఉన్నవాడు
ఆత్మా, ఏవ	= (సాక్షాత్తుగా) నా స్వరూపమే, అని		
మే, మతమ్	= నా అభిప్రాయము		
హి	= ఏలనన		

బహూనాం జన్మనామంతే జ్ఞానవాన్ మాం ప్రపద్యతే ।
వాసుదేవః సర్వమితి స మహాత్మా సుదుర్లభః ॥ 19 ॥

బహూనామ్	= అనేకములైన	వాసుదేవః, ఇతి	= వాసుదేవమయమే అని భావించి
జన్మనామ్	= జన్మములయొక్క		
అంతే	= అంతమున (పిదప)	మామ్	= నన్ను
జ్ఞానవాన్	= భగవత్తత్త్వమును ఎఱింగిన జ్ఞాని	ప్రపద్యతే	= భజించును
		సః, మహాత్మా	= అట్టి మహాత్ముడు
సర్వమ్	= సమస్తము	సుదుర్లభః	= లభించుట అరుదు

కామైస్తైస్తైర్హృతజ్ఞానాః ప్రపద్యంతేఽన్యదేవతాః ।
తం తం నియమమాస్థాయ ప్రకృత్యా నియతాః స్వయా ॥ 20 ॥

తైః, తైః, కామైః	= నానావిధములైన ఆయా భోగవాంఛలచే	తమ్, తమ్, నియమమ్	= వారి వారి (ఆయా) నియమములను
హృతజ్ఞానాః	= అపహృతమైన జ్ఞానముగలవారు	ఆస్థాయ	= పాటించి
స్వయా, ప్రకృత్యా	= తమస్వభావములచే	అన్యదేవతాః	= ఇతరదేవతలను
నియతాః	= ప్రేరితులై	ప్రపద్యంతే	= ఆరాధింతురు

యో యో యాం యాం తనుం భక్తః శ్రద్ధయార్చితుమిచ్ఛతి ।
తస్య తస్యాచలాం శ్రద్ధాం తామేవ విదధామ్యహమ్ ॥ 21 ॥

యః,యః,భక్తః	= ఏయే సకామభక్తుడు	శ్రద్ధామ్	= శ్రద్ధను
యామ్, యామ్, తనుమ్	= ఏయే దేవతా స్వరూపమును	తామ్, ఏవ	= ఆ దేవతను గూర్చియే (ఆ దేవతలయందే)
శ్రద్ధయా	= శ్రద్ధతో		
అర్చితుమ్	= పూజించుటకు	అచలామ్	= స్థిరమైనదానినిగా
ఇచ్ఛతి	= కోరుకొనునో	అహమ్	= నేను
తస్య తస్య	= ఆయా భక్తుని	విదధామి	= చేయుదును

స తయా శ్రద్ధయా యుక్తః తస్యారాధనమీహతే ।
లభతే చ తతః కామాన్ మయైవ విహితాన్ హి తాన్ ॥ 22 ॥

సః	=	ఆ భక్తుడు	తతః	=	ఆ దేవతనుండి
తయా, శ్రద్ధయా	=	అట్టిశ్రద్ధతో	మయా,ఏవ	=	నా అనుగ్రహము వలననే
యుక్తః	=	కూడినవాడై	విహితాన్	=	విహితములైన
తస్య, ఆరాధనమ్	=	ఆ దేవతారాధనమునే	తాన్, కామాన్	=	ఆ భోగములను
ఈహతే	=	ఇష్టముతో చేయును	హి	=	నిస్సందేహముగా
చ	=	మఱియు	లభతే	=	పొందును

అంతవత్తు ఫలం తేషాం తద్భవత్యల్పమేధసామ్ ।
దేవాన్ దేవయజో యాంతి మద్భక్తా యాంతి మామపి ॥ 23 ॥

తు	=	అయితే	దేవయజః	=	దేవతలను పూజించువారు
తేషామ్, అల్పమేధసామ్	=	ఆ అల్పబుద్ధుల యొక్క	దేవాన్	=	ఆ దేవతలనే
			యాంతి	=	పొందుదురు
తత్, ఫలమ్	=	ఆ ఫలము	మద్భక్తాః	=	నా భక్తులు
అంతవత్	=	నశ్వరము	మామ్, అపి	=	(కడకు) నన్నే
భవతి	=	అగును	యాంతి	=	పొందుదురు

అవ్యక్తం వ్యక్తిమాపన్నం మన్యంతే మామబుద్ధయః ।
పరం భావమజానంతో మమావ్యయమనుత్తమమ్ ॥ 24 ॥

మమ	=	నాయొక్క	అవ్యక్తమ్	=	ఇంద్రియములకును, మనస్సునకును గోచరింపనివాడనైన
అనుత్తమమ్	=	అత్యుత్తమము			
అవ్యయమ్	=	శాశ్వతము ఐన	మామ్	=	సచ్చిదానందఘన పరమాత్ముడనైన నన్ను
పరమ్, భావమ్	=	పరమభావమును			
			వ్యక్తిమ్, ఆపన్నమ్	=	సామాన్యవ్యక్తినిగా
అబుద్ధయః	=	బుద్ధిహీనులు			
అజానంతః	=	ఎఱుంగనివారై	మన్యంతే	=	తలంచెదరు

నాహం ప్రకాశః సర్వస్య యోగమాయాసమావృతః ।
మూఢోఽయం నాభిజానాతి లోకో మామజమవ్యయమ్ ॥ 25 ॥

యోగమాయా-సమావృతః	= నా యోగమాయచే కప్పబడినవాడనై	మూఢః, లోకః	= మూఢలోకము (అజ్ఞానులు)
అహమ్	= నేను	మామ్	= నన్ను
సర్వస్య	= ప్రతివ్యక్తికిని	అజమ్	= జన్మరహితునిగా
ప్రకాశః, న	= ప్రత్యక్షముగా గోచరించువాడను కాను	అవ్యయమ్	= శాశ్వతునిగా
		న, అభిజానాతి	= తెలిసికొనలేదు (తెలిసికొనలేరు)
అయమ్	= ఈ		

వేదాహం సమతీతాని వర్తమానాని చార్జున ।
భవిష్యాణి చ భూతాని మాం తు వేద న కశ్చన ॥ 26 ॥

అర్జున!	= ఓ అర్జునా!	భూతాని	= ప్రాణులనన్నింటిని గూర్చి
సమతీతాని	= గతించిపోయినట్టివియు	అహమ్	= నేను
చ	= మఱియు	వేద	= ఎఱుంగుదును
వర్తమానాని	= ప్రస్తుత కాలమునందు ఉన్నట్టివియు	తు	= అయితే
		మామ్	= నన్ను
చ	= మఱియు	కశ్చన	= నాయందు శ్రద్ధలేనివాడు ఎవ్వడును
భవిష్యాణి	= రాబోవుకాలమున జన్మించునట్టివియు ఐన	న వేద	= ఎఱుంగడు

ఇచ్ఛాద్వేషసముత్థేన ద్వంద్వమోహేన భారత ।
సర్వభూతాని సమ్మోహం సర్గే యాంతి పరంతప ॥ 27 ॥

భారత!	= ఓ భరతవంశీ!	సర్వభూతాని	= సమస్తప్రాణులును
పరంతప!	= ఓ అర్జునా!		
సర్గే	= (ఈ) జగత్తునందు	సమ్మోహమ్	= అంతులేని వ్యామోహమును
ఇచ్ఛాద్వేషసముత్థేన	= రాగద్వేషములవలన కలిగిన		
ద్వంద్వ-మోహేన	= సుఖదుఃఖాదిద్వంద్వముల ప్రభావమున మోహ కారణముగ	యాంతి	= పొందుచున్నవి

యేషాం త్వంతగతం పాపం జనానాం పుణ్యకర్మణామ్ ।
తే ద్వంద్వమోహనిర్ముక్తా భజంతే మాం దృఢవ్రతాః ॥ 28 ॥

తు	= కాని	ద్వంద్వ మోహ నిర్ముక్తాః	= రాగద్వేషజనితములైన సుఖదుఃఖాదిద్వంద్వ రూపమోహముల నుండి విముక్తులై
పుణ్య-కర్మణామ్	= నిష్కామభావముతో పుణ్యకర్మలను ఆచరించు		
యేషామ్, జనానామ్	= ఏ పురుషులయొక్క	దృఢవ్రతాః	= దృఢనిశ్చయము గలవారై
పాపమ్	= పాపము(లు)		
అంతగతమ్	= నశించిపోవునో	మామ్	= నన్ను
తే	= అట్టివారు (అట్టిభక్తులు)	భజంతే	= భజింతురు

జరామరణమోక్షాయ మామాశ్రిత్య యతంతి యే ।
తే బ్రహ్మ తద్విదుః కృత్స్నమ్ అధ్యాత్మం కర్మ చాఖిలమ్ ॥ 29 ॥

యే	= ఏ పురుషులు	తే	= వారు (ఆపురుషులు)
మామ్	= నన్ను	తత్, బ్రహ్మ	= ఆ పరబ్రహ్మను
ఆశ్రిత్య	= ఆశ్రయించి (శరణుపొంది)	కృత్స్నమ్, అధ్యాత్మమ్	= సంపూర్ణమైన అధ్యాత్మమును
జరామరణ-మోక్షాయ	= జరామరణములనుండి విముక్తికై	చ	= మఱియు
		అఖిలమ్, కర్మ	= సంపూర్ణ కర్మమును
యతంతి	= ప్రయత్నింతురో	విదుః	= తెలిసికొందురు

సాధిభూతాధిదైవం మాం సాధియజ్ఞం చ యే విదుః ।
ప్రయాణకాలేఽపి చ మాం తే విదుర్యుక్తచేతసః ॥ 30 ॥

యే	= ఏ పురుషులు		ఆత్మరూపుడనైయున్న)
సాధిభూతాధి-దైవమ్	= అధిభూత - అధిదైవములతో	మామ్	= నన్ను
చ	= మఱియు	ప్రయాణకాలే, అపి	= ప్రయాణకాలము నందైనను (అవసానసమయమున నైనను)
సాధియజ్ఞమ్	= అధియజ్ఞముతో గూడిన (అందఱికినీ		

విదుః[1]	= ఎఱుంగుదురో	మామ్, చ	= నన్నే
తే	= వారు (ఆ పురుషులు)	విదుః	= ఎఱుంగుదురు (పొందుదురు)
యుక్తచేతసః	= నిశ్చలబుద్ధిగలవారై		

అథ అష్టమోఽధ్యాయః - అక్షరబ్రహ్మయోగః

అర్జున ఉవాచ

కిం తద్బ్రహ్మ కిమధ్యాత్మం కిం కర్మ పురుషోత్తమ ।
అధిభూతం చ కిం ప్రోక్తమ్ అధిదైవం కిముచ్యతే ॥ 1 ॥

పురుషోత్తమ! = ఓ పురుషోత్తమా!		కిమ్ = ఏమి	
తత్ = ఆ		అధిభూతమ్ = అధిభూతము-అని	
బ్రహ్మ = బ్రహ్మము అనగా		కిమ్, ప్రోక్తమ్ = ఏది చెప్పబడినది	
కిమ్ = ఏమి?			
అధ్యాత్మమ్ = అధ్యాత్మము-అనగా		చ = మఱియు	
కిమ్ = ఏమి?		అధిదైవమ్ = అధిదైవము-అని	
కర్మ = కర్మ అనగా		కిమ్, ఉచ్యతే = ఏది చెప్పబడును?	

అధియజ్ఞః కథం కోఽత్ర దేహేఽస్మిన్ మధుసూదన ।
ప్రయాణకాలే చ కథం జ్ఞేయోఽసి నియతాత్మభిః ॥ 2 ॥

అస్మిన్ = ఈ	నియతాత్మభిః = మనస్సును పరమాత్మునియందు లగ్నము చేసిన యోగులచే
దేహే = దేహమునందు	
కథమ్ = (అది) ఎట్లుండును?	కథమ్ = ఎట్లు
చ = మఱియు	జ్ఞేయః, అసి = (నీవు) తెలిసికొనబడుదువు.
ప్రయాణకాలే = అంత్యకాలమున	

శ్రీభగవాన్ ఉవాచ

అక్షరం బ్రహ్మ పరమం స్వభావోఽధ్యాత్మముచ్యతే ।
భూతభావోద్భవకరో విసర్గః కర్మసంజ్ఞితః ॥ 3 ॥

పరమమ్ = సర్వశ్రేష్ఠుడైన	ఉచ్యతే = చెప్పబడును
అక్షరమ్ = శాశ్వతుడైన, పురుషోత్తముని	భూత-భావోద్భవకరః = సకల ప్రాణుల ఉత్పత్తి అభ్యుదయములకు కారణమైన
బ్రహ్మ = బ్రహ్మము అని అందురు	
స్వభావః = స్వస్వరూపము అనగా జీవాత్మ	విసర్గః = త్యాగ (సృష్టించు) క్రియయే
అధ్యాత్మమ్ = అధ్యాత్మము-అని	'కర్మ' సంజ్ఞితః = 'కర్మ'యనబడుమ

అధిభూతం క్షరో భావః పురుషశ్చాధిదైవతమ్ ।
అధియజ్ఞోఽహమేవాత్ర దేహే దేహభృతాం వర ॥ 4 ॥

దేహభృతామ్ వర!	= దేహధారులలో శ్రేష్ఠుడవైన ఓ అర్జునా!		అధిదైవతమ్	= అధిదైవము
			చ	= మఱియు
భావః, క్షరః	= ఉత్పత్తి, వినాశశీలములైన పదార్థములన్నియును		అత్ర, దేహే	= ఈ దేహము(ల)లో అంతర్యామిగానున్న
అధిభూతమ్	= అధిభూతములు అనబడును		అహమ్, ఏవ	= నేనే (వాసుదేవుడనే)
పురుషః[1]	= హిరణ్మయుడైన పురుషుడు		అధియజ్ఞః	= అధియజ్ఞమును

అంతకాలే చ మామేవ స్మరన్ ముక్త్వా కలేవరమ్ ।
యః ప్రయాతి స మద్భావం యాతి నాస్త్యత్ర సంశయః ॥ 5 ॥

యః	= ఎవడు	సః	= ఆపురుషుడు
అంతకాలే, చ	= అంత్యకాలమునందును	మద్భావమ్	= నాస్వరూపమునే (నన్నే)
మామ్, ఏవ	= నన్నే		
స్మరన్	= స్మరించుచు	యాతి	= పొందును
కలేవరమ్	= శరీరమును	అత్ర	= ఈ విషయమున
ముక్త్వా	= వీడి	సంశయః	= సందేహము
ప్రయాతి	= పోవునో	న, అస్తి	= లేదు

యం యం వాపి స్మరన్ భావం త్యజత్యంతే కలేవరమ్ ।
తం తమేవైతి కౌంతేయ సదా తద్భావభావితః ॥ 6 ॥

కౌంతేయ!	= ఓ కుంతీసుతా!	త్యజతి	= త్యజించునో
అంతే	= (ఏమనుష్యుడు) అంత్యకాలమునందు	తమ్, తమ్, ఏవ	= ఆయా స్వరూపములనే
యమ్, యమ్	= ఏయే	ఏతి	= పొందును
భావమ్, వా, అపి	= భావము(ల)ను	సదా	= (ఏలనన) నిరంతరము
స్మరన్	= స్మరించుచు	తద్భావభావితః	= (అతడు) ఆభావములచే ప్రభావితుడు అగును
కలేవరమ్	= శరీరమును		

తస్మాత్ సర్వేషు కాలేషు మామనుస్మర యుధ్య చ ।
మయ్యర్పితమనోబుద్ధిః మామేవైష్యస్యసంశయమ్ ॥ 7 ॥

తస్మాత్	= అందువలన (ఓ అర్జునా!)	మయి	= నాయందే
సర్వేషు	= సమస్తమైన	అర్పిత-మనోబుద్ధిః	= మనస్సును, బుద్ధిని నిమగ్నమొనర్చిన వాడవై
కాలేషు	= కాలములయందును		
మామ్	= నన్ను		
అనుస్మర	= స్మరించుచుండుము	అసంశయమ్	= నిస్సందేహముగా
చ	= మఱియు	మామ్,ఏవ	= నన్నే
యుధ్య	= యుద్ధమును చేయుము	ఏష్యసి	= పొందగలవు

అభ్యాసయోగయుక్తేన చేతసా నాన్యగామినా ।
పరమం పురుషం దివ్యం యాతి పార్థానుచింతయన్ ॥ 8 ॥

పార్థ!	= ఓ పార్థా!	చేతసా	= మనస్సుతో
అభ్యాసయోగ-యుక్తేన	= పరమేశ్వరుని ధ్యానయోగసాధనయందే నిమగ్నమైన	(పురుషః	= మనుష్యుడు)
		అనుచింతయన్	= అనుక్షణము స్మరించుచు
		పరమమ్	= సర్వశ్రేష్ఠుడైన
న, అన్యగామినా	= మఱియొక విషయమునే చింతింపనట్టి	దివ్యమ్, పురుషమ్	= అపురుషోత్తముని
		యాతి	= పొందును

కవిం పురాణమనుశాసితారమ్
అణోరణీయాంసమనుస్మరేద్య: ।
సర్వస్య ధాతారమచింత్యరూపమ్
ఆదిత్యవర్ణం తమస: పరస్తాత్ ॥ 9 ॥

య:	=	ఏ పురుషుడు	అచింత్యరూపమ్	=	అచింత్యరూపుడును
కవిమ్	=	సర్వజ్ఞుడును	ఆదిత్యవర్ణమ్	=	సూర్యుని వలె నిత్యచేతన ప్రకాశరూపుడును
పురాణమ్	=	అనాదియు	తమస:, పరస్తాత్	=	అజ్ఞానమును పారద్రోలు వాడును ఐన సచ్చిదానంద ఘనపరమాత్మను
అనుశాసితారమ్[1]	=	అందరిని శాసించువాడును			
అణో:	=	అణువుకంటెను			
అణీయాంసమ్	=	సూక్ష్మమైనవాడును			
సర్వస్య, ధాతారమ్	=	సకలప్రాణులను ధరించి, పోషించువాడును	అనుస్మరేత్	=	అనుక్షణము స్మరించునో.....

ప్రయాణకాలే మనసాచలేన
భక్త్యా యుక్తో యోగబలేన చైవ ।
భ్రువోర్మధ్యే ప్రాణమావేశ్య సమ్యక్
స తం పరం పురుషముపైతి దివ్యమ్ ॥ 10 ॥

స:	=	అట్టి	చ	=	మఱియు
భక్త్యా, యుక్త:	=	భక్తిగలపురుషుడు	అచలేన	=	నిశ్చలమైన
ప్రయాణకాలే	=	అంత్యకాలమున	మనసా	=	మనస్సుతో
యోగబలేన	=	యోగబలముచే	(స్మరన్)	=	(స్మరించుచు)
భ్రువో:, మధ్యే	=	భ్రూమధ్య ప్రదేశమున	తమ్	=	ఆ
			దివ్యమ్	=	దివ్యుడును
ప్రాణమ్	=	ప్రాణమును	పరమ్, పురుషమ్, ఏవ	=	పరమపురుషుడును ఐన పరమాత్మనే
సమ్యక్	=	చక్కగా			
ఆవేశ్య	=	నిలిపి	ఉపైతి	=	పొందు(చేరు)ను

యదక్షరం వేదవిదో వదంతి
విశంతి యద్యతయో వీతరాగాః ।
యదిచ్ఛంతో బ్రహ్మచర్యం చరంతి
తత్తే పదం సంగ్రహేణ ప్రవక్ష్యే ॥ 11 ॥

వేదవిదః	=	వేదవిదులైన విద్వాంసులు	ఇచ్ఛంతః	=	కోరుకొనువారై బ్రహ్మచారులు
యత్	=	ఏ సచ్చిదానందఘన పరమాత్మను	బ్రహ్మచర్యమ్	=	బ్రహ్మచర్య వ్రతమును
అక్షరమ్	=	శాశ్వతునిగా	చరంతి	=	ఆచరించుచున్నారో
వదంతి	=	చెప్పుదురో	తత్	=	అట్టి
వీతరాగాః	=	ఆసక్తిరహితులైన	పదమ్	=	పరమపదమును గూర్చి
యతయః	=	యత్నశీలురైన సన్న్యాసులు	తే	=	నీకు
యత్	=	ఏపరమపదమును	సంగ్రహేణ	=	సంక్షిప్తముగా
విశంతి	=	ప్రవేశించుచున్నారో	ప్రవక్ష్యే	=	చెప్పెదను
యత్	=	ఏ పరమపదమును			

సర్వద్వారాణి సంయమ్య మనో హృది నిరుధ్య చ ।
మూర్ధ్న్యాధాయాత్మనః ప్రాణమ్ ఆస్థితో యోగధారణామ్ ॥ 12 ॥
ఓమిత్యేకాక్షరం బ్రహ్మ వ్యాహరన్ మామనుస్మరన్ ।
యః ప్రయాతి త్యజన్ దేహం స యాతి పరమాం గతిమ్ ॥ 13 ॥

సర్వద్వారాణి	=	సర్వేంద్రియములను	నిరుధ్య	=	స్థిరమునర్చి
సంయమ్య	=	నిగ్రహించి	ప్రాణమ్	=	(అట్లు వశమైనమనస్సు ద్వారా) ప్రాణమును
చ	=	అట్లే			
మనః	=	మనస్సును	మూర్ధ్ని	=	మూర్ధస్థానము (సహస్రారము) నందు
హృది	=	హృదయమునందు			
ఆధాయ	=	స్థిరముగా ఉంచి	మామ్	=	నిర్గుణ పరబ్రహ్మనైన నన్ను
ఆత్మనః	=	పరమాత్మ యొక్క			
యోగధారణామ్	=	ధ్యానమునందే	అనుస్మరన్	=	చింతనచేయుచు
ఆస్థితః	=	నిమగ్నుడై	దేహమ్	=	శరీరమును
యః	=	ఏపురుషుడు	త్యజన్	=	త్యజించుచు
ఓమ్, ఇతి	=	'ఓమ్' అను	ప్రయాతి	=	వెళ్ళిపోవుచున్నాడో
ఏకాక్షరమ్ బ్రహ్మ	=	ఏకాక్షరరూప బ్రహ్మమును	సః	=	ఆపురుషుడు
			పరమామ్,గతిమ్	=	పరమగతిని
వ్యాహరన్	=	ఉచ్చరించుచు	యాతి	=	పొందును

అనన్యచేతాః సతతం యో మాం స్మరతి నిత్యశః ।
తస్యాహం సులభః పార్థ నిత్యయుక్తస్య యోగినః ॥ 14 ॥

పార్థ!	=	ఓపార్థా!	స్మరతి	=	స్మరించునో
యః	=	ఏయోగి	తస్య	=	ఆ
(మయి)	=	(నాయందు)	నిత్యయుక్తస్య	=	సంతతము మత్పరాయణుడైన
అనన్యచేతాః	=	అనన్యచిత్తుడై	యోగినః	=	యోగికి
నిత్యశః	=	సర్వదా	అహమ్	=	నేను
సతతమ్	=	నిరంతరము	సులభః	=	సులభుడను (సులభముగా లభింతును)
మామ్	=	పురుషోత్తముడ నైననన్ను			

మాముపేత్య పునర్జన్మ దుఃఖాలయమశాశ్వతమ్ ।
నాప్నువంతి మహాత్మానః సంసిద్ధిం పరమాం గతాః ॥ 15 ॥

పరమామ్	=	అత్యుత్తమమైన	**ఉపేత్య**	=	పొంది (పొందిన పిమ్మట)
సంసిద్ధిమ్	=	సిద్ధిని	**దుఃఖాలయమ్**	=	దుఃఖములకు నిలయమైన
గతాః	=	పొందినట్టి	**అశాశ్వతమ్**	=	క్షణభంగురమైన
మహాత్మానః	=	మహాత్ములు	**పునర్జన్మ**	=	పునర్జన్మను
మామ్	=	నన్ను	**న, అప్నువంతి**	=	పొందనే పొందరు

ఆబ్రహ్మభువనాల్లోకాః పునరావర్తినోఽర్జున ।
మాముపేత్య తు కౌంతేయ పునర్జన్మ న విద్యతే ॥ 16 ॥

అర్జున!	=	ఓ అర్జునా!	తు, కౌంతేయ!	=	అయితే ఓ అర్జునా!
ఆబ్రహ్మ-భువనాత్	=	బ్రహ్మలోక పర్యంతముగల	మామ్	=	నన్ను
లోకాః	=	సమస్తలోకములును	ఉపేత్య	=	పొందుట వలన
పునరావర్తినః[1]	=	పునరావృత్తములు	పునర్జన్మ	=	పునర్జన్మ
			న, విద్యతే	=	ఉండదు

సహస్రయుగపర్యంతమ్ అహర్యద్బ్రహ్మణో విదుః ।
రాత్రిం యుగసహస్రాంతాం తేఽహోరాత్రవిదో జనాః ॥ 17 ॥

యత్	=	ఏది	రాత్రిమ్	=	'రాత్రి' నిగాను
సహస్రయుగ పర్యంతమ్	=	వేయిచతుర్యుగముల కాలము	**(యే)**	=	ఏ పురుషులు
బ్రహ్మణః	=	బ్రహ్మకు	విదుః[1]	=	ఎఱుంగుదురో
అహః	=	పగలు–అనియు	**తే, జనాః**	=	అట్టి యోగులు
(యామ్)	=	ఏది			
యుగసహస్రాంతామ్	=	అట్టి వేయి చతుర్యుగముల కాలమును	అహోరాత్రవిదః	=	కాలతత్త్వమును నిజముగా నెఱిగినవారు

అవ్యక్తాద్వ్యక్తయః సర్వాః ప్రభవంత్యహరాగమే ।
రాత్ర్యాగమే ప్రలీయంతే తత్రైవావ్యక్తసంజ్ఞకే ॥ 18 ॥

సర్వాః, వ్యక్తయః	=	చరాచర ప్రాణులన్నియును			అగును మఱియు
అహరాగమే	=	బ్రహ్మయొక్క పగటికాలము ప్రారంభముకాగానే	రాత్ర్యాగమే	=	బ్రహ్మయొక్క రాత్రి కాలము ప్రారంభము కాగానే
అవ్యక్తాత్	=	అవ్యక్తమునుండి	తత్ర, అవ్యక్తసంజ్ఞకే, ఏవ	=	అవ్యక్తమను పేరుగల బ్రహ్మము యొక్క సూక్ష్మ శరీరమునందే
ప్రభవంతి	=	ఉత్పన్నములు (ప్రకటితములు)	ప్రలీయంతే	=	లీనమగును

భూతగ్రామః స ఏవాయం భూత్వా భూత్వా ప్రలీయతే ।
రాత్ర్యాగమేఽవశః పార్థ ప్రభవత్యహరాగమే ॥ 19 ॥

పార్థ!	=	అర్జునా!	అవశః	=	ప్రకృతివశమున
సః, ఏవ	=	అట్టి (ఉపర్యుక్తమైన)	రాత్ర్యాగమే	=	రాత్రి ప్రవేశకాలమునందు
అయమ్	=	ఈ	ప్రలీయతే	=	లీనమగును మరియు
భూతగ్రామః	=	భూతసముదాయము	అహరాగమే	=	దినప్రవేశ కాలమునందు
భూత్వా, భూత్వా	=	మఱల మఱల ఉత్పన్నమగుచు	ప్రభవతి	=	(మరల) ఉత్పన్నమగును

పరస్తస్మాత్తు భావోఽన్యోఽవ్యక్తోఽవ్యక్తాత్ సనాతనః ।
యః స సర్వేషు భూతేషు నశ్యత్సు న వినశ్యతి ॥ 20 ॥

తు	=	అయితే	అవ్యక్తః	=	అవ్యక్తమైన
తస్మాత్, అవ్యక్తాత్	=	ఆ అవ్యక్తముకంటెను	భావః	=	భావముగలదో
పరః	=	అత్యంత పరమైనది	సః	=	ఆ పరమ దివ్యపురుషుడు
అన్యః	=	విలక్షణమైన మఱియొకటి	సర్వేషు	=	సమస్తమైన
			భూతేషు	=	భూతములు
యః	=	ఏ	నశ్యత్సు	=	నశించిపోవుచున్నను
సనాతనః	=	సనాతనమైన	న, వినశ్యతి	=	నశించిపోడు

అవ్యక్తోఽక్షర ఇత్యుక్తః తమాహుః పరమాం గతిమ్ ।
యం ప్రాప్య న నివర్తంతే తద్ధామ పరమం మమ ॥ 21 ॥

అవ్యక్తః	=	ఈ అవ్యక్తమే	ఆహుః	=	పలుకుదురు (వ్యవహరింతురు)
అక్షరః, ఇతి	=	అక్షరమనియు			
ఉక్తః	=	చెప్పబడును	యమ్	=	ఏ పరమగతిని

తమ్	= 'అక్షరము' అని వ్యవహరింపబడు ఆ అవ్యక్తభావమునే	ప్రాప్య	= పొంది
		న, నివర్తంతే	= (మఱల) తిరిగిరారో
		తత్	= అది
పరమామ్, గతిమ్	= పరమగతి అనియు	మమ	= నాయొక్క
		పరమమ్, ధామ	= పరంధామము

పురుషః స పరః పార్థ భక్త్యా లభ్యస్త్వనన్యయా ।
యస్యాంతఃస్థాని భూతాని యేన సర్వమిదం తతమ్ ॥ 22 ॥

యేన	= ఏ సచ్చిదానంద ఘనపరమాత్మచేత	పురుషః, తు	= పురుషోత్తముడు (అనగా సనాతన - అవ్యక్త పరమాత్మ) అయితే
ఇదమ్	= ఈ		
సర్వమ్	= సమస్తమైన జగత్తు		
తతమ్[1]	= పరిపూర్ణమైయున్నదో	అనన్యయా, భక్త్యా[2]	= అనన్యమైన భక్తితో మాత్రమే
సః	= ఆ		
పరః	= సర్వశ్రేష్ఠుడైన	లభ్యః	= లభ్యుడు (అగును)

వేదేషు యజ్ఞేషు తపస్సు చైవ
దానేషు యత్పుణ్యఫలం ప్రదిష్టమ్ ।
అత్యేతి తత్సర్వమిదం విదిత్వా
యోగీ పరం స్థానముపైతి చాద్యమ్ ॥ 28 ॥

యోగీ	= యోగియైన పురుషుడు	యత్	= ఏ
ఇదమ్	= ఈ తత్త్వరహస్యమును	పుణ్యఫలమ్, ప్రదిష్టమ్	= పుణ్యఫలము చెప్పబడినదో
విదిత్వా	= తెలిసికొని		
వేదేషు	= వేద(పఠన)ముల యందును	తత్, సర్వమ్	= ఆ సమస్త ఫలమును
చ	= మఱియు	ఏవ	= నిస్సందేహముగా
యజ్ఞేషు	= యజ్ఞముల (చేయుట) యందును	అత్యేతి	= అధిగమించును
		చ	= మఱియు
తపస్సు	= తపస్సుల (ఆచరించుట) యందును	ఆద్యమ్	= సనాతనమైన
		పరమ్, స్థానమ్	= పరమపదమును
దానేషు	= దానముల (చేయుట) యందును	ఉపైతి	= పొందును

అథ నవమోఽధ్యాయః - రాజవిద్యారాజగుహ్యయోగః

శ్రీభగవాన్ ఉవాచ

ఇదం తు తే గుహ్యతమం ప్రవక్ష్యామ్యనసూయవే ।
జ్ఞానం విజ్ఞానసహితం యద్జ్ఞాత్వా మోక్ష్యసేఽశుభాత్ ॥ 1 ॥

యత్, తు	= దేనినయితే	గుహ్యతమమ్	= పరమగోప్యమైన
జ్ఞాత్వా	= తెలిసికొనుటవలన	విజ్ఞానసహితమ్	= విజ్ఞానసహితమైన

అశుభాత్	=	దుఃఖరూపసంసారము నుండి	జ్ఞానమ్	=	జ్ఞానమును
మోక్ష్యసే	=	ముక్తుడవయ్యెదవో	అనసూయవే	=	దోషదృష్టిలేనివాడవైన
(తత్)	=	అట్టి	తే	=	నీకు
ఇదమ్	=	ఈ	ప్రవక్ష్యామి	=	(మఱల) సమగ్రముగా వివరించెదను.

రాజవిద్యా రాజగుహ్యం పవిత్రమిదముత్తమమ్ ।
ప్రత్యక్షావగమం ధర్మ్యం సుసుఖం కర్తుమవ్యయమ్ ॥ 2 ॥

ఇదమ్	=	ఈ విజ్ఞానసహిత జ్ఞానము	ప్రత్యక్షావగమమ్	=	ప్రత్యక్షముగా ఫలములను ఇచ్చునది
రాజవిద్యా, రాజగుహ్యమ్	=	అన్ని విద్యలకును తలమానికము, సమస్త గోప్యవిషయములకును శిరోభూషణము	ధర్మ్యమ్	=	ధర్మయుక్తము
			కర్తుమ్	=	సాధన చేయుటకు
పవిత్రమ్	=	మిక్కిలి పవిత్రమైనది	సుసుఖమ్	=	మిక్కిలి సుగమమైనది
ఉత్తమమ్	=	అత్యుత్తమము	అవ్యయమ్	=	శాశ్వతమైనది.

అశ్రద్దధానాః పురుషా ధర్మస్యాస్య పరంతప ।
అప్రాప్య మాం నివర్తంతే మృత్యుసంసారవర్త్మని ॥ 3 ॥

పరంతప!	=	ఓ పరంతపా!	మామ్	=	నన్ను
అస్య	=	(పైన పేర్కొనబడిన) ఈ	అప్రాప్య	=	పొందక
ధర్మస్య	=	ధర్మమార్గమునందు	మృత్యుసంసారవర్త్మని	=	మృత్యురూప సంసార చక్రమున
అశ్రద్దధానాః	=	శ్రద్ధారహితులైన			
పురుషాః	=	పురుషులు	నివర్తంతే	=	పరిభ్రమించుచుందురు.

మయా తతమిదం సర్వం జగదవ్యక్తమూర్తినా ।
మత్స్థాని సర్వభూతాని న చాహం తేష్వవస్థితః ॥ 4 ॥

అవ్యక్తమూర్తినా	=	నిరాకారపరబ్రహ్మనైన	మత్స్థాని	=	(నా సంకల్పమును ఆధారముగాగొని) నా యందే అంతర్గతములై యున్నవి (కాని)
మయా	=	నాచేత			
ఇదమ్	=	ఈ			
సర్వమ్	=	సమస్తమైన			
జగత్	=	జగత్తు	అహమ్	=	నేను
తతమ్	=	(నీటితో మంచువలె) పరిపూర్ణమైయున్నది	తేషు	=	వాటియందు
చ	=	మఱియు	న, అవస్థితః	=	(వాస్తవముగా) స్థితుడమకాను.
సర్వభూతాని	=	ప్రాణులన్నియును			

న చ మత్స్థాని భూతాని పశ్య మే యోగమైశ్వరమ్ ।
భూతభృన్న చ భూతస్థో మమాత్మా భూతభావనః ॥ 5 ॥

భూతాని = ఆ ప్రాణులన్నియును
మత్స్థాని, న = నాయందు స్థిరముగా లేవు, కాని
మే = నాయొక్క
ఐశ్వరమ్ = ఈశ్వరీయమైన
యోగమ్ = యోగశక్తిని
పశ్య = చూడుము
భూతభావనః = భూతములను సృష్టించువాడను
చ = మఱియు
భూతభృత్, చ= భూతములను ధరించువాడను, భరించువాడను నేనేయైనను
మమ, ఆత్మా = నా ఆత్మ (వాస్తవముగా)
భూతస్థః, న = ఆ భూతముల యందు స్థితమైయుండదు.

యథాకాశస్థితో నిత్యం వాయుః సర్వత్రగో మహాన్ ।
తథా సర్వాణి భూతాని మత్స్థానీత్యుపధారయ ॥ 6 ॥

సర్వత్రగః = అంతటను సంచరించునట్టి
మహాన్ = మిక్కిలి విస్తృతమైన
వాయుః = (ఆకాశమునుండియే ఉత్పన్నమైన) వాయువు
యథా = ఎట్లు
నిత్యమ్ = నిరంతరము
ఆకాశస్థితః = ఆకాశమునందే స్థితమైయుండునో
తథా = అట్లే
భూతాని = నా సంకల్పమువలననే ఉత్పన్నములైన భూతములు (ప్రాణులు)
సర్వాణి = అన్నియును
మత్స్థాని = నా యందే స్థితమై యున్నవి
ఇతి = అని
ఉపధారయ = ఎఱుంగుము.

సర్వభూతాని కౌంతేయ ప్రకృతిం యాంతి మామికామ్ ।
కల్పక్షయే పునస్తాని కల్పాదౌ విసృజామ్యహమ్ ॥ 7 ॥

కౌంతేయ! = ఓ కౌంతేయా!
కల్పక్షయే = కల్పాంతమునందు
సర్వభూతాని = భూతములన్నియును
మామికామ్, ప్రకృతిమ్ = నా ప్రకృతినే
యాంతి = చేరును (ప్రకృతిలో లీనమగును)
కల్పాదౌ = (మఱియు) కల్పాది యందు
తాని = వాటిని
పునః = మఱల
అహమ్ = నేను
విసృజామి = సృష్టించుచుందుము.

ప్రకృతిం స్వామవష్టభ్య విసృజామి పునః పునః ।
భూతగ్రామమిమం కృత్స్నమ్ అవశం ప్రకృతేర్వశాత్ ॥ 8 ॥

(అహమ్) = నేను
స్వామ్, ప్రకృతిమ్ = స్వీయప్రకృతిని (నామూలప్రకృతిని)
అవష్టభ్య = స్వీకరించి
ప్రకృతేః, వశాత్ = తమతమ స్వభావ వశమున
అవశమ్ = పరతంత్రమైయున్న
ఇమమ్ = ఈ
కృత్స్నమ్ = సమస్తమైన
భూతగ్రామమ్ = భూత సముదాయమును
పునః, పునః = మాటిమాటికిని
విసృజామి = (వాటి కర్మాను సారము) సృష్టించుచుందును

అవజానంతి మాం మూఢా మానుషీం తనుమాశ్రితమ్ ।
పరం భావమజానంతో మమ భూతమహేశ్వరమ్ ॥ 11 ॥

మమ = నాయొక్క
పరమ్, భావమ్[1] = పరమభావమును
అజానంతః = ఎఱుగనివారై
మూఢాః = అజ్ఞానులు
భూత మహేశ్వరమ్ = సకలప్రాణులకును మహేశ్వరుడను

మానుషీమ్, తనుమ్ ఆశ్రితమ్ = (లోక కల్యాణార్థము) మానుష శరీరమును ఆశ్రయించిన (స్వీకరించిన)వాడను ఐన
మామ్ = నన్ను
అవజానంతి = తక్కువగా ఊహింతురు

సతతం కీర్తయంతో మాం యతంతశ్చ దృఢవ్రతాః ।
నమస్యంతశ్చ మాం భక్త్యా నిత్యయుక్తా ఉపాసతే ॥ 14 ॥

దృఢవ్రతాః = అట్టి దృఢనిశ్చయము గల భక్తులు
సతతమ్ = నిరంతరము (వాద్యబృందముతో)
కీర్తయంతః, చ = (నా నామ గుణములను) కీర్తించుచుందురు
యతంతః, చ = (నన్ను చేరుటకు) యత్నించుచుందురు

మామ్ = నన్నుగూర్చి
నమస్యంతః = నమస్కరించు చుందురు
నిత్యయుక్తాః = నా ధ్యానమునందే నిమగ్నులగు చుందురు
భక్త్యా = అనన్యభక్తితో
మామ్ = నన్ను
ఉపాసతే = ఉపాసించుచుందురు

జ్ఞానయజ్ఞేన చాప్యన్యే యజంతో మాముపాసతే ।
ఏకత్వేన పృథక్త్వేన బహుధా విశ్వతోముఖమ్ ॥ 15 ॥

అన్యే = మఱికొందఱు జ్ఞాన యోగులు
మామ్ = నిర్గుణ నిరాకార బ్రహ్మనైన నన్ను
జ్ఞానయజ్ఞేన = జ్ఞానయజ్ఞము ద్వారా
ఏకత్వేన = అభేదభావముతో

యజంతః = పూజింతురు
అపి, చ = మఱికొందఱు
బహుధా = అనేకవిధములుగానున్న
విశ్వతో ముఖమ్ = నా విరాట్ స్వరూపమును
పృథక్త్వేన = పృథగ్భావముతో
ఉపాసతే = ఉపాసింతురు

గతిర్భర్తా ప్రభుః సాక్షీ నివాసః శరణం సుహృత్ ।
ప్రభవః ప్రలయః స్థానం నిధానం బీజమవ్యయమ్ ॥ 18 ॥

గతిః = పరమగతియైన పరంధామమును
భర్తా = భరించి, పోషించు వాడను
ప్రభుః = అందఱికిని స్వామిని
సాక్షీ = అందఱి మంచి చెడ్డలను చూచువాడను
(అహమ్, ఏవ)= నేనే

సుహృత్ = సుహృత్తును
ప్రభవః, ప్రలయః = అందఱి ఉత్పత్తి, ప్రలయములకు హేతువును
స్థానమ్ = వారి స్థితికి ఆధారమును
నిధానమ్ = నిధానమును (పెన్నిధిని)
అవ్యయమ్ = శాశ్వతమైన

నివాసస్థానమును శరణుపొందదగినవాడమ		బీజమ్	= కారణమును
		(అహమ్, ఏవ)	= నేనే

తపామ్యహమహం వర్షం నిగృహ్ణామ్యుత్సృజామి చ ।
అమృతం చైవ మృత్యుశ్చ సదసచ్చాహమర్జున ॥ 19 ॥

అర్జున!	= ఓ అర్జునా!	ఉత్సృజామి	= వర్షించుచున్నాను
అహమ్	= నేను	అహమ్, ఏవ	= నేనే
తపామి	= సూర్యరూపమున తపించుచున్నాను	అమృతమ్	= అమృతమును
		చ	= మఱియు
వర్షమ్	= (సముద్రములనుండి) వర్షజలములను	మృత్యుః, చ	= మృత్యువును
		సత్, అసత్, చ	= సత్తును, అసత్తును గూడ
నిగృహ్ణామి	= ఆకర్షించుచున్నాను		
చ	= మఱియు	అహమ్, (ఏవ)	= నేనే.

త్రైవిద్యా మాం సోమపాః పూతపాపా
యజ్ఞైరిష్ట్వా స్వర్గతిం ప్రార్థయంతే ।
తే పుణ్యమాసాద్య సురేంద్రలోకమ్
అశ్నంతి దివ్యాన్ దివి దేవభోగాన్ ॥ 20 ॥

త్రైవిద్యాః	= ఋగ్యజుస్సామవేదములచే ప్రోక్తములైన సకామకర్మలను ఆచరించువారును	యజ్ఞైః	= యజ్ఞములద్వారా
		మామ్	= నన్ను
		ఇష్ట్వా	= పూజించి
		స్వర్గతిమ్	= స్వర్గప్రాప్తిని
సోమపాః	= సోమరసపానము చేయువారును	ప్రార్థయంతే	= అర్థించుచుందురు
		తే	= ఆ పురుషులు
పూతపాపాః[1]	= పాపరహితులును అగు పురుషులు	పుణ్యమ్	= పుణ్యఫలరూపమైన
		సురేంద్రలోకమ్	= స్వర్గలోకమును
ఆసాద్య	= పొంది	దేవభోగాన్	= దేవభోగములను
దివి	= స్వర్గమునందు	అశ్నంతి	= అనుభవింతురు.
దివ్యాన్	= దివ్యములైన		

తే తం భుక్త్వా స్వర్గలోకం విశాలం
క్షీణే పుణ్యే మర్త్యలోకం విశంతి ।
ఏవం త్రయీధర్మమనుప్రపన్నా
గతాగతం కామకామా లభంతే ॥ 21 ॥

తే	= ఆ పురుషులు	త్రయీధర్మమ్	= (స్వర్గప్రాప్తి సాధనములైన) వేద త్రయ విహిత సకామ కర్మఫలము(ల)ను
తమ్	= ఆ		
విశాలమ్	= విశాలములైన		
స్వర్గలోకమ్	= స్వర్గలోకభోగములను	అనుప్రపన్నాః	= ఆశ్రయించువారును
భుక్త్వా	= అనుభవించి	కామకామాః	= భోగములను ఆసించువారై
పుణ్యే	= పుణ్యములు	గతాగతమ్	= స్వర్గమర్త్యలోకముల

క్షీణే	= క్షీణింపగనే		మధ్య రాకపోకలను,
మర్త్యలోకమ్	= మనుష్యలోకమును	లభంతే	= పొందుదురు (సాగింతురు).
విశంతి	= ప్రవేశింతురు		(పుణ్యప్రభావముచే
ఏవమ్	= ఈ ప్రకారముగా		స్వర్గమునకు పోవుదురు.
			పుణ్యము క్షీణింపగానే
			మర్త్యలోకమునకు వచ్చెదరు).

అనన్యాశ్చింతయంతో మాం యే జనాః పర్యుపాసతే ।
తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమం వహామ్యహమ్ ॥ 22 ॥

యే, అనన్యాః, జనాః	= అనన్యభక్తులైన ఏ పురుషులు	నిత్యాభియుక్తానామ్	= నిరంతరము నన్నే చింతించునట్టి
మామ్	= పరమేశ్వరుడనైన నన్ను	తేషామ్	= ఆ పురుషుల యొక్క
చింతయంతః	= నిరంతరము చింతించుచు (ఉన్నవారై)	యోగక్షేమమ్[1]	= యోగక్షేమములను
పర్యుపాసతే	= (నిష్కామభావముతో) సేవింతురో	అహమ్	= నేనే (స్వయముగా)
		వహామి	= వహింతును.

యేఽప్యన్యదేవతా భక్తా యజంతే శ్రద్ధయాన్వితాః ।
తేఽపి మామేవ కౌంతేయ యజంత్యవిధిపూర్వకమ్ ॥ 23 ॥

కౌంతేయ!	= ఓ కుంతీసుతా!	యజంతే	= పూజింతురో
అపి	= అయినప్పటికిని	తే, అపి	= వారుకూడ
యే	= ఏ	మామ్, ఏవ	= నన్నే
భక్తాః	= సకామ భక్తులు	యజంతి	= పూజించుచున్నారు
శ్రద్ధయాన్వితాః	= శ్రద్ధాదరములుగలవారై		కాని, వారి పూజలు
అన్యదేవతాః	= ఇతర దేవతలను	అవిధిపూర్వకమ్	= విధ్యుక్తములు కానివి

అహం హి సర్వయజ్ఞానాం భోక్తా చ ప్రభురేవ చ ।
న తు మామభిజానంతి తత్త్వేనాతశ్చ్యవంతి తే ॥ 24 ॥

హి	= ఏలనన	మామ్	= పరమేశ్వరుడనైన నన్ను
సర్వయజ్ఞానామ్	= సకలయజ్ఞములకును	తత్త్వేన	= తత్త్వపూర్వకముగా
భోక్తా	= భోక్తయును		(నాపరమేశ్వర
చ	= మఱియు		తత్త్వమును)
ప్రభుః, చ	= స్వామియును	న, అభిజానంతి	= ఎఱుంగరు
అహమ్, ఏవ	= నేనే	అతః	= ఇందువలన
తు	= కాని	చ్యవంతి	= పతనమగుదురు
తే	= వారు		(పునర్జన్మను పొందుదురు)

యాంతి దేవవ్రతా దేవాన్ పితౄన్ యాంతి పితృవ్రతాః ।
భూతాని యాంతి భూతేజ్యా యాంతి మద్యాజినోఽపి మామ్ ॥ 25 ॥

దేవవ్రతాః	=	దేవతలను పూజించువారు	పితౄన్	=	పితృలోకములను
దేవాన్	=	దేవతలను	యాంతి	=	పొందుదురు
యాంతి	=	పొందుదురు	భూతేజ్యాః	=	భూతప్రేతములను అర్చించువారు
పితృవ్రతాః	=	పితరులను సేవించువారు	భూతాని	=	భూతప్రేతరూపములను
			యాంతి	=	పొందుదురు
మద్యాజినః	=	నన్ను ఆరాధించు భక్తులు	మామ్, అపి	=	నన్నే
			యాంతి	=	పొందుదురు.[1]

అపి చేత్ సుదురాచారో భజతే మామనన్యభాక్ ।
సాధురేవ స మంతవ్యః సమ్యగ్వ్యవసితో హి సః ॥ 30 ॥

సుదురాచారః, అపి	=	మిక్కిలి దురాచారుడైన వాడును	సాధుః, ఏవ	=	సత్పురుషుడుగానే
అనన్యభాక్	=	అనన్య భావముతో నాభక్తుడై	మంతవ్యః	=	భావింపదగినవాడు
మామ్	=	నన్ను	హి	=	ఏలనన
భజతే, చేత్	=	భజించినట్లయితే	సః	=	అతడు
సః	=	అతడు	సమ్యక్	=	యథార్థముగా
			వ్యవసితః	=	నిశ్చయబుద్ధిగలవాడు.

క్షిప్రం భవతి ధర్మాత్మా శశ్వచ్ఛాంతిం నిగచ్ఛతి ।
కౌంతేయ ప్రతిజానీహి న మే భక్తః ప్రణశ్యతి ॥ 31 ॥

కౌంతేయ!	=	ఓ కుంతీసుతా!	నిగచ్ఛతి	=	పొందును
(సః)	=	(అతడు)	మే, భక్తః	=	నా భక్తుడు
క్షిప్రమ్	=	శీఘ్రముగా			
ధర్మాత్మా	=	ధర్మాత్ముడు	న, ప్రణశ్యతి	=	ఎన్నడును నష్టము పాలుగాడు-అని
భవతి	=	అగును			
శశ్వత్	=	శాశ్వతమైన	ప్రతిజానీహి	=	నిశ్చయముగా ఎఱుంగుము.
శాంతిమ్	=	పరమశాంతిని			

మాం హి పార్థ వ్యపాశ్రిత్య యేఽపి స్యుః పాపయోనయః ।
స్త్రియో వైశ్యాస్తథా శూద్రాః తేఽపి యాంతి పరాం గతిమ్ ॥ 32 ॥

హి	=	ఏలనన
పార్థ!	=	ఓ పార్థా!
స్త్రియః	=	స్త్రీలు
వైశ్యాః	=	వైశ్యులు
శూద్రాః, తథా	=	శూద్రులు అట్లే
పాపయోనయః	=	చండాలాది పాప యోనిజులు
యే, అపి, స్యుః	=	ఎవ్వరైననూ
తే, అపి	=	వారందఱును
మామ్	=	నన్ను
వ్యపాశ్రిత్య	=	శరణుపొంది
పరామ్, గతిమ్	=	పరమగతినే
యాంతి	=	పొందుదురు.

కిం పునర్బ్రాహ్మణాః పుణ్యా భక్తా రాజర్షయస్తథా ।
అనిత్యమసుఖం లోకమ్ ఇమం ప్రాప్య భజస్వ మామ్ ॥ 33 ॥

పుణ్యాః	=	పుణ్యాత్ములైన
బ్రాహ్మణాః	=	బ్రాహ్మణులును
తథా	=	అట్లే
రాజర్షయః	=	రాజర్షులును, ఐన
భక్తాః	=	భక్తులు - (వీరు భగవంతుని శరణు పొందినచో) పరమపదమును పొందుదురను విషయమున
కిమ్, పునః	=	చెప్పవలసినది ఏమున్నది?
అసుఖమ్	=	సుఖరహితమైన
అనిత్యమ్	=	క్షణభంగురమైన (ఐనను దుర్లభమైన)
ఇమమ్	=	ఈ
లోకమ్	=	మనుష్యలోకముమ (మనుష్య శరీరమును)
ప్రాప్య	=	పొంది (నిరంతరము)
మామ్	=	నన్ను
భజస్వ	=	భజింపుము.

మన్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు ।
మామేవైష్యసి యుక్త్వైవమ్ ఆత్మానం మత్పరాయణః ॥ 34 ॥

మన్మనాః	=	నాయందు మనస్సు కలవాడవు
భవ	=	కమ్ము(అగుము)
మద్భక్తః	=	నా భక్తుడవు
(భవ)	=	కమ్ము (అగుము)
మద్యాజీ	=	నన్ను పూజించు వాడవు
(భవ)	=	కమ్ము(అగుము)
మామ్	=	నన్ను (నాకు)
నమస్కురు	=	నమస్కరింపుము
ఏవమ్	=	ఈ విధముగా
ఆత్మానమ్	=	ఆత్మను
యుక్త్వా	=	(నాయందే) నిలిపి
మత్పరాయణః	=	మత్పరాయణుడవై
మామ్, ఏవ	=	నన్నే
ఏష్యసి	=	పొందగలవు.

అథ దశమోఽధ్యాయః - విభూతియోగః

శ్రీభగవాన్ ఉవాచ

భూయ ఏవ మహాబాహో శృణు మే పరమం వచః ।
యత్తేఽహం ప్రీయమాణాయ వక్ష్యామి హితకామ్యయా ॥ 1 ॥

మహాబాహో	=	ఓ అర్జునా!	భూయః	=	మఱల
యత్, వచః	=	ఏమాట(ల)ను	అహమ్, వక్ష్యామి	=	నేను చెప్పబోవు చున్నానో
ప్రీయమాణాయ	=	నాపై ప్రేమాదరములు (భక్తివిశ్వాసములు) గలవాడవైన	మే	=	నాయొక్క
తే	=	నీకు	తత్, పరమమ్, వచః, ఏవ	=	ఆ సర్వశ్రేష్ఠములైన మాటలనే
హితకామ్యయా	=	హితమును చేయు కోరికతో	శృణు	=	వినుము.

న మే విదుః సురగణాః ప్రభవం న మహర్షయః ।
అహమాదిర్హి దేవానాం మహర్షీణాం చ సర్వశః ॥ 2

మే	=	నాయొక్క	హి	=	ఏలనన
ప్రభవమ్	=	పుట్టుక(ల)ను (లీలావతారము(ల)ను గూర్చి)	అహమ్	=	నేను
			సర్వశః	=	అన్నివిధములుగన
			దేవానామ్, చ	=	దేవతలకును
సురగణాః	=	దేవతలు	మహర్షీణామ్, చ	=	మహర్షులకును
న, (విదుః)	=	ఎఱుంగరు			
మహర్షయః	=	మహర్షులును	ఆదిః	=	ఆది (మూల)కారణమైన వాడను.
న, విదుః	=	ఎఱుంగరు			

అథ ఏకాదశోఽధ్యాయః - విశ్వరూపదర్శన యోగః

ద్యావాపృథివ్యోరిదమంతరం హి
వ్యాప్తం త్వయైకేన దిశశ్చ సర్వాః ।
దృష్ట్వాద్భుతం రూపముగ్రం తవేదం
లోకత్రయం ప్రవ్యథితం మహాత్మన్ ॥ 20

మహాత్మన్!	=	ఓ మహాత్మా!	తవ	=	నీ యొక్క
ఇదమ్	=	ఈ	ఇదమ్	=	ఈ
ద్యావాపృథివ్యోః	=	దివినుండిభువి వఱకు గల	అద్భుతమ్	=	అద్భుతమైన
			ఉగ్రమ్	=	భయంకరమైన
అంతరమ్	=	ఆకాశము	రూపమ్	=	రూపమును
చ	=	మఱియు	దృష్ట్వా	=	చూచి
సర్వాః, దిశః	=	అన్ని దిశలును	లోకత్రయమ్	=	ముల్లోకములును
ఏకేన, త్వయా,హి	=	నీ ఒక్కని చేతనే	ప్రవ్యథితమ్	=	వ్యథితములైనవి (భయకంపితము లైనవి).
వ్యాప్తమ్	=	వ్యాప్తములైనవి			

అమీ హి త్వాం సురసంఘా విశంతి
కేచిద్భీతాః ప్రాంజలయో గృణంతి ।
స్వస్తీత్యుక్త్వా మహర్షిసిద్ధసంఘాః
స్తువంతి త్వాం స్తుతిభిః పుష్కలాభిః ॥ 21 ॥

అమీ	=	ఇదిగో, ఆ	మహర్షిసిద్ధ సంఘాః	=	మహర్షుల, సిద్ధుల సమూహములు
సురసంఘాః, హి	=	దేవతలందరును	స్వస్తి, ఇతి	=	స్వస్తివచనములను (జయమగుగాక-అని)
త్వామ్	=	నీలో			
విశంతి	=	ప్రవేశించుచున్నారు			
కేచిత్	=	కొందఱు	ఉక్త్వా	=	పలికి
భీతాః	=	భీతులై	పుష్కలాభిః	=	పుష్కలములైన
ప్రాంజలయః	=	అంజలిఘటించినవారై	స్తుతిభిః	=	ఉత్తమోత్తమ స్తోత్రములతో
గృణంతి	=	(నీనామగుణములను) కీర్తించుచున్నారు	త్వామ్	=	నిన్ను
			స్తువంతి	=	స్తుతించుచున్నారు.

లేలిహ్యసే గ్రసమానః సమంతాత్
లోకాన్ సమగ్రాన్ వదనైర్జ్వలద్భిః ।
తేజోఽభిరాపూర్య జగత్ సమగ్రం
భాసస్తవోగ్రాః ప్రతపంతి విష్ణో ॥ 30 ॥

విష్ణో	=	ఓ మహావిష్ణూ!	తవ	=	నీయొక్క
సమగ్రాన్	=	సమగ్రములైన	ఉగ్రాః	=	భయంకరములైన
లోకాన్	=	లోకములను	భాసః	=	కాంతులు
జ్వలద్భిః	=	ప్రజ్వలించుచున్న	సమగ్రమ్,- జగత్	=	సమస్తజగత్తును
వదనైః	=	ముఖములతో			

ఆఖ్యాహి మే కో భవానుగ్రరూపో
నమోఽస్తు తే దేవవర ప్రసీద ।
విజ్ఞాతుమిచ్ఛామి భవంతమాద్యం
న హి ప్రజానామి తవ ప్రవృత్తిమ్ ॥ 31 ॥

దేవవర!	= ఓ పరమాత్మా!	హి	= ఏలనన
తే	= నీకు	తవ, ప్రవృత్తిమ్	= నీ ప్రవృత్తిని
నమః, అస్తు	= నమస్కారము	న, ప్రజానామి	= ఎఱుంగకున్నాను. (కనుక)
ప్రసీద	= ప్రసన్నుడవు కమ్ము		
ఆద్యమ్	= ఆదిపురుషుడవైన	ఉగ్రరూపః, భవాన్	= ఉగ్రరూపుడవైన నీవు
భవంతమ్	= నిన్ను		
విజ్ఞాతుమ్	= విశదముగా తెలిసికొనుటకు	కః	= ఎవరవో?
		మే	= నాకు
ఇచ్ఛామి	= కోరుచున్నాను	ఆఖ్యాహి	= తెలుపుము.

శ్రీభగవాన్ ఉవాచ

కాలోఽస్మి లోకక్షయకృత్ ప్రవృద్ధో
లోకాన్ సమాహర్తుమిహ ప్రవృత్తః ।
ఋతేఽపి త్వాం న భవిష్యంతి సర్వే
యేఽవస్థితాః ప్రత్యనీకేషు యోధాః ॥ 32 ॥

కాలః, అస్మి, లోకక్షయకృత్, ప్రవృద్ధః, లోకాన్, సమాహర్తుమ్, ఇహ, ప్రవృత్తః, ఋతే, అపి, త్వామ్, న, భవిష్యంతి, సర్వే, యే, అవస్థితాః, ప్రత్యనీకేషు, యోధాః ॥ 32 ॥

లోకక్షయకృత్	= సర్వలోకములను తుదముట్టించునట్టి	సమాహర్తుమ్	= రూపుమాపుటకై
		ప్రవృత్తః	= పూనుకొనియున్న వాడను
ప్రవృద్ధః	= విజృంభించిన		
కాలః, అస్మి	= మహాకాలుడను	ప్రత్యనీకేషు	= శత్రుపక్షముల యందు
ఇహ	= ఇప్పుడు		
లోకాన్	= (ఈ) లోకములను	యే, యోధాః	= ఏ వీరులు
అవస్థితాః	= కలరో	త్వామ్, ఋతే, అపి	= నీవు యుద్ధము చేయకున్నను
(తే)	= (వారు)		
సర్వే	= అందఱును	న, భవిష్యంతి	= మిగిలియుండరు.

తస్మాత్ త్వముత్తిష్ఠ యశో లభస్వ
జిత్వా శత్రూన్ భుంక్ష్వ రాజ్యం సమృద్ధమ్ ।
మయైవైతే నిహతాః పూర్వమేవ
నిమిత్తమాత్రం భవ సవ్యసాచిన్ ॥ 33 ॥

తస్మాత్	= అందువలన	రాజ్యమ్	= రాజ్యమును
త్వమ్	= నీవు	భుంక్ష్వ	= అనుభవింపుము
ఉత్తిష్ఠ	= (యుద్ధము చేయుటకై) లెమ్ము	ఏతే	= వీరందరును
యశః	= కీర్తిని	పూర్వమ్, ఏవ	= ఇంతకు ముందే
లభస్వ	= పొందుము	మయా ఏవ	= నాచేతనే
శత్రూన్	= శత్రువులను	నిహతాః	= చంపబడిరి
జిత్వా	= జయించి	సవ్యసాచిన్[1]	= ఓ సవ్యసాచీ! అర్జునా!
సమృద్ధమ్	= సర్వసంపదలతో తులతూగుచున్న	నిమిత్త మాత్రమ్, భవ	= నీవు నిమిత్త మాత్రుడవుకమ్ము

కస్మాచ్చ తే న నమేరన్ మహాత్మన్
గరీయసే బ్రహ్మణోప్యాదికర్త్రే ।
అనంత దేవేశ జగన్నివాస
త్వమక్షరం సదసత్ తత్పరం యత్ ॥ 37 ॥

మహాత్మన్ = ఓ పరమాత్మా!
బ్రహ్మణః, అపి = సృష్టికర్తయైన బ్రహ్మకును
ఆదికర్త్రే = (నీవు) మూల కారకుడవు
చ = మఱియు
గరీయసే, తే = సర్వ శ్రేష్ఠుడవునైన నీకు (సిద్ధాదు లందరును)
కస్మాత్, న, నమేరన్ = నమస్కరింపక ఎట్లుండ గలరు? (తప్పక నమస్కరింతురు)
అనంత! దేవేశ! = ఓ అనంతా! దేవాధిదేవా!
జగన్నివాస! = ఓ జగన్నివాసా!
యత్ = ఏది
సత్ = 'సత్' అయి యున్నదో
అసత్ = 'అసత్' అయి యున్నదో
తత్పరమ్ = వాటికంటెనుపరమైన (శ్రేష్ఠమైన)
అక్షరమ్ = శాశ్వతమైన సచ్చిదా నంద పరమాత్మ తత్త్వముగలదో
(తత్) త్వమ్ (ఏవ, అసి) = (అది) నీవే

కిరీటినం గదినం చక్రహస్తమ్
ఇచ్ఛామి త్వాం ద్రష్టుమహం తథైవ ।
తేనైవ రూపేణ చతుర్భుజేన
సహస్రబాహో! భవ విశ్వమూర్తే! ॥ 46 ॥

విశ్వమూర్తే! = ఓ విశ్వరూపా!
అహమ్ = నేను
కిరీటినమ్ = కిరీటముగల వాడవును
గదినమ్ = గదను ధరించిన వాడవును
చక్రహస్తమ్ = చక్రపాణివియును అగు
ద్రష్టుమ్ = చూచుటకై
ఇచ్ఛామి = కోరుకొనుచున్నాను
(అతః) = (అందువలన)
సహస్రబాహో! = ఓ పరమాత్మా!
తేన చతుర్భుజరూపేణ = ఆ చతుర్భుజరూపము

శ్రీ భగవాన్ ఉవాచ

మయా ప్రసన్నేన తవార్జునేదం
రూపం పరం దర్శితమాత్మయోగాత్ ।
తేజోమయం విశ్వమనంతమాద్యం
యన్మే త్వదన్యేన న దృష్టపూర్వమ్ ॥ 47 ॥

అర్జున! = ఓ అర్జునా!
ప్రసన్నేన = నీయెడ ప్రసన్నుడనైన
మయా = నాచేత
ఆత్మయోగాత్ = నాయోగశక్తి ప్రభావమున
ఇదమ్ = ఈ
పరమ్ = శ్రేష్ఠమైన
తేజోమయమ్ = తేజోమయమైన
ఆద్యమ్ = అన్నింటికిని ఆదియైన
అనంతమ్ = అపరిమితమైన
యత్ = ఏదైతే
త్వదన్యేన = నీవుదప్ప మఱి ఎవ్వరిచేతను
న, దృష్టపూర్వమ్ = ఇంతకుముందు చూడబడలేదో అట్టి
మే = నాయొక్క
విశ్వమ్, రూపమ్ = విశ్వరూపము
తవ = నీకు
దర్శితమ్ = చూపబడినది

వ వేదయజ్ఞాధ్యయనైర్వ దానైః
వ, చ క్రియాభిర్వ తపోభిరుగ్రైః ।
ఏవంరూపః శక్య అహం వృలోకే
ద్రష్టుం త్వదవ్యేవ కురుప్రవీర ॥ 48 ॥

కురుప్రవీర!	=	కురువీరులలో శ్రేష్ఠుడవైన ఓ అర్జునా!	ద్రష్టుమ్	=	చూచుటకు
			వ, శక్యః	=	శక్యముగాను
వృలోకే	=	మానవలోకమువ	దానైః	=	దానములద్వారా
ఏవం, రూపః	=	ఇట్టివిశ్వరూపుడవైన	వ(శక్యః)	=	శక్యముకాను
అహమ్	=	నేను	క్రియాభిః, చ	=	ఇతరక్రియల ద్వారాను
త్వదవ్యేవ	=	నీవుదప్పమఱియెవ్వరి చేతమ	వ(శక్యః)	=	శక్యముగాను
వేద, యజ్ఞ+ అధ్యయనైః	=	వేదపఠనముల ద్వారాను, యజ్ఞాచరణముల ద్వారాను	ఉగ్రైః,తపోభిః, చ	=	తీవ్రతపశ్చర్యల ద్వారా కూడ
			వ(శక్యః)	=	శక్యము గాను

మా తే వ్యథా మా చ విమూఢభావో
దృష్ట్వా రూపం ఘోరమీదృఙ్మమేదమ్ ।
వ్యపేతభీః ప్రీతమనాః పునస్త్వం
తదేవ మే రూపమిదం ప్రపశ్య ॥ 49 ॥

మమ	=	నాయొక్క	మా	=	వలదు
ఈదృక్	=	ఈ విధమైన	త్వమ్	=	నీవు
ఇదమ్, ఘోరమ్, రూపమ్	=	ఈ భయంకర రూపమును	వ్యపేతభీః	=	భయరహితుడవై
			ప్రీతమనాః	=	ప్రసన్నచిత్తుడవై
దృష్ట్వా	=	చూచి	తత్	=	ఆ
తే	=	నీకు	మే	=	నాయొక్క
వ్యథా	=	వ్యాకులపాటు	ఇదమ్, రూపమ్, ఏవ	=	ఈ చతుర్భుజ రూపమునే
మా	=	వలదు			
చ	=	మఱియు	పునః	=	మఱల
విమూఢభావః	=	మోహముగూడ	ప్రపశ్య	=	దర్శింపుము

సంజయ ఉవాచ

ఇత్యర్జునం వాసుదేవస్తథోక్త్వా
స్వకం రూపం దర్శయామాస భూయః ।
ఆశ్వాసయామాస చ భీతమేనం
భూత్వా పునః సౌమ్యవపుర్మహాత్మా ॥ 50 ॥

వాసుదేవః	=	వాసుదేవుడు (శ్రీకృష్ణుడు)	చ	=	మఱియు
			పునః	=	తర్వాత
అర్జునమ్	=	అర్జునుని గూర్చి (అర్జునునితో)	మహాత్మా	=	మహాత్ముడైన శ్రీకృష్ణుడు
ఇతి, ఉక్త్వా	=	ఈ విధముగా పలికి	సౌమ్యవపుః, భూత్వా	=	సౌమ్యస్వరూపుడై (ప్రసన్నమైన తన కృష్ణరూపముము దాల్చి)
భూయః	=	అనంతరము			
తథా	=	అదేవిధముగా			
స్వకమ్, రూపమ్	=	తన చతుర్భుజ రూపమును	భీతమ్, ఏనమ్,	=	భయపడుచున్న ఈ అర్జునుని
దర్శయామాస	=	దర్శింపజేసెను	ఆశ్వాసయామాస	=	ఓదార్చెను

అర్జున ఉవాచ

దృష్ట్వేదం మానుషం రూపం తవ సౌమ్యం జనార్దన ।
ఇదానీమస్మి సంవృత్తః సచేతాః ప్రకృతిం గతః ॥ 51 ॥

జనార్దన!	=	ఓ కృష్ణా!	ఇదానీమ్	=	ఇప్పుడు (నేను)
తవ	=	నీయొక్క	సచేతాః, సంవృత్తః, అస్మి	=	కుదుటబడిన మనస్సు గలవాడనైతిని (మఱియు)
ఇదమ్, సౌమ్యమ్	=	ఇట్టి సౌమ్యమైన			
మానుషమ్, రూపమ్	=	మానవాకృతిని	ప్రకృతిమ్, గతః	=	నా సహజస్థితిని పొందితిని.
దృష్ట్వా	=	చూచి			

శ్రీ భగవాన్ ఉవాచ

సుదుర్దర్శమిదం రూపం దృష్టవానసి యన్మమ ।
దేవా అప్యస్య రూపస్య నిత్యం దర్శనకాంక్షిణః ॥ 52 ॥

మమ	=	నాయొక్క	దేవాః, అపి	=	దేవతలు గూడ
యత్, రూపమ్	=	ఏ చతుర్భుజ రూపమును	నిత్యమ్	=	సదా,
దృష్టవాన్, అసి	=	నీవు చూచియుంటివో	అస్య, రూపస్య	=	ఈ రూపము యొక్క
ఇదమ్	=	ఈ రూపము	దర్శనకాంక్షిణః	=	దర్శనకాంక్షతో నిరీక్షించు చుండువారే
సుదుర్దర్శమ్	=	దర్శించుటకు దుర్లభమైనది			

నాహం వేదైర్న తపసా న దానేన న చేజ్యయా ।
శక్య ఏవంవిధో ద్రష్టుం దృష్టవానసి మాం యథా ॥ 53 ॥

యథా	=	ఏవిధముగా
మామ్	=	నన్ను (నా చతుర్భుజ రూపమును)
దృష్టవాన్, అసి	=	చూచి యుంటివో
ఏవంవిధః	=	ఈ విధమైన రూపముగల వాడనగు
అహమ్	=	నేను
వేదైః	=	వేదములద్వారా
ద్రష్టుమ్	=	చూచుటకు

న, శక్యః	=	శక్యముగాను
తపసా	=	తపస్సుచే
న(శక్యః)	=	శక్యముగాను
దానేన	=	దానముచేతను
న(శక్యః)	=	శక్యముగాను
ఇజ్యయా, చ	=	యజ్ఞాచరణము ద్వారాగూడ
న(శక్యః)	=	శక్యముగాను

భక్త్యా త్వనన్యయా శక్య అహమేవంవిధోఽర్జున ।
జ్ఞాతుం ద్రష్టుం చ తత్త్వేన ప్రవేష్టుం చ పరంతప ॥ 54 ॥

తు	=	అయితే
పరంతప!	=	ఓపరంతపా!
అర్జున	=	అర్జునా!
అనన్యయా, భక్త్యా	=	అనన్యభక్తి ద్వారా[1]
ఏవంవిధః	=	ఇట్టి చతుర్భుజరూపుడనైన
అహమ్	=	నేను

ద్రష్టుమ్	=	చూచుటకును
తత్త్వేన, జ్ఞాతుమ్	=	తత్త్వజ్ఞానముద్వారా ఎఱుంగుటకును
చ	=	అట్లే
ప్రవేష్టుమ్, చ	=	అందు ఏకీభావ స్థితిని పొందుటకును
శక్యః	=	సాధ్యుడనగుదును

మత్కర్మకృన్మత్పరమో మద్భక్తస్సంగవర్జితః ।
నిర్వైరస్సర్వభూతేషు యస్స మామేతి పాండవ ॥ 55 ॥

పాండవ!	=	ఓ పాండవా!
యః	=	ఎవడైతే
మత్కర్మకృత్	=	నాకొఱకై కర్తవ్య కర్మలను ఆచరించునో
మత్పరమః	=	మత్పరాయణు డగునో
మద్భక్తః	=	నాయందు భక్తి శ్రద్ధలు కల వాడగునో

సంగవర్జితః	=	ప్రాపంచిక విషయము[illegible] యందు ఆసక్తి రహితుడగునో
సర్వభూతేషు	=	సమస్త ప్రాణులయందు
నిర్వైరః[1]	=	వైరభావములేని వాడగునో
సః	=	అట్టి అనన్యభక్తి యుక్తుడు
మామ్	=	నన్ను
ఏతి	=	పొందును.

అథ ద్వాదశోఽధ్యాయః - భక్తియోగః

అర్జున ఉవాచ

ఏవం సతతయుక్తా యే భక్తాస్త్వాం పర్యుపాసతే ।
యే చాప్యక్షరమవ్యక్తం తేషాం కే యోగవిత్తమాః ॥ 1 ॥

ఏవమ్	=	పూర్వోక్తరీతిగా	అక్షరమ్	=	నాశరహితుడవైన
త్వామ్	=	సగుణరూప పరమేశ్వరుడవైన నిన్ను	అవ్యక్తమ్, అపి	=	నిరాకారసచ్చిదానంద పరబ్రహ్మవగు నిన్ను
సతతయుక్తాః	=	నిరంతరము భజన ధ్యానాదులతో ఉపాసించునట్టి	పర్యుపాసతే	=	మిక్కిలి ఏకాగ్రచిత్తులై భజింతురో
యే, భక్తాః	=	ఏ అనన్యభక్తులు గలరో	తేషామ్	=	ఆ రెండువిధములైన ఉపాసకులలో
చ	=	మఱియు	యోగవిత్తమాః	=	అత్యుత్తమ యోగవిదులు
యే	=	ఎవరయితే	కే	=	ఎవరు?

శ్రీభగవాన్ ఉవాచ

మయ్యావేశ్య మనో యే మాం నిత్యయుక్తా ఉపాసతే ।
శ్రద్ధయా పరయోపేతాః తే మే యుక్తతమా మతాః ॥ 2 ॥

మయి	=	నాయందు	ఉపేతాః	=	కూడినవారై
మనః, ఆవేశ్య	=	మనస్సును ఏకాగ్రమొనర్చి	మామ్	=	సగుణరూప పరమేశ్వరుడనైన నన్ను
నిత్యయుక్తాః[1]	=	నిరంతరము నా భజనధ్యానాదుల యందు నిమగ్నులై	ఉపాసతే	=	ఉపాసింతురో
			తే	=	వారు
			మే	=	నాకు
ఏ	=	ఏ భక్తులు	యుక్తతమాః	=	యోగులలో అత్యుత్తములని
పరయా, శ్రద్ధయా	=	అత్యంత భక్తిశ్రద్ధలతో	మతాః	=	భావింపబడుదురు.

యే త్వక్షరమనిర్దేశ్యమ్ అవ్యక్తం పర్యుపాసతే ।
సర్వత్రగమచింత్యం చ కూటస్థమచలం ధ్రువమ్ ॥ 3 ॥
సంనియమ్యేంద్రియగ్రామం సర్వత్ర సమబుద్ధయః ।
తే ప్రాప్నువంతి మామేవ సర్వభూతహితే రతాః ॥ 4 ॥

తు = కాని
యే = ఏపురుషులు
ఇంద్రియగ్రామమ్ = ఇంద్రియ సముదాయమును
పంవియమ్య = పూర్తిగా వశపఱచు కొని
అచింత్యమ్ = మనస్సుకు బుద్ధికి గోచరము గానివాడును
పర్వత్రగమ్ = సర్వవ్యాపియైనవాడును
అవిర్దేశ్యమ్ = అనిర్వచనీయమైన స్వరూపముగలవాడును
చ = మఱియు
కూటస్థమ్ = పర్వదా ఒకే స్థితిలో ఉండువాడును
ధ్రువమ్ = నిత్యుడును

అచలమ్ = విశ్చలుడును
అవ్యక్తమ్ = నిరాకారుడును, ఐవ
అక్షరమ్ = శాశ్వతుడైన సచ్చిదానందఘనబ్రహ్మను
పర్యుపాపతే = ఏకీభావముతో ఉపాసింతురో
పర్వభూత హితేరతాః = సకల ప్రాణులకు హితముచేయ గోరువారు
పర్వత్ర పమ బుద్ధయః = అన్నింటియందును సమభావముగల వారును, ఐవ
తే = వారు (యోగులు)
మామ్, ఏవ = నన్నే
ప్రాప్నువంతి = పొందుదురు.

క్లేశోఽధికతరస్తేషామ్ అవ్యక్తాపక్తచేతపామ్ ।
అవ్యక్తా హి గతిర్దుఃఖం దేహవద్భిరవాప్యతే ॥ 5 ॥

తేషామ్ = ఆ
అవ్యక్తాపక్త చేతపామ్ = పచ్చిదానంద ఘన నిరాకారబ్రహ్మము నందు ఆసక్తచిత్తులైన వారికి
క్లేశః = పాధనయందలి శ్రమ
అధికతరః = మిక్కిలి అధికము

హి = ఏలనన
దేహవద్భిః = దేహాభిమానముగల వారిచేత
అవ్యక్తా, గతిః = అవ్యక్తపరబ్రహ్మ ప్రాప్తి
దుఃఖమ్, అవాప్యతే = కష్టసాధ్యమే

యే తు పర్వాణి కర్మాణి మయి పన్న్యప్య మత్పరాః ।
అనన్యేనైవ యోగేవ మాం ధ్యాయంత ఉపాపతే ॥ 6 ॥

యే, తు = ఎవరయితే
మత్పరాః = మత్పరాయణులై
పర్వాణి కర్మాణి = పమస్తకర్మలను
మయి, పన్న్యప్య = నాకు పమర్పించి
మామ్, ఏవ = పగుణరూప పరమేశ్వరుడనైన నన్నే

అనన్యేవ, యోగేవ = అనన్యభక్తి యోగముద్వారా
ధ్యాయంతః = నిరంతరము చింతన చేయుచు
ఉపాపతే(1) = ఉపాసింతురో

తేషామహం సముద్ధర్తా మృత్యుసంసారసాగరాత్ ।
భవామి నచిరాత్ పార్థ మయ్యావేశితచేతసామ్ ॥ 7 ॥

పార్థ!	= ఓ అర్జునా!	నచిరాత్	= శీఘ్రముగా
తేషామ్	= అట్టి	మృత్యుసంసార సాగరాత్	= మృత్యురూపసంసార సాగరమునుండి
మయి, ఆవేశిత చేతసామ్	= నా యందే లగ్నమైన చిత్తము గలవారికి	సముద్ధర్తా	= ఉద్ధరించువాడను
అహమ్	= నేను	భవామి	= అగుదును.

మయ్యేవ మన ఆధత్స్వ మయి బుద్ధిం నివేశయ ।
నివసిష్యసి మయ్యేవ అత ఊర్ధ్వం న సంశయః ॥ 8 ॥

మయి	= (కనుక) నాయందే	అతః, ఊర్ధ్వమ్	= ఆ పిమ్మట
మనః, ఆధత్స్వ	= మనస్సును లగ్నము చేయుము	మయి, ఏవ	= నాయందే
మయి, ఏవ	= నాయందే	నివసిష్యసి	= నివసించెదవు
బుద్ధిమ్	= బుద్ధిని	సంశయః, న	= ఇందేమాత్రము సంశయములేదు.
నివేశయ	= నిమగ్నమొనర్పుము		

అథ చిత్తం సమాధాతుం న శక్నోషి మయి స్థిరమ్ ।
అభ్యాసయోగేన తతో మామిచ్ఛాప్తుం ధనంజయ ॥ 9 ॥

సమాధాతుమ్	= నిల్పుటకు	అభ్యాస యోగేన[(1)]	= అభ్యాసయోగము ద్వారా
న, శక్నోషి	= సమర్థుడవు కానిచో	మామ్, ఆప్తుమ్	= నన్ను పొందుటకు
తతః	= అట్టి స్థితిలో	ఇచ్ఛ	= కోరుము (యత్నింపుము)
ధనంజయ!	= ఓ అర్జునా!		

అభ్యాసేప్యసమర్థోఽసి మత్కర్మపరమో భవ ।
మదర్థమపి కర్మాణి కుర్వన్ సిద్ధిమవాప్స్యసి ॥ 10 ॥

అభ్యాసే, అపి	= అభ్యాసమునందును	కర్మాణి	= కర్మలను
అసమర్థః, అసి	= అసమర్థుడవైనచో	కుర్వన్, అపి	= చేయుచును
మత్కర్మపరమః భవ[(2)]	= మత్పరాయణుడవై కర్మల నాచరింపుము	సిద్ధిమ్	= నా ప్రాప్తిరూప సిద్ధిని
మదర్థమ్	= నాకొఱకై	అవాప్స్యసి	= పొందెదవు

అథైతదప్యశక్తో౽సి కర్తుం మద్యోగమాశ్రితః ।
సర్వకర్మఫలత్యాగం తతః కురు యతాత్మవాన్ ॥ 11 ॥

అథ	=	ఒకవేళ	తతః	=	అట్టిస్థితియందు
మద్యోగమ్	=	నా ప్రాప్తిరూపయోగమును	యతాత్మవాన్	=	మనోబుద్ధ్యాదులను వశపఱచుకొన్నవాడవై
ఆశ్రితః	=	ఆశ్రయించినవాడవై	సర్వకర్మఫల త్యాగమ్[1]	=	సకలకర్మలఫల త్యాగమును
ఏతత్	=	ఈ ఉపర్యుక్తసాధనను	కురు	=	చేయుము.
కర్తుమ్, అపి	=	చేయుటకును			
అశక్తః, అసి	=	అసమర్థుడవైనచో			

శ్రేయో హి జ్ఞానమభ్యాసాత్ జ్ఞానాద్ధ్యానం విశిష్యతే ।
ధ్యానాత్ కర్మఫలత్యాగః త్యాగాచ్ఛాంతిరనంతరమ్ ॥ 12 ॥

అభ్యాసాత్	=	తత్త్వము నెఱుంగకచేయు అభ్యాసముకంటెను	విశిష్యతే	=	శ్రేష్ఠమైనది
జ్ఞానమ్[2]	=	జ్ఞానము (శాస్త్రజ్ఞానము)	ధ్యానాత్	=	ధ్యానముకంటెను
శ్రేయః	=	శ్రేష్ఠమైనది	కర్మఫలత్యాగః[3]	=	సకలకర్మల ఫల త్యాగము (శ్రేష్ఠము)
జ్ఞానాత్	=	అనుభవరహితశాస్త్ర జ్ఞానముకంటెను	హి	=	ఏలనన
ధ్యానమ్	=	పరమేశ్వర స్వరూప ధ్యానము	త్యాగాత్	=	త్యాగమువలన
			అనంతరమ్	=	వెంటనే
			శాంతిః (లభ్యతే)	=	పరమశాంతి లభించును.

అద్వేష్టా సర్వభూతానాం మైత్రః కరుణ ఏవ చ ।
నిర్మమో నిరహంకారః సమదుఃఖసుఖః క్షమీ ॥ 13 ॥
సంతుష్టస్సతతం యోగీ యతాత్మా దృఢనిశ్చయః ।
మయ్యర్పితమనోబుద్ధిః యో మద్భక్తస్స మే ప్రియః ॥ 14 ॥

యః	=	ఏపురుషుడు	క్షమీ	=	క్షమాగుణముగలవాడో
సర్వభూతానామ్	=	సకలప్రాణుల యందును	యోగీ	=	యోగియై
అద్వేష్టా	=	ద్వేషభావమును కలిగియుండడో	సతతమ్, సంతుష్టః	=	సర్వదా సంతుష్టుడై యుండువాడో
మైత్రః, చ	=	స్వార్థరహితమైన ప్రేమను కలిగియుండునో	యతాత్మా	=	శరీరేంద్రియ మనస్సులను వశ పఱచుకొన్నవాడో
కరుణః	=	హేతురహిత దయాళువో	దృఢనిశ్చయః	=	నాయందే నిశ్చయ బుద్ధిగలవాడో

ఏవ[1]	=	అట్లే			
నిర్మమః	=	మమతారహితుడో	మయి	=	నాయందే
నిరహంకారః	=	అహంకారము లేనివాడో	అర్పితమనో బుద్ధిః	=	మనోబుద్ధులను అర్పించిన వాడో
సమదుఃఖసుఖః	=	సుఖదుఃఖముల ప్రాప్తి యందు సమభావము కలిగి యున్నవాడో	సః	=	అట్టి
			మద్భక్తః	=	నా భక్తుడు
			మే, ప్రియః	=	నాకు ఇష్టుడు.

యస్మాన్నోద్విజతే లోకో లోకాన్నోద్విజతే చ యః ।
హర్షామర్షభయోద్వేగైః ముక్తోయస్స చ మే ప్రియః ॥ 15 ॥

యస్మాత్	=	ఎవని వలన	యః	=	ఎవడు
లోకః	=	ఏ ప్రాణియు	హర్షామర్ష భయోద్వేగైః[1]	=	హర్షము, ఈర్ష్య, భయము, ఉద్వేగము మొదలగు వాటినుండి
న, ఉద్విజతే	=	ఉద్వేగమునకు గురికాదో			
చ	=	మఱియు			
యః	=	ఎవడు (స్వయముగా)			
లోకాత్	=	ఏ ప్రాణివలనను	ముక్తః	=	ముక్తుడో
న, ఉద్విజతే	=	ఉద్వేగమును పొందడో	సః	=	అట్టిభక్తుడు
			మే	=	నాకు
చ	=	అట్లే	ప్రియః	=	ఇష్టుడు.

అనపేక్షః శుచిర్దక్షః ఉదాసీనో గతవ్యథః ।
సర్వారంభపరిత్యాగీ యో మద్భక్తస్స మే ప్రియః ॥ 16 ॥

యః	=	ఏ పురుషుడు	సః	=	అట్టి
అనపేక్షః	=	అపేక్షలేనివాడో	సర్వారంభ పరిత్యాగీ[2]	=	సమస్తకర్మల యందును కర్తృత్వ అభిమానము లేనివాడైన
శుచిః[1]	=	బాహ్యాభ్యంతరముల యందు శుచియైనవాడో			
దక్షః	=	నిపుణుడో			
ఉదాసీనః	=	పక్షపాతరహితుడో	మద్భక్తః	=	నా భక్తుడు
గతవ్యథః	=	దుఃఖములనుండి ముక్తుడో	మే	=	నాకు
			ప్రియః	=	ఇష్టుడు

యో న హృష్యతి న ద్వేష్టి న శోచతి న కాంక్షతి ।
శుభాశుభపరిత్యాగీ భక్తిమాన్ యస్స మే ప్రియః ॥ 17 ॥

యః	= ఎవడు	శుభాశుభ పరిత్యాగీ	= శుభాశుభకర్మలను పరిత్యజించినవాడో
న, హృష్యతి	= ఇష్టప్రాప్తికి పొంగిపోడో	సః	= అట్టి
న, ద్వేష్టి	= దేనినిగూడ ద్వేషింపడో	భక్తిమాన్	= భక్తుడు
న, శోచతి	= దేనికినీ విచారపడడో	మే	= నాకు
న, కాంక్షతి	= దేనినీ కోరడో, అట్లే	ప్రియః	= ఇష్టుడు
యః	= ఎవడైతే		

సమశ్శత్రౌ చ మిత్రే చ తథా మానావమానయోః।
శీతోష్ణసుఖదుఃఖేషు సమస్సంగవివర్జితః ॥ 18 ॥

శత్రౌ, మిత్రే, చ	= శత్రువులయందును, మిత్రుల యందును	శీతోష్ణసుఖ దుఃఖేషు	= శీతోష్ణములయందును, సుఖదుఃఖములు మొదలగు ద్వంద్వముల యందును
మాన-అవమానయోః	= మానావమానముల యందును	సమః	= సమభావము కలిగి యుండువాడును
సమః	= సమభావముగల వాడును	చ	= మఱియు
తథా	= అట్లే	సంగవివర్జితః	= ఆసక్తిరహితుడును...

తుల్యనిందాస్తుతిర్మౌనీ సంతుష్టో యేన కేనచిత్।
అనికేతః స్థిరమతిః భక్తిమాన్ మే ప్రియో నరః ॥ 19 ॥

తుల్యనిందా స్తుతిః	= నిందాస్తుతులను సమానముగా భావించు వాడును	అనికేతః	= గృహాదులయందు ఎట్టి ఆసక్తియు లేని వాడును
మౌని[1]	= మననశీలుడును	స్థిరమతిః	= స్థిరబుద్ధిగలవాడును
యేన కేనచిత్	= శరీరనిర్వహణకై ప్రాప్తించిన దానితోడనే	భక్తిమాన్, నరః	= (ఐన) భక్తుడైనవాడు
		మే	= నాకు
సంతుష్టః	= తృప్తిపడువాడును	ప్రియః	= ఇష్టుడు

యే తు ధర్మ్యామృతమిదం యథోక్తం పర్యుపాసతే ।
శ్రద్దధానా మత్పరమా భక్తాస్తేఽతీవ మే ప్రియాః ॥ 20 ॥

యే, తు	= ఎవరైతే	పర్యుపాసతే	= నిష్కామభక్తి భావముతో సేవింతురో
శ్రద్దధానాః[1]	= శ్రద్ధాయుక్తులై	తే, భక్తాః	= ఆ భక్తులు
మత్పరమాః[2]	= మత్పరాయణులై	మే	= నాకు
యథా, ఉక్తమ్	= పైనతెల్పబడినట్టి	అతీవ, ప్రియాః	= మిక్కిలి ఇష్టులు
ఇదమ్	= ఈ		
ధర్మ్య-అమృతమ్	= ధర్మ్యామృతమును		

అథ త్రయోదశోఽధ్యాయః - క్షేత్ర-క్షేత్రజ్ఞ విభాగయోగః

శ్రీభగవాన్ ఉవాచ

ఇదం శరీరం కౌంతేయ క్షేత్రమిత్యభిధీయతే ।
ఏతద్యో వేత్తి తం ప్రాహుః క్షేత్రజ్ఞ ఇతి తద్విదః ॥ 1 ॥

కౌంతేయ!	= ఓ అర్జునా!	యః, వేత్తి	= ఎవరు తెలిసికొందురో
ఇదమ్, శరీరమ్	= ఈ శరీరము	తమ్	= అతనిని
క్షేత్రమ్,[1] ఇతి	= 'క్షేత్రము' అని	క్షేత్రజ్ఞః, ఇతి	= 'క్షేత్రజ్ఞుడు' అని
అభిధీయతే	= పిలువబడును	తద్విదః	= తత్త్వజ్ఞానులైన వారు
ఏతత్	= దీనిని గూర్చి	ప్రాహుః	= పేర్కొందురు.

క్షేత్రజ్ఞం చాపి మాం విద్ధి సర్వక్షేత్రేషు భారత ।
క్షేత్రక్షేత్రజ్ఞయోః జ్ఞానం యత్తద్ జ్ఞానం మతం మమ ॥ 2 ॥

మామ్	= నన్నుగా (నేనేయని)	యత్, జ్ఞానమ్	= ఏతత్త్వజ్ఞానము గలదో
విద్ధి[1]	= ఎఱుంగుము	తత్	= అది
చ	= మఱియు	జ్ఞానమ్[2]	= జ్ఞానము అని
క్షేత్ర-క్షేత్రజ్ఞయోః	= క్షేత్ర, క్షేత్రజ్ఞులయొక్క (ప్రకృతి పురుషుల యొక్క)	మమ, మతమ్	= నా అభిప్రాయము

తత్క్షేత్రం యచ్చ యాదృక్చయద్వికారి యతశ్చ యత్ ।
స చ యో యత్ప్రభావశ్చ తత్సమాసేన మే శృణు ॥ 3 ॥

తత్, క్షేత్రమ్	= ఆ క్షేత్రము	యః	= ఎవరో
యత్, చ	= ఏదియో,	యత్ప్రభావశ్చ	= ఎట్టి ప్రభావము గలవాడో
యాదృక్, చ	= ఎటువంటిదో	తత్	= దానిని (ఆ విషయములన్నింటిని)
యద్వికారి	= ఎట్టి వికారములు కలదియో	సమాసేన	= సంక్షిప్తముగా
యతః, చ,	= దేని నుండి	మే	= నా నుండి
యత్ }	= ఉత్పన్నమైనదో (అట్లే)	శృణు	= వినుము
సః, చ }	= ఆ క్షేత్రజ్ఞుడును		

ఋషిభిర్బహుధా గీతం ఛందోభిర్వివిధైః పృథక్ ।
బ్రహ్మసూత్రపదైశ్చైవ హేతుమద్భిర్వినిశ్చితైః ॥ 4 ॥

ఋషిభిః }	= (ఈ క్షేత్ర క్షేత్రజ్ఞుల తత్త్వము) ఋషులచేత	పృథక్	= వేర్వేఱుగా
		(గీతమ్)	= (తెలుపబడినది)
		చ	= అట్లే
		వినిశ్చితైః	= నిశ్చయాత్మకములైన
బహుధా	= అనేకవిధములుగా	హేతుమద్భిః	= సహేతుకములైన
గీతమ్	= వివరింపబడినది	బ్రహ్మసూత్రపదైః, ఏవ }	= బ్రహ్మసూత్రపదముల ద్వారాకూడ
వివిధైః ఛందోభిః }	= వివిధములైన వేదమంత్రములద్వారా	(గీతమ్)	= చెప్పబడినది.

మహాభూతాన్యహంకారో బుద్ధిరవ్యక్తమేవ చ ।
ఇంద్రియాణి దశైకం చ పంచ చేంద్రియగోచరాః ॥ 5 ॥

మహాభూతాని[1]	= పంచమహాభూతములు(పృథివ్యాపస్తేజోవాయురాకాశములు)	దశ, ఇంద్రియాణి[2] }	= ఐదు జ్ఞానేంద్రియములు, ఐదు కర్మేంద్రియములు
		ఏకమ్	= మనస్సు
అహంకారః	= అహంకారము	చ	= మఱియు
బుద్ధిః	= బుద్ధి	పంచ	= ఐదు
చ	= మఱియు	ఇంద్రియ-గోచరాః }	= ఇంద్రియ విషయములు (శబ్దస్పర్శరూపరస గంధములు)
అవ్యక్తమ్, ఏవ	= మూలప్రకృతియు		
చ	= అట్లే		

ఇచ్ఛా ద్వేషః సుఖం దుఃఖం సంఘాతశ్చేతనా ధృతిః ।
ఏతత్ క్షేత్రం సమాసేన సవికారముదాహృతమ్ ॥ 6 ॥

ఇచ్ఛా = కోరిక
ద్వేషః = ద్వేషము
సుఖమ్ = సుఖము
దుఃఖమ్ = దుఃఖము
సంఘాతః = స్థూలశరీరము
చేతనా[1] = చైతన్యము
ధృతిః[2] = ధృతి

సవికారమ్[3] = ఉపర్యుక్త వికారములతో గూడినట్టి
ఏతత్ = ఇదియే
క్షేత్రమ్ = క్షేత్రస్వరూపమని
సమాసేన = సంగ్రహముగా
ఉదాహృతమ్ = చెప్పబడినది.

అమానిత్వమదంభిత్వమ్ అహింసా క్షాంతిరార్జవమ్ ।
ఆచార్యోపాసనం శౌచం స్థైర్యమాత్మవినిగ్రహః ॥ 7 ॥

అమానిత్వమ్ = తానే శ్రేష్ఠుడనను భావము లేకుండుట
అదంభిత్వమ్ = డాంబికములేకుండుట
అహింసా = ఏ ప్రాణినీ ఏ విధముగను హింసింపకుండుట
శౌచమ్[1] = బాహ్యాభ్యంతరశుద్ధి
స్థైర్యమ్ = అంతఃకరణ స్థిరత్వము

క్షాంతిః = క్షమాగుణము
ఆర్జవమ్ = మనోవాక్కులయందు సరళత్వము
ఆచార్యోపాసనమ్ = భక్తిశ్రద్ధలతో గురుజనుల సేవ
ఆత్మవినిగ్రహః = మనస్సు, శరీరేంద్రియముల నిగ్రహము

ఇంద్రియార్థేషు వైరాగ్యమ్ అనహంకార ఏవ చ ।
జన్మమృత్యుజరావ్యాధిదుఃఖదోషానుదర్శనమ్ ॥ 8 ॥

ఇంద్రియార్థేషు = ఇహపరలోక భోగముల యందును
వైరాగ్యమ్ = ఆసక్తిలేకుండుట
చ = మఱియు
అనహంకారః, ఏవ = అహంకార రాహిత్యము

జన్మమృత్యు-జరావ్యాధి-దుఃఖదోషాను-దర్శనమ్ = జన్మ,మృత్యు, జరా, రోగాదులయందు దుఃఖదోషములను గూర్చి పదే పదే తలంచుట.

అసక్తిరనభిష్వంగః పుత్రదారగృహాదిషు ।
నిత్యం చ సమచిత్తత్వమ్ ఇష్టానిష్టోపపత్తిషు ॥ 9 ॥

పుత్రదార-గృహాదిషు	=	భార్య, పిల్లలు, ఇల్లు మొదలగు వానియందు	ఇష్టానిష్టోపపత్తిషు	=	ఇష్టానిష్టవస్తు ప్రాప్తియందు
అసక్తిః	=	ఆసక్తిలేకుండుట	నిత్యమ్	=	నిరంతరము
అనభిష్వంగః	=	మమతారాహిత్యము	సమచిత్తత్వమ్	=	సమభావముతో ఉండుట
చ	=	మరియు			

మయి చానన్యయోగేన భక్తిరవ్యభిచారిణీ ।
వివిక్తదేశసేవిత్వమ్ అరతిర్జనసంసది ॥ 10 ॥

మయి	=	పరమాత్మనైన నాయందు	చ	=	మఱియు
అనన్యయోగేన	=	అనన్యయోగము (భగవంతుడే సర్వస్వమని భావించుట) ద్వారా	వివిక్తదేశ-సేవిత్వమ్	=	ఏకాంతమైన పవిత్ర ప్రదేశమునందు నివసించుట
అవ్యభిచారిణీ, భక్తిః(1)	=	దృఢమైన నిశ్చలభక్తి	జనసంసది, అరతిః	=	విషయాసక్తులైన మనుష్య సముదాయమునందు ఆసక్తిలేకుండుట

అధ్యాత్మజ్ఞాననిత్యత్వం తత్త్వజ్ఞానార్థదర్శనమ్ ।
ఏతద్జ్ఞానమితి ప్రోక్తమ్ అజ్ఞానం యదతోఽన్యథా ॥ 11 ॥

అధ్యాత్మ-జ్ఞాననిత్యత్వమ్(1)	=	ఆధ్యాత్మికజ్ఞానమునందు నిత్యస్థితుడై యుండుట	జ్ఞానమ్	=	జ్ఞానము (జ్ఞాన ప్రాప్తికి సాధనములు)
తత్త్వజ్ఞానార్థ దర్శనమ్	=	తత్త్వజ్ఞానమునకు ప్రతిపాద్యుడు భగవంతుడే యనియెఱుంగుట	అతః	=	దీనికంటెను
			అన్యథా	=	వేఱుగా
			యత్	=	ఏదిగలదో
ఏతత్	=	ఇదియంతయును (అమానిత్వము మొదలుకొని తత్త్వజ్ఞానార్థ దర్శనము వరకు గలదంతయును)	(తత్) అజ్ఞానమ్(2) ఇతి	=	(అది) అజ్ఞానము అని
			ప్రోక్తమ్	=	చెప్పబడినది

జ్ఞేయం యత్తత్ ప్రవక్ష్యామి యద్ జ్ఞాత్వామృతమశ్నుతే ।
అనాదిమత్పరం బ్రహ్మ న సత్తన్నాసదుచ్యతే ॥ 12 ॥

యత్	=	ఏదైతే	అనాదిమత్	=	సనాతనుడైన వాడును
జ్ఞేయమ్	=	తెలిసికొనదగినదో			
యత్	=	దేనిని	పరమ్, బ్రహ్మ	=	పరబ్రహ్మము
జ్ఞాత్వా	=	తెలిసికొని (మనుష్యుడు)	న, సత్	=	సత్తు కాడు
అమృతమ్, అశ్నుతే	=	పరమానందమును పొందునో	న, అసత్	=	అసత్తు కూడ కాడు (సదసత్తులకు అతీతుడు)
తత్	=	దానిని			
ప్రవక్ష్యామి	=	చక్కగా తెల్పెదను	(ఇతి) ఉచ్యతే	=	అని చెప్పబడును
తత్	=	అది (అతడు)			

సర్వతః పాణిపాదం తత్ సర్వతోఽక్షిశిరోముఖమ్ ।
సర్వతః శ్రుతిమల్లోకే సర్వమావృత్య తిష్ఠతి ॥ 13 ॥

తత్	=	ఆపరమాత్మ	శ్రుతిమత్	=	చెవులుగలవాడు
సర్వతః పాణి పాదమ్	=	అంతట చేతులును, పాదములును కల్గియున్నవాడు	యతః	=	ఎందువలననగా (అతడు)
			లోకే	=	లోకమునందు
సర్వతోఽక్షి శిరోముఖమ్	=	అంతటను నేత్రములు, శిరస్సులు, ముఖములు గలవాడు	సర్వమ్ ఆవృత్య	=	అంతటను వ్యాపించి
సర్వతః,	=	అంతటను	తిష్ఠతి[1]	=	స్థితమైయున్నాడు

సర్వేంద్రియగుణాభాసం సర్వేంద్రియవివర్జితమ్ ।
అసక్తం సర్వభృచ్చైవ నిర్గుణం గుణభోక్తృ చ ॥ 14 ॥

సర్వేంద్రియ గుణాభాసమ్	=	ఇంద్రియగ్రాహ్య విషయములనన్నింటిని ఎఱిగినవాడు	సర్వభృత్	=	సర్వజగత్తును ధరించి, పోషించువాడు
సర్వేంద్రియ వివర్జితమ్	=	(కాని) వాస్తవముగా ఇంద్రియ రహితుడు	చ	=	అట్లే
			నిర్గుణమ్	=	గుణరహితుడైనను
చ	=	మఱియు	గుణభోక్తృ, చ	=	గుణములను అనుభవించువాడు
అసక్తమ్, ఏవ	=	ఆసక్తిరహితుడైనను			

బహిరంతశ్చ భూతానామ్ అచరం చరమేవ చ ।
సూక్ష్మత్వాత్ తదవిజ్ఞేయం దూరస్థం చాంతికే చ తత్ ॥ 15 ॥

భూతానామ్ = చరాచరప్రాణు లన్నింటికిని
బహిః, అంతః, చ = బయట, లోపల, పరిపూర్ణుడై యుండువాడు
అవిజ్ఞేయమ్[1] = తెలిసికొన శక్యముగానివాడు
చ = అట్లే
అంతికే, చ[2] = అతి సమీపమునందును

చరమ్, అచరమ్, ఏవ = చరాచర రూపుడును అతడే
చ = మఱియు
తత్ = అతడు
సూక్ష్మత్వాత్ = అతిసూక్ష్మ రూపుడగుటవలన
దూరస్థమ్[3] తత్, చ = దూరమునందును (ఉండువాడు) అతడే

అవిభక్తం చ భూతేషు విభక్తమివ చ స్థితమ్ ।
భూతభర్తృ చ తద్ జ్ఞేయం గ్రసిష్ణు ప్రభవిష్ణు చ ॥ 16 ॥

అవిభక్తమ్, చ = విభాగరహితుడై ఆకాశమువలె పరిపూర్ణరూపుడై యున్నను
భూతేషు = చరాచరప్రాణుల రూపములలో
విభక్తమ్, = వేర్వేఱుగా
ఇవ, స్థితమ్[4] = ఉన్నట్లుగోచరించు వాడును
తత్, జ్ఞేయమ్ = తెలిసికొనదగిన ఆ పరమాత్మ

ప్రభవిష్ణు, చ = బ్రహ్మరూపములో సృష్టి చేయువాడును
భూతభర్తృ, చ = విష్ణురూపములో ప్రాణులను ధరించి, పోషించువాడును
గ్రసిష్ణు, చ = రుద్రరూపములో లయమొనర్చువాడును అయియున్నాడు

జ్యోతిషామపి తజ్జ్యోతిః తమసః పరముచ్యతే ।
జ్ఞానం జ్ఞేయం జ్ఞానగమ్యం హృది సర్వస్య విష్ఠితమ్ ॥ 17 ॥

తత్ = ఆ పరబ్రహ్మ
జ్యోతిషామ్, అపి = జ్యోతి స్వరూపము లన్నింటికిని
జ్యోతిః[1] = పరంజ్యోతి
తమసః, పరమ్ = మాయాతీతుడు-అని
ఉచ్యతే = చెప్పబడును
జ్ఞానమ్ = (ఆపరమాత్మ) జ్ఞానస్వరూపుడును

జ్ఞేయమ్ = తెలిసికొన దగినవాడును
జ్ఞానగమ్యమ్ = తత్త్వజ్ఞానము ద్వారా ప్రాప్యుడును మఱియు
సర్వస్య, హృది= సకల ప్రాణుల హృదయములయందును
విష్ఠితమ్ = విశేషముగా స్థితమైయుండువాడు

ఇతి క్షేత్రం తథా జ్ఞానం జ్ఞేయం చోక్తం సమాసతః ।
మద్భక్త ఏతద్విజ్ఞాయ మద్భావాయోపపద్యతే ॥ 18 ॥

ఇతి = ఈ విధముగా
క్షేత్రమ్[2] = క్షేత్రమును గూర్చియు
తథా = అట్లే
జ్ఞానమ్[3] = జ్ఞానమును గూర్చియు
చ = మరియు
జ్ఞేయమ్[1] = తెలిసికొనదగిన పరమాత్మ స్వరూపమును గూర్చియు
సమాసతః = సంక్షిప్తముగా
ఉక్తమ్ = చెప్పబడినది
మద్భక్తః = నా భక్తుడు
ఏతత్, విజ్ఞాయ = దీనిని సమగ్రముగా తెలిసికొని
మద్భావాయ = నా స్వరూపమునే
ఉపపద్యతే = పొందును

ప్రకృతిం పురుషం చైవ విద్ధ్యనాదీ ఉభావపి ।
వికారాంశ్చ గుణాంశ్చైవ విద్ధి ప్రకృతిసంభవాన్ ॥ 19 ॥

ప్రకృతిమ్ = ప్రకృతిని
చ = మఱియు
పురుషమ్ = పురుషుని
ఉభౌ, ఏవ అనాదీ = ఈ రెండును ఆదిలేనివని
విద్ధి = ఎఱుంగుము
చ = మఱియు
వికారాన్, చ = రాగద్వేషాది వికారములను
గుణాన్, అపి = సత్త్వరజస్తమో గుణములనూ
ప్రకృతి సంభవాన్, ఏవ = ప్రకృతినుండియే ఉత్పన్నములైన వానినిగా
విద్ధి = ఎఱుంగుము

కార్యకరణకర్తృత్వే హేతుః ప్రకృతిరుచ్యతే ।
పురుషః సుఖదుఃఖానాం భోక్తృత్వే హేతురుచ్యతే ॥ 20 ॥

కార్యకరణ కర్తృత్వే[1] = కార్యములను, కరణములను ఉత్పన్నము చేయుటలో
ప్రకృతిః, హేతుః, ఉచ్యతే = ప్రకృతియే హేతువుగా చెప్పబడును
సుఖదుఃఖానామ్, భోక్తృత్వే = సుఖదుఃఖములను అనుభవించుటలో
పురుషః = జీవాత్మయే
హేతుః, ఉచ్యతే = హేతువుగా చెప్పబడుచున్నది

పురుషః ప్రకృతిస్థో హి భుంక్తే ప్రకృతిజాన్ గుణాన్ ।
కారణం గుణసంగోఽస్య సదసద్యోనిజన్మసు ॥ 21 ॥

ప్రకృతిస్థః[2]	=	ప్రకృతియందు స్థితుడైన	భుంక్తే	=	అనుభవించును
పురుషః, హి	=	పురుషుడే	గుణసంగః	=	గుణముల సాంగత్యమే
ప్రకృతిజాన్	=	ప్రకృతినుండి ఉత్పన్నములైన	అస్య	=	ఈ జీవాత్మయొక్క
గుణాన్	=	త్రిగుణాత్మకము లైన పదార్థములను	సదసద్యోని జన్మసు	=	ఉత్తమాధమ జన్మలకు
			కారణమ్[3]	=	కారణము

ఉపద్రష్టానుమంతా చ భర్తా భోక్తా మహేశ్వరః ।
పరమాత్మేతి చాప్యుక్తో దేహేఽస్మిన్ పురుషః పరః ॥ 22 ॥

అస్మిన్, దేహే, (స్థితః) అపి	=	ఈ దేహమునందు స్థితుడైయున్నను	భర్తా	=	అన్నింటిని ధరించి, పోషించువాడగుటవలన 'భర్త' అనియు
పురుషః	=	ఆత్మ			
పరః, ఏవ[1]	=	వాస్తవముగా పరమాత్మయే	భోక్తా	=	జీవరూపములో 'భోక్త' యనియు
ఉపద్రష్టా, చ	=	(అతడే) సాక్షియగుటచే 'ఉపద్రష్ట' అనియు,	మహేశ్వరః,చ	=	బ్రహ్మాదులకును ప్రభువగుటవలన 'మహేశ్వరుడు' అనియు,
అనుమంతా	=	యథార్థముగా సమ్మతిని ఇచ్చువాడు అగుటవలన 'అనుమంత' అనియు	పరమాత్మా, ఇతి	=	శుద్ధసచ్చిదానంద ఘనుడగుటవలన 'పరమాత్మ' అనియు,
			ఉక్తః	=	పేర్కొనబడెను.

య ఏవం వేత్తి పురుషం ప్రకృతిం చ గుణైస్సహ ।
సర్వథా వర్తమానోఽపి న స భూయోఽభిజాయతే ॥ 23 ॥

ఏవమ్	=	ఈ విధముగా	వేత్తి[1]	=	యథార్థముగా తెలిసికొనునో
పురుషమ్	=	పురుషుని	సః	=	అతడు
చ	=	మఱియు	సర్వథా	=	అన్నివిధములుగా
గుణైః, సహ	=	త్రిగుణసహితముగా	వర్తమానః, అపి	=	కర్తవ్య కర్మలను చేయుచున్నను
ప్రకృతిమ్	=	ప్రకృతిని			
			భూయః	=	మఱల
యః	=	ఏమనుష్యుడు	న, అభిజాయతే	=	జన్మింపడు

ధ్యానేనాత్మని పశ్యంతి కేచిదాత్మానమాత్మనా ।
అన్యే సాంఖ్యేన యోగేన కర్మయోగేన చాపరే ॥ 24 ॥

ఆత్మానమ్ = పరమాత్మను
కేచిత్ = కొందఱు పురుషులు
ఆత్మనా = శుద్ధమైన సూక్ష్మబుద్ధితో
ధ్యానేన[2] = ధ్యానయోగముద్వారా
ఆత్మని = హృదయమునందు (హృదయముల యందు)

పశ్యంతి = చూచెదరు
అన్యే = మఱికొందరు
సాంఖ్యేన, యోగేన, చ[3] = జ్ఞాన (సాంఖ్య) యోగముద్వారాను
అపరే = మఱికొందరు
కర్మయోగేన[4] = కర్మయోగముద్వారాను
పశ్యంతి = చూచెదరు (పొందెదరు)

అన్యే త్వేవమజానంతః శ్రుత్వాన్యేభ్య ఉపాసతే ।
తేపి చాతితరంత్యేవ మృత్యుం శ్రుతిపరాయణాః ॥ 25 ॥

తు = కాని
అన్యే = వీరికంటెను వేఱైన మందబుద్ధులు
ఏవమ్ = ఈ విధముగా
అజానంతః = తెలిసికొననివారై
అన్యేభ్యః = ఇతరులనుండి (తత్త్వజ్ఞులైన వారినుండి)
శ్రుత్వా = విని

ఉపాసతే[1] = తదనుసారముగా ఉపాసింతురు
చ = మఱియు
శ్రుతిపరాయణాః = శ్రవణపరాయణులైన
తే, అపి = వారును
మృత్యుమ్ = మృత్యురూప సంసారమును
అతితరంతి, ఏవ = నిస్సందేహముగా దాటుదురు.

యావత్సంజాయతే కించిత్ సత్త్వం స్థావరజంగమమ్ ।
క్షేత్రక్షేత్రజ్ఞసంయోగాత్ తద్విద్ధి భరతర్షభ ॥ 26 ॥

భరతర్షభ = ఓ అర్జునా!
స్థావరజంగమమ్ = చరాచరాత్మకమైన

సత్త్వమ్ = ప్రాణి
యావత్, కించిత్ = ఏదేది

సంజాయతే = పుట్టుచున్నదో
తత్ = అది (ఆప్రాణి సముదాయము)

క్షేత్ర, క్షేత్రజ్ఞ సంయోగాత్ = క్షేత్రక్షేత్రజ్ఞ సంయోగమువలననే
విద్ధి = (కలుగునని) ఎఱుంగుము

సమం సర్వేషు భూతేషు తిష్ఠంతం పరమేశ్వరమ్ ।
వినశ్యత్స్వవినశ్యంతం యః పశ్యతి స పశ్యతి ॥ 27 ॥

యః = ఎవడు
వినశ్యత్సు = నశించుచున్నట్టి
సర్వేషు, భూతేషు = సమస్త చరాచర భూతములయందు
అవినశ్యంతమ్ = నాశరహితుడైన
పరమేశ్వరమ్ = పరమేశ్వరుని

సమమ్, తిష్ఠంతమ్ = సమభావముతో ఉన్నవానినిగా
పశ్యతి = చూచునో
సః = అతడే
పశ్యతి = (నిజముగా) చూచువాడు

సమం పశ్యన్ హి సర్వత్ర సమవస్థితమీశ్వరమ్ ।
న హినస్త్యాత్మనాత్మానం తతో యాతి పరాం గతిమ్ ॥ 28 ॥

హి	=	ఏలననగా	ఆత్మనా	=	తనద్వారా
సర్వత్ర	=	(అతడు) అన్నింటియందును	ఆత్మానమ్	=	తనను
			న, హినస్తి[1]	=	నాశమొందించుకొనడు
సమవస్థితమ్	=	సమభావముతోస్థితుడైన	తతః	=	అందువలన (అతడు)
ఈశ్వరమ్	=	పరమేశ్వరుని	పరామ్, గతిమ్	=	పరమగతిని
సమమ్, పశ్యన్	=	సమానముగా చూచుచు	యాతి	=	పొందును

ప్రకృత్యైవ చ కర్మాణి క్రియమాణాని సర్వశః ।
యః పశ్యతి తథాత్మానమ్ అకర్తారం స పశ్యతి ॥ 29 ॥

చ	=	మఱియు	తథా	=	అట్లే
యః	=	ఏ పురుషుడు	ఆత్మానమ్	=	ఆత్మను
కర్మాణి	=	సర్వకర్మలు	అకర్తారమ్	=	అకర్తనుగా (కర్తకానివానినిగా)
సర్వశః	=	అన్నివిధముల			
ప్రకృత్యా, ఏవ	=	ప్రకృతిచేతనే	పశ్యతి	=	భావించునో
క్రియామాణాని	=	చేయబడుచున్నట్లు	సః	=	అతడు
పశ్యతి[1]	=	చూచునో	(పశ్యతి)	=	(నిజముగా) చూచువాడు

యదా భూతపృథగ్భావమ్ ఏకస్థమనుపశ్యతి ।
తత ఏవ చ విస్తారం బ్రహ్మ సంపద్యతే తదా ॥ 30 ॥

యదా భూత- పృథగ్భావమ్	=	ఎప్పుడైతే (ఏక్షణమున) వేర్వేఱుగా గోచరించుచున్న ప్రాణులనన్నియును	చ	=	మఱియు
			తతః, ఏవ	=	ఆ పరమాత్మ నుండియే
			విస్తారమ్	=	విస్తరించుచున్న వానినిగా
ఏకస్థమ్	=	ఒకేపరమాత్మయందు స్థితమైన వానినిగా	అనుపశ్యతి	=	(ఈ పురుషుడు) చూచునో
తదా	=	ఆక్షణమునందే (అతడు)	బ్రహ్మ	=	సచ్చిదానంద ఘనబ్రహ్మను
			సంపద్యతే	=	పొందును.

అనాదిత్వాన్నిర్గుణత్వాత్ పరమాత్మాయమవ్యయః ।
శరీరస్థోఽపి కౌంతేయ న కరోతి న లిప్యతే ॥ 31 ॥

కౌంతేయ! = అర్జునా!	శరీరస్థః, అపి = శరీరము నందున్నప్పటికిని
అనాదిత్వాత్ = అనాదియగుటవలనను	న, కరోతి = వాస్తవముగా ఏమియును చేయడు
నిర్గుణత్వాత్ = నిర్గుణుడగుటవలనను	న, లిప్యతే = లిప్తుడును కాడు
అవ్యయః = నాశరహితుడైన	
అయమ్, పరమాత్మా = ఈ పరమాత్మ	

యథా సర్వగతం సౌక్ష్మ్యాత్ ఆకాశం నోపలిప్యతే ।
సర్వత్రావస్థితో దేహే తథాత్మా నోపలిప్యతే ॥ 32 ॥

యథా = ఏవిధముగా	సౌక్ష్మ్యాత్ = సూక్ష్మమగుటవలన
సర్వగతమ్ = సర్వత్రవ్యాపించిన	న, ఉపలిప్యతే = గుణదోషములచే లిప్తముకాదో
ఆకాశమ్ = ఆకాశము	

తథా = అట్లే	ఆత్మా = ఆత్మ (నిర్గుణమగుటచే)
దేహే = దేహమునందు	న, ఉపలిప్యతే = దేహముయొక్క గుణములతో లిప్తముకాదు
సర్వత్ర, అవస్థితః = అంతటను వ్యాపించి యున్నను	

యథా ప్రకాశయత్యేకః కృత్స్నం లోకమిమం రవిః ।
క్షేత్రం క్షేత్రీ తథా కృత్స్నం ప్రకాశయతి భారత ॥ 33 ॥

భారత! = ఓ అర్జున!	తథా = అట్లే
యథా = ఏవిధముగా	క్షేత్రీ = ఒకే ఆత్మ
